



# మనసులో మాట

KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక






ప్రచురణ:-విశాఖపట్నం:- పబ్లిషర్ కంచర్ల ఉపేంద్ర :- సంపుటి:1 సంచిక:81:- బుధవారం 5 నవంబర్ 2025:- ఎడిటర్ కంచర్ల అచ్యుతరావు:-పేజీలు25- వెలరూ/ 7-

శ్రీకాకుళం : విజయనగరం : విశాఖపట్నం: తూర్పుగోదావరి : పశ్చిమగోదావరి : కృష్ణా: గుంటూరు : ప్రకాశం : నెల్లూరు : కర్నూలు: కడప: హైదరాబాద్


### గ్రామీణ ప్రాంతాల్లో

### రోడ్ల నిర్మాణానికి

# రూ..2వేల కోట్లు

**కేంద్రం మంజూరు చేసిన 'సాస్కి' నిధులను సద్వినియోగం చేసుకోవాలి**



- సాస్కి నిధులతో నిర్మించే రోడ్లలో ఎక్కడ నాణ్యతా ప్రమాణాలు తగ్గకూడదు
- ప్రజలకు ఆ నిధుల ఫలాలు అందించాలి
- పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ అధికారులకు ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ దిశానిర్దేశం

**అమరావతి, నవంబర్ 4(మనసులో మాట):** రాష్ట్రంలోని గ్రామాల్లో రహదారుల స్థితిగతులను మార్చి నూతన రోడ్లు నిర్మించుకు నేందుకు కేంద్ర ప్రభుత్వం 'సాస్కి' పథకం ద్వారా ఆంధ్ర ప్రదేశ్ కు రూ. 2 వేల కోట్లు నిధులు సమకూర్చింది. ఈ నిధులను సద్వినియోగం చేసుకొని, ప్రజలకు పటిష్టమైన రహదారులు అందించే కార్యక్రమాన్ని కూటమి ప్రభుత్వం చేపట్టిందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. ఈ నిధులతో గ్రామీణ ప్రాం తాల్లో దెబ్బ తిన్న పంచాయతీరాజ్ రోడ్లను పునర్నిర్మించే కార్య క్రమం చేపడుతున్నామని, ఇందులో బాగా దెబ్బ తిన్న రోడ్లకు మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని పంచాయతీరాజ్ ఉన్నతాధికా రులు, ఇంజినీరింగ్ అధికారులకు స్పష్టం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం నుంచి అందుతున్న సహకారం మూలంగా రాష్ట్రానికి సాస్కి ని ధులు సమకూరాయని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నా యుడు నేతృత్వంలో వీటిని సద్వియోగం చేసుకుందా మన్నా రు. సాస్కి నిధుల వినియోగించే ప్రణాళికపై పంచాయతీరాజ్ ఉన్నతాధికారులు, ఇంజినీరింగ్ అధికారులకు దిశానిర్దేశం చేశారు.

**రహదారుల నాణ్యతలో రాజీ లేదు**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో ముందుకు సాగుతున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు అభివృద్ధికి తీసుకువచ్చిన నిధులు ఇవి. వీటి

మిగతా 2

### ఛత్తీస్ ఘడ్‌లో ఘోర

## రైలు ప్రమాదం



2

### హైదరాబాద్‌లో మరోసారి

## కాల్పుల కలకలం



2

### సీఎంతో జర్మనీ కాన్సుల్ జనరల్ మైకేల్

## హాస్పర్ బృందం భేటి



2

### ఏపీని గ్లోబల్ టూరిజం మ్యాప్ పై

# సగర్వంగా నిలబెడతాం

**రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్**

**లండన్ లో జరుగుతున్న వరల్డ్ ట్రావెల్ మార్కెట్ -2025 సమావేశంలో పాల్గొన్న మంత్రి**

అమరావతి **నవంబర్ 4(మనసులో మాట):** అంతర్జా తీయ వేదికపై ఏపీ పర్యాటక ఖ్యాతిని వివరిం చామని, ఏపీని గ్లోబల్ టూరిజం మ్యాప్ పై సగర్వంగా నిలబెడతామని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. లండన్ లోని ఎక్సెల్ లండన్ వేదికగా నవంబర్ 4 నుండి 6 వరకు జరుగుతోన్న వరల్డ్ ట్రావెల్ మార్కెట్ -2025 ఎగ్జిబిషన్ లో మంత్రి కందుల దుర్గేష్, పర్యాటక శాఖ ప్రత్యేక కార్యదర్శి అజయ్ జైన్ లు పాల్గొని రాష్ట్ర పర్యాటక వాణిని వినిపించారు. తొలి రోజు మంత్రి కందుల దుర్గేష్ సారథ్యంలోని బృందం బిజీ బిజీగా గడిపింది. తొలుత భారత పర్యాటక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసిన స్టాల్ ను డిప్యూటీ హై కమిషనర్, దేశంలోని వివిధ రాష్ట్రాల పర్యాటక మంత్రులతో కలిసి మంత్రి కందుల దుర్గేష్ ప్రారంభించారు. అనంతరం రాష్ట్ర సంస్కృతి ప్రతిబింబించేలా కూచిపూడి నృత్యంతో ఏపీ పర్యాటక స్టాల్ ను అక్కడి ప్రతినిధులతో కలిసి



మిగతా 2

## విశాఖలో స్వల్ప భూప్రకంపనలు




విశాఖ: విశాఖ నగరంలోని పలు ప్రాంతాల్లో మంగళవారం తెల్లవారుజామున స్వల్ప భూప్రకంపనలు చోటుచేసుకున్నాయి. ఆరిలోవ, అడవివరం, మాధవధార, అక్కయ్యపాలెం, హెచ్‌బీ కాలనీ, అల్లిపురం, ఎండాడ, భీమిలి, పెందుర్తిలో తెల్లవారుజామున 4.18 గంటలకు స్వల్ప భూప్రకంపనలు వచ్చాయి. పెద్ద శబ్దంతో భీమిలి బీచ్ రోడ్‌లో భూమి కంపించింది. సింహాచలంలోనూ స్వల్ప భూప్రకంపనలు చోటుచేసుకున్నాయి. దీంతో ఇళ్ల నుంచి ప్రజలు బయటకు పరుగులు తీశారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో కూడా 4 తీవ్రతతో ప్రకంపనలు వచ్చాయి. జి.మాడుగుల సమీపంలో 10 కి.మీ లోతులో భూకంప కేంద్రాన్ని గుర్తించారు.

# ప్రభుత్వం అండగా ఉంటుంది



- సీనరేజి చెల్లింపు విషయంలో సానుకూల నిర్ణయం తీసుకుంటాం
- పభుత్వానికి పరిశ్రమలకు నష్టం లేకుండా చర్యలు
- ప్రభుత్వ యంత్రాంగం, పరిశ్రమల అసోసియేషన్ ప్రతినిధులతో కమిటీ ఏర్పాటు
- ఉమ్మడి గుంటూరు, ప్రకాశం జిల్లాల గ్రానైట్ కటింగ్ అండ్ పాలిషింగ్ పరిశ్రమల అసోసియేషన్ ప్రతినిధులకు మంత్రి కొల్లు రవీంద్ర హామీ

### సోషల్ మీడియాకు

# బానిసలుగా మార్చే కుట్ర

**మోడీపై రాహుల్‌గాంధీ విమర్శ**

పాట్నా **నవంబర్ 4(మనసులో మాట):** సోషల్ మీడియాకు బానిస లుగా యువతను మార్చేం దుకు ప్రధా ని మోడీ కుట్ర చేస్తున్నారని కాంగ్రెస్ నాయకులు రాహుల్‌గాంధీ విమర్శిం చారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో తొలి దశకు చివరి రోజైన మంగళవారం ఔరంగాబాద్ తదితర ప్రాంతాల్లో నిర్వహించిన సభల్లో ప్రసంగించారు. విద్య, ఆరోగ్యం, ఉపాధి వంటి సమ స్యలపై యువత దృష్టి పెట్టకూడదని ప్రధాని కోరుకుంటున్నారని అన్నారు. 'యువత రీల్స్, ఇన్‌స్టాగ్రామ్, ఫేస ్బుక్‌లకు

మిగతా 2



### కుల, చేతివృత్తిదారులకు

# శాశ్వత ఉపాధి

- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత
- ఆదరణ 3.0తో ఆధునిక పరికరాలు అందజేత
- చైర్మన్లు, డైరెక్టర్ల గౌరవాన్ని పెంపొందిస్తాం
- ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి : మంత్రి సవిత
- రెండో రోజు ఏడు కార్పొరేషన్ పాలక మండళ్లతో మంత్రి సవిత భేటీ



## 'ప్రత్యర్థులను ఓటు వేయకుండా అడ్డుకోండి' : కేంద్రమంత్రి



పాట్నా నవంబర్ 4(మనసులో మాట): పోలింగ్ తేదీన ప్రత్యర్థులను ఓటు వేయకుండా అడ్డుకోవాలని చెప్తున్న కేంద్ర మంత్రి రాజీవ్ రంజన్ 'లలన్‌సింగ్' వీడియో ఒకటి మంగళవారం సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది. ఈ వీడియో రాజీవ్ రంజన్ ప్రాతినిధ్యం వహిస్తున్న ముంగేల్ లోక్‌సభ స్థానం పరిధిలోకి వచ్చే మోకామా నుండి వచ్చినట్లు సమాచారం. "పోలింగ్ రోజున బయటకు వెళ్లేందుకు అనుమతించకూడని వ్యక్తులు కొందరు ఇక్కడ ఉన్నారు. వారిని ఇళ్లలోనే బంధదించాలి. మిమ్మల్ని బెదిరిస్తే.. మీతో పాటే పోలింగ్ బూత్‌లకు ఈడ్చుకువెళ్లి, ఓటు వేయించి, తిరిగి ఇళ్లకు చేరేలా చూడాలి" అని లలన్ సింగ్ తన మద్దతుదారులను హెచ్చరిస్తుండటం తాజా వీడియోలో వినిపిస్తోంతాజా వీడియోపై ఆర్‌జెడి, కాంగ్రెస్‌లు తీవ్రంగా

మిగతా 2

### ఢిల్లీ-బెంగళూరు ఎయిం

## ఇండియా విమానంలో సాంకేతిక సమస్య

న్యూఢిల్లీ, **నవంబర్ 4(మనసులో మాట):** దేశీయ ప్రముఖ విమానయాన సంస్థ ఎయిర్ ఇండియా విమానంలో మంగళవారం సాంకేతిక సమస్య తలెత్తింది. దేశరాజధాని ఢిల్లీ నుంచి బెంగళూరు ఎయిర్ ఇండియా2487) విమానం ఇవాళ ఉదయం బయల్దేరింది. కానీ టేకాఫ్ అయిన కాసేటప్పటికే విమానంలో టెక్నికల్ సమస్య రావడంతో అప్రమత్తమైన పైలట్ ఈ విషయాన్ని ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ కు తెలియజేశారు. దీంతో

మిగతా 2




ఉత్సాహవంతులైన విలేకరులకు, నిరుద్యోగులకు.. కంచర్ల మీడియా గ్రూప్ అభయం

KANCHARLA MEDIA GROUP
BEYOND MEDIA, INTO HEARTS

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో ఎలక్ట్రానిక్, ప్రింట్ మరియు డిజిటల్ మీడియాలో సరికొత్త సంచలనం

"కంచర్ల మీడియా"

అద్భుత ఉద్యోగ అవకాశం

సంబంధిత ఉద్యోగాలు

మార్కెటింగ్ టీమ్ లీడర్స్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, జిల్లా బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్లు, స్ట్రింగర్స్/ రూరల్ రిపోర్టర్స్, సర్క్యులేషన్ ఇంచార్జులు, డీటీపి ఆపరేటర్స్, సబ్ ఎడిటర్స్, డెస్క్ ఇంచార్జ్‌లు, యాడ్ డిజైనర్స్, కంటెంట్ రైటర్స్, యాంకర్స్/న్యూస్ ప్రెజెంటర్స్, ప్రోగ్రామ్ మేనేజర్‌లు, వీడియో ఎడిటర్స్, వీడియో గ్రాఫర్స్ అకౌంటెంట్, రిసెప్షనిస్ట్, ఆఫీస్ బాయ్స్

శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు, ప్రకాశం, నెల్లూరు, కర్నూలు, అనంతపురం, కడప, చిత్తూరు జిల్లాలకు, ఆ జిల్లాలలోని మండలాలకు టీమ్ లీడర్స్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్/ ప్రమోటర్స్ మరియు రిపోర్టర్స్ అత్యవసరంగా కావలెను.

అనుభవం కలిగిన వారికి ప్రాధాన్యత కొత్తవారికి అవకాశం స్థానికులకు ప్రాధాన్యత ఇవ్వబడును.

జీతం రూ.10,000/- నుండి రూ.40,000/- లు వరకు

కంచర్ల మీడియా గ్రూపులో అవకాశం... మీ భవిష్యత్తుకు భరోసా..

నేరుగా సంప్రదించండి

విశాఖపట్నం : 81257 15809

విజయవాడ : 77805 44489

వేదిక & ఇంటర్వ్యూ తేదీ :

కంచర్ల మీడియా గ్రూప్ | విశాఖపట్నం - విజయవాడ - తిరుపతి - హైదరాబాద్ 0891 - 4540746

Email 1 : admin@kancharlatv.com, Email 2 : marketing.kancharlamedia@gmail.com, Email 3 : kancharlavijayawada@gmail.com

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

## ఢిల్లీ-బెంగళూరు ఎయిం ఇండియా విమానంలో సాంకేతిక సమస్య

**మొదటి పేజీ తరువాయి**

అధికారులు అప్రమత్తమైన అత్యవసర ల్యాండింగ్ కోసం విమానాన్ని భోపాల్ మళ్లించారు. విమానం భోపాల్ సురక్షితంగా ల్యాడ్ కావడంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు. కాగా, ఈ ఏడాది జూన్ లో జరిగిన ఎయిర్ ఇండియా విమానం ప్రమాదం తర్వాత ఈ సంస్థకు చెందిన పలు విమానంలో వరుసగా టెక్నికల్ సమస్యలు వస్తున్న విషయం తెలిసిందే.

## సోషల్ మీడియాకు బానిసలుగా మార్చే కుట్ర

**మొదటి పేజీ తరువాయి**

బానిస కావాలని మోడీ కోరుకుంటున్నారు. ఇది 21 శతాబద్దపు కొత్త ఎత్తు. యువత పరధ్యానంలో ఉండటం, విద్య, ఆరోగ్యం, ఉపాధికి సంబంధించిన సమస్యలకు ఎన్‌డిఎ ప్రభుత్వానికి జవాబుదారీతనం లేకుండా ఉండాలని మోడీ కోరుకుంటున్నారు' అని రాహుల్ పేర్కొన్నారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్‌డిఎ ఓటమి గురించి తెలిసే.. అమిత్ షా, మోడీ ఓట్ల దొంగతనానికి పాల్పడుతున్నారని అన్నారు. ఎన్‌డిఎ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ రాష్ట్రంలోని యువతను వలస కార్మికులుగా మారుస్తున్నారని విమర్శించారు. 'బీహార్‌లో ఇండియా బ్లాక్ ప్రభుత్వం వస్తే అత్యంత వెనుకబడిన, సామాజికంగా అణగారిన, దళితుల ప్రభుత్వంగా ఉంటుంది' అని రాహుల్ తెలిపారు. ప్రపంచంలోనే అత్యుత్తమ విశ్వవిద్యాలయాల్లో ఒకటిగా నలంద ఉండేదని,

ఇక్కడ చైనా, జపాన్, కొరియా తదితర దేశాల విద్యార్థులు చదువుకునేవారని అన్నారు. మోడీకి ఇలాంటి వాటిపట్ల ఆసక్తి లేదని, ఎందుకంటే ఆయనకు నకిలీ డిగ్రీ ఉందని అన్నారు.

**ఎన్‌డిఎ పాలనలో మహిళలకు రక్షణ కరువు : ఖర్గే**

ఎన్‌డిఎ ప్రభుత్వ పాలనలో బీహార్ మహిళలకు భద్రత కరువైందని కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే విమర్శించారు. బీహార్ మహిళల సాధికారత, ఆర్థిక అభ్యున్నతికి మహాగట్‌బంధన్ పూర్తిగా కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఈ మేరకు ఖర్గే ఎక్స్‌లో పోస్టు చేశారు. మహిళలతోపాటు రాష్ట్రంలో చిన్నారుల పరిస్థితి ఆందోళనకరంగా ఉందని చెప్పారు. జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే (ఎన్ఎఫ్‌హెచ్ఎస్) డేటా ప్రకారం బీహార్‌లో 70 శాతం చిన్నారులు రక్తహీనతతోనూ, 40 శాతం మంది పోషకాహార లోపంతోనూ బాధపడు తున్నారని తెలిపారు.

## ప్రత్యర్థులను ఓటు వేయకుండా అడ్డుకోండి' : కేంద్రమంత్రి

**మొదటి పేజీ తరువాయి**

స్పందించాయి. "ఎలక్షన్ కమిషన్ (ఈసి)పై బుల్డోజర్ నడుపుతూ ప్రజలను ఓటు వేయకుండా అడ్డుకోవాలని లలన్ సింగ్ వీడియోలో బెదిరిస్తున్నారు. మరణించిన ఈసి ఎక్కడ ఉంది" అని ఆర్‌జెడి విమర్శించింది. "ఇది బీహార్‌లో గూండాగిరి, అడవి రాజ్ పాలనకు కొత్త ఉదాహరణ. ఓటమి భయంతో బిజెపి, జెడి(యు)నేతలు పోలింగ్ రోజున ప్రజలను ఇళ్లలో బంధించాలని, ప్రతిఘటిస్తే. ఓటు వేయడానికి వారిని ఈడ్చుకెళ్లాలని బహిరంగంగా చెబుతున్నారు" అని సీనియర్ కాంగ్రెస్ నేత రణదీప్ సుర్జేవాలా ఎక్స్‌లో పేర్కొన్నారురాజీవ్ రంజన్‌పై ఎఫ్ఐఆర్ నమోదప్రతిపక్ష నేతలపై వివాదాస్పద వ్యాఖ్యలు చేయడంతో రాజీవ్ రంజన్‌పై ఎఫ్ఐఆర్ నమోదైనట్లు పోలీసులు తెలిపారు. జన్ సురాజ్ పార్టీ మద్దతుదారుడు దులార్ చంద్ యాదవ్ హత్యకేసులో అనంత్ సింగ్, అతని ఇద్దరు సహచరులు-మణికాంత్ ఠాకూర్, రంజీత్ రామ్‌లను గతవారాంతంలో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మోకామా ప్రాంతంలో జన్ సురాజ్ పార్టీ అభ్యర్థి పీయూష్ ప్రియదర్శి తరపున ప్రచారం చేపడుతుండగా దులార్ చంద్ యాదవ్ హత్యకు గురయ్యాడు. ఉపముఖ్యమంత్రి అభ్యర్థి సామ్రాట్ చౌదరితో కలిసి లలన్ సింగ్ సోమవారం మోకామాలో అనంత్ సింగ్ తరపున ప్రచారం నిర్వహించారు. హత్య కేసులో అనంత్‌సింగ్‌ను కుట్ర పూరితంగా ఇరికించారని, ఆయన పోలీసులకు సహకరించారని లలన్‌సింగ్ పేర్కొన్నారు. అనంత్ సింగ్‌ను సమర్థించడంపై ప్రతిపక్షాలు తీవ్ర విమర్శలు గుప్పించాయి.

## ఛత్తీస్‌ఘడ్‌లో ఘోర రైలు ప్రమాదం

అమరావతి (మనసులో మాట) :

ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని బిలాస్‌పూర్ జిల్లాలో ఘోర రైలు ప్రమాదం జరిగింది. జైరామ్ నగర్ రైల్వే స్టేషన్ సమీపంలో ఆగి ఉన్న గూడ్స్ రైలును ప్యాసింజర్ రైలు వేగంగా వచ్చి ఢీకొట్టింది. ఈ దుర్ఘటనలో పది మంది మరణించగా.. 25 మందికి పైగా గాయపడ్డారు. మరణాల సంఖ్య అధికారికంగా వెల్లడించనప్పటికీ, ప్రమాదం జరిగిన తీరును బట్టి చూస్తే, మరింత మంది చనిపోయే అవకాశం ఉంటుందని తెలుస్తోంది. ఈ విషయం తెలుసుకున్న వెంటనే రెస్క్యూ బృందాలు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టాయి. ఈ ప్రమాదం హౌరా రూట్ మార్గంలో జరగడం వలన రైలు రాకపోకలు తీవ్రంగా ప్రభావితమయ్యాయి, పలు రైళ్లను దారి మళ్లించారు. రైల్వే అధికారులు ఈ ప్రమాదానికి గల కారణాలపై వెంటనే దర్యాప్తు ప్రారంభించారు.

## పభుత్వం అండగా ఉంటుంది

అమరావతి (మనసులో మాట) :

గ్రానైట్ కటింగ్ అండ్ పాలిషింగ్ పరిశ్రమలు ఎదుర్కొంటున్న సమస్యలన్నింటినీ పరిష్కరించి, వారికి తగు న్యాయం చేస్తామని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. సచివాలయంలో మంత్రులు గొట్టిపాటి రవికుమార్, డోలా బాలవీరాంజనేయ స్వామి, ఎమ్మెల్యేలు ఏలూరి సాంబశివరావు, బి.ఎన్.విజయ్ కుమార్‌తో ఉమ్మడి గుంటూరు, ప్రకాశం జిల్లాల్లోని గ్రానైట్ కటింగ్ అండ్ పాలిషింగ్ యూనిట్ల అసోసియేషన్ ప్రతిని ధులు సమావేశమయ్యారు. పరిశ్రమలు ఎదుర్కొం టున్న ఇబ్బందులను మంత్రులకు వివరించారు. అన్ని గ్రేడ్‌ల ముడి సరుకుకు కూడా ఒకే విధంగా సీనరేజి చెల్లించడం ఆర్థికంగా ఇబ్బంది కలుగుతోందని, ఆ సమస్యను పరిష్కరించాలని విన్న వించారు. ప్రభుత్వానికి, కటింగ్ యూనిట్స్ నిర్వాహకులకు ఎలాంటి నష్టం లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు. సమ్మె కారణంగా ఫ్యాక్టరీలపై ఆధారపడిన కార్మికులు అవస్థలు పడతారని, తక్షణమే సమ్మె విరమించి పనులు ప్రారంభించాలని గ్రానైట్ కటింగ్ అండ్ పాలిషింగ్ యూనిట్ యజమానులకు సూచించారు. ఫ్యాక్టరీలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల పరిష్కారం లక్ష్యంగా మైనింగ్ జేడీ, జిల్లా డీఎంజీవో, సీనరేజి నుండి ఇద్దరు సభ్యులతో కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీ అసోసియేషన్ ప్రతినిధులు, అధికా రులతో చర్చించి వారం రోజుల్లో నివేదిక అందించాలని మంత్రి కొల్లు రవీంద్ర ఆదేశించారు

## సీఎంతో జర్మనీ కాన్సుల్ జనరల్ మైకేల్ హాస్పర్ బృందం భేటీ

హైదరాబాద్: జర్మనీ కాన్సుల్ జనరల్ మైకేల్ హాస్పర్ బృందం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మంగళవారం భేటీ అయ్యింది. డ్యుయిష్ బోర్స్ కంపెనీ విస్తరణలో భాగంగా హైదరాబాద్ లో ఇవాళ తమ గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. జీసీసీ ఏర్పాటుకు హైదరాబాద్ ను ఎంచుకున్నందుకు ముఖ్యమంత్రి జర్మనీ బృందానికి ధన్యవాదాలు తెలియజేశారు. హైదరాబాద్ డ్యుయిష్ బోర్స్ కంపెనీ జీసీసీ ఏర్పాటుతో వచ్చే రెండేళ్లలో ఐటీ రంగంలో వెయ్యి మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కలగనున్నట్లు వారు వెల్లడించారు. హైదరాబాద్ లో జర్మనీ టీచర్లను నియమించి తెలంగాణ విద్యార్థులకు జర్మనీ భాషను నేర్పించేందుకు సహకరించాలని వారిని కోరినట్లు రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ భేటీలో అమిత దేశాయ్, డ్యుయిష్ బోర్స్ సీఐఓ/సీఓఓ డాక్టర్ క్రిస్టోఫ్ బోమ్, సిఎం స్పెషల్ సెక్రటరీ అజిత్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో మరోసారి కాల్పుల కలకలం

తెలంగాణ : హైదరాబాద్‌లోని మణికొండలో కాల్పులు కలకలం రేపాయి. మాజీ మంత్రి ప్రభాకర్ తన అల్లుడు అభిషేక్ గౌడ్ పై అక్టోబర్ 25న గన్ తో బెదిరించినట్లు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు అభిషేక్ గౌడ్ పై కేసు నమోదు అయింది.

దీంతో ప్రభాకర్ మంగళవారం అభిషేక్ గౌడ్ ఇంటి దగ్గర కాల్పులు జరిపాడు. దీంతో మరోసారి అక్కడ ఉద్రిక్తత నెలకొంది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. వీరిద్దరి మధ్య ఆస్తి పంపకాల విషయంలో వివాదం నెలకొన్నట్లు తెలుస్తోంది.

## స్టూడెంట్స్ తో కాళ్లు నొక్కించుకున్న టీచర్ సస్పెండ్.

అమరావతి (మనసులో మాట) :పిల్లలకు విద్యా బుద్ధులు నేర్పించాల్సిన ఉపాధ్యాయురాలు వారితో కాళ్లు పట్టించుకున్న ఘటన శ్రీకాకుళం జిల్లా మెళియాపుట్టి మండలం బందపల్లి బాలికల గిరిజన ఆశ్రమ పాఠశాలలో వెలుగు చూసిన విషయం విదితమే. ఉపాధ్యాయురాలు సుజాత సెల్ ఫోన్ లో మాట్లాడుతూ.. ఇద్దరు విద్యార్థినులతో కాళ్లు నొక్కించుకుంటున్న వీడియో ఆలస్యంగా బయటకు వచ్చింది. విచారణ అనంతరం ఉపాధ్యాయురాలు సుజాతను సస్పెండ్ చేస్తూ మంగళవారం ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు.





## గ్రామీణ ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణానికి రూ..2వేల కోట్లు

**మొదటి పేజీ తరువాయి**

ఫలాలు ప్రజలకు అందించాల్సిన బాధ్యత ప్రజా ప్రతినిధులపైనా, అధికార యంత్రాంగంపైనా ఉంది. ప్రతి నియోజకవర్గంలో రోడ్లు మెరుగుపడే విధంగా నిధులు సమకూరుస్తున్నాము. ఎక్కడా నాణ్యత విషయంలో రాజీపడవద్దు. రహదారుల నిర్మాణంలో నిబంధనలకు అనుగుణంగా, ప్రమాణాలు పాటిస్తున్నారో లేదో పరిశీలించాల్సిన బాధ్యత అధికారులదే. నిర్మాణం కాంట్రాక్టు పొందినవారికీ ముందుగానే నాణ్యతా ప్రమాణాల గురించి తెలియచేయండి. ఆ ప్రమాణాలకు తగ్గట్లు నిర్మిస్తున్నదీ లేనిదీ తనిఖీ చేయడం అవసరం. నిర్మాణం మొదలయ్యాక పలు దశల్లో క్వాలిటీ చెక్ చేయాలి. నేను, నిపుణులు క్షేత్ర స్థాయికి వెళ్ళి నాణ్యతా ప్రమాణాలు పాటించారో లేదు తనిఖీ చేస్తాము. ప్రమాణాలకు అనుగుణంగా లేకపోతే అధికారులు బాధ్యత వహించాల్సి ఉంటుంది. ఏ మాత్రం అవకతవకలు జరిగినా ఉపేక్షించవద్దని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.

ప్రతి గ్రామానికీ మంచి రహదారులు ఉండాలి

ప్రజలకు పటిష్టమైన రోడ్లు అందించడం అవసరం. మౌలిక వసతుల కల్పనలో రహదారులు కీలకమైనవి. సాస్కి ద్వారా వస్తున్న రూ.2వేల కోట్లతో ప్రాధాన్యత క్రమంలో రోడ్లు నిర్మించుకొనే అవకాశం వచ్చింది. ప్రత్యేకమైన ప్రాంతాల్లో, సందర్భాల్లో ఈ నిధుల నుంచి అభివృద్ధి కార్యక్రమాలకు ఖర్చు చేయవచ్చునని పవన్ కల్యాణ్ సూచించారు. పుట్టపర్తిలో శ్రీ సత్య సాయిబాబా గారి శత జయంతి ఉత్సవాల సందర్భంగా అక్కడ మౌలిక వసతులు కల్పనలో భాగంగా పంచాయతీ రోడ్లు పటిష్టపరచాలని ప్రజా ప్రతినిధులు, అధికారులు వివరించారు. ఇందుకోసం రూ.35 కోట్లను ఈ నిధుల నుంచి వెచ్చించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇలాంటి కీలకమైన అభివృద్ధి పనులకు సాస్కి నిధులు ఎంతగానో తోడ్పడతాయి. రోడ్ల నిర్మాణం విషయంలో గత ప్రభుత్వం పూర్తి అలక్ష్యంతో వ్యవహరించింది. వివిధ మార్గాల్లో రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం నుంచి నిధులు వచ్చే వెసులుబాటు ఉన్నప్పటికీ, దానిని విస్మరించింది. కూటమి ప్రభుత్వం కేంద్ర సహకారంతో ఎప్పటికప్పుడు రాష్ట్రంలోని వివిధ అభివృద్ధి పనులకు నిధులు సాధిస్తోంది. కూటమి ప్రభుత్వం ప్రజలకు మెరుగైన సదుపాయాలు అందించాలని కృత నిశ్చయంతో ఉంది. ఇందులో అధికార యంత్రాంగం కీలక భూమిక పోషించాలన్నారు

## ఏపీని గ్లోబల్ టూరిజం మ్యాప్ పై సగర్వంగా నిలబెడతాం

**మొదటి పేజీ తరువాయి**

ప్రారంభించారు. వరల్డ్ ట్రావెల్ మార్కెట్ వేదికగా ఏర్పాటు చేసిన ఏపీ స్టాల్ ద్వారా రాష్ట్రంలోని ప్రకృతి సహజ సిద్ధ ప్రదేశాలు, చారిత్రాత్మక కోటలు, సుదీర్ఘమైన తీర ప్రాంతం, వారసత్వ సంపదను ప్రపంచ దేశాల పర్యాటకులకు తెలిపేలా వరల్డ్ ట్రావెల్ మార్కెట్ వేదికగా ప్రచారం కల్పించారు. అదే విధంగా దాదాపు 20కి పైగా అంతర్జాతీయ టూర్ ఆపరేటర్లు, హోటల్స్ ప్రతినిధులు, మైస్ ఇన్వెస్టర్లు,ప్రఖ్యాత ట్రావెల్ మాగజైన్స్ యజమానులు, మీడియా బ్లాగర్స్, అడ్వెంచర్ ట్రావెల్ కంపెనీలు, టైలర్ మేడ్ ట్రావెల్ కంపెనీ, ఆన్ లైన్ ట్రావెల్ మీడియా, టూరిజం బోర్డులు, కృతి రిటైల్ వెంచర్స్ ఎల్ఎల్ పీ తో విడివిడిగా సమావేశమై రాష్ట్ర పర్యాటక రంగంలో ఉన్న పెట్టుబడులకు ఉన్న విస్తృత అవకాశాలను, ఏపీ పర్యాటక రంగ ప్రత్యేకతలను వివరించారు. ఏపీ స్టాల్ కు వచ్చిన అంతర్జాతీయ ప్రతినిధులకు ఏపీ సంస్కృతి ప్రతిబింబించేలా కూచిపూడి నృత్యంతో స్వాగతం పలికి, అరకు కాఫీని అందజేశారు. ఆంధ్రా ఫేమస్ పూతరేకులు రుచి చూపించారు. జీఐ ట్యాగ్ పొందిన ఏటికొప్పాక, కొండపల్లి బొమ్మలను ప్రదర్శించి వాటి ప్రత్యేకతలను, తయారీ విధానాన్ని వివరించారు.పలువురికి వాటిని బహుమతులుగా అందించారు. అనంతరం అంతర్జాతీయ మీడియా ప్రతినిధులతో మాట్లాడి రాష్ట్ర పర్యాటక రంగంలో తీసుకువచ్చిన నూతన పర్యాటక పాలసీ 2024-29, పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా కల్పన తదితర వివరాలను వెల్లడించి ఏపీలో పర్యాటక పెట్టుబడులను ఆహ్వానించారు. రాష్ట్ర పర్యాటక రంగంలో పెట్టుబడులు పెడితే భరోసా కల్పించే బాధ్యత మాదన్నారు. మంత్రి దుర్గేష్ భేటీ అయిన వారిలో పికాక్ టూర్ కంపెనీ సీఈవో కన్నన్ శివనాథన్, రష్యాతో పాటు వివిధ దేశాలకు చెందిన అంతర్జాతీయ ట్రావెల్ ఎగ్జిబిటర్లు, మైనా ట్రావెల్ ఎండీ, మైస్ ఇన్వెస్టర్లు, 500 హోటల్స్ చైన్ యాజమాన్యం, సిగ్నేచర్ హాస్పిటాలిటీ గ్రూప్ సీఈవో రమేశ్ అరోరా, రాజస్థాన్ ఉప ముఖ్యమంత్రి తదితరులు ఉన్నారు. హై కమిషనర్ ఆఫ్ ఇండియా ఏర్పాటు చేసిన డిన్నర్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏపీ పర్యాటకాన్ని విశ్వవ్యాప్తం చేయడమే తమ

## రూ.113 కోట్లతో గిరిజన వసతి గృహాల్లో మౌలిక సదుపాయాల కల్పన

అమరావతి, నవంబరు 4(మనసులో మాట ) : రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న తొమ్మిది ఐ.టి.డి.ఏ.లోనున్న 757 గిరిజ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం రూ.113 కోట్లను మంజూరు చేసినట్లు రాష్ట్ర మహిళా అభివృద్ధి %డ% శిశు సంక్షేమం, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి పేర్కొన్నారు. ఇందులో రూ.83 కోట్లను గిరిజన ఆశ్రమ పాఠశాలకు మరియు రూ.30 కోట్లను గురుకుల పాఠశాలలకు ఇవ్వడం జరిగిందన్నారు. మంగళవారం రాష్ట్ర సచివాలయం ప్రచార విభాగంలో మంత్రి పాత్రికేయులతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన వెంటనే గిరిజన పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకై గత ఏడాది రూ.155 కోట్లను వెచ్చించడం జరిగిందన్నారు. ఈ ఏడాది కూడా మరిన్ని మౌలిక వసతులను కల్పించాలనే లక్ష్యంతో రూ.113 కోట్లను మంజూరు చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో 757 గిరిజ పాఠశాలలు ఉన్నాయని, వీటిలో 199 గురుకులాలు, 558 ఆశ్రమ పాఠశాలలు ఉన్నట్లు ఆమె తెలిపారు. వీటన్నింటిలో ఆర్.ఓ. ప్లాంట్లు, వాష్ రూమ్లులు మరియు ఇతర సదుపాయాలను కల్పించనున్నట్లు ఆమె తెలిపారు. వీటన్నింటినీ టాయిలెట్లు నిర్మాణానికి ఇప్పటికే 2,012 టాయిలెట్లను స్వచ్ఛాంధ్రా కార్పొరేషన్ ద్వారా మంజూరు చేయడం జరిగిందని, వీటి నిర్మాణ పనులు ప్రగతిలో నున్నట్లు ఆమె తెలిపారు. అదే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశించినట్లుగా విద్యార్థులు వారి తల్లిదండ్రులతో మాట్లాడుకునే వీలుగా అన్ని వసతి గృహాల్లో ప్రిపెయిడ్ పోన్లు, కాయిన్ పోన్లను ఏర్పాటు చేస్తున్నట్లు ఆమె తెలిపారు. డిఎస్సీ



ద్వారా 16 వేల పోస్టులకు పైబడి ప్రభుత్వం భర్తీ చేయడం వల్ల అన్ని గిరిజన పాఠశాలల్లో ఉపాధ్యాయులు నిండుగా ఉన్నారని, ఇప్పటికే ఉన్న 1100 మంది కాంట్రాక్టు ఉపాధ్యాయులు ఎవరినీ తొలగించ కుండా వారి సేవలను కూడా వినియోగించుకోవడం జరుగుచున్నదని ఆమె తెలిపారు. 150 మంది మెరిటోరియస్ విద్యార్థులను గుర్తించి వారికి ఐఐటి, ఎన్.ఐ.టి., నీట్ పోటీ పరీక్షల కోచింగ్ ను పార్వతీపురం, సీతంపేట లలో అందజేయడం జరుగుచున్నదని, మరో కేంద్రాన్ని త్వరలోనే విశాఖపట్నంలో ప్రారంభించనున్నట్లు మంత్రి తెలిపారు.రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 5 వేల మినీ అంగన్ వాడీలను మెయిన్ అంగన్ వాడీలుగా మార్చి ప్రతి కేంద్రానికి ఒక టీచర్ ను, ఆయాను నియమించడం జరిగిందన్నారు. సాక్షం అంగన్ వాడీలలో దృశ్య శ్రవణ విదానం ద్వారా విద్యాబోధన చెసేందుకు అవసరమైన టీవీ, పర్నిచర్ ను కొనుగోలు చేసే నిమిత్తం ఒక్కొక్క సాక్షం అంగన్ వాడీకి రూ.1.00 లక్షల చొప్పున మంజూరు చేయడం జరిగిందని ఆమె తెలిపారు.

గిరిజనుల జీవనోపాధికోసం..

గత ప్రభుత్వ హయాంలో ఎటు వంటి ట్రైకార్ రుణాలను మంజూరు చేయడం జరుగలేదని, అయితే గిరిజనుల జీవనోపాధిని మెరుగు పర్చేందుకు తమ ప్రభుత్వం రూ.24 కోట్లతో గోకులాలను మంజూరు చేయడం జరిగిందన్నారు. అదే విదంగా ట్రైకార్ రుణాలను కూడా అందజేయాలనే లక్ష్యంతో రూ.20 కోట్లను కేటాయించడం జరిగిందని ఆమె తెలిపారు. ఉపాధిహామీ పథకం క్రింద 150 రోజుల పాటు పనిదినాలను గిరిజనులకు కల్పించడం జరుగుచున్నదన్నారు. శ్రీశైలం అటవీ ప్రాంతంలో 42 గ్రామాలకు త్రాగునీటి సౌకర్యాన్ని కల్పించే ప్రాజక్టును చేపట్టడం జరిగిందన్నారు. ఆయా ప్రాంతాల్లో ఉన్న చెంచులు, యానాదులకు ఆధార్ కార్డులు,రేషన్ కార్డులను ఇవ్వడం జరుగుచున్నదని, తద్వారా వారికి గృహాలు, త్రాగునీటి సౌకర్యం, అంగన్ వాడీ కేంద్రాల ఏర్పాటు చేసే చర్యలను చేపట్టడం జరిగిందన్నారు. పోడు వ్యవసాయం చేసుకునే గిరిజనులకు ఆర్.ఓ.ఎఫ్.ఆర్. క్రింద భూపట్టాలను త్వరలో అందజేసే చర్యలను చేపట్టనున్నట్లు మంత్రి తెలిపారు.సికిల్సెల్ ఎనిమియాతో బాదపడే గిరిజన మహిళలకు ఐరన్, క్యాల్షియమ్ ఔషధాలను అందజేయడం జరుగుచున్నదని, వీరికి ప్రత్యేక చికిత్స అందజేసేందుకు విశాఖపట్నం కె.జి.హెచ్.లో ఒక ప్రత్యేక కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు.

## తుళ్లూరు పోలీస్ సబ్ డివిజన్ నూతన కార్యాలయాన్ని ప్రారంభించిన హోంమంత్రి అనిత



అమరావతి, నవంబర్ 4(మనసులో మాట ) : తుళ్లూరు పోలీస్ సబ్ డివిజన్ నూతన కార్యాలయాన్ని హోంమంత్రి వంగలపూడి అనిత మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా హోంమంత్రి మాట్లాడుతూ... తుళ్లూరు పోలీస్ సభ డివిజన్ కొత్త ఆఫీస్‌ను ప్రారంభించడం సంతోషంగా ఉందని.. దీని గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాలని అన్నారు. 2014లో సీఎం చంద్రబాబు అమరావతి నిర్మాణం ప్రారంభించారని గుర్తుచేశారు. అయితే 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు ఈ కార్యాలయం పూర్తి కాకుండా ఉందని తెలిపారు. రాజధాని కొరకు రైతులు ఉచితంగా భూములు త్యాగం చెయ్యడం గొప్ప విషయమన్నారు. అమరావతి రైతుల కష్టం.. ప్రతి ఫలమే ఇవాళ అందరూ చూస్తునారని హోంమంత్రి అన్నారు. ఈ బిల్డింగ్ పూర్తి చేయడానికి ఎస్పీ వకుల్ జిందల్, డీఎస్పీ మురళీ కృష్ణ చాలా కృషి చేశారని కొనియాడారు. పోలీస్ వ్యవస్థను బాగా బలోపేతం చేసేందుకు డీజీపీ కృషి చేస్తున్నారని తెలిపారు. పోలీసులకు కావాల్సిన అన్ని ఫెసిలిటీస్ కూడా ఈ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని చెప్పారు. పోలీసులకు కోటి రూపాయలు వరకు భీమా కల్పిచామన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాకే 6100 మంది కానిస్టేబుల్ ఉద్యోగాలు ఇచ్చామని తెలిపారు. వైసీపీ ప్రభుత్వంలో ఒక్క కానిస్టేబుల్ ఉద్యోగం కూడా ఇవ్వలేదని విమర్శించారు. పోలీసు చనిపోతే.. వారి కుటుంబానికి అండగా ఉంటామని.. భీమా ద్వారా కనిష్టంగా రూ.15 లక్షలు ఇవ్వడం జరుగుతుందని వెల్లడించారు. ఈ సబ్ డివిజన్‌లో సిబ్బంది కొరత ఉందని.. త్వరలో అన్నీ ఫుల్ ఫిల్ చేస్తామని హోంమంత్రి స్పష్టం చేశారు.కల్పిత వీడియోల ద్వారా చాలా మంది ఇబ్బంది పెడుతున్నారని.. అలాంటి వాటిని ఏపీ పోలీసులు సమర్థవంతంగా ఎదుర్కొంటున్నారని అన్నారు. ఈ మధ్య కాలంలో ఉత్తర్‌ప్రదేశ్‌లో ఓ లారీపై రాళ్లు వేసిన వీడియోను.. ఆంధ్రప్రదేశ్‌లో జరిగినట్లు వైసీపీ ప్రచారం చేసిందని మండిపడ్డారు. ఇలాంటి తప్పుడు వార్తలను ఏపీ పోలీసులు సమర్థవంతంగా ఎదుర్కొన్నారని తెలిపారు. టెక్నాలజీ ఉపయోగించి.. తప్పుడు వార్తలు స్ప్రెడ్ కాకుండా చూడాలని సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశించారని హోంమంత్రి అనిత పేర్కొన్నారు.



## కూటమిలో 'పప్పు, తప్పు, అప్పు'



బీహార్, నవంబర్ 3: ఆర్జేడీ, కాంగ్రెస్ కూటమిపై ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ విమర్శనాస్త్రాలను ప్రయోగిస్తూ.. తీవ్రస్థాయిలో మండిపడ్డారు. నేడు ఇండియా కూటమిలో పప్పు, తప్పు, అప్పు అనే మూడు కొత్త కోతులు ఉన్నాయని విమర్శించారు. కాంగ్రెస్ వివాదాస్పదం చేసిన కశ్మీర్‌కు ప్రధాని మోదీ విముక్తి కల్పించారని, ప్రతిపక్ష పార్టీలు రామునికి వ్యతిరేకమని పేర్కొన్నారు. బీహార్‌లోని దర్భంగాలో సోమవారం జరిగిన బహిరంగ ర్యాలీలో సీఎం యోగి ఆదిత్యనాథ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్, ఆర్జేడీల పనితీరుపై దుమ్మెత్తిపోశారు.వారి పాలనలో రాష్ట్రంలో ఏమి జరిగిందో వివరించారు. ఆర్జేడీ విమర్శల అస్త్రాలను ప్రయోగించారు. వారి గత పాలనలో పేదలకు ప్రాథమిక అవసరాలు, సంక్షేమ ప్రయోజనాలు అందలేని ఆరోపించారు. మహాత్మాగాంధీ చెప్పిన మూడు కోతుల కథను గుర్తుచేస్తూ.. నేడు ఇండి యా కూటమిలో పప్పు, తప్పు, అప్పు అనే మూడు కొత్త కోతులు ఉన్నాయని తెలిపారు. పప్పు నిజం మాట్లాడలేదని, తప్పు సరైనది చూడలేదని, అప్పు నిజం వినలేదని వాటి గుణాలను వివరించారు.కూటమి నేతలు ఎన్‌డీఏ ప్రభుత్వంలో అభివృద్ధిని చూడలేరు, వినలేరు, మాట్లాడలేరని ఆరోపించారు. కశ్మీర్‌ను కాంగ్రెస్ వివాదస్పదం చేసిందని, అయితే దానిని ఉగ్రవాదం నుంచి ప్రధాని మోదీ విముక్తి చేశారని పేర్కొన్నారు. ప్రస్తుతం కశ్మీర్‌లో హిందువుల తోపాటు మిథిల, బీహార్ ప్రజలు కూడా ప్రశాంతంగా ఉంటున్నారని చెప్పారు. ప్రతిపక్ష పార్టీలు రామునికి వ్యతిరేకమని సీఎం యోగి ఆరోపించారు.రామ రథయాత్రను ఆపేందుకు ఆర్జేడీ ప్రయత్నించిందని, అయోధ్యలో రామ భక్తులపై కాల్పులు జరపాలని సమాజ్‌వాదీ పార్టీ ఆదేశించిందని విమర్శించారు. ఆర్జేడీ పాలనలో బీహార్‌లో 70కి పైగా మారణహోమాలు జరిగాయని చెప్పారు. ఈ పార్టీలు ప్రజలను కులాల వారీగా విభజించి, జాతీయ భద్రతను బలహీనపరుస్తున్నాయని ఆరోపించారు.

# బీహార్ అసెంబ్లీ పోరు.. ముగిసిన తొలిదశ ప్రచారం



**బిహార్ నవంబర్ 4,(మనసులోమాట):** అసెంబ్లీ తొలిదశ ఎన్నికల ప్రచార గడువు నేటితో ముగిసింది. 18 జిల్లాల్లోని 121 అసెంబ్లీ స్థానాలకు గురువారం (నవంబర్ 6న ) పోలింగ్ జరగనుంది. అధికార ఎన్డీయే, విపక్ష మహాగఠ్‌బంధన్‌కు చెందిన స్టార్ క్యాం పెయినర్లు, సీనియర్ నేతలు చివరి రోజు ముమ్మర ప్రచారం నిర్వహించారు. జేపీ నడ్డా, రాజ్‌నాథ్ సింగ్, యోగి.. రాహుల్‌గాంధీ, తేజస్వీ యాదవ్ సహా ఆయా పార్టీల అగ్ర నేతలు విస్తృత పర్యటనలతో ప్రచారాన్ని హోరెత్తించారు. భోజ్‌పుర్, గయాలో భాజపా అధ్యక్షుడు జేపీ నడ్డా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పార్టీ స్టార్ క్యాంపెయినర్, రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్.. వైశాలీ, పట్నా, సహర్సా, ముంగేర్ జిల్లాల్లో పర్యటించారు. దర్భంగా, ఈస్ట్ చంపారన్, వెస్ట్ చంపారన్ జిల్లాల్లో కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ దర్భంగాలో ఏర్పాటు చేసిన రోడ్ షోకు భారీ సంఖ్యలో జనాలు హాజరయ్యారు. మరోవైపు భాజపా-ఎన్డీయే మహిళా కార్యకర్తలతో నమో యాప్‌లో ప్రధాని మోదీ మాట్లాడారు. బిహార్‌లో తన ప్రచార సభల్లో రికార్డు స్థాయిలో మహిళలు పాల్గొన్నారని చెప్పారు.లాలూ తాతలు దిగొచ్చినా.. ఆ సొమ్ము దోచుకోలేరు: అమిత్ షామహాగఠ్‌బంధన్ తరఫున కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాహుల్, ఇతర నేతలు గయా, ఔరంగాబాద్‌లలో విస్తృత ప్రచారం నిర్వహించారు. సుల్తాన్‌పుర్, బెగుసరాయ్, ముజఫర్‌పుర్, వైశాలీ జిల్లాల్లో మహాగఠ్‌బంధన్ ముఖ్యమంత్రి అభ్యర్థి తేజస్వీ యాదవ్ సుడిగాలి పర్యటనలు చేశారు. గయాలో సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్ పాల్గొని విపక్ష కూటమికి మద్దతుగా ప్రచారం చేపట్టారు. బిహార్ మొత్తం 243 శాసనసభ స్థానాలకు రెండు దశల్లో పోలింగ్ జరగనుంది. నవంబర్ 6, 11వ తేదీల్లో పోలింగ్.. 14వ తేదీన ఓట్ల లెక్కింపు ఉంటుంది.

# రోడ్డెక్కిన సీఎం.. 'ఎస్ఐఆర్'కు వ్యతిరేకంగా నిరసనలు



**పశ్చిమబెంగాల్ నవంబర్ 4,(మనసులోమాట):** ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)కు వ్యతిరేకంగా పశ్చి మబెంగాల్‌లో తీవ్ర నిరసన వ్యక్తమ వుతోం ది. ఆ ఆందోళనకు ముఖ్యమంత్రి మమతాబెనర్జీ నాయకత్వం వహించారు. మంగళవారం కోల్‌కతా వీధుల్లో నిర్వహించిన భారీ ర్యాలీని ముందుండి నడిపించారు. ఈ సమగ్ర సవరణ భాజపా నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల సంఘం కుమ్మక్కై నిర్వహిస్తోన్న నిశ్శబ్ద రిగ్గింగ్ అని తృణమూల్ కాంగ్రెస్ ఆరోపించిందిబెనర్జీతో పాటు ఆమె మేనల్లుడు అభిషేక్ బెనర్జీ కూడా పాల్గొన్నారు. మొత్తం 3.8 కిలోమీటర్ల మేర ఈ మార్చ్ కొనసాగింది. దాంతో ఆ దారులన్నీ తృణ మూల్ కాంగ్రెస్ కార్యకర్తలతో నిండిపోయాయి. అయితే ఈ నిరసనలపై భాజపా తీవ్రంగా మండిపడింది. భారత రాజ్యాంగ విలువలకు వ్యతిరేకంగా టీఎంసీ వ్యవహరిస్తోందని విమర్శించారు. "మమతా బెనర్జీ దీనిలో లోపాలను ఎత్తి చూపాలనుకుంటే.. సుప్రీంకోర్టును ఆశ్రయించాలి" అని వ్యాఖ్యలు చేశారురెండో దశలో 12 రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)ను చేపట్టనున్నట్లు వెల్లడించింది సంగతి తెలిసిందే "అండమాన్ నికోబార్, ఛత్తీస్‌గఢ్, గోవా, గుజరాత్, కేరళ, లక్షద్వీప్, మధ్యప్రదేశ్, పుదుచ్చేరి, రాజస్థాన్, తమిళనాడు, యూపీ, పశ్చిమబెంగాల్లో జరగనున్న రెండో దశలో 51 కోట్లమంది ఓటర్లు భాగం కానున్నారు" అని తెలిపింది. ఈసీ ప్రకటించినట్టుగా ఈ రోజు (నవంబర్ 4) నుంచి ఈ ప్రక్రియ ప్రారంభమైంది. ఇప్పటికే బిహార్‌లో ఎస్ఐఆర్ పూర్తయిన సంగతి తెలిసిందే. ఎన్డీయే పార్టీలు మినహా ఎన్నికల సంఘం ఓటరు జాబితాల 'ప్రత్యేక సమగ్ర సవరణ' పేరిట భాజపాతో కలిసి ఓట్ల చోరీకి ప్రయత్నిస్తోందని విపక్ష కాంగ్రెస్ పార్టీ ఆరోపిస్తోంది. గత కొన్నేళ్లుగా దేశంలో జరుగుతున్న అన్ని ఎన్నికల్లో ఇదే విధంగా ఓట్ల చోరీ జరిగిందని ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శలు చేసిన సంగతి తెలిసిందే.

# లాలూ తాతలు దిగొచ్చినా.. ఆ సొమ్ము దోచుకోలేరు: అమిత్ షా



**బీహార్,నవంబర్ 4,(మనసులోమాట):** జంగిల్‌రాజ్ (ఆటవిక పాలన) తిరిగి రావద్దంటే ఎన్డీఏ కూటమిని గెలిపించాలని కేంద్రమంత్రి అమిత్ షా బిహార్ ఓటర్లను కోరారు. దర్భాంగాలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న అమిత్‌షా మాట్లాడుతూ.. ఇటీవల బిహార్ ప్రభుత్వం మహిళల ఖాతాల్లో జమ చేసిన రూ.10వేలను ఉపసంహరించుకోవాలని ఆర్జేడీ నేతలు ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయడాన్ని తప్పుబట్టారు. ఆ సొమ్మును ఆర్జేడీ నేతలు దోచుకోవాలని చూస్తున్నారంటూ ధ్వజమెత్తారు. లాలూ తాతలు దిగొచ్చినా.. ఆ సొమ్మును దోచుకోలేరన్నారు బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో మోదీ-నీతీశ్ అభివృద్ధి మోడల్‌కు, ఆర్జేడీ, జంగిల్‌రాజ్‌కు మధ్య పోటీ జరుగుతోందని అమిత్ షా అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం బిహార్‌ను సమగ్ర అభివృద్ధి వైపు నడిపిస్తుందన్నారు. బిహార్‌లో ఎన్డీఏ తిరిగి అధికారంలోకి వస్తే 'మిథిలాంచల్'కు సాగునీరు అందించడానికి, ఆ ప్రాంతంలో వరదలను అరికట్టడానికి, కోషి నది నీటిని ఉపయోగించుకోవడానికి మొత్తం రూ.26,000 కోట్ల బడ్జెట్ కేటాయిస్తామన్నారుఎన్డీఏతోనే బిహార్ అభివృద్ధి.. రాజ్‌నాథ్ సింగ్ఎన్డీఏ ప్రభుత్వ పాలనలోనే బిహార్ అభివృద్ధి బాటలో నడుస్తుందని కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. వైశాలి జిల్లాలో నిర్వహించిన ఎన్నికల ర్యాలీలో రాజ్‌నాథ్ మాట్లాడుతూ.. ఆర్జేడీ నేతలు తప్పుడు హామీలతో ప్రజలను మభ్యపెట్టడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. అధికారంలోకి వస్తే ప్రతి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వడానికి కావాల్సిన డబ్బు వారికి ఎక్కడినుంచి వస్తుందని ప్రశ్నించారు. యూపీఏ పాలనలో, కేంద్రం బిహార్‌కు రూ.2 లక్షల కోట్లు మాత్రమే ఇచ్చిందని.. ఎన్డీఏ పాలనలో మోదీ ప్రభుత్వం పదేళ్లలో రూ.15 లక్షల కోట్లు విడుదల చేసిందన్నారు. రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి చేయడం గురించి ఎన్డీఏ మాత్రమే ఆలోచించగలదని ఆర్జేడీ కాదని విమర్శించారు.

# ఖర్గేజీ.. రాహుల్ పెళ్లి ఎప్పుడో చెప్పండి: భాజపా సెటైర్లు



: బిహార్ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ సమీపిస్తోన్న వేళ రాజకీయ వేడి ముదురుతోంది. ప్రధాన పార్టీల నేతల విమర్శలు, ప్రతి విమర్శలు మరింత పదునెక్కుతున్నాయి. ఇటీవల కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతూ.. 'బేటే కి షాదీ' అంటూ ప్రధాని మోదీపై విమర్శలు చేశారు. దీనిపై కేంద్రమంత్రి గిరిరాజ్ సింగ్ స్పందిస్తూ.. కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ పెళ్లి ఎప్పుడంటూ వ్యంగ్యాస్త్రాలు గుప్పించారు. అసలేం జరిగిందంటే..ఎన్నికల ప్రచారంలో భాగంగా ఖర్గే సోమవారం రాజా పకర్‌లో మాట్లాడుతూ ప్రధాని మోదీ పై విమర్శలు చేశారు. "పంచాయతీ దగ్గర్నుంచి.. పార్లమెంట్ వరకు ఎన్నిక ఏదైనా ప్రధాని మోదీ బిజీబిజీగా ప్రచారం చేస్తూనే ఉంటారు. ఇప్పుడు బిహార్‌లో కూడా కుమారుడి పెళ్లి అన్నట్లుగా తిరుగుతూనే ఉన్నారు. ప్రజలు ఎన్నిసార్లు కేవలం మోదీ ముఖాన్ని చూసి ఓట్లు వేస్తారు" అంటూ కాంగ్రెస్ అధ్యక్షుడు విమర్శించారు.ఖర్గే వ్యాఖ్యలపై భాజపా నేతలు తీవ్రంగా మండిపడుతున్నారు. మోదీపై అనుచిత విమర్శలు సరికాదంటూ దుయ్యబడుతున్నారు. ఈ క్రమంలోనే కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్ దీనిపై ఎక్స్‌లో చేసిన పోస్ట్ వైరల్‌గా మారింది. "ఖర్గేజీ మీ కాంగ్రెస్ యువరాజు (రాహుల్ గాంధీని ఉద్దేశిస్తూ) పెళ్లి ఎప్పుడైనా జరిగితే పిలవండి. దానికి మేం కచ్చితంగా హాజరవుతాం" అంటూ వ్యంగ్యాస్త్రాలు గుప్పించారు.బిహార్‌లో నవంబరు 6న తొలిదశ పోలింగ్ జరగనుంది. మొదటివిడతకు మంగళవారం సాయంత్రంతో ఎన్నికల ప్రచారం ముగియనుంది. ఈ క్రమంలోనే నేతల ప్రచార జోరు హోరందుకుంది. ఆర్జేడీ-కాంగ్రెస్ కూటమి మళ్లీ అధికారం చేపడితే బిహార్‌లో మళ్లీ జంగిల్ రాజ్ వస్తుందని ప్రధాని మోదీ సహా ఎన్డీయే నేతలు దుయ్యబడుతున్నారు. ఈ విమర్శలకు కాంగ్రెస్, ఆర్జేడీ నేతలు కూడా ఘాటుగానే బదులిస్తున్నారు. ఎన్డీయే తిరిగి అధికారంలోకి వచ్చినా.. నీతీశ్‌కుమార్‌ను మాత్రం మళ్లీ ముఖ్యమంత్రిని చేయదని ఖర్గే ఆరోపించారు. మోదీని ఎవరైనా ధైర్యంగా ప్రశ్నించడానికి సాహసం చేస్తే వారిపై దేశద్రోహులుగా ముద్ర వేస్తారని మండిపడ్డారు.

# నాకు ఏం జరిగిందో గుర్తులేదా..? థరూర్‌ను హెచ్చరించిన భాజపా నేత

**దిల్లీ,నవంబర్ 4,(మనసులోమాట):** వారసత్వ రాజకీయాలు భారత ప్రజాస్వామ్యానికి తీవ్రమైన ముప్పును కలిగిస్తున్నాయని కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్ చేసిన వ్యాఖ్యలు చర్చకు దారితీశాయి. దీనిపై భా జపా నేత షెహజాద్ పూనావాలా స్పందించారు. 'నాకు ఏం జరిగిందో మీకు గుర్తులేదా..?' అని హెచ్చరిం చారు. "దశా బ్దాలుగా ఒకే కుటుంబం దేశ రాజకీయాలను శాసిస్తోంది. నెహ్రూ-గాంధీ వంశ ప్రభావం స్వాతంత్ర్య పోరాటంతో ముడిపడి ఉంది. అయితే.. రాజకీయ నాయకత్వమనేది పుట్టుకతో వచ్చే హక్కు అనే ఆలోచననూ ఇది స్థిరపరిచింది. ప్రతి పార్టీ, ప్రాంతం, స్థాయిలోనూ ఇది చొచ్చుకుపోయింది" అని థరూర్ ఒక మీడియా కథనంలో రాసుకొచ్చారు. బిజూపట్నాయక్-నవీన్ పట్నాయక్, బాల్ ఠాక్రే- ఉద్ధవ్ ఠాక్రే- ఆదిత్య ఠాక్రే, ములాయం సింగ్ యాదవ్- అఖిలేశ్ యాదవ్, షేక్



అబ్దుల్లా- ఒమర్ అబ్దుల్లా, కరుణానిధి- ఎంకే స్టాలిన్-ఉదయనిధి వంటి ఉదాహరణలు ప్రస్తావించారు. రాజకీయాల్లో ప్రతిభను ప్రోత్సహించాల్సిన సమయం ఆసన్నమైందని చెప్పారు.దీనిపై భాజపా నేత పూనావాలా ఎక్స్ వేదికగా స్పందించారు. "థరూర్ నిప్పుతో చెలగాట మాడుతున్నారు. ఆయన నేరుగా నెపోకిడ్స్ (రాజకీయ వారసులు) గురించి ప్రస్తావించారు. 2017లో వారసత్వం ద్వారా రాజకీయాల్లోకి వచ్చిన రాహుల్ గాంధీని నేను ప్రశ్నించినప్పుడు నాకు ఏం జరిగిందో మీకు గుర్తులేదా సర్..? నేను మీకోసం ప్రార్థిస్తున్నాను. ఆ కుటుంబం ప్రతీకారంతో వ్యవహరిస్తుంది" అని గాంధీ కుటుంబాన్ని ఉద్దేశించి వ్యాఖ్యలు చేశారు. ఆ ఏడాది కాంగ్రెస్‌లో జరిగిన అంతర్గత ఎన్నికల ప్రక్రియను పూనావాలా ప్రశ్నించారు. రాహుల్‌ను కాంగ్రెస్ అధ్యక్షుడిగా నియమించాలని ముందే నిర్ణయించుకున్నారని, హస్తం పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం అనేది బూటకమంటూ చేసిన విమర్శలు తీవ్ర చర్చకు చేరి, పార్టీ అధికార ప్రతినిధిగా నియమితులయ్యారు.

# బావిలో పడిన నాలుగు ఏనుగులు.. సహాయక చర్యలు ప్రారంభం

**ఛత్తీస్‌గఢ్,నవంబర్ 4,(మనసులోమాట):** ఛత్తీస్‌గఢ్‌లో నాలుగు ఏనుగులు ప్రమాదవశాత్తూ బావిలో పడిపోయాయి. దీంతో వాటిని సుం్క్షితంగా బయటకు తీసుకొచ్చేందుకు అటవీ అధికారులు సహాయక చర్యలు ప్రారంభించారు. ఛత్తీస్‌గఢ్‌లోని బర్న వాపారా వన్యప్రాణుల సంరక్షణ కేంద్రంలో ఈ ఘటన చోటు చేసుకుంది. హార్డీ గ్రామంలోని ఓపెన్ బావిలో ఏనుగులు పడ పోయినట్లు స్థానికులు గుర్తించారు. దీంతో వెంటనే అట వీశాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు. ఈ క్రమంలో అధికారులు సహాయక



చర్యలు ప్రారంభించారు. వాటిని సురక్షితంగా బయటకు తీసుకువచ్చేందుకు ప్రయత్నాలు కొనసాగుతున్నాయని ప్రధాన సంరక్షణాధికారి అరుణ్ కుమార్ పాండే పేర్కొన్నారు. ఈ ఘటన నేపథ్యంలో అది. కారులు అప్రమత్తమయ్యారు.

# నక్సల్స్ ఇలాకాలో సినిమా షూటింగ్



**ఛత్తీస్‌గఢ్,నవంబర్ 4,(మనసులోమాట):** ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్ ప్రాంతంలో ఉన్న అబూజ్‌మడ్ ఒకప్పుడు తుపాకీ మోతలతో దద్దరిల్లేది. అక్కడి సహజ అందాలు, దట్టమైన అడవులు, చూడచక్కని కొండ ప్రాంతాలు, పచ్చిక బయళ్లు దశాబ్దాలపాటు రక్తమోడాయి. నక్సల్స్ కార్యకలాపాల కారణంగా ఆ ప్రాంతంలో హింస, భయం రాజ్యమేలాయి. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ కగార్‌తో ఇప్పుడా ప్రాంతంలో ప్రశాంత పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో ఈ ప్రాంతంలోని మాస్‌పుర్ సినిమా షూటింగ్‌లతో కళకళలాడుతోంది. అక్కడ దండా కోటుమ్ అనే సినిమా చిత్రీకరణ సాగుతోంది. మాస్‌పుర్‌కు 200 మీటర్ల దూరంలో పోలీస్ క్యాంపు కొనసాగుతోంది. దీంతో సినిమా షూటింగ్‌లు స్వేచ్ఛగా జరుగుతున్నాయి.

# అమెరికాలో హైర్ బిల్లు అమల్లోకి వస్తే.. భారత ఆర్థిక వ్యవస్థకు ఇబ్బందే: కాంగ్రెస్



**అమెరికా,నవంబర్ 4,(మనసులోమాట):** అమెరికాలో ప్రతిపాదించిన అంతర్జాతీయ ఉపాధి తరలింపు నిలిపివేత (హైర్) చట్టంపై కాంగ్రెస్ పార్టీ ఆందోళన వ్యక్తం చేసింది. ఇది భారత ఆర్థిక వ్యవస్థను దెబ్బతీస్తోందని ఆ పార్టీ సీనియర్ నేత జైరాం రమేశ్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్టు పెట్టారు. అమెరికా కాంగ్రెస్‌లో ప్రవేశపెట్టిన ఈ హైర్ బిల్లు సెనెట్ కమిటీ ఆన్ ఫైనాన్స్‌కు పంపినట్లు రమేశ్ పేర్కొన్నారు. దీని ప్రకారం.. అమెరికాలో ఉండే ఓ వ్యక్తి ఔట్ సోర్సింగ్ కింద విదేశీయులను ఉద్యోగులుగా నియమించి వారికి జీతాలు చెల్లించాల్సి వస్తే ఆ మొత్తంలో 25శాతం ప్రభుత్వానికి పన్ను కట్టాల్సి ఉంటుందన్నారు. ఇది అమల్లోకి వస్తే.. భారత్‌పై తీవ్ర ప్రభావం ఉంటుందన్నారు. ఈ బిల్లు భారత ఐటీ సేవలు, బిజినెస్ ప్రాసెస్ ఔట్‌సోర్సింగ్ కన్సల్టింగ్, జీసీసీ (గ్లోబల్ కేపబిలిటీ సెంటర్)పై ప్రత్యక్షంగా ప్రభావం చూపుతుందన్నారు. ఐర్లాండ్, ఇజ్రాయెల్, ఫిలిప్పీన్స్ వంటి ఇతర దేశాలు కూడా దీనికి ప్రభావితమ వుతా యన్నారు. కానీ, ఎక్కువ ప్రభావం మన దేశం పైనే ఉంటుందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఈ బిల్లుకు ఆమోదం లభించవచ్చు.. లభించకపోవచ్చన్నారు. ఇది ఆలస్యమయ్యే అవకాశం కూడా ఉందన్నారు. బ్లూకాలర్ ఉద్యోగాలు చైనాకు తరలిపోయిన నేపథ్యంలో.. వైట్‌కాలర్ ఉద్యోగులు కూడా భారత్‌కు వెళ్లిపోకుండా ఉండేందుకే ఈ బిల్లును ప్రతిపాదించినట్లు తెలుస్తోందన్నారు. ఈ క్రమంలో అమెరికా- భారత్ ఆర్థిక సంబంధాలు ఇంతగా దెబ్బతింటాయని ఏడాదిక్రితం ఎవరూ ఊహించలేదన్నారు. దీనికి హైర్ బిల్లు మరో ఉదాహరణగా అభివర్ణించారు. అమెరికాలో అందించే సేవల కోసం విధులు నిర్వహించే విదేశాల్లోని ఉద్యోగుల జీతభత్యాల మొత్తాలపై 25 శాతం సుంకం విధించాలనేది ఈ చట్టం ప్రతిపాదన. అక్టోబరు 6న సెనెటర్ బెర్నీ మోరెనో దీన్ని సెనెట్‌లో ప్రవేశపెట్టారు. ఇది భారత్‌కు తీవ్ర నష్టమని ఆర్‌బీఐ మాజీ గవర్నర్ రఘురాం రాజన్ పేర్కొన్నారు. హైర్ చట్టం అమల్లోకి వస్తే అన్నిరకాల అవుట్‌సోర్సింగ్ సేవల పైనా సుంకాలు విధించే అవకాశం ఉందన్నారు.

# ఆఫ్ఘనిస్తాన్‌లో భారీ భూకంపం ఏడుగురు మృతి

**ఆఫ్ఘనిస్తాన్ నవంబర్ 4,(మనసులోమాట):** ఆఫ్ఘనిస్తాన్‌లో భారీ భూకంపం సంభవించింది. ఉత్తర ఆఫ్ఘాన్ నగరం మజార్-ఎ షరీఫ్ సమీపంలో రిక్టర్ స్కేల్‌పై దీని తీవ్ర త 6.3 గా నమోదైంది. ఖుల్మ్ సమీపంలో భూకంప కేంద్రం ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఈ విపత్తు కారణంగా ఏడు గురు ప్రాణాలు కోల్పోగా, 150 మందికి పైగా గాయపడ్డారని స్థానిక అధికారులు పేర్కొన్నారు. అనేకమంది శిథిలాల్లో చిక్కుకున్నారన్నారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు వెల్లడించారు. యూఎస్ జియోలాజికల్ సర్వే వివరాల ప్రకారం ఖుల్మ్ సమీపంలో భూకంప కేంద్రం ఉన్నట్లు వెల్లడైంది. 28 కిలోమీటర్ల లోతులో అది కేంద్రీకృతమై ఉంది. దీంతో సమీప ప్రాంతాల్లో ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు. ఘోర విపత్తు కారణంగా మజార్-ఎ షరీఫ్ సహా ఇతర ప్రాంతాలు తీవ్రంగా ప్రభావితమైనట్లు సమాచారం. భూకంపం కారణం గా పలు గ్రామాల్లోని ఇళ్లు పూర్తిగా నేలమట్టమయ్యాయని ఆ దేశ జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ అధికారులు వెల్లడించారు. ఈ విపత్తు ధాటికి పలు కుటుంబాలు కకావికలమైనట్లు తెలిపారు. భూకంప ప్రభావిత ప్రాంతాల్లో శిథిలాల కింద చిక్కుకున్న వారిని రక్షించడానికి సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.



# స్టెర్లిటామాక్ పెట్రోకెమికల్ ప్లాంట్‌పై ఉక్రెయిన్ డ్రోన్ దాడి



**మాస్కో నవంబర్ 4,(మనసులోమాట):** రష్యాలోని స్టెర్లిటామాక్ పెట్రోకెమికల్ ప్లాంట్‌పై ఉక్రెయిన్ దాడికి దిగింది. ఈ దాడిలో ప్లాంట్ పాక్షికంగా కూలిపోయినట్లు అధికారులు తెలిపారు. అయితే ఎవరికి ఎటువంటి గాయాలు కాలేదని వెల్లడించారు. ఆసమయంలో ప్లాంట్‌లో ఐదుగురు కార్మికులు ఉన్నారని అన్నారు.ఉరల్స్ పర్వతాల్లో ఉక్రెయిన్ సరిహద్దు నుండి సుమారు 1500కి.మీ దూరంలో ఉన్న బాష్కోర్టోస్టాన్ ప్రాంతంలోని ప్లాంట్‌పై దాడి జరిగిందని, అయితే ప్రస్తుతం అంతరాయం లేకుండా పనిచేస్తోందని బాష్కోర్టోస్తాన్ ప్రాంత అధ్యక్షులు రాడి ఖబిరోవ్ టెలిగ్రామ్ మెసేజింగ్ యాప్‌లో తెలిపారు. సోమవారం అర్ధ రాత్రి నుండి ఉక్రెయిన్ డ్రోన్లతో విరుచుకు పడిందని, ఈ ప్రాంతంలో రెండు డ్రోన్లను సైన్యం ధ్వంసం చేశాయని ఖబిరోవ్ తెలిపారు. బాష్కోర్టోస్తాన్ ప్రాంతంపై రెండు డ్రోన్లతో పాటు రష్యాలోని మరో ఏడు ప్రాంతాలపై దాడికి దిగిన 83 డ్రోన్లను తమ రక్షణ వ్యవస్థ ఎదుర్కొందని రష్యా రక్షణ మంత్రిత్వ శాఖ తెలిపిందిఉక్రెయిన్ రష్యాపై దాడులను వేగవంతం చేసింది. దీర్ఘశ్రేణి డ్రోన్‌లు, మిసైల్స్‌తో హబ్‌లపై దాడికి దిగుతోంది. ఈ దాడులను ఉగ్రవాదపు చర్యగా రష్యా అభివర్ణించింది.

# నైజీరియాలో అమెరికా దాడులు?



**వాషింగ్టన్ నవంబర్ 4,(మనసులోమాట):** నైజీరియాలో దాడులకు అమెరికా సిద్ధపడుతుందా? అక్కడి వనరులపై ట్రంప్ కన్నుపడిందా? అంటే అవుననే సమాధానమే వినిపిస్తోంది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సోషల్ మీడియా ట్రూత్‌లో "నైజీరియా ప్రభుత్వం క్రైస్తవులను చంపడానికి అనుమతిస్తూనే ఉంది. అక్కడి ఇస్లామిక్ మిలిటెంట్ గ్రూపులు క్రిస్టియన్లపై దాడులు చేస్తున్నాయి. అమెరికా వెంటనే అన్ని సహాయాలను నిలిపేస్తుంది. ఇప్పుడు అమెరికా సైన్యం ఆ దేశంలోకి వెళ్లి ఇస్లామిక్ ఉగ్రవాదులను పూర్తిగా తుడిచిపెట్టే అవకాశం ఉంది" అని పేర్కొన్నారు. దీంతో నైజీరియా ఉలిక్కిపడింది. ఆఫ్రికా ఖండంలో 230 మిలియన్ల అత్యంత జనాభా కలిగిన దేశం నైజీరియా. ఈ జనాబాలో ముస్లింలు, క్రైస్తువులు దాదాపుగా సమానంగా ఉన్నారు. సాయుధ గ్రూపుల ఘర్షణలో అనేక మంది ముస్లిములు అధిక సంఖ్యలో మృతి చెందారు. బొకోహారం వంటి ఉగ్రవాద ముఠాల వల్ల అన్ని మతాలవారు మరణిస్తున్నారు. క్రైస్తవులే లక్ష్యం అనేదానికి స్పష్టమైన ఆధారాలు లేవు. నైజీరియా అధ్యక్షుడు బోలా అహ్మద్ టినుబు ట్రంప్ వ్యాఖ్యలను తిరస్కరించారు. తమ దేశంపై మత పరంగా అసహనం వ్యక్తం చేయడం సరికాదన్నారు. తమ ప్రభుత్వం నైజీరియన్లకు మతపరమైన స్వేచ్ఛ కోసం, వారి విశ్వాసాలను కాపాడటానికి కృషి చేస్తుందని పేర్కొన్నారు. పౌరులకు భద్రతను ప్రభుత్వం కల్పిస్తుందని, తీవ్రవాద అంతానికి అమెరికాతో సహా అంతర్జాతీయంగా కలిసి పనిచేస్తామని వెల్లడించారు. నైజీరియాలో సామూహికంగా క్రైస్తవులను హత్యలు చేస్తున్నందున మత స్వేచ్ఛను ఉల్లంఘించే దేశంగా గుర్తించాలని అమెరికా సెనేటర్ టెడ్ క్రూజ్ గత వారం కాంగ్రెస్‌లో ప్రకటించిన తరువాత ట్రంప్ ఈ బెదిరింపులకు చేయడం గమనార్హం. ట్రంప్ ఉద్దేశం వేరని, రక్షణ సాంకేతికత, పునరుత్పాదక ఇంధనం, విద్యుత్ వాహకాల తయారీకి అవసరమైన లిథియం, కోబాల్ట్, రాగి, లాందనం, నియోడైమియం, ప్రసోడైమియం వంటి కీలక ఖనిజ నిక్షేపాలు నైజీరియాలో ఉన్నాయని వాటి కోసమే ట్రంప్ బెదిరింపులని పలువురు విశ్లేషిస్తున్నారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# సంపాదకీయం

## అంపశయ్యపై ఫీజు పథకం!

పేద, బడుగు, బలహీన వర్గాలకు ఉచితంగా ఉన్నత విద్యను అం దించాలనే సదుద్దేశంతో తెచ్చిన పథకమే 'ఫీజు రీయింబర్స్‌మెంట్'. 2008లో అప్ప టి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రారంభించిన ఈ పథకం ఎంతోమంది పేద పిల్లలకు విద్యాప్రదాయినిగా మారింది. ఇంజనీరింగ్, మె డిసిన్, ఫార్మసీ లాంటి వృత్తి విద్యా కోర్సు లు ఆర్థికంగా బలహీనంగా ఉన్న వర్గాలకు అందని ద్రాక్షగా ఉన్న సమయంలో 'ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం' ఆయా వర్గాల పిల్లలకు వరంగా మారిందనడంలో అతిశయోక్తి లేదుఎంతోమంది పేద విద్యార్థుల ను ఇంజనీర్లుగా, డాక్టర్లుగా తీర్చిదిద్దిన ఘనత ఈ పథకానికి సొంతం. అలాంటి గొప్ప నేపథ్యం ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం.. నిధుల జాప్యం విడుదల తో ఇవాళ అంపశయ్యపై ఉన్నదా? అనే అనుమానం కలుగుతున్నది. తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 90 శాతం మంది వి ద్యార్థులు ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ, మైనార్టీ వర్గాలకు చెందిన వారే ఉన్నారు. వీరంతా ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకంపై ఆధారపడి ఉన్నత విద్యను అభ్యసిస్తున్నారుగత నాలుగైదు సంవత్సరాలుగా విద్యార్థులకు అందించాల్సిన దాదాపు రూ. 8500 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలు గుట్టలా పేరుకుపోయాయి. ఈ బకాయిలను చెల్లించకుండా ప్రభుత్వం మీనమేషాలు లెక్కిస్తున్నది. ప్రభుత్వ అసమర్థత కారణంగా లక్షల మంది విద్యా ర్థులు ఇబ్బందులకు గురవుతున్నారు. బ కాయిల కారణంగా విద్యను మధ్యలోనే చాలించాల్సిన దుస్థితి ఏర్పడింది. ఆవేదనలో విద్యార్థులపభుత్వం ఏ విద్యాసంవత్సరానికి సం బంధించిన నిధులు ఆ విద్యా సంవత్సరంలో విడుదల చేయకపోవడం వల్ల బకా యిలు పేరుకుపోతున్నాయి. దీని మూలం గా ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలు విద్యార్థుల నుంచి బలవంతంగా ఫీజు వసూళ్ల కు పాల్పడుతున్నాయి. ఫీజు క్లియర్ చేయకపోతే సర్టిఫికెట్లు ఇచ్చేది లేదని తెగేసి చెబుతున్నాయిదీని మూలంగా డిగ్రీ, పీజీ లు పూర్తి చేసిననప్పటికీ సర్టిఫికెట్లు లేక విద్యార్థులు పై చదువులకు అడ్మిషన్లు పొందలేక, ఉద్యోగాలు పొందలేక ఆవేదన చెందుతున్నారు. కుటుంబ పోషణ కోసం చిన్నా చితక ఉద్యోగాలు చేసుకుంటూ జీవ నం కొనసాగిస్తూ ప్రభుత్వ అసమర్థత కు బలవుతున్నారు. పేద విద్యార్థులను ఉ న్న త విద్యావంతులుగా తీర్చిదిద్దాలనే ఉద్దేశం తో మా కాంగ్రెస్ ప్రభుత్వం ఉమ్మడి ఆం ధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఫీజు రీయింబర్స్‌మెం ట్ పథకాన్ని తీసుకొచ్చిందని, అలాం టి ప థకాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం నీరుగార్చిందని ఎన్నికల ప్రచారంలో నేటి సీఎం రే వంత్‌రెడ్డి ఆరోపించారు.మా ప్రభుత్వం ఏ ర్పడితే బకాయిల్ని విడుదల చేసి ఇంకా గొప్పగా పథకాన్ని అమలు చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. తీరా కాంగ్రెస్ ప్రభు త్వం వారు చెప్పుకుంటున్న ప్రజా ప్రభు త్వం ఏర్పడి దాదాపు రెండు సంవత్సరా లు గడుస్తున్నప్పటికీ ఫీజు బకాయిలు వి డుదల చేయకపోవడంతో అవి కుప్పలా పెరిగిపోతూనే ఉన్నాయి. గ్రీన్ ఛానల్ ఏ ర్పాటు చేసి నెలనెలా రీయింబర్స్‌మెంట్ పథకానికి నిధులు విడుదల చేస్తామని ప్ర భుత్వం ఏర్పడిన కొత్తలో సీఎం చేసిన వా గ్దానం అటకెక్కింది. హామీలు గాలికదసరా పండుగకు ముందు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి బట్టి విక్రమార్క ప్రైవేట్ కళాశాలల యజమాన్య బృందంతో మాట్లాడారు. 'ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయ డానికి ప్రభుత్వం దగ్గర రూపాయి లేదని, సంక్షేమ పథకాలకే నిధులు కరువయ్యాయని వ్యాఖ్యానించినట్లు సామాజిక మా ధ్యమాల్లో వార్తలు వినిపించాయి. బకాయిలు చెల్లించేందుకు అధికార ప్రభుత్వమే రూపాయి లేదనడం చూస్తుంటే ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ పథకాలను ప్రభుత్వం ఎత్తివేయాలనే యోచన లో ఉన్నట్లుగా అనిపిస్తున్నది.ఈ నేపథ్యం లో ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయి లు వెంటనే విడుదల చేయాలని విద్యార్థులు కోరుతున్నారు. ఫీజులు చెల్లించక పోవడంతో కాలేజీ యాజమాన్యాలు సర్టిఫికెట్లు ఇవ్వకపోవడంతో తమ జీవితాలు గం దరగోళంలో పడ్డాయని విద్యార్థులు రోడ్డెక్కి నిరసనలు వ్యక్తం చేస్తున్నారు. అయినప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వంలో మా త్రం ఎలాంటి చలనం రావడం లేదు. ప్ర జాస్వామ్యయుతంగా నిరసన తెలియజేసే హక్కు ను కూడా హరిస్తూ.. విద్యార్థులపై, విద్యార్థి సంఘాల నాయకులపై అక్రమ కే సులు బనాయిస్తూ, విద్యార్థి ఉద్యమాలపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతున్నదిగందరగోళంమరోవైపు ఫీజుల బకాయిలు విడుదల చేయకపోవడంతో ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు తమ విద్యాసంస్థలను నడపలేకపోతున్నామని, సిబ్బందికి జీతా లు ఇవ్వలేని స్థితిలో ఉన్నామని ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. విద్యార్థులు కూడా ఫీ జులు చెల్లించలేని స్థితిలో ఉండడంతో వెంటనే ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలు విడుదల చేయాలని డి మాండ్ చేస్తూ ప్రైవేటు ఉన్నత విద్యాసంస్థల సమాఖ్య (ఎఫ్ఏటీహెచ్ఐ) కాలేజీల ను నిరవధికంగా బంద్ చేస్తామని దసరా పండుగ ముందు హెచ్చరించాయి.నిరవధిక బంద్‌పై వెంటనే స్పందించిన సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క విడతల వారీగా వారం రోజుల్లో 600 కో ట్లు విడుదల చేసి, దీపావళి నాటికి మరో 600 కోట్లు విడుదల చేస్తామని హామీ ఇవ్వడంతో ఎఫ్ఏటీహెచ్ఏ బంద్‌ను విరమించుకుంది.



డాక్టర్ కంచర్ల అచ్యుతరావు
ఎడిటర్, మనసులో మాట దిన పత్రిక

# ఛత్ రైలు.. వలస వెతల బండి!



%స్పెషల్ ఛత్ ట్రైన్.. బీహార్‌లో ప్రతి ఏడాది నిర్వహించే ఛత్ పండుగ కోసం రైల్వే శాఖ ప్రతి ఏడాది ప్రత్యేకంగా నడుపుతుంది. బీహార్ నుండి దేశం నలుమూలలకి వలసవెళ్లిన కార్మికులు తిరిగి తమ రాష్ట్రానికి చేరుకోవడానికి ఈ రైలు వారధిలా ఉపయోగపడుతుంది. ఆయా రాష్ట్రాల నుండి 4 నుండి 5 రోజులు అంతకంటే ఎక్కువ రోజులు ప్రయాణించి మరీ వలసదారులు బీహార్ చేరుకుంటారు. ప్రతి ఏడాది ఇదే జరుగుతుంది. అయితే ఈసారి మాత్రం ఈ రైలు కేవలం పండుగ కోసమే కాదు, అంతకంటే ముఖ్యమైన దాని గురించి నడుపుతున్నారు. నవంబరు 6న బీహార్‌లో ఎన్నికలు జరుగుతున్నాయి. ఈ సందర్భంలో ఆ రైలులో ప్రయాణిస్తున్న వలసదారులు తమ రాష్ట్రం గురించి, వాళ్ల కుటుంబాల గురించి మాట్లాడారు. ఒక్కొక్కరిది ఒక్కో కథ. అందరిదీ ఒకటే గాథఛత్ ట్రైన్‌ని 'వలసదారుల రైలు' అని కూడా పిలవచ్చు. ఎందుకంటే ఈ రైలులో ప్రయాణించే వాళ్లంతా వలసదారులే కాబట్టి. వీళ్ల గురించి తెలుసుకోవాలంటే రైలు ఎక్కడానికి ముందు నుండి మొదలుపెట్టాలి. బీహారీల కోసం వేసిన ఈ ప్రత్యేక రైలు కోసం గంటల తరబడి వాళ్లు క్యూలైన్లో నిల్చుంటారు. సామాన్లు భద్రపరుచుకోవడానికి సూట్‌కేసులు, బ్యాగులు వంటివేవీ వారి దగ్గర ఉండవు. నీళ్లకు వాడే డ్రమ్ముల్లో బట్టలు, సామాను పెట్టుకుంటారు. నెత్తిమీద, భుజం మీద వాటిని మోసుకుంటూ స్టేషనులో ఒక బ్లాక్ నుండి మరో బ్లాక్‌కి పరుగెడుతుంటారు. వ్యయప్రయాసలు పడి రైలు ఎక్కినా ప్రయాణించిన అన్ని రోజులూ చాలామంది నిలబడే ఉంటారు. రోజుల తరబడి తినరు. టాయిలెట్‌కి వెళ్లడం అసలు ఊహించలేమనోజ్ చౌదరి (27) పూణెలో ఓ ఫ్యాక్టరీలో పని చేస్తున్నాడు. బీహార్ సహస్ర జిల్లాలో ఉంటున్న తన గ్రామానికి చేరుకోవడానికి రైలు ఎక్కాడు. అతని ప్రయాణంలో మొత్తం మూడు రైళ్లు మారాలి. ఒక బస్సు ఎక్కాలి. ఊళ్లో తన కోసం భార్య, పిల్లలు, ముసలి తల్లిదండ్రులు ఎదురుచూస్తుంటారు. వాళ్లందరికీ మనోజ్ ఒక్కడే ఆదరువు. అతను తీసుకొచ్చే మొత్తంతోనే ఆ కుటుంబం అతను లేని రోజులని కూడా గడపాలి. ఇదంతా మనోజ్‌కి బాగా తెలుసు. అయినా ఏడాదికి రెండుసార్లు మాత్రమే బీహార్‌కి వస్తాడు. అంతకుమించి ప్రయాణించే స్థోమత అతనికి లేదు. పనిచేసే చోట సెలవులు కూడా మంజూరుకావు. ఈ ప్రయాణం గురించి మనోజ్ ఇలా చెప్పాడు. 'నాలుగు రోజుల నా ప్రయాణంలో రెండు సార్లు ఆహారం తీసుకున్నాను. నిద్ర పోలేదు. అయితే చివరిరోజు కాస్త సీటు దొరికింది. అదే చాలు అనుకున్నాను. ఎందుకంటే చాలామందికి అది కూడా దొరకదు. అలా నిల్చునే ప్రయాణిస్తారు. కాలు కదిపే చోటు లేక యూరిన్‌కి వెళ్లకుండా 30 గంటలు ఉండిపోయాను. ఇప్పుడే కాదు. ప్రతిసారీ ఇదే జరుగుతుంది' అంటున్న మనోజ్ రూ.700ల రోజువారీ కూలికి పనిచేస్తున్నాడరైలు దిగి రైలు మారడం కూడా వీళ్లకి పెద్ద ప్రహసనం. రాజ్‌గిరి ఎక్స్‌ప్రెస్ కోసం ఎదురుచూస్తున్న క్రమంలో బ్లాక్ నెం 4 దగ్గరకి వస్తోన్న ఆ రైలుని అందుకోవడం కోసం సామాను, బట్టలు ఉన్న డ్రమ్ములని నెత్తిమీద మోసుకుంటూ వందలమంది అటువైపు పరుగులు పెట్టారు. వారిలో మనోజ్ ఒకడు. ట్రైన్‌ని చేరుకున్న వారు సీట్ల కోసం కిటికీల గుండా, ఎమర్జెన్సీ అద్దాలు పగలుకొట్టి మరీ వెళ్లడం టీవీ స్క్రీన్లపై సోషల్ మీడియా వీడియోల్లో ప్రతిసారి కనిపిస్తుంచెన్నై, బెంగళూరు, పూణె, ఢిల్లీ, హైద్రాబాద్, గురుగావ్ తదితర ప్రాంతాల నుండి బీహార్‌కి చేరుకునే వలసదారులందరిదీ ఇదే పరిస్థితి! ట్రైన్ కోసం వేచి ఉండడం, సీట్ల కోసం పరుగులు పెట్టడం. విజరుశంకర్ బెంగళూరులో 25 ఏళ్లుగా ఉంటున్నాడు. ప్రతి ఏడాది ఛత్ పండుగ కోసం బీహార్ వెళతాడు. నగరంలో ఉంటున్న అతను బీహార్ గురించి ఇలా చెప్పాడు'ఈ రైళ్లల్లో ప్రయాణిస్తున్న వలసదారులని చూస్తేనే బీహార్ పరిస్థితి అర్థమవుతుంది. ఎన్నికలు ఉన్నాయని ఈ ఏడాది ప్రభుత్వం ప్రత్యేక రైళ్లని నడుపుతోంది. కోటీ 50 లక్షల మంది ప్రయాణికులు వీటిలో ప్రయాణిస్తున్నారు. ఇదంతా మా ఓట్ల కోసమే. వాస్తవానికి బీహార్‌లో విద్య లేదు. ఆరోగ్య సంరక్షణ లేదు. నీటి సరఫరా, విద్యుత్ సదుపాయాలు కాస్త మెరుగుపడినా బీహార్‌కి ఇంకా కావాలి' అంటున్న విజరు బెంగళూరులో టీ దుకాణంలో పనిచేస్తున్నాడుబెంగళూరులోనే ఓ ఫ్యాక్టరీలో పనిచేస్తున్న వికాస్, అభిషేక్ 9 గంటలు వేచి చూసి ఈ రైలు ఎక్కారు. గ్రామం చేరుకోవాలంటే మూడు రోజులు రైలులోనే ప్రయాణించాలి. ఈ సమయంలో సామాను భద్రపరుచుకోవడం వాళ్లకి పెద్ద పరీక్ష. 'నిద్రపోకుండా వాటిని కాపాడుకుంటామ'ని వాళ్లు చెబుతున్నారు. నెలకి రూ.15 వేల జీతానికి ఎటువంటి సిక్‌లీవ్, బోనస్ లేకుండా వాళ్లు పనిచేస్తున్నారు. బీహార్‌లో వాళ్ల కుటుంబాలు సజావుగా నడవాలంటే బెంగళూరులో వాళ్లు పనిచేయాల్సిందే. వాళ్లకి వేరే అవకాశం లేదు. 'ఊళ్లో ఇళ్లని వదిలిపెట్టాలని మాకు లేదు. కానీ మా బతుకులు బాగోలేవు. అందుకే ఇంత దూరం ప్రయాణం చేసి వస్తున్నాం' అని అభిషేక్ చెబుతున్నాడు. బీహార్‌లో పాలకులు గుప్పిస్తున్న వాగ్దానాలు, ప్రచారాలు తెలుసుకోవడానికి వీళ్లు స్మార్ట్‌ఫోన్లని ఉపయోగిస్తున్నారు. ఆ ప్రకటనల్లో 'బీహార్ వేగాన్ని పుంజుకుంటోంది' అని వినిపిస్తోంది. కానీ బీహార్‌కి వెళ్లే ఆ రైలు కూడా వేగంగా వెళ్లడం లేదు. ప్రకటనలపై మనోజ్ ఇలా అంటున్నాడు.. 'నేను బీహారిని అని యూట్యూబ్‌కి ఎలా తెలిసిపోయిందో నాకు అర్థం కావడం లేదు. అన్ని అక్కడి వార్తలే నాకు వస్తున్నాయి. రాజకీయ నాయకుల ప్రకటనలు వింటుంటే అవేవీ మమ్మల్ని బాగుచేయవు' అని అంటున్నాడుమోడీ ఏం చేయలేదుచెన్నైలో పనిచేస్తున్న సురేష్ పాశ్వాన్ కూడా ఈ రైలులో ఉన్నాడు. యూట్యూబ్ వీడియోలు చూస్తున్న అతను ఇలా అంటున్నాడు. 'బీహార్‌లో మోడీజీ ఏం చేయలేదని అక్కడి ప్రజలు అనుకుంటున్న వీడియోలు సోషల్‌మీడియాలో వస్తున్నాయి. కులం పేరుతో మేము బీహార్ గ్రామాల్లో వివక్షకి గురవుతున్నాం. మా జీవితాలు బాగుపడాలంటే సమర్థవంతమైన నాయకులు రావాలి. మా ఓటుతోనే అది జరగదు. మా గ్రామం ఏం కోరుకుంటుందో వాళ్లే నాయకులుగా వస్తారు' అని చెబుతున్నాడుబీహార్ నుండి బయటికి వెళ్లిన వలసదారులు అక్కడి విద్య, ఆరోగ్యం గురించి మాట్లాడడం లేదు. వారు ఫ్యాక్టరీలు, కంపెనీల గురించి ఆలోచిస్తున్నారు. ఇంటి దగ్గరే ఉండి కుటుంబాన్ని చూసుకోవాలంటే అదొక్కటే మార్గంఆలస్యంగా వస్తోన్న రైళ్లని అందుకోవడం, సీట్ల కోసం పాట్లు పడడం, గంటల కొద్దీ తిండి, నీరు, విసర్జన లేక ఇబ్బంది పడుతున్న వారంతా కళావిహీనంగా, నైరాశ్యం నిండిన ముఖాలతో, పోషకాహారం లేక శుష్కించిన శరీరాలతో ఒంటికాళ్లపై గమ్యాన్ని చేరుకుంటున్నారు. అందరి మదిలో ఒకటే ప్రశ్న మెదులుతోంది. 'దేశాన్ని బీహార్ నిర్మిస్తోంది' అని పాలకులు గొప్పగా చెబుతున్నారు. మరి 'బీహార్‌ని ఎవరు నిర్మిస్తారు' అని!

# వర్షాకాలంలో ఆహార జాగ్రత్తలు



వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు పెరుగుతాయి. డెంగీ, మలేరియా, టైఫాయిడ్, వైరల్ ఫీవర్, జలుబు, దగ్గు, ఇన్ఫ్లుయెంజా వంటి వ్యాధులు దాదాపు ప్రతి ఇంటిని తాకుతాయి. ఈ సమయంలో ఆరోగ్య సంరక్షణ ఎంతో ముఖ్యం. ఇది ఎక్కువగా తాగే నీరు, తినే ఆహారం పైన ఆధార పడి ఉంటుంది. వర్షాకాలంలో తాగే మంచినీరు కలుషితమయ్యే ప్రమాదం పొంచివుంది. వర్షాలు కురిసే సమయంలో ఎక్కువగా తడిస్తే అనారోగ్య సమస్యలు దాపురిస్తాయి. కొన్ని చిన్న జాగ్రత్తలు తీసుకుంటే ఎలాంటి రోగం మనల్ని దరిచేరకుండా ఉంటుంది.రక్షిత మంచినీరే మేలు : మంచినీటిని 100 సెంటీగ్రేడ్ వద్ద మరిగించి చల్లార్చి తాగడం, లేదా యువి పూరిఫైడ్, ఆర్ఓ ఫిల్టర్ చేసిన నీటిని ఉపయోగించడం తప్పనిసరి. డయేరియా (అతిసార), టైఫాయిడ్, కలరా, హెపటైటిస్ ఎ వంటి వ్యాధులు ఇలాంటి వాతావరణంలోనే వస్తాయి. సురక్షితమైన నీటిని తాగటం వల్ల కొంతమేర వ్యాధుల నుంచి బయటపడొచ్చు. చలి వాతావరణంలో చాలామంది మానసిక ప్రశాంతతకు వేడివేడి టీ, కాఫీ వంటివి సేవిస్తుంటారు. కొంతమేరకు మంచి ఉల్లాసాన్ని ఇస్తాయి. వీటిలో ఉండే కెఫీన్, పాలీఫినాల్స్ యాంటీ ఆక్సిడెంట్స్‌గా ఒత్తిడి చేస్తాయి. అధికంగా తాగితే అసిడిటి, డీహైడ్రేషన్ వంటి సమస్యలు వస్తాయి. రోజుకి రెండు లేదా మూడు కప్పులు సరిపోతాయి. టీ లేదా కాఫీ అలవాటు లేని వారు వేడివేడిగా కార్న్ సూప్, వెజిటబుల్ సూప్, అల్లం సూప్, చికెన్ సూప్ వంటి ద్రవాలను తీసుకోవచ్చు. వీటివల్ల శరీరానికి వేడి పెరిగి, తేమ వల్ల కలిగే వాపులు తగ్గుతాయి.ఆరోగ్యానికి ఆహారం ఎంత ముఖ్యమో, నిద్ర అంతకంటే ముఖ్యం. చల్లటి వాతావరణం కొందరికి అలసట, నిద్రలేమి కల్గిస్తుంది. పడుకునే ముందు అరటిపండు, గోరువెచ్చని పాలు తాగడం వల్ల శరీరానికి ప్రశాంతత లభిస్తుంది. అరటిపండులో ఉన్న మెగ్నీషియం, పొటాషియం రక్తపోటు తగ్గిస్తాయి. ట్రిప్టోఫాన్ అనే అమీనో ఆమ్లం సెరోటోనిన్‌ను తయారు చేయడంలో సహాయపడుతుంది. ఇది మనసు ప్రశాంతంగా ఉండటానికి తోడ్పడుతుంది.దోమకాటుకు గురి కావొద్దు : వర్షాల వల్ల నిల్వ నీరు దోమల పెంపక కేంద్రాలుగా మారుతుంది. ప్రతిఒక్కరూ తమ ఇంటి పరిసరాల్లో నీరు నిల్వలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. దోమలు నివారణకు మస్కిటో కాయిల్స్, లిక్విడ్ వెపరైజర్లు వాడాలి. చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలు సకాలంలో తొలగించాలి. లేకపోతే దోమల ఉధృతి మరింత పెరుగుతుందిఇవి పాటించండివర్షాల వల్ల బయటకు వెళ్లే అవకాశం లేకపోయినా ఇంట్లో అయినా వ్యాయామం చేయాలి. మానసికంగా ప్రశాంతంగా ఉండేలా చూసుకోవాలి తడి బట్టలు వెంటనే మార్చాలి. శరీరం తడిగా ఎక్కువసేపు ఉంచితే ఫంగల్ ఇన్ఫెక్షన్లు వచ్చే అవకాశం ఉంది. బయటకు వెళ్లేటప్పుడు రెయిన్‌కోట్, గొడుగు తప్పనిసరిగా వాడాలి. బయట చల్లని ఆహారాలు తినొద్దు. మంచినీరు తాగొద్దు. బయటి తిండి తినకూడదు.శీతల పానీయాలకు దూరంగా ఉండాలి.వంటిల్లే వైద్యశాలమన వంటిల్లు వైద్యశాల వంటిది. అందులో ఉండే అల్లం, వెల్లుల్లి, మిరియాలు, పసుపు, లవంగాలు, జీలకర్ర, ఏలకులు, వాము వంటి దినుసులు సహజ సిద్ధమైన యాంటీబయాటిక్స్‌లా పనిచేస్తాయి. అల్లంలో ఉండే జింగెరో 1, వెల్లుల్లిలోని అల్లిసిన్, మిరియాల్లోని పైపెరిన్‌బీ పసుపులోని కర్కుమిన్, లవంగాల్లోని ఇగినల్, జీలకర్రలోని థైమోల్ వంటి పదార్థాలు శరీరంలోని వాపులను తగ్గించి, రక్తంలో హానికరమైన కొలెస్ట్రాల్‌ను నియంత్రిస్తాయి. ప్రతిరోజూ ఒక చిన్న అల్లం ముక్క వెల్లుల్లి ఆహారంలో జోడించాలి ఆహారంలో ప్రోటీన్లు, గుడ్లు, చికెన్, చేపలు,విటమిన్ ఎ ఎక్కువగా ఉండే క్యారెట్లు, బొప్పాయి, గుమ్మడికాయ, ఆకుకూరలు, గుడ్డు, పాలు తీసుకోవాలి. విటమిన్ సి ఉండే ఉసిరి, కమల, జామ, .జింక్, ఐరన్ వంటివి ఎక్కువగా చిక్కుళ్లు, పాలకూర, తీసుకోవటం వల్ల శరీరానికి పోషణతో పాటు వైరస్, బ్యాక్టీరియా చాలా వరకూ కొన్ని రకాల వ్యాధుల నుంచి బయటపడొచ్చు జలుబు, దగ్గు, చిన్నపాటి జ్వరం ఉంటే కాచి చల్లార్చిన నీటిని తాగుతూ ఉండాలి.

# ఈ టీని తాగి చూడండి



సీజన్లు మారినప్పుడు దగ్గు, జలుబు, జ్వరం వంటి సమస్యలు చాలామందికి వస్తుంటాయి. వాతావరణంలో వచ్చే మార్పుల వల్ల కొందరికి ఇవి చాలా సులభంగా వస్తాయి. రోగ నిరోధకశక్తి తక్కువగా ఉంటేనే ఈ సమస్యల తీవ్రత ఎక్కువగా ఉంటుంది. అలాగే ఆస్తమా వంటి సమస్యలు ఉంటే సీజన్లు మారినప్పుడు ఇంకా ఎక్కువ అవస్థ కలుగుతుంది. ముఖ్యంగా చలికాలంలో అనేక ఇబ్బందులు పడతారు. అయితే ఈ సమస్యలు అన్నింటికీ చెక్ పెట్టడంతోపాటు ఇతర అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందా లంటే వంటింట్లో ఉండే ఆహార పదార్థాలను ఉపయోగిస్తే సపుదీనా, అల్లంతో తయారు చేసుకున్న టీ ఈ సమస్యలకి చెక్ పెడుతుంది. ఒక పాత్రలో నీటిని పోసి అందులో పుదీనా ఆకులు, అల్లం వేసి మరిగించి రోజూ పరగడుపున ఆ నీళ్లను తాగుతుండాలి. ఇలా టీ తయారు చేసి తాగితే అనేక లాభాలు కలుగుతాయని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారజీర్ణ సమస్యలు : ఈ టీని తరచూ తాగుతుంటే వికారం, వాంతికి వచ్చినట్లు ఉండడం వంటి సమస్యల నుంచి బయట పడవచ్చు. గర్భిణీలకు, ప్రయాణాల్లో వాంతులు అయ్యే వారికి ఈ టీ ఎంతో మేలు చేస్తుంది. ఈ టీలో యాంటీ స్పాస్మోడిక్ గుణాలు ఉంటాయి. కనుక దీన్ని సేవిస్తుంటే కడుపు నొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది. పొట్టలోని కండరాలు ప్రశాంతంగా మారుతాయి. జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. పొట్ట పట్టేసినట్లు ఉండడం, గ్యాస్, కడుపు ఉబ్బరం నుంచి కూడా బయట పడవచ్చు. తిన్న ఆహారం సులభంగా జీర్ణం అవుతుంది. అజీర్తి తగ్గుతుంది. ఇరిటబుల్ బౌల్ సింద్రోమ్ (ఐబీఎస్) అనే సమస్య ఉన్నవారికి ఎంతగానో ఉప శమనం లభిస్తుంది. దీని వల్ల తరచూ మల విసర్జనకు వెళ్లే బాధ తప్పుతుందికీళ్ల నొప్పులు, వాపులు : ఈ టీలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడి, వాపులను తగ్గిస్తాయి. ఈ టీలో ఉండే ఫినోలిక్ సమ్మేళనాలు శక్తివంత మైన యాంటీ ఆక్సిడెంట్, యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలను కలిగి ఉంటాయి. వీటి వల్ల కీళ్ల నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. కీళ్లు పట్టుకుపోయినట్లు ఉండడం తగ్గి రిలాక్స్ అవుతాయి. దగ్గు, ఫ్లూ నుంచి ఉపశమనం లభిస్తుంది. ఈ మిశ్రమంలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ఫ్రీ ర్యాడికల్స్‌ను తొలగిస్తాయి.రోగ నిరోధక శక్తి : ఈ మిశ్రమాన్ని సేవించడం వల్ల ముక్కు దిబ్బడ నుంచి ఉపశమనం లభిస్తుంది. కఫం తొలగిపోతుంది. దగ్గు, జలుబు త్వరగా తగ్గిపోతాయి. రోగ నిరోధక శక్తి పెరుగు తుంది. ఇన్‌ఫెక్షన్లు, వ్యాధుల నుంచి బయట పడవచ్చు.లివర్ ఆరోగ్యానికి కూడా ఈ టీ మేలు చేస్తుంది. దీన్ని తాగితే లివర్ వాపు తగ్గుతుంది. లివర్‌లోని వ్యర్థాలు సులభంగా బయటకు వెళ్లిపోతాయి. లివర్ క్లీన్ అవుతుంది. ఫ్యాటీ లివర్ సమస్య ఉన్నవారికి ఎంతో మేలు జరుగుతుంది.

మనసులో మాట

KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

ఉత్తరాంధ్ర

శ్రీకాకుళం | విజయనగరం | విశాఖపట్నం

బుధవారం 5 నంవబర్ 2025




# రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన దార్లపూడి విద్యార్థినిలు




**ఎస్. రాయవరం, నవంబర్ 4,(మనసులో మాట):** ఈనెల 3 వతేదీన విశాఖపట్నంలో నిర్వహించిన జిల్లాస్థాయి క్రీడా పోటీలలో ఎస్. రాయవరం మండలం దార్లపూడిజిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థినిలు పి నాగ మౌనిక, జె .తారక లక్ష్మి లు బాలికల విభాగం ట్రిపుల్ జంప్ పోటీలో ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపిక అయ్యినట్లు ఆపాఠశాల హెచ్ ఎం.జాన్ మెతుషెలా తెలిపారు.విద్యార్థినిలు ఈ పోటీలో ప్రతిభ కనపర్చటం పట్ల ప్రధానోపాధ్యాయులు జాన్ మెతు షెలా , వ్యాయామ ఉపాధ్యాయరాలు నిర్మల లోవరాజు ఆనందాన్ని వ్యక్తం చేసి అభినందించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రధానోపాధ్యాయుడు జాన్ మాట్లాడుతూ క్రీడల వలన మానసిక పరిణితి, ఉత్తమ క్రీడా నైపుణ్యాలు, ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం సమయాన్ని సమర్థవంతంగా నిర్వహించడం వంటి మంచి లక్షణాలు విద్యార్థులు ఏర్పరచుకుంటారని అన్నారు. ఈనెల 21,22 తేదీల్లో పల్నాడు జిల్లా వినుకొండలో నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనపరచాలని వ్యాయామ ఉపాధ్యాయిని నిర్మల విద్యార్థినిలుకు సూచించారు .పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం, గ్రామస్తులు వారికి శుభాకాంక్షలు తెలియజేసి, అభినందించారు.

# భారీ వర్షం కారణంగా ఇంటిలోకి వర్షపు నీరు

**నాతవరం నవంబర్4( మనసులో మాట ):** నాతవరం మండలం నాతవరం గ్రామంలో రాత్రి బారీ వర్షానికి 8వ వార్డు గొల్లపేట లో ఇల్లు లోనికి వర్షపు నీరు వెళ్లి రాత్రి అంతా భయం భయంగా ఉన్నామని, నీరు పోవడానికి గెడ్డ అంతా తుప్పలు, ఇసుక పేరికిపోయి ఉండడం వలన ఎప్పుడూ వర్షం వచ్చిన నీరు ఇల్లు లోనికి మరియు రోడ్డు మీద గా ఎర్ర చెరువు లోని వెళ్తుందని మహిళలు, చెప్పారు.గ్రామ నాయకులు తో కలిసి నాతవరం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నందిపల్లి వెంకటరమణ పర్యవేక్షించారు.అనంతరం ఈ విషయమై స్పీకర్ అయ్యన్నపాత్రుడు దృష్టి కి తీసుకు వెళ్తామని గెడ్డకు రీటైనింగ్ వాల్ మరియు కల్వట్ కట్టించే ఏర్పాటు చేస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు అపిరెడ్డి



మాణిక్యం,87 వ బూత్ కన్వీనర్ మరియు మండల ఐ.టిడిపి కన్వీనర్ శెట్టి గోపి,మాజీ తెలుగు రైతు అధ్యక్షుడు ఇటంశెట్టి శెట్టి సీతారాం, మాజీ తెలుగు యువత అధ్యక్షుడు శెట్టి లోవ,హై స్కూల్ చైర్మన్ చిటికెల శ్రీను,ముష్వల చినబాబు,ముష్వల స్వామి, పంచాయతీ కార్యదర్శి లాలం శేషు, వీఆర్వో బాబు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గాజులరేగ పిఏసిఎస్‌కు 5 కోట్ల కొత్త రుణాలు



**విజయనగరం:(మనసులో మాట): నవంబర్4:** విజయనగరం నగర పరిధిలో ఉన్న గాజులరేగ పిఏసిఎస్‌కు అన్ని విధాలా మౌలిక సదుపాయాలను సమకూర్చి, స్వయం ప్రతిపత్తి కలిగిన ఆదర్శ సంఘంగా తీర్చిదిద్దేందుకు డిసిసిబి కట్టుబడి ఉందని డిసిసిబి చైర్మన్ నాగార్జున తెలిపారు. ఇందుకోసం రూ.5.00 కోట్ల కొత్త రుణాల మంజూరుకు హామీ ఇచ్చారు.దేశంలోనే అత్యుత్తమ పిఏసిఎస్‌గా గాజులరేగ నిలవాలన్నది తమ లక్ష్యమని పేర్కొంటూ, "సంఘం నగర పరిధిలో ఉండటంతో, పెద్దలు మరియు స్థానికులు సంఘంలో డిపాజిట్లు పెట్టి, సంఘ ఆర్థిక బలాన్నిపెంపొందించేందుకుసహకరించాలని" చైర్మన్ నాగార్జున పిలుపునిచ్చారు. ముఖ్యంగా గాజులరేగ పిఏసిఎస్ నందు సుమారుగా 6834 మంది సభ్యత్వం కలిగి ఉండగా ఆధార్ అనుసంధానం కేవలం 108 మంది సభ్యులకు మాత్రమే ఉండటం అబ్బుర పరిచిందని ,సదరు విషము పై తప్పకుండా దృష్టి సారిస్తామని తెలియ పరచారు.

# అంతర్జాతీయ కొనుగోలు దారులతో ఏపీ ఎంఎస్ఎంఈ ఎగుమతి సదస్సు

అనకాపల్లి(మనసులోమాట ):నవంబర్ 04: రాష్ట్ర సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమల విభాగం (ఏపీ ఎంఎస్ఎంఈ డీసీ) ఆధ్వర్యంలో ఈనెల 9 మరియు 10 తేదీలలో విశాఖపట్నం మేరియట్ హోటల్‌లో ఏపీ ఎంఎస్ఎంఈ ఎగుమతి సదస్సు నిర్వహించబడనుంద ని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సదస్సులో ఇంజినీరింగ్ గూడ్స్, ఎలక్ట్రానిక్స్ అండ్ ఎలక్ట్రికల్ కంపోనెంట్స్, డ్రగ్స్ అండ్ ఫార్మాస్యూటికల్స్, టెక్స్టైల్ అండ్ అప్పారెల్, ఆటోమొబైల్స్ అండ్ ఆటో కంపోనెంట్స్, అగ్రో అండ్ ఫుడ్ ప్రాసెసింగ్, కెమికల్స్ అండ్ కెమికల్ ప్రొడక్ట్స్, మెరైన్ ప్రొడక్ట్స్ తదితర రంగాలకు చెందిన పారిశ్రామికవేత్తలు తమ ఉత్పత్తులను ప్రదర్శించనున్నారని పేర్కొన్నారు. జపాన్, శ్రీలంక, రష్యా, న్యూజిలాండ్, జింబాబ్వే, ఉగాండా, హంగేరీ, కోస్టారికా తదితర దేశాల నుండి వస్తువులు కొనుగోలు దారులు ఈ



సదస్సులో పాల్గొననున్నారని తెలిపారు. ఈ సదవకాశాన్ని జిల్లాలో గల పారిశ్రామికవేత్తలు వినియోగించుకోవాలని, తమ ఉత్పత్తులను ప్రదర్శించి విదేశీ మార్కెట్‌లో విస్తరించుకోవాలని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ గారు సూచించారు.

## ఆసకపల్లి లంకెలపాలెం రోడ్డును పరిశీలించిన ఆర్ అండ్ బి చీఫ్ ఇంజనీర్ విజయ్ శ్రీ



సబ్బవరం, నవంబర్ 4, (మనసులో మాట) : గత ఏడేళ్లుగా ఎలాంటి అభివృద్ధికి నోచుకోని ఆసకపల్లిబి లంకెలపాలెం రోడ్డు పరిస్థితిని ఆంధ్రప్రదేశ్ రోడ్లు భవనాల శాఖ చీఫ్ ఇంజనీర్ విజయ శ్రీ మంగళవారం పరిశీలించారు. పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు సిఫారసులు మేరకు, ఆమె ఉమ్మడి విశాఖ జిల్లా, అనకాపల్లి జిల్లా రోడ్లు భవనాల శాఖ అధికారులతో కలిసి సబ్బవరం మండలం పైడివాడ అగ్రహారం వద్ద రోడ్డు పరిస్థితిని స్వయంగా పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా పైడివాడ అగ్రహారం ఎంపీటీసీ సభ్యుడు సీరం అప్పలరాజు, మాజీ ఎంపీటీసీ సభ్యుడు అక్కిరెడ్డి రామలక్ష్మి దుర్గినాయుడు లు డోర్ చీఫ్ ఇంజనీర్ విజయశ్రీ కి పరిస్థితిని వివరించారు. 2023బి 24 ఎన్నికలకు ముందు అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం ఆసక పల్లిబిది బ్బపాలెం వరకు బీటీ రోడ్డు నిర్మించింది అని, పరవాడ ఎన్టిపిసి, ఫార్మసిటీల నుంచి భారీ వాహనాల రాకపోకలతో భారీగా దెబ్బతింద ని వివరించారు. తర్వాత వచ్చిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఈ రోడ్డు పరిస్థితిని పట్టించుకోలేదని వారు సీ.ఈ కి తెలిపారు. ప్రస్తుత పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు, పరిశ్రమల నుంచి లభించే సి .ఎస్. ఆర్ నిధులు సేకరించి, రోడ్డు పరిస్థితి అద్వానంగా ఉన్నచోటల 7 కిలోమీటర్లు పొడవున మరమ్మతులు చేయించారని, ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మళ్లీ పెద్ద పెద్ద గోతులు ఏర్పడి వాహన చోదకులు కు ఇబ్బందికరంగా మారిందని వివరించారు.స్థానిక ప్రజాప్రతినిధుల ద్వారా రోడ్ల పరిస్థితిని గుర్తించిన చీఫ్ ఇంజనీర్ విజయ శ్రీ రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తెచ్చి, త్వరలో నిధులు మంజూరు చేయించి, బ్లాక్ తార్ రోడ్డు నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు. అయితే భారీ వాహనాల ఎన్టిపిసి నుంచి బొగ్గు లారీలు, టి ప్పర్లురాకపోకల కారణంగా బీటీ రోడ్డు నిర్మిస్తే దెబ్బ తినే అవకాశం ఉందని, సీసీ రోడ్డు నిర్మిస్తే తప్ప ఈ రోడ్డు భారీ వాహనాలు రాకపోకలు తట్టుకోలేదని స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. లేదా ఎన్టిపిసి నుంచి వచ్చే "బొగ్గు లోడ్, ఫ్లై యాష్ " లారీలను వేరే మార్గం గుండా తరలించాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ పర్యటనలో చీఫ్ ఇంజనీర్ విజయశ్రీ తో పాటు, ఉమ్మడి విశాఖ జిల్లా ఆర్ అండ్ బి సూపరెంటిండెంట్ ఇంజనీర్ సుధాకర్, ఈ .ఈ సాంబశివరావు, డిప్యూటీ ఈ విద్యాసాగర్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# సబ్బవరం మండలంలో పిఆర్టియు సభ్యత్వ నమోదు కార్యక్రమం



**సబ్బవరం, నవంబర్ 4, ( మనసులో మాట) :** సబ్బవరం మండల పరిధిలో ఉన్న ఉన్నత, ప్రాథమికోన్నత పాఠశాలల్లో పిఆర్టియు సభ్యత్వ నమోదు కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమం అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్. పెద్ది నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించబడిందనీ.ఈ సందర్భంలో పెద్ది నాయుడు మాట్లాడుతూ, ఉపాధ్యాయుల పలు సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా ఇన్‌సర్వీస్ టీచర్లకు టిఈటి పరీక్ష నుంచి మినహాయింపు ఇవ్వాలని, 30 శాతం మధ్యంతర భృతి ప్రకటించాలని, ఉపాధ్యాయుల ఆర్థిక బకాయిలు వెంటనే చెల్లించాలని, అలాగే కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని ప్రభుత్వాన్ని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బొబ్బిలి అప్పలరాజు , రాష్ట్ర కార్యదర్శి సత్యం నాయుడు , సబ్బవరం మండల శాఖ బాధ్యులు అప్పలనాయుడు, వనం భాస్కరరావు, ఆనంద్, కనకం, క్రిష్ణ, అప్పారావు, అశోక్ కుమార్, గోవింద్ తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## కోటవురట్ల మండలంలో వైసీపీకి షాక్



**కోటవురట్ల(మనసులో మాట) నవంబర్4:** కోటవురట్ల మండలంలో వైసీపీకి షాక్ తగిలింది. మండల వైసీపీ అధ్యక్షుడు కిలాడ శ్రీనివాసరావు పార్టీ పదవికి, పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేశారు ఈ విషయాన్ని ఆయన మంగళవారం ప్రకటించారు. రాజకీయ పరిణామాలు వ్యక్తిగత కారణాలు ఆర్థిక ఇబ్బందులు వల్ల రాజకీయాలు నుంచి వైదొలుగుతున్నట్లు తెలిపారు. దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి పై అభిమానంతో తను వైసీపీలో చేరినట్లు తెలిపారు. వైసిపి అధినేత జగన్మోహన్ రెడ్డి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసినట్లు తెలిపారు. తన రాజీనామా లేఖను పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డికి జిల్లా అధ్యక్షుడు గుడివాడ అమర్నాథ్ కు పంపించినట్లు తెలిపారు.

### తహసిల్దార్ మహేశ్వరావుకు
## శుభాకాంక్షలు తెలిపిన టిడిపి నాయకులు



**పాయకరావుపేట నవంబర్ 4 మనసులో మాట:** మోంథా తుఫాను సమయంలో తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో విశేష సేవలు అందించిన పాయకరావుపేట తహసీల్దార్ మహేశ్వరావుకు రాష్ట్ర ఉత్తమ అధికారి పురస్కారం లభించింది. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదగా ప్రశంసా పత్రం అందుకున్నారు.టిడిపి మండల అధ్యక్షుడు చింతలపు పద్దు,పట్టణ అధ్యక్షుడు యాల్ల వరహాలు బాబు,పిఎసిఎస్ చైర్మన్ చిక్కాల శ్రీనివాసరావు,వంకా రమణ,తెలుగు యువత అధ్యక్షుడు గొల్లపల్లి నాగు,చిరుకూరి పేర్రాజు,అది రాజన్ తదితరులు మహేశ్వరావుని శాలువతో సత్కరించి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.


### తహసిల్దార్ మహేశ్వరావుకు
### శుభాకాంక్షలు తెలిపిన టిడిపి నాయకులు.





**పాయకరావుపేట నవంబర్ 4 మనసులో మాట:** మోంథా తుఫాను సమయంలో తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో విశేష సేవలు అందించిన పాయకరావుపేట తహసీల్దార్ మహేశ్వరావుకు రాష్ట్ర ఉత్తమ అధికారి పురస్కారం లభించింది. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదగా ప్రశంసా పత్రం అందుకున్నారు.టిడిపి మండల అధ్యక్షుడు చింతలపు పద్దు,పట్టణ అధ్యక్షుడు యాల్ల వరహాలు బాబు,పిఎసిఎస్ చైర్మన్ చిక్కాల శ్రీనివాసరావు,వంకా రమణ,తెలుగు యువత అధ్యక్షుడు గొల్లపల్లి నాగు,చిరుకూరి పేర్రాజు,అది రాజన్ తదితరులు మహేశ్వరావుని శాలువతో సత్కరించి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.


## గ్రామీణ ఉపాధి హామీ కాంట్రాక్టర్లకు శిక్షణ

**విజయనగరం: (మనసులో మాట):నవంబర్ 4:** మహాత్మా గాంధీజాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో మెటీరియల్ కాంపౌండ్ పనుల సంబందించి, గవర్నమెంట్ ఈ మార్కెట్ ప్లేస్ పోర్టల్ లో ఆన్లైన్ లో టెండర్ ద్వారా పనులు దక్కించుకొనుటకు వెండార్లకు (కాంట్రాక్టర్లు) అవగాహన కల్పించడమైనది.గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాంగణంలో ఈ శిక్షణ నిర్వహించారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారులు మరియు పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ విభాగం వారికి టెండర్లపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమములో విజయవాడ నుండి పి ఆర్ ఆర్ డి కార్యాలయం నుండి గోపీ చంద్, అధికారులు, డ్వామా పి.డి.శారదా దేవి, , ఈ ఈ పంచాయతీ రాజ్ ,తదితరులు పాల్గొన్నారు.


## భారీ వర్షం కారణంగా ఇంటిలోకి వర్షపు నీరు

**నాతవరం నవంబర్4( మనసులో మాట ):** నాతవరం మండలం నాతవరం గ్రామంలో రాత్రి బారీ వర్షానికి 8వ వార్డు గొల్లపేట లో ఇల్లు లోనికి వర్షపు నీరు వెళ్లి రాత్రి అంతా భయం భయంగా ఉన్నామని, నీరు పోవడానికి గెడ్డ అంతా తుప్పలు, ఇసుక పేరికిపోయి ఉండడం వలన ఎప్పుడూ వర్షం వచ్చిన నీరు ఇల్లు లోనికి మరియు రోడ్డు మీద గా ఎర్ర చెరువు లోని వెళ్తుందని మహిళలు, చెప్పారు.గ్రామ నాయకులు తో కలిసి నాతవరం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నందిపల్లి వెంకటరమణ పర్యవేక్షించారు.అనంతరం ఈ విషయమై స్పీకర్ అయ్యన్నపాత్రుడు దృష్టి కి తీసుకు వెళ్తామని గెడ్డకు రీటైనింగ్ వాల్ మరియు కల్వట్ కట్టించే ఏర్పాటు చేస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు అపిరెడ్డి మాణిక్యం,87 వ బూత్ కన్వీనర్ మరియు మండల ఐ.టిడిపి కన్వీనర్ శెట్టి గోపి,మాజీ తెలుగు రైతు అధ్యక్షుడు ఇటంశెట్టి శెట్టి సీతారాం, మాజీ తెలుగు యువత అధ్యక్షుడు శెట్టి లోవ,హై స్కూల్ చైర్మన్ చిటికెల శ్రీను,ముష్వల చినబాబు,ముష్వల స్వామి, పంచాయతీ కార్యదర్శి లాలం శేషు, వీఆర్వో బాబు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


# ఎం జిఎన్ అర్ ఇ జిఎస్ పనులు కు రూ. 26 కోట్లుతో బడ్జెట్ ప్రతిపాదన

**ఎస్. రాయవరం, నవంబర్ 4,(మనసులో మాట):** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 2026- 27 సంవత్సరానికి గాను ఎస్. రాయవరం మండలంలోరూ.26 కోట్లతో లేబర్ బడ్జెట్ తో ప్రతిపాదనలు అమిదం కోసంగ్రామసభలు నిర్వహించనున్నట్లు ఎంపిడిఓ పి. మీనాకుమారి తెలిపారు. దీనిలో భాగంగా మంగళవారం మండలంలో గుడివాడ గ్రామంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారిని మీనా కుమారి అధ్వర్యంలో గ్రామసభనిర్వహించారు. ఈ సభలో ఎంపిడిఓ మీనా కుమారి మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం కల్పవృక్షం వంటిదని, ప్రతి కుటుంబానికి వంద రోజులు పని ఇచ్చి రూ. 30వేలు వరకు ప్రతి సంవత్సరం ఆదాయం వచ్చే వనరులను కల్పించారని ఆమె అన్నారు. పండ్ల తోటల పెంపకం, భూమి సరిహద్దుగట్లు ఏర్పాటు,మొక్కలకు రింగ్ ట్రించులు, ఫారంపాండ్లు, ఇంకుడు గుంతలు, కొండవాళ్లకు కందకాలు, చెరువు పూడికతీత, కాలువలు పూడికతీత, చెరువు గట్ల పై కొబ్బరి మొక్కలు నాటడం, రోడ్డుకిరువైపులా మొక్కలు నాటడం వంటి ఉపయోగకరమైన పనులు ఉపాధి హామీ పథకం ద్వారా చేయడం చేసుకోవచ్చాని సూచించారు.




ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఉపాధి హామీ పథకం పనులు ద్వారా ఖర్చుచేసిన మొత్తంలో 40 శాతం నిధులు గ్రామపంచాయతీలకు మెటీరియల్ పనులు చేసుకొనుటకువినియెగించుకోవచ్చునన్నారు. సిమెంట్ రోడ్లు నిర్మాణం,డ్రైనేజీ నిర్మాణం, మంచినీటి సరఫరా, సచివాలయ భవనాలు, రైతు భరోసా కేంద్రాలు, హెల్త్ సెంటర్లు గ్రామానికి అవసరమైన మెటీరియల్ పనులు చేసుకోవడానికి గ్రామాభివృద్ధికి ఈ పథకం తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దూళిశ్రీను, మాజీ సర్పంచ్ వెంకటరాజు, పంచాయతీ కార్యదర్శి, ఉపాధి హామీ సిబ్బంది, ఉపాధి వేతనదారులు పాల్గొన్నారు.

# రూ.55కోట్లతో 109 చెరువుల అభివృద్ధి



**విజయనగరం:(మనసులోమాట): నవంబర్4:** విజయనగరం ఇరిగేషన్ డివిజన్ పరిధిలోని 109 మైనర్ ఇరిగేషన్ చెరువులను సుమారు రూ.55 కోట్లతో అభివ ృద్ధి చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి తెలిపారు. చిన్నతరహా నీటిపారుదల చెరువుల అభివ ృద్ధిపై తమ ఛాంబర్‌లో సంబంధిత అధికారులతో మంగళవారం సమావేశాన్ని నిర్వహించారు. ఆర్ఆర్ఆర్ (రిపేర్స్, రెస్టోరేషన్, రెన్నోవేషన్) క్రింద డివిజన్‌లో మొదటి విడత 44, రెండో విడత 49, తాజాగా మూడోవిడతలో 16 చెరువులను ప్రతిపాదించినట్లు తెలిపారు. మొత్తం ఐదు నియోజకవర్గాల్లోని 19 మండలాల్లో ఈ చెరువులను అభివృద్ధి చేయనున్నట్లు చెప్పారు. ఈ 109 చెరువుల అభివ ృద్ధిపై అనుమతి రాగానే, పనులు ప్రారంభించాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో ఇరిగేషన్ ఎస్ఈ పి.అప్పలనాయుడు, ఈఈ వెంకటరమణ, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ కవిత, డ్వామా పిడి శారదాదేవి, ఇతర ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు.

# ఖరీఫ్ సేకరణ లక్ష్యం 4 లక్షల మెట్రిక్ టన్నులు

**విజయనగరం:(మనసులో మాట) నవంబర్4:** ఖరీఫ్ ధాన్యం సేకరణకు యంత్రాంగమంతా సిద్ధంగా ఉండాలని సంయుక్త కలెక్టర్ సేదు మాధవన్ తెలిపారు. ఈ ఏడాది 4 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయుటకు లక్ష్యంగా నిర్ణయించడం జరిగిందని తెలిపారు. కనీస మద్దతు ధర క్వింటాకు -కామన్ వెరైటీ రూ.2369/- గ్రేడ్ ఏ రూ. -2389/ లు గా ఉంటుందని, ఇది గత ఏడాది కంటే 69 రుపాయలు ఎక్కువని తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ధాన్యం సేకరణ పై కొనుగోళ్ళు కేంద్రాలకు సంబంధించిన అధికారులు, సిబ్బందితో జిల్లా స్థాయి శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందరరేగా జే.సి మాట్లాడుతూ ధాన్యం సేకరణ కు జిల్లాలో 382 కొనుగోలు కేంద్రాలను , 261 క్లస్టర్లను ఏ.బి.సి లుగా వర్గీకరించడం జరిగిందని తెలిపారు. ప్రతి రైతుసేవా కేంద్రం లో సేకరణకు అవసరమగు సామగ్రిని, శిక్షణ పూర్తి చేసుకొని సిబ్బందిని సిద్ధంగా ఉండేలా చూడాలని మండల కమిటీ లకు ఆదేశించారు. జిల్లాకు ఒక కోటి గోనె సంచులు అవసరం అవుతాయని, 50 లక్షల వరకు అందుబాటు లో ఉన్నాయని, మిగిలిన వాటిని సేకరించవలసి ఉంటుందని అన్నారు. 2 వేల వరకు వాహనాలను సిద్ధం చేయడం జరిగిందని, ఈ వాహనాలన్నీ జి.పి.ఎస్ పద్ధతి లో పని చేస్తాయని అన్నారు. 159 మిల్లులను గుర్తించడం జరిగిందని, వాటి సామర్ధ్యాన్ని బట్టి ధాన్యం సిద్ధం చేయవలసి ఉంటుందని తెలిపారు. ఈ ఏడాది ఆర్.ఎస్.కే లలో ఉండే తేమ యంత్రాలనే మిల్లుల వద్ద కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. నవంబర్ 2 వ వారం నుండి సేకరణ కేంద్రాలు ప్రారంభం అవుతాయని, విజిలెన్సు బ ృందాలని, రాష్ట్ర, సరిహద్దుల వద్ద , చెక్ పోస్టుల వద్ద గట్టి నిఘా ను ఏర్పాటు చేయాలనీ ఆర్.డి.ఓ లకు సూచించారు. ఐ.ఈ.సి మెటీరియల్ పంపిణీ చేయడం జరిగిందని, మండలాల్లో, గ్రామాల్లో ప్రతి రైతుకు సేకరణ పై



పూర్తి స్థాయి అవగాహన కలిగించాలని పేర్కొన్నారు. సాంకేతిక సిబ్బంది యాప్స్, పోర్టల్స్ , ఎస్.ఓ.పి , లాగిన్ ల పై అవగాహన కలిగించుకొని సమర్ధవంతంగా పని చేయాలనీ, నిర్లక్ష్యం వహిస్తే చర్యలు కఠినంగా ఉంటాయని హెచ్చరించారు. చెల్లింపులు 48 గంటల్లోనే పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.జిల్లా స్థాయి లో 89789 75284 కాంట్రోల్ రూం ఏర్పాటు చేయడమైనదని, మండల స్థాయి లో కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేయాలనీ తెలిపారు. అలాగే సేకరణ పై 1967 టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయడం జరిగిందని, ఏ ఒక్క రైతు కు నష్టం జరగకుండా సేకరణ చేయాలనీ తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమం లో పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ బి. శాంతి ఆర్.డి.ఓ లు కీర్తి, రామ్మోహన్ , సత్యవాణి , జిల్లా పౌర సరఫరాల అధికారి మురళీ, డి.సి.ఓ రమేష్, జిల్లా వ్యవసాయ అధికారి తారకరామా రావు, డి.ఆర్.డి.ఏ పి.డి శ్రీనివాస్ , మార్కోఫ్డ్ డి.ఎం వెంకటేశ్వర రావు , మార్కెటింగ్ ఏ.డి రవికిరణ్ , తహసిల్దార్లు, ఎం.పి.డి.ఓ లు, ట్రాన్స్పోర్ట్ అధికారులు, లీగల్ మెట్రోలజి , డి.టి లు , వి.ఆర్.ఓ లు, వి.ఆర్.ఏ లు, పాక్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


## సబ్బవరం మండలంలో పిఆర్టియు సభ్యత్వ నమోదు కార్యక్రమం






**సబ్బవరం, నవంబర్ 4, ( మనసులో మాట) :** సబ్బవరం మండల పరిధిలో ఉన్న ఉన్నత, ప్రాథమికోన్నత పాఠశాలల్లో పిఆర్టియు సభ్యత్వ నమోదు కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమం అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్. పెద్ది నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించబడిందనీ.ఈ సందర్భంలో పెద్ది నాయుడు మాట్లాడుతూ, ఉపాధ్యాయుల పలు సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా ఇన్‌సర్వీస్ టీచర్లకు టిఈటి పరీక్ష నుంచి మినహాయింపు ఇవ్వాలని, 30 శాతం మధ్యంతర భృతి ప్రకటించాలని, ఉపాధ్యాయుల ఆర్థిక బకాయిలు వెంటనే చెల్లించాలని, అలాగే కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని ప్రభుత్వాన్ని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బొబ్బిలి అప్పలరాజు , రాష్ట్ర కార్యదర్శి సత్యం నాయుడు , సబ్బవరం మండల శాఖ బాధ్యులు అప్పలనాయుడు, వనం భాస్కరరావు, ఆనంద్, కనకం, క్రిష్ణ, అప్పారావు, అశోక్ కుమార్, గోవింద్ తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# అరకులోయలో వినియోగదారులకు అందని జిఎస్టి ఫలాలు

**ఎక్కడ కానరాని ధరల పట్టికలులి పట్టించుకోని సంబంధిత శాఖ అధికారులులి ప్రకటనలకే పరిమితమవుతున్న అధికార యంత్రాంగం**



**అరకులోయ, నవంబర్ 4 (మనసులో మాట):** అల్లూరి సీతారామరాజు జిల్లా ప్రముఖ పర్యాటక కేంద్రం అరకులోయ పట్టణంలోపర్యాటకులకు,స్థానిక వినియోగదారులకు జీఎస్టీ ఫలాలు అందని ద్రాక్షగా చెప్పవచ్చు. ఈ ఏడాది సెప్టెంబర్ 22వ తేదీ నుండి జీఎస్టీ అమలులోకి వచ్చి సుమారుగా 50 రోజులు కావస్తున్నప్పటికీ ఈ ప్రాంత ప్రజలకు ఈ ప్రాంత ప్రజలకు ఎటువంటి ప్రయోజనం చేకూరడం లేదు. ఒకపక్క కేంద్ర ప్రభుత్వం అమలులోకి తీసుకువచ్చిన నూతన జీఎస్టీ సంస్కరణ వలన పేద,మధ్య, నిరుపేదతరగతివినియోగదారులకు లబ్ధి చేకూరుతుందని అన్ని రకాల వస్తువులు ధరలు గణనీయంగా తగ్గుముఖం పట్టాయని కూటమి ప్రభుత్వ పాలకులు చెప్పుకుంటూ జిఎస్టిసూపర్ సేవింగ్ పేరుతో అవగాహన సదస్సులు నిర్వహిస్తూ తమ గొప్పలు చాటిచెప్పుకుంటున్నారని అయితే వాస్తవానికి జీఎస్టీ అమలు కాకముందు వినియోగదారులకు ఏ ధరలకైతే వస్తువులు లభించాయో జిఎస్టి అమలులోకి వచ్చిన తర్వాత కూడా అదే ధరలకు ఇంకా అంతకంటే అధిక ధరలకు నిత్యవసర సరుకులు, గృహ వినియోగవస్తువులు,ఎలక్ట్రానిక్ సామాగ్రి లభిస్తుండడంతో ప్రజలు ఆచార్యానికి గురి కాక తప్పడం లేదు. జీఎస్టీతో అన్ని వస్తువుల ధరలు తగ్గుతాయని ఎంతో ఆనందం వ్యక్తం చేసిన అరకులోయ ప్రాంత వినియోగదారులకు నిరాశ నిస్పృహలే మిగిలాయని చెప్పక తప్పదు. సెప్టెంబర్ 22వ తేదీన జిఎస్టి అమలులోకి వచ్చినప్పటికీ ఒక వారం రోజులు తదుపరి అన్ని రకాల వస్తువుల ధరలు తగ్గుముఖం పడతాయని ఈ ప్రాంత ప్రజలు భావించారు. 50రోజులుముగుస్తున్నప్పటికీధరలు తగ్గకపోగా కొన్ని సరుగుల ధరలు అమాంతంగా పెరిగిపోవడంపైవినియోగదారులు గగ్గోలు పెడుతున్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నూతన జిఎస్టిని బూచిగా చూపిస్తూ వినియోగదారులను ముల్లం చెట్టు ఎక్కిస్తున్నప్పటికీ వాస్తవ రూపంలో ములంకాడ విరిగి భూమిపై పడినట్లు వినియోగదారుల ఆశలు కూడా నేల చూపులే చూస్తున్నాయని అరకులోయ మండల ప్రాంత ప్రజలు వాపోతున్నారు. ఏ వస్తువుల ధరలు కూడా తగ్గినట్లు దాఖలాలు లేని లేవని గతంలో ఉన్నమాదిరిగానేగృహపకరణ, గృహసామాగ్రి, నిత్యావసర సరుకుల ధరలు ఆకాశన్న అంటుకుంటున్నాప్పటికీ అటువంటప్పుడు పాలకులు చెప్పినట్లు జీఎస్టీ ఫలాలు సూపర్ సేవింగ్ ఎవరికి అందుతున్నట్ల%అఱ% వినియోగదారులు ప్రశ్నిస్తున్నారు. ఇది ఇలా ఉండగా జిఎస్టి అమలులోకి వచ్చి 50 రోజులు కావస్తున్న అరకులోయ పట్టణ ప్రాంతంలో ఏ దుకాణంలో కూడా నూతన ధరలతో కూడిన ధరల పట్టికలో కనిపించకపోవడంపై ఈ ప్రాంత ప్రజలు మండిపడుతున్నారు. నిరక్షరాస్యులు,నిరక్షరాస్యులు ఉన్న అరకులోయ ప్రాంతంలో వాణిజ్యవ్యాపారసముదాయాలలో ధర పట్టికలు లేకపోతే ప్రజలకుజీఎస్టీఫలాలుసంబంధించి సత్ ఫలితాలు ఏ విధంగా తెలుస్తాయని వినియోగదారులుఅంటున్నారు. అధికారులు కూడా మౌనముద్ర వాయిస్తూ తమకెందుకులే అనుకుంటూ వినియోగదారుల సంక్షేమాన్ని పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండడం వలనే అరకులోయ ప్రాంత వ్యాపారులకు వరంగా మారిందని ఈ ప్రాంత ప్రజలు చెప్పుకుంటున్నారు.ఇప్పటికైనా సంబంధితజిల్లా అధికారులువాణిజ్య పన్నుల విభాగం అధికారులు, మండల రెవెన్యూ శాఖ సిబ్బంది, మండల ప్రజా పరిషత్ సిబ్బంది తక్షణమే స్పందించి అరకులోయ ప్రాంతంలో సమగ్రంగా తనిఖీలు నిర్వహించి గృహ, నిత్యావసర సరుకుల ధరల్లో తేడాలు గమనించి వ్యాపారస్తులపై తగు చర్యలు తీసుకోవాలని ఈ ప్రాంత వినియోగదారులు డిమాండ్

# ఆర్టీసీ బస్ ఢీకొని ఒక వ్యక్తి మృతి



**నాతవరం నవంబర్4( మనసులో మాట):**నాతవరం మండలంలో కృష్ణాపురం మరియు అచ్చంపేట గ్రామాల మధ్యలోని పోతురాజు బాబు వనం వద్ద ఒక రోడ్డు ప్రమాదం జరిగింది.సరుగుడు పంచాయతీ పరిధిలోని అచ్చంపేట గ్రామానికి చెందిన వ్యక్తి కోటనందూరు కటింగ్‌కు వెళ్లి తిరిగి తన స్వగ్రామానికి వస్తున్న సమయంలో ఎదురుగా వస్తున్న ఆర్టీసీ బస్సు, బైకు ఢీకొనడంతో ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో బైక్ నడుపుతున్న వ్యక్తి తలకు తీవ్ర గాయాలు తగలడంతో అక్కడికక్కడే మరణించాడు.మృతుని వివరాలు:కోసురు పెదరాయుడు,పేదరాజు కుమారుడు, వయస్సు 20 సంవత్సరాలు,అచ్చంపేట గ్రామం, సరుగుడు పంచాయతీ,నాతవరం మండలం, అనకాపల్లి జిల్లా.ఆర్టీసీ బస్సు డ్రైవర్ వివరాలు:గుడేపు అరవింద్, రాంబాబు వయస్సు 20 సంవత్సరాలు,వడ్డిపా గ్రామం, రోలుగుంట మండలం, అనకాపల్లి జిల్లా.ఫోన్ నంబర్: 7288850302 బస్ నంబర్:31 0175 ఈ ప్రమాదంపై నాతవరం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తులో భాగంగా మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నర్సీపట్నం ఏరియా ఆసుపత్రి మర్చ్యూరీకి తరలించడమైనది నాతవరం ఎస్సై తార్కేశ్వరరావు చెప్పారు.

## వెంకటాపురం శ్రీ నీలకంటేశ్వర స్వామి సన్నిధిలో 14వ రోజు అన్న సమారాధన



**మునగపాక, నవంబర్ 4, మనసులో మాట:**మునగపాకజి మండలం వెంకటాపురం గ్రామంలో గల శ్రీ నీలకంఠేశ్వర స్వామి ఆలయమునందు కార్తీకమాసం 30 రోజులు నిత్య అన్నసంతర్పణ కార్యక్రమం జరుగుతున్న విషయం అందరికీ తెలిసినదే, అందులో భాగంగా నేడు 14వ రోజు ఈ అన్న సంతర్పణ కార్యక్రమనకు ముఖ్య అతిథిగా మునగపాక మండలం తహసీల్దార్ పీ సత్యనారాయణ పాల్గొని శ్రీ నీలకంటేశ్వర స్వామిని దర్శించుకుని తదనంతరం వారి చేతుల మీదుగా ఈ అన్న సంతర్పణ కార్యక్రమం ప్రారంభించడం అయినది. నెల 30 రోజులు అన్నసంతర్పణ కార్యక్రమం చేయడం పట్ల తాసిల్దారు వారు చాలా ఆనందం వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సుందరపు తాతాజీ, ఎక్స్ సర్పంచ్ సుందరపు వెంకట కనక అప్పారావు, రాష్ట్ర విఆర్ఓ సంఘం నాయకులు బొమ్మిరెడ్డిపల్లి శ్రీనివాసరావు, ఎంపీటీసీ మద్దాల వీరి నాయుడు, బద్దరాజు మాధవ వర్మ, పాల సంఘం అధ్యక్షులు సుందరపు వెంకట కాసుల బాబు, వీఆర్వో మల్ల నాగేంద్ర, మరియు యూత్ సభ్యులు గనిరెడ్డి శ్రీనివాసరావు, పందూరి నూకరాజు, బలిరెడ్డి సూరి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## సబ్బవరం మండలం లో శివాలయాల ఆలయాలను పరిశీలించిన తాసిహిల్దార్



**సబ్బవరం, నవంబర్ 4,( మనసులో మాట ):**అనకాపల్లి జిల్లా కలెక్టర్ ఎస్పీ ఆదేశాల మేరకు సబ్బవరం మండలం లింగాలతిరుగుడు సోమలింగేశ్వర స్వామి ఆలయం మరియు పెదయాతపాలెం మరియు మండలంలో ఉన్న దేవాలయాలు సబ్బవరం ,పెదనాయుడుపాలెం గణపతిపురం, గొర్లివానిపాలెం,ఇరువాడ, వంగలి, మొగలీపురం గ్రామాల్లో కార్తీక పౌర్ణమి ఉత్సవాలు సందర్భంగా ఆలయంలో ఏర్పాట్లును పరిశీలించిన సబ్బవరం తాసిహిల్దార్ బి. చిన్నికృష్ణ, ఎంపీడీవో పద్మజ సబ్బవరం సర్కిల్ ఇన్స్పెక్టర్ బి రామచంద్రరావు లు పరిశీలించడం జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కార్తీక మాసం సందర్భంగా భక్తులకి ఇబ్బంది లేకుండా బార్కెట్లు ఏర్పాట్లు చేసే విధంగా చూడాలని వారు తెలిపారు భక్తులకి ఏ విధమైన ఆటంకాలు జరగకుండా ఉండాలని దేవాలయం సిబ్బంది, సర్పంచి దాడి లావణ్య కన్నం నాయుడు, విశాఖ డైరీ డైరెక్టర్ శరగడం శంకరరావు లతో తెలిపారు

# చెకుముకి సైన్స్ సంబరాల్లో విద్యార్థుల ప్రతిభ



**మునగపాక, నవంబర్ 4, మనసులో మాట:**విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెకుముకి సైన్స్ సంబరాల్లో భాగంగా చెకుముకి టాలెంట్ టెస్ట్ మండల స్థాయి పరీక్షలు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మునగపాకలో నిర్వహించారు. 12 ప్రభుత్వ, ప్రైవేటు ఉన్నత పాఠశాల నుంచి విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీల్లో ప్రైవేట్ విద్యాసంస్థల నుంచి శ్రీ ప్రగతి విద్యా నికేతన్ నుంచి కె. జశ్విత, ఏ. జ్ఞానిత ఎం నిహారిక ప్రణతి విద్యానికేతనుంచి కె. కుందన, జే. హేమ, బి డాలి వర్షిత ప్రభుత్వ స్కూల్ నుంచి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మునగపాక డి. సుమశ్రీ, పి. గాయత్రి ఏ భావ్య శ్రీ , జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తోటాడ కె .పృథ్వి పి.దాక్షిణ్య, డి . హేమంత్ సాయి విద్యార్థునులు జిల్లా స్థాయికి ఎంపికైనట్టు జనవిజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి మారిశెట్టి వెంకట అప్పారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. శ్రీనివాసరావు, యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి రేబాక రవికుమార్, ఉపాధ్యాయులు కొణతాల రామచంద్రరావు, దాడి సుబ్రహ్మణ్యం, హేమంత్ మొదలగువారు పాల్గొన్నారు.

## వాడ్రాపల్లిలో నీట మునిగిన వరి పొలాలను పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారులు



మునగపాక, నవంబర్ 4, మనసులో మాట: మునగపాక మండలం వాడ్రాపల్లి గ్రామంలో వరి పొలాలు మొత్తం నీటిమట్టం అయినప్పటికీ అధికారులు స్పందించకపోవడంతో వాడ్రాపల్లి రైతులు ఆందోళన పడ్డారు. అయినప్పటికీ పై అధికారులకు దృష్టికి వెళ్లకుండా మండల అధికారులు చెయ్యడము ఏమి బాగోలేదని రైతులందరూ వాపోతున్నారు. వెంటనే ఈ విషయంపై జిల్లా కలెక్టర్కకి రిపోర్ట్ చేయడంతో స్పందించిన మండల వ్యవసాయ అధికారులు వాడ్రా పల్లిలో వ్యవసాయ అధికారులు పర్యటించి పంట పొలాలను పరిశీలించారు.ఈ యొక్క కార్యక్రమంలో మల్ల వరహా నర్సింగరావు జిల్లా తెలుగు రైతులు ప్రధాన కార్యదర్శి, మద్దాల నర్సింగరావు, మల్ల జోగి నాయుడు, కోయిలాడ సోమేశ,కోయిలాడ లక్ష్మీనారాయణ ,మద్దాలఅప్పారావు గ్రామ అగ్రికల్చర్ మేడం ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సీనియర్ జర్నలిస్ట్ "వడ్డాది" కి విశ్వజననీ ఫౌండేషన్ అవార్డు.




**పెందుర్తి( మనసులోమాట) నవంబరు 04:** విశాఖ జిల్లా, పెందుర్తికి చెందిన సీనియర్ జర్నలిస్టు వడ్డాది ఉదయ్ కుమార్ కు విశ్వజనని ఫౌండేషన్, ఉత్తమ జర్నలిస్టు అవార్డు ప్రదానం చేసింది. నాంపల్లి హైద్రాబాద్ శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయం డా.నందమూరి తారక రామారావు కళామందిరంలో విశ్వజనని ఫౌండేషన్ నిర్వహించిన ప్రతిభ పురస్కారాల కార్యక్రమంలో వివిధ రంగాల్లో విశిష్ట సేవలందిస్తున్న వారికి ప్రతిభ పురస్కారాలు అందజేశారు. దీనిలో భాగంగా పాత్రికేయ రంగంలో గత 35 సంవత్సరాలుగా చేస్తున్న విశిష్టసేవనుగుర్తించి "ఉత్తమ జర్నలిస్టు" అవార్డు పురస్కారాన్ని అందజేసింది. ఫౌండేషన్ చైర్మన్ బొగ్గరపు బ్రహ్మనదం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషనర్ డి భూపాల్, పెరికె ఫౌండేషన్ చైర్మన్ పెరికె వరప్రసాదరావు, ఫోరం పర్ ఆర్టిఐ గౌరవ సలహాదారు బత్తిన మురళి,సిని నటుడు గౌతమ్ రాజ్, ఇతర ప్రముఖుల చేతుల మీదుగా ఈ అవార్డ్ ఉదయకుమార్ కు అందజేశారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత వడ్డాది ఉదయకుమార్ మాట్లాడుతూ తనకు ఈ అవార్డు రావడానికి కృషి చేసిన పెరికె ఫౌండేషన్ చైర్మన్ పెరికె వరప్రసాదరావు, ఫౌండేషన్ చైర్మన్ బొగ్గారపు బ్రహ్మానందరావులకు కృతజ్ఞతలు తెలియజేశారు.అవార్డు పురస్కారం సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ అలరించాయి.ఈ కార్యక్రమంలో సినీనటులు పృథ్వీరాజ్, టీవీ సినీనటులు శ్రీనివాస్, పలురంగాలకు చెందిన ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## అనకాపల్లి లో హెూరెత్తించిన రన్ ఫర్ యూనిటీ ర్యాలీ




**అనకాపల్లి, నవంబర్ 4 ( మనసు లో మాట):**అనకాపల్లి పట్టణం లో మంగళవారం సర్దార్ ఏ 150 ఏకతా యాత్ర" రన్ ఫర్ యూనిటీ ర్యాలీ హెూరెత్తింతి. ముఖ్య అతిధి లుగా హాజరైన ఎంపీ డాక్టర్ సీఎం రమేష్ , జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ , ఎస్పీ తుహిన్ సిన్హా రన్ ఫర్ యూనిటీ ర్యాలీ ని జ్యోతి ప్రజ్వలన చేసి జెండా ఊపి ప్రారంభించారు. శారదా నది నుంచి ప్రారంభమై సూర్యనారాయణ స్వామి మందిరం వరకు ఏకతా యాత్ర ర్యాలీ విజయవంతంగా నిర్వహించారు.వేలాది మంది విద్యార్థులు, యువత, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ర్యాలీలో దేశభక్తి నినాదాలతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రతి పట్టణంలో ఇలాంటి కార్యక్రమాలు జరిగి యువతలో ఐక్యతా భావం పెంపొందాలని సీఎం రమేష్ పిలుపునిచ్చారు. ప్రభుత్వ అధికారులు, రాజకీయ నాయకులు కలిసి దేశ ఐక్యత ర్యాలీ కోసం కృషి చేయడం ఆనందంగా ఉందని సీఎం రమేష్ పేర్కొన్నారు. ఈ ర్యాలీ లో ఆర్డీవో ఆయేషా, రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫాక్చర్ డవలెప్మంట్ కార్పొరేషన్ చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ, టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శిదాడి రత్నాకర్ , డిసి ఎంఎస్ ఛైర్మెన్

# మమ్ములను మనుషులుగా గుర్తించండి మహ ప్రభో



**మాడుగుల నవంబర్ 4 (మనసులో మాట):** మాడుగుల,శంకరం పంచాయతీలోని అసంపూర్తిగా నిలిచి పోయిన గ్రామాలైన తాడి వలస.గోప్పూరు.రాయి పాలెం. రాజం పేట.వెలగలపాడు. కోత్తవలస.మామిడిపాలెం. గిరిజన గ్రామాలకు రోడ్లు సౌకర్యం కల్పించి కోత్తవలస తాడివలస మామిడిపాలెం.గెడ్డల పై బ్రిడ్జిలను.నిర్మించి మమ్ములను మనుషులుగా గుర్తించి రోడ్లు సౌకర్యం కల్పించండి! మహాప్రభో అంటు గిరిజనులు వేడుకున్నారు మూడు గెడ్డలపై బ్రిడ్జిలను నిర్మించాలని ఆవేదన వ్యక్తం చేశారు మొంథా తుపాను వల్ల మొత్తం రహదార్లు పూర్తిగా కోట్టుకు పోయాయని గెడ్డలు తగ్గక పోవడంతో తాడు సహాయం తో ప్రాణాలు అరి చేయతులో పెట్టుకుని గెడ్డలు దాటు తున్నారని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు డి వెంకన్న మంగళవారం పేర్కొన్నారు, అసెంబ్లీ ఎన్నికల ముందు ఈ గ్రామాలకు రోడ్లు సౌకర్యం కల్పించాలని 9,30 తోమ్మిది కోట్ల ముప్పైలక్షల రూపాయలతో రోడ్లు బ్రిడ్జిలు నిర్మిస్తున్నట్లు,నమ్మ బలికి కోంత మేరకు పనులు చేసిన ఎన్నికల అయ్యి సంవత్సంన్నర అయిన కనీసం పట్టించు కో లెదన్నారు ఈ ప్రభుత్వం.వచ్చిన తరువాత మరల పాత పనులను రద్దు చేసి ఎన్ఆర్ఈజీఎస్ మరియు నాబార్డు నిదులతో కోత్తగా 11 కోట్లు రూపాయలతో.ఇస్టు మేట్ వేసి కూటమి ప్రభుత్వనికి ప్రతి పాదనులు పంపించి నట్లు అధికారులు చేబు తున్నారని తెలిపారు కోండ నాలుకకు మందు వేస్తే ఉన్న నాలుక ఉడిందని గత ప్రభుత్వాన్ని,కాదని కూటమి ప్రభుత్వం కు ఓటు వేస్తే గిరిజన ప్రజలు సమస్యలు గాలికి వదిలే సారని తెలిపారు వర్షం వస్తే గెడ్డలు దాట లేక గర్బిని స్త్రీలును బాలింతలను డోలిలు కట్టి మోసుకు వెళ్ళవలసి వస్తుందని తెలిపారు చిన్న పిల్లలు స్కూలుకు వెళ్ళలాన్న ముసలి వారు ఆసు పత్రికి వెల్లాలాన్న తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు,

## ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల



సబ్బవరం, నవంబర్ 4, (మనసులో మాట) : ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల ప్రజా ఉద్యమం లో భాగంగా పెందుర్తి నియోజకవర్గం సబ్బవరం మండలం గుల్లేపల్లి గ్రామంలో సబ్బవరం ఎంపీపీ బోకం సూర్యకుమారి ఆధ్వర్యంలో సీనియర్ నాయకులు బోకం రామునాయుడు అధ్యక్షతన ఏర్పాటు చేసిన రచ్చబండ కార్యక్రమం లో ముఖ్య అతిథులుగా పాల్గొన్న పెందుర్తి మాజీ శాసనసభ్యులు అదీప్ రాజ్ మాట్లాడుతూ ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను అడ్డుకునేందుకు జరుగుతున్న కోటి సంతకాల సేకరణ అది కేవలం ఒక సంతకం కాదు, కోటి గుండెల నిరసన కావున ప్రతి ఒక్కరు మీ సంతకం రూపంలో మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణ వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం లో పాల్గొని ప్రైవేటీకరణ అడ్డుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ వ్యతిరేకంగా తొలి సంతకం చేసిన ఎంపీపీ బోకం సూర్యకుమారి,సర్పంచ్ బండారు మంగ శ్రీనివాస్ .ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గండి రవికుమార్ , రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి కొటన రాము,మండల పార్టీ అధ్యక్షులు కర్రి బాబు,గ్రామ ఉప సర్పంచ్ గజ్జి దేముడుబాబు, మండల పార్టీ ఉపాధ్యక్షులు యడ్ల నాయుడు, గవర రాజు,ఎర్ర శ్రీను, ఐడి బాబు,తుంపాల శివ,రోమాల అప్పలనాయుడు,కార్యకర్తలు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## వ్యాసరచన, వక్తృత్వ పోటీల విజేతలకు ప్రోత్సాహక నగదు




**విజయనగరం :(మనసులోమాట ):నవంబర్ 4:**పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా జిల్లా వ్యాప్తంగా వివిధ పాఠశాలలు, కళాశాలలు, పోలీసు పిల్లలు, పోలీసు ఉద్యోగులకు వేరువేరుగా వ్యాస రచన, వక్తృత్వ పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి ప్రోత్సాహక నగదు బహుమతులను జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ జిల్లా పోలీసు కార్యాలయంలో మంగళవారం అందజేసారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ మాట్లాడుతూ - పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా పాఠశాల, కళాశాల, పోలీసు పిల్లలు, పోలీసు ఉద్యోగులకు వేరువేరుగా వక్తృత్వ, వ్యాస రచన పోటీలనునిర్వహించామన్నారు. 'లైంగిక వేధింపుల నుండి మహిళలు, పిల్లలను రక్షించడంలో విద్యార్థుల పాత్ర' (రోల్ ఆఫ్ స్టూడెంట్స్ ఇన్ ప్రొటక్షన్ ఆఫ్ వుమన్, చిల్డ్రన్ ఫ్రమ్ సెక్సువల్ అబ్యూజ్) అనే అంశం మీద పాఠశాల, కళాశాలవిద్యార్థులకు, పోలీసు పిల్లలకు వేరు వేరుగా వక్తృత్వ, వ్యాస రచన పోటీలను, పోలీసు ఉద్యోగులకు 'నేటి పోలీసింగులో టెక్నాలజీ పాత్ర' (ది రోల్ ఆఫ్ టెక్నాలజీ ఇన్ ప్రెజెంట్ డే పోలీసింగు) అనే అంశం మీద వక్తృత్వ, వ్యాస రచన పోటీలను అదనపు ఎస్పీ పి.సౌమ్యలత ఆధ్వర్యంలో అక్టోబరు 24న జిల్లా కేంద్రంలో నిర్వహించామని జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ తెలిపారు.ఈ పోటీల్లో వివిధ కేటగిరిల్లో ప్రధమ స్థానంలో నిలిచిన వారికి రూ.2000/-, ద్వితియ స్థానంలో నిలిచిన వారికి రూ.1500/-, తృతియ స్థానంలో నిలిచిన వారికి రూ.1000/-ల చొప్పున ప్రోత్సాహక నగదు బహుమతులనుఅందజేసామని జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ తెలిపారు.పోటీల్లో విజేతలుగా నిలిచిన పోలీసు అధికారులు (1) పి.దామోదరరావు, హెచ్సి, నెల్లిమర్ల పిఎస్(2) బి.సూర్యనారాయణ, ఆర్ఎస్ఐ, విజయనగరం (3) జి.జనార్ధనరావు, హెచ్సి, తెర్లాం పిఎస్ లను, విజేతలుగా నిలిచిన పోలీసు సంక్షేమ పాఠశాల విద్యార్థులు (1) పి.బార్గవ్ (2) జి.గౌరవ్ (3) బి.యుగంధర్ (4) కే.మేఘన (5) ఎ.మోక్షిత (6) ఎ.యామిని లను, పోలీసు ఉద్యోగుల పిల్లల్లో విజేతలుగా నిలిచిన (1) వి.చక్రి (2) పి.నిహారిక (3) బి.ప్రతీక్ (4) ఆర్.పూజిత (5) జె.భాషిణి లను జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ అభినందించి, ప్రోత్సాహక నగదు బహుమతులను ప్రదానం చేసారు. గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పట్ల ప్రతీ విద్యార్థిని అవగాహన కలిగి ఉండాలని, ఏదైనా ఇబ్బంది ఉంటే వెంటనే ఇంటిలో పెద్దవాళ్ళకు తెలపాలని జిల్లా ఎస్పీ సూచించారు.ఈ కార్యక్రమంలో ఎస్బీ సిఐ ఎ.వి. లీలారావు, ఆర్ఐ ఎన్.గోపాల నాయుడు మరియు ఇతర పోలీసుఅధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అథ్లెటిక్స్ రాష్ట్రస్థాయి పోటీలు కు ఎంపిక



**చీడికాడ, నవంబర్ 4, (మనసులో మాట) :**జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీలు విశాఖపట్నంలో జరిగాయి ఈ పోటీల్లో వరహాపురం హై స్కూల్ విద్యార్థులు సత్తా చాటారు అండర్ 17 విభాగంలో అట్లాంటిక్స్ 3వేల మీటర్లులో జి వసంత రెండవ స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది అలాగే 2వేల మీటర్లు లో డి వసంత రెండవ స్థానంలో నిలిచి రాష్ట్ర పోటీకిరాష్ట్ర పోటీలుకు ఎంపికైంది అండర్ 14 అట్లాంటిక్స్ పోటీలులో 600, 400 మీటర్ల లో కె జ్యోతి విజయం సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైంది డి డి లోవర్ధన్ 1500 మీటర్లులో జిల్లాలో రెండవ స్థానం సాధించి రాష్ట్ర పోటీలు ఎంపికయ్యారు రాష్ట్ర ప్రజలకు ఎంపికైన విద్యార్థి విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు దొడ్డి వరహామూర్తి డ్రిల్ మాస్టర్ సింహాచలం హై స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్ మిస్కా అప్పారావు అభినందనలు తెలిపారు

## బూర్జ గ్రామ పంచాయతీని అరకులోయ మండలంలో విలీనం చేయాలని డిమాండ్



**హుకుంపేట నవంబర్ 4 (మనసులో మాట):**మండలాల విస్తరణలో భాగంగా బూర్జ గ్రామ పంచాయతీని ఉప్ప మండలంలో కాకుండా అరకులోయ మండలంలో విలీనం చేయాలని గ్రామస్థులు మంగళవారం బూర్జ పంచాయతీ కేంద్రంలో నిరసన చేపట్టారు.గ్రామస్థులు "ఉప్ప మండలం వద్దు %-% అరకులోయ ముద్దు" అంటూ నినాదాలు చేస్తూ ప్రధాన రహదారిపై ర్యాలీ, ధర్నా నిర్వహించారు.గ్రామ ప్రజలు మాట్లాడుతూ బూర్జ నుండి అరకులోయ వరకు కేవలం 15 కిలోమీటర్ల దూరం మాత్రమే ఉండగా, ఉప్ప మండల కేంద్రం దాదాపు 45 కిలోమీటర్ల దూరంలో ఉందని పేర్కొన్నారు. ప్రయాణానికి సమయం, ఖర్చు రెండూ పెరుగుతాయని, అందువల్ల అరకులోయ మండలంలో విలీనం చేయడం ప్రజలకు సౌకర్యంగా ఉంటుందని వారు విన్నవించారు.మండల విస్తరణలో భాగంగా బూర్జ, బస్కి, వాల్లసి, వేంగడా, పైనంపాడు, గత్తుమ్, పట్టం గ్రామాలు కలిసి కొత్త మండలంగా ఏర్పడితే మరింత సౌకర్యం కలుగుతుందని స్థానికులు సూచించారు.బూర్జ పంచాయతీ గిరిజనులు మాట్లాడుతూ విజయనగరం రాజుల కాలంలోనూ, అనంతగిరి సంస్థాన కాలంలోనూ బూర్జ గ్రామం చారిత్రక ప్రాధాన్యం కలిగిందని, అరకులోయ మండలానికి రవాణా సదుపాయాలు మెరుగ్గా ఉన్నాయని తెలిపారు. ఉప్ప మండలానికి చేరుకోవడం కష్టమని, రవాణా సదుపాయం లేమి కారణంగా విద్యార్థులు, వృద్ధులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.బూర్జ పంచాయతీ అరకులోయ మండలంలో విలీనం చేయాలని స్థానిక ప్రజలు ఏకగ్రీవంగా డిమాండ్ చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో చిన్నబాబు, భాస్కర్ రావు, బోడన్న, చిన్నం

## కోటి సంతకాల సేకరణ లో పాల్గొన్న అరకులోయ ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం



అరకులోయ, అక్టోబర్ 4 (మనసులు మాట): అరకులోయ నియోజకవర్గం అరకులోయ మండలంలో గల మాడగడ గ్రామ పంచాయతీఎమ్ హట్టగూడ గ్రామంలో జరిగిన ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైయస్సార్ సీపీ పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు కోటి సంతకాల సేకరణ మరియు రచ్చబండ కార్యక్రమంలో అరకులోయ ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం మంగళవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూగత ప్రభుత్వంలో వైసీపీ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మంచి ఉద్దేశంతో పేదలకు నాణ్యమైన విద్య, వైద్యం కార్పొరేట్ తరహాలో అందించాలనే సంకల్పంతో పేద పిల్లలకు వైద్య విద్య కోసం విదేశాలకు వెళ్లకుండా రాష్ట్ర పరిధిలోని ఆయా ప్రాంతాల్లో వైద్య విద్య అభ్యసించే విధంగా వైద్య విద్య కళాశాలలు నిర్మిస్తేకూటమి ప్రభుత్వం ప్రైవేటీకరణ చేస్తుందని ఎమ్మెల్యే మచ్చ ఎమ్మెల్యే మత్స్య లింగం మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం వైద్య విద్య కళాశాలలను ప్రైవేటీకరణ చేయడం చాలా ప్రభుత్వ నిర్ణయాన్ని ఉపసంహరణ చేసే వరకు దారుణమని ప్రభుత్వ నిర్ణయాన్ని ఉపసంహరణ చేసే వరకు వైసీపీ పార్టీ తరుపున,ప్రజల పక్షాన పోరాడతాం ఎమ్మెల్యే తెలిపారు.

కోటిసంతకాలసేకరణకార్యక్రమాన్ని చేపట్టి కోటి మంది సంతకాలు చేసిన పత్రులను రాష్ట్రగవర్నర్ కు అందించి,ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఉపసంహరించు కునేలా పోరాటం సాగించనున్నమని తెలిపారు. ఈకార్యక్రమంలోఅరకులోయవైసీపీమండలపార్టీఅ ధ్యక్షుడు స్వాభి రామ్మూర్తి,అరకులోయ మండలజెడ్పీటీసీశెట్టిరోషిణి,వైసీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి పాంగి చిన్నారావుఅరకులోయ మండల సర్పంచ్పోరంఅధ్యక్షుడు, బస్కి పంచాయితీ సర్పంచ్ పాడి రమేష్,అరకులోయ మండల సర్పంచ్ పోరం అధ్యక్షురాలు, కొత్తబల్లుగుడ సర్పంచ్, వైసీపీ అల్లూరి సీతారామరాజు జిల్లా మాజీ అధికార ప్రతినిధి కొర్ర రాధిక,అరకులోయ టౌన్ షిప్ ఎంపీటీసిదూరియా ఆనంద్ కుమార్అరకులోయ మండల ముఖ్య నాయకులు, మాడగడ సూపర్ సర్పంచ్ మండ్యకేడ్డీ బాలరాజు,అల్లూరిసీతారామరాజు జిల్లా యువజన విభాగం మాజీ అధ్యక్షుడు ఎల్బి కిరణ్ కుమార్,

ఉమ్మడి విశాఖపట్నం జిల్లా ఎస్టీ సెల్ మాజీ అధ్యక్షుడు కమ్మిడి అశోక్,అరకులోయ వైసీపీ మండలపార్టీఉపాధ్యక్షుడుపల్టసింగి విజయ్ కుమార్ వైసిపి ఉమ్మడి విశాఖపట్నం జిల్లా మాజీ అధికార ప్రతినిధి శెట్టి అప్పాలు మరియు వైసీపీ సీనియర్ శ్రేణులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్థలాలే ప్రభుత్వ భూములా

పాడేరు నవంబర్ 04, (మనసులో మాట ):అల్లూరి జిల్లా కేంద్రంలో రెవిన్యూ అధికారుల వింత పోకడలతో గిరిజనుడి ఇల్లు అర్ధాంతరంగా కూల్చి వేయడంతో పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో ఉధృత పరిస్థితి మంగళవారం చోటు చేసుకుంది. పట్టణంలో అనేక చోట్ల ప్రభుత్వ భూములు ఉన్నాయా అన్యాక్రాంతం జరుగుతూనే ఉంది. పేదవాడు ప్రభుత్వ భూమాని ఆక్రమణ చేసి ఇల్లు కట్టుకొని కూలీ నాలి చేసి కుటుంబ పోషణ చేస్తున్నారు. మరో వైపు సంబంధం లేని గిరిజనేతరులు కూడా ఆక్రమణలు చేసి ఇల్లు కట్టుకొని ఉన్నారు. ఇంతవరకు అంత బాగానే ఉంది. కాని ఉన్నట్టుండి మంగళవారం రెవిన్యూ అధికారులకు ఏమనిపించింది తెలియదు కాని వారి వింత పోకడలకు ఓ గిరిజనుడి ఇల్లు జె సి బి తో అర్ధాంతరంగా కూల్చివేశారు. దీంతో పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో ఉధృత పరిస్థితి నెలకొంది. దీనికి సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. పాడేరు సుంద్రుపుట్ గ్రామానికి చెందిన పాంగి లక్మయ్య తండ్రి బాలన్న కు 28-09 - 2001లో ఉమ్మడి విశాఖ పట్నం జిల్లా అప్పటి పాడేరు తహసిల్దార్ ఇంటి పొజిషన్ ధ్రువపత్రాన్ని కూడా మంజూరు చేసుకున్నారు. అలాగే 16- 10 - 2008 మూడవ విడత ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం క్రింద అదే స్థలానికి ఎల్ పి సి కూడా మంజూరు చేయగా అప్పటి నుంచి ఇప్పటి వరకు అదే స్థలంలో ఇంటి నిర్మించుకొని నివాసం ఉంటున్నారు. అన్ని రకాల పత్రాలు ప్రభుత్వ అధికారులు ఇచ్చి ఉన్నపటికీ కాదని పాడేరు డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పిర్యాదు మేరకు అర్ధంతరంగ సంయుక్త కలెక్టర్ సాహిత్ ఆధ్వర్యంలో రెవిన్యూ అధికారులు కనీసం ప్రభుత్వం ఇచ్చిన పత్రాలు చూపిస్తామని వేడుకున్న కనికరం, జాలి, దయ కుదలేకుండ ఏడుస్తూ వేడుకున్న సమయం లేదని చెప్తూ కూల్చివేశారు. ఇంటి సామాన్లు కూడా బయటికి విసిరేశారు. ఎంత దారుణమంటే చెప్పడానికి, వర్ణించడానికి కూడా వీలులేనంత గా దారుణానికి ఒడిగట్టారు. ఈ విషయం తెలుసుకొన్న చుట్టుపక్కల వారు సంఘటన



స్థలానికి చేరుకుని రెవెన్యూ అధికార్ల వైఖరిపై పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కళ్ల ముందే ఇంటి నిర్మాణా%శీ% కూల్చుతుంటే భరించ లేక వెక్కి వెక్కి ఏడుస్తు సొమ్మసిలి క్రింద పడిపోవడంతో స్థానికులు హుటాహుటిన ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్య సేవలు అందించాల్సిన పరిస్థితి నెలకొంది. అధికార్లు వైఖరి, రెవెన్యూ అధికారుల వింత పోకడలకు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఈ సందర్భంగా సుభద్ర ఏచిన్ని, సి పి ఐ పార్టీ మండల కార్యదర్శి చిట్టిబాబు స్థానిక విలేఖర్లతో మాట్లాడుతూ... పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్థలాలే ప్రభుత్వ భూములా పాడేరు జూనియర్ కళాశాల స్థలాలు ప్రభుత్వ భూములు కాదా..? గిరిజనులు ఇల్లు కట్టుకుంటే కూల్చుడామా..?గిరిజనేతరులు ప్రభుత్వ స్థలాలు ఆక్రమణ చేసి ఇల్లు కట్టితే కుల్చరా..? గిరిజనేతరులకు లేని రూల్స్' గిరిజనులకు రుల్సా..? ఇది ఎక్కడి న్యాయమని నిలదీశారు. కాగా బాధితురాలికి పక్కా గృహం నిర్మాణం చేసి ఇవ్వక పోతే బాధితురాలు పక్షాన నిలబడి ఎంత దూరమైన వెళ్తామని, తనకు న్యాయం జరిగే వరకు ఆందోళన చేయడానికి కూడా వెనుకంజ వేసే ప్రసక్తే లేదని హెచ్చరించారు.

## జనసేన పార్టీ కండువాలు కప్పుకున్న వారు మా పార్టీకి చెందినవారు కాదు



**చింతపల్లి. నవంబర్.4 (మనసులో మాట).**వైసీపీ పై బురద చల్లే ప్రయత్నాలు మానండి. బలపం పంచాయతీ సర్పంచ్ రమేష్ నాయుడు, ఎంపీటీసీ సభ్యురాలు మచ్చమ్మ. సీతారామరాజు జిల్లా చింతపల్లి.వైసీపీలో గుర్తింపు లేకనే జనసేన పార్టీలో చేరినట్లు బలపం పంచాయతీ పరిధిలోని కొంతమంది వ్యక్తులు పత్రికా ప్రకటన చేయడం విడ్డూరగా ఉందని బలపం సర్పంచ్ కొర్ర రమేష్ నాయుడు,ఎంపీటీసీ సభ్యురాలు బచ్చల మచ్చమ్మ లు అన్నారు. సోమవారం వారు మాట్లాడుతూ ఈనెల 2న వైసీపీ కార్యకర్తలు అని చెప్పుకుంటూ ఆ పార్టీలో గుర్తింపు లభించక జనసేన పార్టీలో చేరుతున్నట్లు కొంతమంది వ్యక్తులు పత్రికా ప్రకటన చేసిన నేపథ్యంలో వారు స్పందించారు. ఏనాడు వైసిపి జెండా పట్టని వారు తమ (బలపం) పంచాయితీ లో వైసీపీ నాయకులం అంటూ పార్టీకి మచ్చ తెచ్చే విధంగా ప్రకటన చేయడాన్ని వైసిపి నాయకులమంతా ముక్తకంఠంగా ఖండిస్తున్నామన్నారు. బలపం పంచాయతీలో వైసీపీకి చెందిన ఏ ఒక్కరు పార్టీ మారలేదన్నారు. జనసేన పార్టీ కండువాలు కప్పుకున్న వారంతా ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీకి ఆకర్షితులయ్యే వ్యక్తులని, అటువంటి వ్యక్తులకు పార్టీ జెండాలు కప్పి ఇతర పార్టీలపై బురద చల్లే కార్యక్రమాలు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బలపం పంచాయతీలో వైసీపీ జెండాఎగురవేయడం ఖాయమని ఈ సందర్భంగా వారు జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమాలలో వారితో పాటు పంచాయతీ వైస్ చైర్మన్ పి కామరాజు, వైసీపీ సీనియర్ నాయకులు జి మోహన్ రావు , పంచాయితీ విభాగ అధ్యక్షులు కే కోటి బాబు, బి బాబురావు, పంచాయతీ ప్రధాన కార్యదర్శులు ఎల్ బాలకృష్ణ, ఏ శ్రీనివాసరావు, యు బుజ్జిబాబు, వార్డ్ సభ్యుడు జి చిట్టిబాబు, వంతల లక్షణ్, పూజారి సుదీర్, పలాసి వరప్రసాద్, కుర్తాడి మోహన్ రావు, పలాసీ సుదర్శన్, వంతల కిరణ్ , రాణికుమారి, రాజమ్మ, సోములమ్మ, రామలింగం తదితరులు పాల్గొన్నారు.

## చోడవరానికి మంచి పేరు తీసుకురావాలి

**చోడవరం , నవంబర్ 4( మనసులో మాట ):** రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన పాఠశాల , మండల స్థాయి పోటీల్లో విజేతలై తదుపరి నియోజకవర్గ స్థాయి పోటీలో ఎంపికైన వారు అమరావతి లో జరిపే నమూనా శాసనసభ సమావేశానికి హాజరు కావాలని, అక్కడ సైతం విజేతలు గా నిలిచి చోడవరం అసెంబ్లీ నియోజకవర్గానికి మంచి పేరు తీసుకురావాలని మండల విద్యాశాఖ అధికారి కె.సింహాచలం, బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఐ.రామిరెడ్డిలు ఆకాంక్షించారు. మండల కేంద్రంలోని బాలికోన్నత పాఠశాలలో మంగళవారం నియోజకవర్గ స్థాయి పోటీలను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల స్థాయి విజేతలు గా నియోజకవర్గ స్థాయి పోటీలకు అర్హత సాధించిన విద్యార్థులను ఉద్దేశించి వారు మాట్లాడారు . చోడవరం తోపాటు బుచ్చియ్యపేట, రావికమతం , రోలుగుంట మండల స్థాయి లో విజేలైన 12 మంది



విద్యార్థులు అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి పోటీలో పాల్గొన్నారు . పోటీకి నాలుగు మండలాల సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు గంగాధర్ , సూర్య నారాయణ , లక్ష్మి , ఉమా మహేశ్వర రావు , డి.వి.జె. అప్పారావు, రాము, గోవింద న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు . సి.ఆర్.ఎం.టీలు కె.వి.ఎం.నాయుడు, సరోజిని, చంద్రిక, భూలక్ష్మీ పర్యవేక్షించారు . నియోజకవర్గ స్థాయి విజేతగా మండలంలోని గౌరీ పట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని కొరసాల పూజిత ఎంపిక కాగా పలువురు అభినందించారు .

## హుకుంపేటలో ఎస్పీ అమిత్ బర్దర్ ఆకస్మిక పర్యటన

**హుకుంపేట నవంబర్ 4 (మనసులో మాటమనసులో మాట):** జిల్లా పోలీస్ అధికారి (ఎస్పీ) అమిత్ బర్దర్, డి.ఎస్.పి షేక్ సహబాజ్ మొహమ్మద్. ట్రైబల్ వెల్ఫేర్ డిడి వి. పరిమల.మంగళవారం హుకుంపేట గిరిజన సంక్షేమ ఆశ్రమ ఇంగ్లీష్ మీడియం బాలికల పాఠశాలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ విద్యార్థినులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థుల నైపుణ్యాన్ని బట్టి వారికి వాలీబాల్ కిట్లు, ఆట వస్తువులు అందజేశారు. అనంతరం విద్యార్థినులను ఉద్దేశించి ఎస్పీ అమిత్ బర్దర్ మాట్లాడుతూ 'ఆడపిల్లలు ఆత్మవిశ్వాసం, ధైర్యం కలిగి ముందుకు సాగాలి. అనుకున్న లక్ష్యాన్ని చేరుకునేంతవరకు నిబద్ధతతో కృషి చేయాలి. కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితే భవిష్యత్తు గ్యారంటీగా ఉంటుందని అన్నారు. అలాగే, సమాజంలో ఆడపిల్లలపై జరిగే అఘాయిత్యాలను గుర్తించి, వాటిపై చట్టపరమైన అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఆడపిల్లలు విద్య, క్రీడ, సామాజిక రంగాల్లో రాణించి రోల్ మోడల్‌లుగా మారాలని ఆయన ఆకాంక్షించారు. బాల్యవివాహాలు, లైంగిక వేధింపులపై అప్రమత్తంగా ఉండి, విద్యపై దృష్టి సారించాలని, ఝాన్సీ



లక్ష్మీబాయిలా ధైర్యంగా ముందుకు సాగాలని విద్యార్థినులను ఉత్సాహపరిచారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు నిరంతరం మోటివేషన్ ఇవ్వాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ షేక్ సహేబ్ మొహమ్మద్, ట్రైబల్ వెల్ఫేర్ డిడి. వి. పరిమల. సర్కిల్ ఇన్స్పెక్టర్ సన్యాసి నాయుడు, ఎస్సై సూర్యనారాయణ, ప్రధానోపాధ్యాయురాలు మీనా కుమారి, బోధనా సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పదవతరగతి, ఇంటర్మీడియెట్ పరీక్షలలో శతశాతం ఉత్తీర్ణత సాధించాలి



**అనకాపల్లి, నవంబరు 4(మనసు లో మాట):** జిల్లాలో పదవతరగతి, ఇంటర్మీడియెట్ పరీక్షలలో శతశాతం ఉత్తీర్ణత సాధించాలని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరు కార్యాలయం నుండి గిరిజిన, సాంఘికసంక్షేమ, బి.సి.సంక్షేమ, కెజిబివి, విద్యాశాఖ అధికారులు మరియు వసతిగృహాల సంక్షేమ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో వసతిగృహాలలో విద్యార్థుల హాజరు, పరీక్షల ముందస్తు ప్రణాళిక, మౌళిక సదుపాయాలు, విద్యాప్రమాణాల మెరుగు పరచుటకు తీసుకోవలసిన చర్యలు తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ మాట్లాడుతూ జిల్లాలో వసతిగృహాలలో గల విద్యార్థులు అందరూ పరీక్షలలో ఉత్తీర్ణులు అయ్యేలా చదివించాలన్నారు. శతశాతం ఉత్తీర్ణత సాధించుటకు వంద రోజులు ఏక్షను ప్లాను అమలుచేయాలని, మ్నెదటి ప్రయత్నంలోనే ఉత్తీర్ణులు అయ్యేలా సాధన చేయించాలని సూచించారు. సెలవులకు ఇంటికి వెళ్లిన విద్యార్థులు వెంటనే వసతిగృహాలకు తీసుకురావాలని, అందుకు వసతిగృహ అధికారులు బాధ్యత తీసుకోవాలని తెలిపారు. పబ్లిక్ పరీక్షలు ముగిసేవరకు విద్యార్థులు అందరూ వసతిగృహాలలోనే ఉండాలని, పరీక్షలకు సన్నద్ధంకావాలని, పరీక్షలు పూర్తయిన పిదపమాత్రమే ఇంటికి పంపించాలన్నారు. విద్యార్థుల రక్షణ, సంరక్షణకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, వసతిగృహం నుండి పాఠశాలలకు వెళ్లు విద్యార్థులు పాఠశాలలలకు క్షేమంగా వెళ్లిన విషయం ఉపాధ్యాయులను అడిగి తెలుసు కోవాలని, నిత్యం పర్యవేక్షణ చేసుకోవాలని తెలిపారు. బాలికల హాస్టలులోనికి సిబ్బంది తప్ప ఇతరులకు ప్రవేశం అనుమతించకూడదన్నారు. విద్యార్థులకు రక్షితమంచినీరు, నాణ్యమైన భోజనం, నిరంతర వైద్యపరీక్షలు అందించాలన్నారు. చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శద్ద తీసుకొని సబ్జెక్టుల వారీగా ప్రత్యేక శిక్షణ అందించాలన్నారు. ప్రతి రోజు చదవటం వ్రాయటం తర్ఫీదు చేయాలని, మోడల్ పేపర్లతో పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. ప్రతి విద్యార్థి తప్పని సరిగా పరీక్షలకు హాజరు అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాల న్నారు. వసతిగృహాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వర్షం నీరు,మురుగునీరు నిల్వలేకుండా చూడాలని, తుప్పలు లేకుండా శుభ్రంచేయాలని, కుక్కలు లోనికి రాకుండా చర్యలుతీసుకోవాలని తెలిపారు. విద్యార్థులకు షెడ్యూలు ప్రకారం వైద్యపరీక్షలు నిర్వహించా లన్నారు. తుఫానుకు భవనాలు మరమత్తులకు గురైతే వెంటనే బాగుచేయించాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖాధికారి జి. అప్పారావునాయుడు, బి.సి.వెల్ఫేర్ అదికారి కె.శ్రీదేవి, గిరిజన సంక్షేమ అధికారి జి. మంగవేణి, సాంఘిక సంక్షేమఅదికారి బి.రామనాధం ఇతర అధికారులు పాల్గొన్నారు.


## అత్యంత వైభవంగా మునగపాక శూలాల మహోత్సవం

**మునగపాక, నవంబర్ 4, మనసులో మాట** :మండల కేంద్రం మునగపాక శ్రీ సాంబశివుని సోలాల మహోత్సవం సోమవారం అర్ధరాత్రి నుండి తెల్లవారు మంగళవారం వరకు అత్యంత వైభవంగా నిర్వహించారు. వివిధ నూరుదారాలతో ప్రత్యేకంగా స్వామివారి పల్లకిని 15 అడుగుల మేర తయారుచేసి శ్రీ పార్వతీ సమేత సాంబశివుని ఆ గుమటంలో నెలకొల్పారు. శివ భక్తులు ఉపవాసాలతో బుగ్గల, నాలుకకు, ఒళ్లంతా ఇనుప సువ్వలతో శరీరానికి గుచ్చి శివునికి రక్తతర్పణం చేశారు. ఈ సందర్భంగా రాత్రి 11 గంటలకు ప్రారంభమైన సోలాలు తెల్లవారు 3 గంటల వరకు ప్రధాన వీధుల్లో డప్పు వాయిద్యాలు కనుగొనంగా శివ భక్తులు నాట్యం చేశారు. ఈ సోలాల మహోత్సవాన్ని తిలకించడానికి జిల్లా నలుమూలల నుండి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి తమ మొక్కలు తీర్చుకొని తిలకించారు. ఈ సోలాల మహోత్సవంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అనకాపల్లి ఎస్పీ పర్యవేక్షణలో



భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. అయితే తెల్లవారు 3 గంటల వరకు సాగే సాంస్కృతిక కార్యక్రమాలు రాత్రి 11 గంటలకే పోలీసులు మూసివేయడంతో మహోత్సవాన్ని తిలకించడానికి వచ్చిన వేలాదిమంది భక్తులు నిరాశకు గురయ్యారు. లక్షలు వెచ్చించి ఏర్పాటు చేసుకున్న స్టేజిలను తక్కువ సమయంలో నిలిపివేయడం పట్ల నిర్వాహకులు అసంతృప్తి వ్యక్తం చేశారు.

## శిధిలావస్థలో ప్రభుత్వ పాఠశాల భవనాలు



**దంబ్రిగుడ, నవంబర్ 4, (మనసులో మాట):** మండలంలోని ప్రభుత్వ పాఠశాల భవనాలు శిధిలావస్థలో చేరి ఎప్పుడు కూలిపోతాయో తెలియని పరిస్తిలో ఉండడంతో గిరి విద్యార్థులు బిక్కు బిక్కుమంటూ చదువులు కొనసాగిస్తున్నారు.మండలంలో కొర్రాయి పంచాయతీ కర్రబల్లి, అరమ పంచాయతీ తుంద్రంగూడ ప్రాథమిక పాఠశాలలు పూర్తిగా మరమ్మత్తుకు గురై ఉన్నాయి.ప్రస్తుతం వర్షాలు కురుస్తుండడంతో ఏ క్షణాన ఏంజరుగుతుందో తెలియని పరిస్థితిలో విద్యార్థులు ,వారి తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు.తక్షణమే అధికారులు స్పందించి శిధిలావస్థలో చేరిన భవనాలను పూర్తిగా కూల్చివేసి కొత్త భవణాలను నిర్మించాలని గ్రామస్తులు విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## ఘనంగా కాశీవిశ్వశ్వర స్వామి దేవాలయం లో కార్తీక దీపోత్సవం



**అనకాపల్లి, నవంబర్ 4(మనసు లో మాట):**అనకాపల్లి శ్రీ కాశీవిశ్వశ్వర స్వామి దేవాలయం లో అబ్దుల్ కలాం సేవా సంఘం వ్యవస్థాపక ఛైర్మెన్ ఆళ్ళ ప్రవీణ్ కుమార్ లక్ష్మి పావని దంపతులు అధ్వర్యంలో ప్రముఖ శిల్పి విల్లూరి పరమేశ్వరరావు ప్రోత్సాహం తో అజయ్ వాసు పర్యవేక్షణలో కార్తీక మాస దీపోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. తొలుత దీపోత్సవ కార్యక్రమాన్ని మున్సిపల్ మాజీ ఛైర్మెన్ విల్లూరి పైడారావు జ్యోతి ప్రజ్వళన చేసి ప్రారంభించారు. శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి దేవస్థానంలో మూడు వేల దీపాలతో కార్తీక దీపరాధన కార్యక్రమాన్ని అట్టహసంగా జరిపారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ సెక్రటరీ చింతా లక్ష్మణరావు, నటభూషణ్ శోభన్ బాబు సేవాసమితి ప్రతినిధి ముగడ అప్పారావు, బుద్ధ ధనుష్, ఈవో మురళీకృష్ణ, పురోహితులు కాంబాబు, మచ్చలింగం, విశ్వేశ్వరరావు, బాబు, బుచ్చిబాబు, ఎండోమెంట్ డిపార్ట్మెంట్ శంకర్రావు, గణేష్, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## మాన్యంలో ఆగని నల్లారాయి అక్రమ క్వారీలు



**పాడేరు నవంబర్ 4, ( మనసులో మాట ):** పకృతి అందాలకు నిలయమైనటువంటి అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటు చూసినా కనుచూపు మేరకు పచ్చని అడవులతో దర్శనమిస్తూ పర్యటకులకు ఆహ్లాదపరిచే వాతావరణం ఒకప్పుడు... ఇప్పుడు అల్లూరి జిల్లా ప్రాంతం మొత్తం మైనింగ్ మాఫియా కన్ను పడి వారి లాభర్జన కోసం కొండల్ని పిండి చేసి పకృతి వినాశనానికి దారితీస్తూ సర్వనాశనం చేస్తున్న పరిస్థితి ఇప్పుడు నెలకొంది. కొంతమంది అధికారులు ప్రజా ప్రతినిధులు మైనింగ్ మాఫియాతో చేతులు కలిపి అమాయకపు గిరిజనులకు మాయ మాటలు చెప్పి అడ్డగోలుగా బినామీ పేర్లతో అనుమతులు తెచ్చి గిరిజనుల జీవితాలను, జీవనాధారం సంపదనాను నాశనం చేస్తున్నారు. జి మాడుగుల క్వారీ పరిధిలో నివాస ప్రాంతాలకు దగ్గరలో మాత్రమే రెవెన్యూ భూములు ఉండడం మిగిలిన ప్రాంతమంతా అటవీ శాఖ పరిధిలో ఉండటం వలన అమాయక గిరిజనులను మోసం చేసి క్వారీ అనుమతులను తీసుకొని అనుమతులకు మించి గ్రామాలకు దగ్గరలో బ్లాస్టింగ్లు చేసి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. మితిమీరిన బ్లాస్టింగ్ వలన గిరిజనుల పంట పొలాలు,తోటల్లోకి పెద్ద పెద్ద బండ రాళ్లు పడి పంటలు సర్వనాశనం అవ్వడమే కాకుండా బ్లాస్టింగ్ వలన వస్తున్న దుమ్ము ధూళి వల్లనా చుట్టుపక్క ప్రాంతాల పంట పొలాల దిగుబడి తగ్గడంతో పాటు దాని నుండి వచ్చిన దుమ్ము ధూళి ప్రజలు పీల్చి అనేక రకాలైనటువంటి ఆరోగ్య సమస్యలు పాలవుతూ ఆస్పత్రులు చేరుతున్న సంఘటనలు అనేకం.భారీ బ్లాస్టింగ్ వలన భూమంతా కన్పించి చుట్టుపక్క ప్రాంతాల గృహాలు పగులు రావడమే కాకుండా ఇళ్లల్లో సామాన్లు మనుషులపై పడి వారికి దెబ్బలు తగిలే పరిస్థితులు కూడా లేకపోలేదు. ఉదాహరణ కు అల్లూరి సీతారామరాజు జిల్లా మాడుగుల మండలం జి నిట్టపుట్టు ఈదులబయలు సమీపంలో బినామీ పేరుతో గిరిజనేతరుడు నల్లరాయి క్వారీ నిర్వహిస్తున్నారు. అయితే గత కొంతకాలంగా నిర్వహించిన నల్ల రాయి క్వారీని వదిలివేసి అదే స్థలానికి ఆనుకొని అనుమతి లేని పరిధిని తవ్వకాలు ప్రారంభించారు.పాతపడ్డ క్వారీ లో సుమారుగా 100 అడుగులు లోతు ఏర్పడింది.దాన్ని ముయ్యడంగాని , ఎటువంటి ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉన్నపటికీ ఎటువంటి ముందస్తు చర్యలు తీసుకోకా పోవడం వల్ల కొన్నెల క్రితం పశువుల సైతం దాంట్లో పడి మరణించిన సంఘటనలుఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. దీంతో చుట్టుపక్క గ్రామస్తులు పాత క్వారీని మూసివేయాలని పెద్ద ఎత్తున డిమాండ్ చేసినప్పటికీ అదేమీ పట్టనట్లుగా మైనింగ్ మాఫియా నల్ల రాయి క్వారీ యాజమాన్యం వ్యవహరిస్తూ కాలయాపన చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాట మాడమే కాకుండా కొండల్ని పిండి చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతస్థాయి అధికారులు దృష్టి సారించి జి మాడుగుల మండల కేంద్రంలో గల నల్ల రాయి క్వారీ నీ శాశ్వతంగా నిలుపుదల చేయాలని కోరుతూ న్నారు. జిల్లా కలెక్టర్ చొరవ తీసుకుని చర్యలు చేపట్టాలని పలువురు గిరిజనులు అవేదన వ్యక్తం చేస్తున్నారు.

## రాష్టస్థాయి పోటీలకు సీకరి పాఠనాల విద్యార్థులు ఎంపిక



**పెదబయలు మనసులో మాటనవంబర్ 4,:** విశాఖపట్నంలో జరిగిన ఉమ్మడి జిల్లాస్థాయి. ఎస్ జి ఎఫ్ ఆటల పోటీల్లో గిరిజన సంక్షేమ సతి గృహం విద్యార్థులు ఆటల పోటీల్లో అథ్లెటిక్స్ విభాగంలో అండర్-14 డిస్కస్ త్రో మరియు సా పాటపుట్ లో కిల్లో. రాజు, ప్రథమస్థానంలో మరియు, అండర్-17 విభాగం జావెలిన్ త్రో లో కిరాషాని, బాబుజి. ద్వితీయస్థానంలో నిలిచి ఈ నెల 8, 9 తేదిలలో శ్రీకాకుళం జిల్లా పలాసలో జరుగు రాష్ట్రా స్థాయి పోటీలకు ఎంపిక అయ్యారు. విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి. చలపతిరావు మరియు ఉపాధ్యాయలు సిబ్బంది. విద్యార్థులు వ్యాయామ ఉపాధ్యాయుడు. సీకరి, బాలకృష్ణ, ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు అభినందించారు

## ప్రజల మన్ననలు పొందుతున్న ఎన్. ఎస్. ఎస్. విద్యార్థులు




**కె.కోటపాడు,నవంబర్ 04( మనసులో మాట)**:కె.కోటపాడు అయ్యన్న జూనియర్, డిగ్రీ కళాశాలలు జోగన్నపాలెం, కింతాడ గ్రామాల్లో ప్రారంభించిన జాతీయ సేవా పథకం (ఎన్.ఎస్.ఎస్.) ప్రత్యేక శిబిరం నాలుగవ రోజయిన మంగళవారం ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా నిర్వహిస్తోన్న చెత్త నుండి సంపద తయారీ కేంద్రంపై ప్రత్యేక దృష్టిసారించారు.ఎన్.ఎస్.ఎస్. పీఓ సీముసురు రమణ ఆధ్వర్యంలో కింతాడ సమీపంలో గల చెత్త నుండి సంపద తయారీ కేంద్రం ప్రాంగణంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో వాలంటీర్స్ తుప్పలను తొలగించారు. కాయగూరలు, పండ్లు, పూలమొక్కల వద్ద శ్రమదానంతో గార్డెనింగ్ చేశారు. గేటు నుంచి షెడ్ వరకూ సిమెంట్ ఇటుకలతో తోవను నిర్మించారు.ఇదిలా ఉండగా జోగన్నపాలెంలో జూనియర్ కాలేజీ ఎన్.ఎస్.ఎస్. పీఓ గాడి అప్పారావు ఆధ్వర్యంలో జూనియర్ కాలేజీ వాలంటీర్లు ఉచిత పశు వైద్య శిబిరం ఏర్పాటు చేశారు.ఈ శిబిరాన్ని తెలుగు దేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కన్నూరు సూర్య నారాయణ ప్రారంభం చేశారు. వెటర్నరీ అసిస్టెంట్ శ్రీనివాసరావు పశువులకు వైద్యం చేశారు. వాలంటీర్లు పశువులకు వైద్య సేవలు అందించారు. ఈ సేవా కార్యక్రమంలలో అయ్యన్న జూనియర్,అయ్యన్న డిగ్రీ కాలేజీల అధ్యాపకులు సుశీల, దుర్గాదేవి, కళ్యాణి, దీప్తి తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక
కోస్తాంధ్ర
తూర్పు గోదావరి | పశ్చిమ గోదావరి | కృష్ణా
గుంటూరు | ప్రకాశం | నెల్లూరు
బుధవారం 5 నవంబర్ 2025





# నేతలా.. బ్రోకర్లా??




- ▸▸ 'మీడియా' పేరుతో దందాలా?!
- ▸▸ అసలు ఎవరు అడగమన్నారు..
- ▸▸ ప్రెస్ క్లబ్ ఎందుకు ఖండించడం లేదు?..
- ▸▸ కనీసం సీనియర్ పాత్రికేయులైనా తూర్పారబట్టాలి కదా..


**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 4:** నేతలా..బ్రోకర్లా..పవిత్రమైన మీడియా పేరుతో దందాలా..ఛీ సిగ్గుండాలి. అసలు ఈ ఆరోపణలు రాగానే ప్రెస్ క్లబ్ ప్రతినిధులుగా చలామణి అవుతున్న 'పెద్దలైనా' స్పందించాలి కదా..ఇది ఏ ఒక్క పత్రికా ప్రతినిధి అభిప్రాయమో కాదు. రక్తం ఉడుకుతున్న మెజారిటీ విలేకరుల మనసులోని ఆవేదన. రెండు రోజుల క్రితం సోషల్ మీడియాలో తెలుగుదేశం పార్టీకి చెందిన ఓ ద్వితీయ శ్రేణి నేత ఒకరు మద్యం సిండికేట్ తో మాట్లాడినట్లుగా వచ్చిన ఆడియో హల్ చల్ చేసింది. ఆ ఆడియోను ఆధారంగా చేసుకుని ప్రతిపక్ష వైసీపీ టీడీపీని ఉతికేస్తోంది. ఇక్కడ టీడీపీ, వైసీపీ రెండూ రాజకీయ ప్రతిపక్ష పార్టీలు. వాళ్ళ మధ్య సవాలక్ష విభేదాలు, లుకలుకలు ఉండొచ్చు. ఒకరిపై ఒకరు సవాళ్ళు ప్రతి సవాళ్లు ఎన్నైనా చేసుకోనివ్వండి. మనకి అనవసరం. కాకపోతే 'ప్రెస్ వాళ్ళకు ఇవ్వాలి' అంటూ అధికార పార్టీకి చెందిన నేతగా ఒకరు మద్యం సిండికేట్ తో బేరసారాలు ఆడినట్టు లీకైన ఆడియో నగరంలో తీవ్ర సంచలనంగా మారింది. ఆ స్వరం టీడీపీ నేతదా మరొకరిదా అనేది అనవసరం. కాకుంటే.. మీడియా పేరును ఉపయోగించి ఎవరు దందాలు వసూలు చేసినా నేరమే. శిక్షార్హమే. ప్రజాస్వామ్యంలో ఎంతో పవిత్రమైన 'ఫోర్త్ ఎస్టేట్' అయిన మీడియా విలువల వలువలు ఊడదూసి నడి రోడ్డుపై నిలబెడుతుంటే మాత్రం ఏ ఒక్క పాత్రికేయుడూ చూస్తూ ఊరుకోకూడదు. ఇన్ని అపనిందలు వస్తున్నా 'మనకెందుకు' అని మౌనం వహించడం మాత్రం దారుణమే. అసలు ఆ ఆడియో ఫేకా, ఏఐ మాయాజాలమా పక్కన పెట్టేద్దాం. మీడియాను లంచావతారులుగా, దగాకోరులుగా, లిక్కర్ సిండికేట్ తో తత్సంబంధాలు..ఉన్నట్టు చిత్రీకరించే కుట్రను తీవ్రంగా ప్రతిఘటించాలి.

గత కొన్ని రోజులుగా సోషల్ మీడియా వేదికగా.. రాజమండ్రి మీడియాలో కొంతమంది రకరకాలుగా డబ్బులు వసూలు చేస్తున్నట్టు ప్రచారం జరుగుతోంది. దాంట్లో మీడియాకు ఎవరో రూ.4 లక్షలు ఇచ్చినట్లు ఒక ప్రచారం. నిప్పులేకుండా పొగరాదు. ఆరా తీసి గుట్టురట్టు చేయాల్సిన బాధ్యత, అవసరం ప్రతి పాత్రికేయునిపైనా ఉంది. నిజానికి ఈ బాధ్యత ప్రెస్ క్లబ్ పైనే ఎక్కువగా ఉంది. ఏ పత్రికలోనైనా ఒక వ్యక్తి గురించో, సంస్థ గురించో, విద్యాలయం గురించో ఉన్న వాస్తవాన్ని వార్తగా రాస్తే..'అడిగుంటాడు..ముట్టలేదేమో..అందుకే కోపంతో ఇలా రాసేశాడు' అని ఊహించే సాటి పాత్రికేయ సోదరులు..సీబీఐ మాదిరిగా విచారణలు చేసి సదరు రిపోర్టర్ పై పోలీసు కేసు పెట్టండి.. మేం చూసుకుంటాం..మీకేమీ కాదని ఉసిగొలిపిన సంఘటనలు లేకపోలేదు. అటువంటిది.. రాజకీయ పార్టీ నేతలు బ్రోకర్ల ముసుగులో దందాలకు..అదీ 'ప్రెస్ కు కూడా ఇవ్వాలంటూ' లిక్కర్ సిండికేట్ నిర్వాహకులను అడిగినట్టు ఆడియో లీకయ్యి నగరమంతా గుసగుసలాడుకుంటుంటే ఎందుకు మౌనం వహిస్తున్నారు. ఇలా మౌనంగా ఉండటమే అనుమానాలకు తావిస్తోంది. 'మీడియాకు వాటా ఇవ్వాలి'..అని మద్యం సిండికేట్ ను ఓ నేత అడగటం ఎంత దారుణం?. జర్నలిస్టు ఇంత నీఛ స్థాయికి దిగజారిపోయాడా అనే ప్రశ్న ప్రతి ఒక్కరిలోనూ కలిగే అవకాశం లేకపోలేదు. అసలు వినడానికే జుగుప్సగా ఉంది. ఇక్కడ ఏ ఒక్క రాజకీయ నేతనూ కావాలని విమర్శించడం లేదు. రాజకీయ నేతలన్నా, ప్రజాప్రతినిధులు అన్నా చాలా గౌరవిస్తాం. మీడియా పేరు చెప్పి లిక్కర్ సిండికేట్ వద్ద దందాలకు యత్నించడాన్నే తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం. అదే ఆడియోలో "మీరిచ్చే డబ్బులు .. ప్రెస్ వాళ్ళకీ ఇవ్వాలని" ఒక నేత అడిగితే మాత్రం... దానిని నిఖార్సయిన మీడియా ప్రశ్నిస్తోంది. నిజానికి ఆ ఆడియోలో స్వరం నాది కాదు..ఫేక్..అని టీడీపీకి చెందిన నేత ఒకరు వివరణ ఇచ్చారు. ఫేక్ ఆడియో అయితే సరే. కానీ ఈ ఆడియో బయటకు లీకైన నేపథ్యంలో విలేకరుల పై అనేక దుష్ప్రచారాలు వినిపించడం శోచనీయం. మద్యం సిండికేట్ల వద్ద నుంచి ప్రతి నెలా జీతాలు మాదిరిగా 'మామూళ్ళు' అందుతున్నాయనేది మరో ఆరోపణ. ఇదెంత వరకూ నిజమనేది కూడా సోదర పాత్రికేయ పెద్దలు సమగ్ర విచారణ చేయాల్సిన అవసరం ఉంది. రాజమండ్రి ప్రెస్ క్లబ్ కు ఎంతో విలువ, చరిత్ర ఉంది. ఎందరో ఉద్దండులైన పాత్రికేయులు విలువలతో కూడిన వార్తలను ప్రపంచానికి అందజేసి ప్రెస్ క్లబ్ కు గుర్తింపు తీసుకొచ్చారు. అటువంటి ఉన్నతమైన ప్రెస్ క్లబ్ సభ్యులపై కొందరి స్వార్థం, అత్యాశ కారణంగా లేనిపోని అపవాదులు మూటగట్టుకోవాల్సి వస్తోంది. ఈ దశలో ప్రెస్ క్లబ్ ప్రక్షాళనకు సీనియర్ పాత్రికేయులు నడుం బిగించాల్సిన సమయం ఆసన్నమైంది. ప్రతి పాత్రికేయుడికి ప్రెస్ క్లబ్ లో సభ్యత్వం కల్పించి, వారి యోగ క్షేమాలను చూడాల్సిన ప్రెస్ క్లబ్ లో వర్గ విభేదాలు, పంతాలు పట్టింపులు, ఆధిపత్య పోరు దురదృష్టకరం. ఈ కారణంగానే విలేకర్లు అంటే విలువ లేకుండా పోయింది. కుటుంబం అన్నాక అభిప్రాయ భేదాలు ఎన్నైనా రావచ్చు. అవన్నీ ప్రెస్ క్లబ్, పెద్దల వరకే పరిమితం కావాలి. బయటకు వస్తే 'కలం వీరుల్లా'..ప్రజల పక్షాన్న నిలబడే అసలైన జర్నలిస్టులా వ్యవహరించాలి. అప్పుడే పాత్రికేయులంటే ప్రజలకు గౌరవం, నమ్మకం కలుగుతుంది. అక్రమార్కులకు భయం పుడుతుంది. ఇప్పటికైనా జర్నలిస్టులు ఆ దిశగా చర్యలు చేపట్టాలి. లేదంటే మీడియా ముసుగులో సంఘ విద్రోహ శక్తులు స్వైరవిహారం చేసే ప్రమాదం ఉంది. వాస్తవాలు ఎప్పుడూ చేదుగా, కఠినంగా ఉంటాయి. కాస్త ఆలోచిస్తే..యదార్థం అర్థమవుతుంది. ఇకనైనా ఇటువంటి ఆరోపణలు ప్రచారం కాకుండా సీనియర్ జర్నలిస్టులు చొరవ చూపాలి. ప్రెస్ క్లబ్ గౌరవం కాపాడాలి.

## ప్రజల కష్టాలు తెలిసిన

# నాయకుడు చంద్రబాబు

- మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మి ఆధ్వర్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ
- 33 మంది లబ్ధిదారులకి చెక్కులు అందించిన నాయకులు



**కాకినాడ (రూరల్ మనసులో) మాట నవంబర్ 4..** రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎల్లప్పుడూ అభివృద్ధి, సంక్షేమం అనే రెండు చక్రాలపై రాష్ట్రాన్ని నడిపించే నాయకుడ ని ప్రజల సమస్యలను వినిపించుకుని, పరిష్కారం చూపే దిశగా ఆయన చేపట్టిన కార్యక్రమాలు అనేక కుటుంబాలకు ఉపశమనంగా నిలుస్తున్నాయని మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మి సత్యనారాయణ మూర్తి మంగళవారం అన్నారు. ప్రమాదవశాత్తు గాయపడి ప్రస్తుతం బెడ్ రెస్ట్‌లో ఉన్న మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మి లబ్ధిదారులు ఇబ్బంది పడకుండా ఉండేందుకు చెక్కులను వారి గ్రామాల్లోనే వారి ఇండ్లకు వెళ్ళి అందజేయాలని పార్టీ కార్యకర్తలకు సూచించారు. ప్రజల కష్టాలు, అవసరాలు గుర్తించి సకాలంలో సహాయం అందించే నాయకత్వం అంటేనే చంద్రబాబు అని మరోసారి రుజువైంది. ఆయన ఆలోచనలతో స్ఫూర్తి పొంది ప్రజా సేవలో అచంచలంగా ఉన్న మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మి ఆధ్వర్యంలో కాకినాడ రూరల్ నియోజక వర్గ పరిధిలో 33 మందికి సుమారు రూ.20 లక్షల విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను నాయకుల చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా స్థానిక తెదేపా నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనలో ప్రజల సమస్యలకు సత్వర పరిష్కారం లభిస్తుందన్నారు. ఆ మార్గంలోనే మాజీ ఎమ్మెల్యే అనంత లక్ష్మి సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నారని ఆమె ప్రమాదవశాత్తు గాయపడి ప్రస్తుతం బెడ్ రెస్ట్‌లో ఉన్నప్పటికీ ప్రజా క్షేమం కోరుతూ లబ్ధిదారులు ఇబ్బంది పడకుండా ఉండేందుకు చెక్కులను లబ్ధిదారులున్న గ్రామాల్లోనే వారి ఇండ్లకు వెళ్ళి అందజేయాలని పార్టీ కార్యకర్తలకు ఆమె పిలుపునిచ్చారని అందుకనుగుణంగా తమంతా కలిసి లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందించామని తెలిపారు. ఈ సందర్భంగా చెక్కులు అందుకున్న పలువురు లబ్ధిదారులు ఆనందాన్ని వ్యక్తం చేస్తూ మా కష్టాన్ని గుర్తించి సాయం అందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు కి,గాయపడినప్పటికీ ప్రజల పట్ల ప్రేమను చూపిస్తూ, ప్రజా క్షేమం కోరుతూ సేవా కార్యక్రమాలు ఆపని అనంత లక్ష్మి సేవా మనసును లబ్ధిదారులు ప్రశంసిస్తూ కృతజ్ఞతలు తెలిపారు.



# వర్మ మాటలను ఖండించిన వంగా గీత

- ❑ వంగా గీత అంటే అభివృద్ధి.. ఆటంకం కాదు.
- ❑ అబద్ధపు ప్రచారాలు కాదు అభివృద్ధి చేసి చూపండి అంటూ వర్మకి హితవు..

**పిఠాపురం, (మనసులో మాట) నవంబరు 4.** పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ చేసిన వ్యాఖ్యలలో ఏమాత్రం వాస్తవం లేదని మాజీ ఎంపీ వంగా గీత మంగళవారం ఖండించారు. ఈ సందర్భంగా వంగా గీత మాట్లాడుతూ సోదరులు మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ ఏలేరు ఆధునీకరణ కు గీత అడ్డుపడిందని తప్పుడు ఆరోపణలు చేస్తున్నారన్నారు. వంగా గీత అంటే అభివృద్ధి అని ప్రజలకు సేవ చేసే అందుకే మాత్రమే రాజకీయాల్లోకి వచ్చానన్నారు. ఏలేరు ప్రాజెక్టు ఆధునీకరణకు వ్యతిరేకంగా సంతకాలు చేసి పంపారంటూ వర్మ చేసిన వ్యాఖ్యలను వంగా గీత తిప్పికొట్టారు. ఇలాంటి దుష్ప్రచారాలు కాకుండా అభివృద్ధి చేసి చూపించాలంటూ వర్మకు చురకలు అంటించారు. అధికారంలో మంచి కార్యక్రమాలు చూపించండి అంతేకానీ పనిచేసే వారిపై అబద్ధపు ప్రచారాలు మానుకోవాలన్నారు. వర్మ తనపై చేసిన ఆరోపణలన్నీ అబద్ధం మరియు అవాస్తవాలని వంగా గీత తీవ్రంగా ఖండించారు.






## రాష్ట్రంలో విద్యుత్ సరఫరా మెరుగుదలపై

# చర్చ

## ట్రాన్స్‌కో ఉన్నతాధికారులతో ఎమ్మెల్యే గిడ్డి

**అమలాపురం (మనసులో మాట) నవంబరు 4:** రాష్ట్ర వ్యాప్తంగా విద్యుత్ సరఫరా అభివృద్ధి మౌలిక సదుపాయాలపై ఏపీ ట్రాన్స్‌కో విద్యుత్ కార్యాలయం విజయవాడ లో జరిగిన పబ్లిక్ అండర్ టేకింగ్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ ఉన్నతాధికారులతో చర్చించారు. విజయవాడ ఏపీ ట్రాన్స్కో కార్యాలయంలో రెండు రోజులు పాటు జరిగిన పబ్లిక్ అండర్ టేకింగ్ సమావేశానికి ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొని పలు ప్రధాన అంశాలపై ఉన్నతాధికారులతో చర్చించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎదురవుతున్న విద్యుత్ సమస్యలు వినియోదారుల సేవా నాణ్యత వంటి కీలక అంశాలపై అధికారులతో విస్తృతంగా చర్చించారు. గ్రామాల్లో తరచూ ఎదురవుతున్న విద్యుత్ అంతరాయం ,లోవోల్టేజ్ ను తగ్గించి నిరంతరం విద్యుత్ సరఫరా కల్పించాలని అదేవిధంగా ప్రజల సమస్యలు వేగవంతంగా పరిష్కరించే దానికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే ఉన్నతాధికారులకు సూచించారు. అలాగే గ్రామాల్లో ఎక్కువగా విద్యుత్తు లైన్లు ఉన్న ప్రాంతాల్లో ఎక్కవగా చెట్లు ఉండటం వలన ప్రతిసారి గ్రామాల్లో విద్యుత్ సమస్య వస్తుందని ఇలాంటి వాటిపై సబ్ స్టేషన్ పరిధిలో ఎడిఏ స్థాయి అధికారిని వారానికి రెండు రోజులు పాటుగ్రమాల్లో పర్యటించి సమస్యలపై ప్రత్యేక చర్యలు తీసుకునే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.ఈ సమావేశంలో పబ్లిక్ అండర్ టేకింగ్ కమిటీ చైర్మన్, సభ్యులు ఏపీ ట్రాన్స్కో ఉన్నతాధి అధికారులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.






# పోలవరమా..! శాపమా..!!

- ◆ నిర్వాసితులు త్యాగమూర్తులు
- ◆ ప్రభుత్వాలు మారాయి కానీ త్యాగమూర్తులను గోదావరి వరదకు వదిలేశారా
- ◆ ఏజెన్సీ లోని విలీన మండలాల్లో అభివృద్ధి శూన్యం
- ◆ అధికారులను ప్రశ్నిస్తే మీది ముంపు ప్రాంతం అంటారు
- ◆ నష్ట పరిహారం ఇచ్చి పునరవాసానికి పంపించండి అంటే ముంపులో లేదంటారు ఇక్కడ అధికారులు
- ◆ గోదావరి నలభై ఒకటి అడుగులకు చేరితే మొదట మునిగేది ఎటపాక మండలం కానీ ముంపు జాబితా లేదు
- ◆ అధికారులు తప్పుడు సమాచారంతో అన్యాయమైన నిర్వాసితులు



**ఎటపాక( మనసులో మాట) నవంబర్ 4 :** పోలవరం ప్రాజెక్టు ఆంధ్ర ప్రజల జీవనాడి అని ఎంతో గర్వంగా చెప్పుకునే ప్రభుత్వాలు మాత్రం ప్రాజెక్టు కట్టడానికి కారణమైన విలీన మండలాలలోని నిర్వాసితులను పట్టించుకోవడంలో చిన్న చూపు చూస్తున్నారు అని ముంపు ప్రాంత ప్రజలు ఆవేదన చెందుతున్నారు. కొన్ని ప్రాంతాలకు వరంలా మారిన పోలవరం ప్రాజెక్టు సర్వం కోల్పోయి నిరాశ్రయులైన ముంపు వాసులకు శాపంలా మారింది. నాయకులు కానీ అధికారులు కానీ ఎక్కడ చూసినా ముంపు ప్రాంత ప్రజలకు అండగా ఉంటాం మీరు త్యాగమూర్తులు అంటున్నారే కానీ మాటలలో ఉన్న శ్రద్ధ చేతలలో లేనట్లు కనిపిస్తుంది. పోలవరం ప్రాజెక్టు పూర్తి అయితే అధికారులు చెప్పిన ప్రకారం 41.5 కాంటూర్ ప్రకారం విలీన మండలాలలోని చింతూరుకాంటూర్ ప్రకారం విలీన మండలాలలోని చింతూరు విఆర్ పురం, కూనవరం, ఎటపాక మండలాలు పూర్తిగా రహదారులు సౌకర్యం లేకుండా ముంపునకు గురవుతాయి. ఎటపాక మండలం ముంపు జాబితాలో లేదని ఎటపాక మండలం ముంపు జాబితాలో లేదని చెప్తున్నారు. గోదావరి వరద 41 అడుగులకు చేరితే మొట్టమొదట ఎటపాక మండలంలోని మురుమూరు, నందిగామ గ్రామాల వద్ద గోదావరి ప్రధాన రహదారుల పైకి చేరుకొని కూనవరం,విఆర్ పురం మండలాలకు రహదారి సౌకర్యం లేక అలాగే పంటపొలాలు పూర్తిగా నీట మునిగి ఎటు వెళ్లలేని పరిస్థితిలో ఆ గ్రామాల ప్రజలు ఉన్నారు. ఎటపాక మండలంలోని నిప్పు ప్రాంత ప్రజలు ఎన్నోసార్లు అధికారులకు అలాగే ప్రజా ప్రతినిధులకు మొరపెట్టుకున్న ఉపయోగపడలేదు. అధికారులను ప్రశ్నించగా ఎటపాక మండలం మాత్రం ముంపు జాబితాలో లేదని ఈ మండలం 45 కాంటూర్లో ఉందని చెప్తున్నారు. ముంపు ప్రజలుకు మాత్రం ప్రభుత్వం తరపునుండి వచ్చే రాయితీలు కానీ, ఇవ్వకపోవడంతో ఏం చేయాలో తెలియని స్థితిలో ఉన్నారు. మండల ప్రజల ఆవేదన ఎటపాక మండలాన్ని ముంపు జాబితా ఆయన 41.5 లో కలిపి నష్టపరిహారం అన్న ఇవ్వండి లేదంటే ఎటపాక మండలాన్ని తెలంగాణలోని భద్రాచలంలో కలపాలని ముంపు ప్రాంత ప్రజలు అంటున్నారు. ఏజెన్సీ ప్రాంతం కావడం అలాగే విలీన మండలాలు పూర్తిగా ఎటువంటి అభివృద్ధి కానీ రహదారి సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.



## వైద్య విద్యను దూరం చేస్తున్న చంద్రబాబు ప్రభుత్వం

### కోటి సంతకాల సేకరణ లో సూర్యప్రకాశ్

**రామచంద్రపురం (మనసులో మాట) నవంబరు 4:** ప్రభుత్వం నిర్మించాల్సిన మెడికల్ కాలేజీలను చంద్రబాబు ప్రభుత్వం పీపీపీ పేరుతో ప్రవేటు పరం చేస్తున్నారని, దీనితో పేద మధ్య తరగతి విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేస్తున్నారని వైఎస్ఆర్సిపి జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు, నియోజకవర్గ కోఆర్డినేటర్ పిల్లి సూర్యప్రకాష్ అన్నారు. రామచంద్రపురం మండలం లో మాలపాడు, యనమదల, వెల్ల, తాళ్ళపొలం, కందులపాలెం గ్రామాల్లో కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో సూర్య ప్రకాశ్ పాల్గొన్నారు. ముఖ్య అతిధి గా నియోజకవర్గ పరిశీలకుడు చింతలపాటి శ్రీనివాసరాజు పాల్గొన్నారు. ఆయా గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి మెడికల్ కాలేజీల ప్రవేటీకరణను వ్యతిరేకిస్తూ సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా సూర్యప్రకాశ్ మాట్లాడుతూ మెడికల్ కాలేజీల ప్రవేటీకరణను ప్రభుత్వం వెంటనే నిలుపుదల చేయాలన్నారు. గత వైసీపీ ప్రభుత్వం ప్రభుత్వ పరంగా 17 మెడికల్ కాలేజీలను నిర్మాణాన్ని చేపడితే ఇప్పటి కూటమి ప్రభుత్వం ప్రవేటీకరణ చేయడం దుర్మార్గమన్నారు. మెడికల్ కాలేజీల ప్రవేటీకరణ ను వెంటనే ఆపాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో ఎంపీపీ అంబటి భవానీ, మండల కన్వీనర్ పోలినాటి వర ప్రసాద్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ లో స్థానం సంపాదించిన కుశాల్ నాగ వెంకట్



**అమలాపురం (మనసులోమాట) నవంబర్ 4:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కాట్రేనికోన మండలం కాట్రేనికోన గ్రామ విద్యార్థి విత్తనాల కుశాల్ నాగ వెంకట్ (8) స్థానిక ఢిల్లీ పబ్లిక్ స్కూల్లో మూడో తరగతి చదువుతున్నాడనీ ఇటీవల ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ లో స్థానం సంపాదించాడని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ వెల్లడించారు. ఈ చిన్నారి 195 దేశాల పేర్లు వాటి రాజధానుల పేర్లు కేవలం 2 నిమిషాల 59 సెకన్ల 11 మిల్లి సెకన్ల కాలవ్యవధిలో చెప్పి ఇండియా బుక్ ఆఫ్ రికార్డు లలో అవార్డు సంపాదించా దన్నారు. స్థానిక కలెక్టరేట్ నందు జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ విద్యార్థి విద్యన భ్యసించిన ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ఉపాధ్యాయులు మంగళవారం కలిసి వారి సమక్షంలో అవార్డును బహుకరించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యా శాఖ అధికారి షేక్ సలీం భాష, ఢిల్లీ పబ్లిక్ స్కూల్ తరగతి సంచాలకులు నంద్యాల మను విహార్ పాఠశాల కోఆర్డినేటర్ వర్ధిని జిల్లా సైన్స్ అధికారి జి వి ఎస్ సుబ్రహ్మణ్యం చిన్నారి విత్తనాల కుశాల్ నాగ వెంకట్ ను మనస్ఫూర్తిగా అభినందించి బావి జీవితంలో మరిన్ని అవార్డులు చేజిక్కించుకొని జిల్లాకు రాష్ట్రానికి ఆపై దేశానికి మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకుని రావాలని ఆ చిన్నారిని ఆశ్వీరదించారు.

## బ్రాందీ షాపు లైసెన్స్ కు దరఖాస్తు ఆహ్వానం

**ఏలూరు (మనసులో మాట) నవంబర్ 4 :** ఆంధ్రప్రదేశ్ ఎక్సైజ్ (షాప్ ద్వారా విక్రయించే లైసెన్స్ మంజూరు మరియు లైసెన్స్ షరతులు) నియమాలు, 2024 లోని 5వ నిబంధన ప్రకారం, ఏలూరు రూరల్ మండలంలో 3 ఐ. ఎం. ఎస్. ఎల్. షాపులకు లైసెన్స్ మంజూరు కోసం లాటరీ ద్వారా ఎంపిక చేసేందుకుగాను ఆన్లైన్ ద్వారా ఈనెల 10వ తేదీ సాయంత్రం 5 గంటలలోగా దరఖాస్తులను సమర్పించాలని జిల్లా ఎక్సయిజ్ సూపరింటెండెంట్ ఏ . ఆవులయ్య ఒక ప్రకటనలో తెలిపారు. గెజిట్ లోని సీరియల్ నెంబర్ 23, 24, 26 ఐ. ఎం. ఎస్. ఎల్. షాపులకు కోసం దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారుల పేర్లను ఈనెల 12 వ తేదీన ఏలూరు కలెక్టరేట్ లోని గౌతమీ కాన్ఫరెన్స్ హాలులో (లాట్లు డ్రా చేసే స్థలం) వద్ద లాటరీ ద్వారా ఎంపిక చేస్తారన్నారు. ఈ విషయంపై గెజిట్ విడుదల చేయడం జరిగిందని, వివరములు జిల్లాలోని ఎక్సయిజ్ శాఖ కార్యాలయాలలో నోటీసు బోర్డు నందు ప్రదర్శించడం జరిగిందన్నారు.

# 'అభి'నయనం అదుర్స్

### -విభిన్న పాత్రల్లో తన ప్రతిభ ద్వారా ప్రేక్షకుల అభినందనలు అందుకున్న చిరంజీవిని అభి











**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 4:** ఆమె నాట్య మయూరి. పాటకు తగ్గట్టుగా అభినయించి కళాభిమానుల కరతాళధ్వనులతో అభినందనలు అందుకున్నారు. స్థానిక శ్రీ వేంకటేశ్వర ఆనం కళా కేంద్రంలో 'శ్రీ శివ సాయి కూచిపూడి కళా క్షేత్రం' తృతీయ వార్షికోత్సవాలు మూడు రోజుల పాటు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ విజయోత్సవాలలో తనలోని నాట్య ప్రతిభను ప్రదర్శించేందుకు చక్కని వేదికగా 'అభి' సద్వినియోగం చేసుకున్నారు. పరమ శివునిగా, శ్రీ రాముడిగా, శ్రీ కృష్ణ పరమాత్మునిగా, అమ్మవారిగా అభి నృత్య ప్రదర్శన అందర్నీ విశేషంగా ఆకట్టుకుంది. వరుసగా మూడు రోజుల పాటు నిర్వహించిన శ్రీ శివ సాయి కూచిపూడి కళాక్షేత్ర తృతీయ వార్షికోత్సవాలు కళా తపస్వి తణుకు సాయి మాధవి సారథ్యంలో దిగ్విజయంగా ముగిశాయి. సాంప్రదాయ నృత్యాలతో శివ సాయి కూచిపూడి కళాక్షేత్ర నిర్వాహకురాలు తణుకు సాయి మాధవి శిష్య బృందం ప్రదర్శించిన నాట్య ప్రదర్శనలు ఆద్యంతం కళాభిమానులను విశేషంగా ఆకట్టుకున్నాయు. వివిధ పౌరాణి పాత్రలతో అబ్బుర పరిచిన చిరంజీవిని అభిని పలువురు గురువులు, పెద్దలు, వీక్షకులు ప్రత్యేక అభినందనలతో ముంచెత్తారు. పెద్దలు నిండుమనసుతో ఆశీర్వదించారు. ప్రతి నృత్యంలో తనదైన ముద్రతో రంజింపజేసింది. అలాగే పార్వతీ పరమేశ్వరులుగా , సీతా రాములు గా అభి - కిరణ్మయి?ల నాట్యం విశేషంగా ఆకట్టుకుంది. వార్షికోత్సవంలో "అభి" తోపాటుగా శ్రీ శివ సాయి కూచిపూడి కళాక్షేత్ర విద్యార్థిణులు ఎవరికి వారు తమ నృత్యాభినయనంతో ప్రేక్షకుల నుంచి ప్రశంసలు పొందారు. కూచిపూడి నాట్య కళను రాజమహేంద్రవరం నగరంలో ఎందరో నాట్యాభిమానులకు చేరువచేస్తూ జాతీయ స్థాయిలో అనేక విజయాలను సొంతం చేసుకున్న తణుకు సాయి మాధవి సేవలను ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు కొనియాడారు.

## జాతీయ స్థాయి పోటీలలో సత్తా చాటిన జగ్గంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు



**జగ్గంపేట (మనసులో మాట) నవంబరు 4:** సోమవారం రాజమహేంద్రవరం ఆది కవి నన్నయ్య విశ్వవిద్యాలయంలో నిర్వహించబడిన ఆల్ ఇండియన్ ఇంటర్ యూనివర్సిటీ సెలెక్షన్స్ లో వివిధ క్రీడా పోటీలను నిర్వహించారు. ఈ పోటీలకు జగ్గంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా.డీ, చెన్నారావు ప్రోద్భలంతో కళాశాల స్పోర్ట్స్ ఇంచార్జ్ రాయుడు శ్రీను కళాశాల మొదటి సంవత్సరం కెమిస్ట్రీ విభాగం నుండి వై. కృష్ణార్జున్ మరియు ఎమ్. దుర్గా ప్రసాద్ విద్యార్థులను రిజిలింగ్(కుస్తీ) 57 కేజ్ కేటగిరీ పోటీకి పంపించడం జరిగింది. ఈ సెలెక్షన్స్ విభాగంలో జగ్గంపేట విద్యార్థులు వై. కృష్ణార్జున్ మొదటి స్థానాన్ని (గోల్డ్ మెడల్) మరియు ఎమ్. దుర్గా ప్రసాద్ తృతీయ స్థానాన్ని బ్రోంజ్మెడల్ కైవసం చేసుకుని తమ ప్రతిభను చాటారు. మొదటి స్థానం సాదించిన వై. కృష్ణార్జున్ జాతీయ స్థాయి రెజ్లింగ్ పోటీలకు ఎంపికయ్యి జగ్గంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల యొక్క కీర్తిని జాతీయ స్థాయిలో నిలపడం జరిగింది. వై. కృష్ణార్జున్ జనవరి 2026 లో జాతీయ స్థాయిలో జరిగే రేజ్లింగ్ పోటీలకు చండీఘర్ (పంజాబ్) లో పాల్గొంటాడని ప్రిన్సిపల్ తెలిపారు. మంగళవారం కళాశాలలో ప్రిన్సిపల్ డా. డి. చెన్నారావు విజయం సాధించి కళాశాల కీర్తిని జాతీయ స్థాయిలో నిలిపిన విద్యార్థులకు అభినందన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సంధర్భంగా కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ విజయం సాదించిన విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో నిలబడాలని ఆశీర్వదించారు, ప్రతి విద్యార్థి వీరిని ఆదర్శంగా తీసుకుని క్రీడారంగంలో తమ ప్రతిభను చాటాలని భవిష్యత్తులో మంచి స్థాయిలో ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ .సి. హెచ్. బాలరాజు, ఐ. క్యూ.ఏ. సి కో-ఆర్డినేటర్ డా. పి .వి.వి. సత్యా నారాయణ, కెమిస్ట్రీ అధ్యాపకులు వి. మల్లికార్జున శర్మ , హిస్టరీ ఆద్యాపకులు ఆర్. శ్రీను, తెలుగు అధ్యాపకులు, డా. డి.సత్యలత , గణిత అద్యాపకులు సి.హెచ్.ఝాన్సీరాణి , ఫిజిక్స్ ఆధ్యాపకులు వి.గోపాల కృష్ణ , కామర్స్ ఆద్యాపకులు డా.జి. సురేష్, పి.పద్మ శేఖర్ , కె.వెంకట, కంప్యూటర్ ఆద్యాపకులు వి.దేవి ప్రసన్న జువాలజీ ఆద్యాపకులు పి.శ్రీనివాస రావు , బొటాని అధ్యాపకులు వై. నవీన ఇతర అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## యువత, మహిళలు పరిశ్రమల స్థాపనపై దృష్టి సారించాలి

### డీఆర్డీఏ పీడీ సాయినాథ్ జయచంద్ర





**కొత్తపేట (మనసులో మాట )నవంబర్ 4:** పారిశ్రామికాభివృద్ధి దిశగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని, గ్రామీణ యువత, మహిళలు పరిశ్రమల స్థాపనపై దృష్టి సారించాలని డీఆర్డీఏ పీడీ సాయినాథ్ జయచంద్ర అన్నారు. కొత్తపేట బులి సత్యం కాపు కళ్యాణమండపంలో ఎం.ఎస్.ఎం. అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సదస్సులో పాల్గొన్న అధికారులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో పారిశ్రామిక చైతన్యం పెంపొందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని,చిన్న పరిశ్రమలు, స్వయం ఉపాధి పథకాలు గ్రామీణ ఆర్థికాభివృద్ధికి దోహదం చేస్తాయని అన్నారు. స్థానికంగా లభ్యమయ్యే కొబ్బరి, అరటి, చేపల ఉత్పత్తులపై ఆధారపడి అనుబంధ పరిశ్రమలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం ఎం.ఎస్.ఎం.ఈ, పీఎంఈజీపీ, పీఎంఎఫ్ఎమ్ఈ వంటి పథకాల ద్వారా రుణ సదుపాయాలు, శిక్షణ, సాంకేతిక సహాయం అందిస్తున్నదని వివరించారు. రావులపాలెంలో ఐపీఓ ఏర్పాటు చేసి, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నుండి లభించే పథకాలపై అవగాహన కల్పించే చర్యలు చేపడతామని తెలిపారు. యువత తమ కాళ్లపై తాము నిలబడేందుకు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇండస్ట్రియల్ మేనేజింగ్ డైరెక్టర్ అరుణ, ఫిషరీస్ ఏడి వర్ధన్, జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ రాజు, పీఎంఈజీపీ పీఎంఎఫ్ఎమ్ఈ జోనల్ మేనేజర్ శ్రీనివాస్, నాబార్డ్ బ్యాంక్ మేనేజర్ స్వామి నాయుడు, ఎంపీడీవో నరేష్, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బస్సులు ఆపాలని రోడ్డు పై బైటాయించిన విద్యార్థులు





**జగ్గంపేట (మనసులో మాట) నవంబరు 4:** సమయానికి కళాశాలకు, స్కూళ్లకు వెళ్లకపోతే మాస్టర్ తిడతారు.సమయానికి వెళదామని బయలుదేరితే బస్సులు ఆపరు.మేము ఏమి చెయ్యాలి, మేము ఎలా కళాశాలకు వెళ్ళాలి అని తమ గోడు ప్రభుత్వానికి, ప్రజాప్రతినిధులకు తెలియాలని చెప్పి విద్యార్థులంతా రోడ్డు పై బైటాయించారు.తమ సమస్యను పరిష్కరించాలని నినదించారు. దీనితో రోడ్డుపై ట్రాఫిక్ నిలిచిపోయింది. రాకపోకలకు అంతరాయం ఏర్పడటంతో జగ్గంపేట ఎస్.ఐ రఘునాథరావు అక్కడికి చేరుకోని విద్యార్థులతో మాట్లాడి మీ సమస్యను ప్రజాప్రతినిధుల సహకారంతో పరిష్కరిస్తానని మాట ఇవ్వడంతో విద్యార్థులు అక్కడి నుండి తప్పుకోవడం జరిగింది. దింతో ఎస్.ఐ రాకపోకలకు అంతరాయము లేకుండా ట్రాఫిక్ క్లియర్ చేయడం జరిగింది. జగ్గంపేట మండలం కాట్రావులపల్లి నుండి కొన్ని వందల మంది విద్యార్థులు స్కూళ్లకు,కాలేజీలకు వెళ్లేందుకు బస్సులపై రాకపోకలు సాగిస్తుంటారు. ఫ్రీ బస్ వల్ల రద్దీ ఎక్కువగా ఉండడం వల్ల తాము ఉన్న సెంటర్ లలో బస్సులు ఆపడం లేదని, స్కూళ్లకు, కాలేజీ లకు సమయానికి చేరుకోలేక పోతున్నామని, ప్రభుత్వం, ఉన్నతాధికారులు ప్రజాప్రతినిధులు ఈ విషయంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఈ సమస్యకు పరిష్కారం చూపించాలని విద్యార్థులు ప్రాధేయపడుతున్నారు.




## అనుమానస్పద లారీ స్వాధీనం

### పరారీలో లారీ డ్రైవర్

**సామర్లకోట (మనసులో మాట) నవంబర్ 4:** సామర్లకోట పట్టణ శివారు మాండవ్య నారాయణస్వామి ఆలయం సమీపాన వేట్లపాలెం వెళ్ళే కెనాల్ రోడ్లో అనుమానస్పదంగా వెళుతున్న లారీని రెవెన్యూ, అగ్రికల్చర్ అధికారులు మంగళవారం తనిఖీలు నిర్వహించారు. లారీ అనుమానస్పద లోడుతో వెళ్తుందన్న సమాచారంతో సామర్లకోట తహసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి, అగ్రికల్చర్ ఏడిఈ దుర్గా లక్ష్మీ, ఏ.వో మురళీధర్ లు తనిఖీలు నిర్వహించారు. అధికారులు దాడిని గుర్తించిన లారీ డ్రైవర్ లారీని వదిలిపెట్టి పరారయ్యాడు. అయితే లారీని తనిఖీ చేయగా లారీలో కొన్ని బస్తాలు గుర్తించారు. అది పొటాషియం గా అధికారులు భావిస్తున్నారు. దానితో పోలీసులకు వాహనాన్ని అప్పగించి లారీలో ఉన్న సరుకును ల్యాబ్ కు పంపించి చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ తెలిపారు.

## చెకుముకి టాలెంట్ టెస్ట్ లో సత్తా చాటిన రౌతులపూడి హై స్కూల్ విద్యార్థులు



**రౌతులపూడి, (మనసులో మాట) నవంబర్ 4:** మండలంలోని రౌతులపూడి గ్రామంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండల స్థాయి చెక్కిముకి టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రౌతులపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కోళ్ల రాంబాబు హాజరయ్యారు. ఈ టాలెంట్ టెస్ట్ లో ప్రభుత్వ పాఠశాలలో సీనియర్ విభాగంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు జూనియర్ విభాగంలో గిడజం ఎంపీయుపి స్కూల్ విద్యార్థులు అలాగే ప్రైవేటు పాఠశాలలో సెయింట్ థామస్ విద్యార్థులు జిల్లాస్థాయికి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయుడు కోళ్ల రాంబాబు మాట్లాడుతూ విద్యార్థుల్లోని ప్రతి పని గుర్తించేందుకు ఇటువంటి టెస్టు ఉపయోగపడతాయని జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులందరికీ నా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక అధ్యక్షులు బేతా వెంకటరమణ, మండల యూటీఎఫ్ నాయకులు కొరుప్రోలు హరిబాబు, యుటిఎఫ్ మండల గౌరవ అధ్యక్షులు తాతబాబు , చిన్ని బాలాజీ, విజయ్, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## కోనసీమ జిల్లా వ్యాప్తంగా పైప్ లైన్ ద్వారా సురక్షిత మైన త్రాగునీరు అందించడానికి చర్యలు

### జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్



**అమలాపురం మనసులోమాట నవంబరు 4:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వ్యాప్తంగా పైపులైన్లు ద్వారా త్రాగునీరు అందించాలనే సంకల్పంతో జల జీవన్ మిషన్ క్రింద చేపట్టిన వా టర్ గ్రిడ్ పథక పైపులైన్లు బొబ్బర్లంక హెడ్ వర్క్స్ నుండి చిట్ట చివరి ప్రాంతం వరకు పైపులైన్లు ఏర్పా టుకు కసరత్తు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ వెల్లడించారు. ఈ సందర్భంగా మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లా డుతూ జలజీవన్ మిషన్ ద్వారా రూ 1,650 కోట్లతో వాటర్ గ్రిడ్ పథకం మంజూ రయిందన్నారు. స్థానికంగా కాలువలు ద్వారా సేకరించి శుద్ధి చేసిన త్రాగునీరు గ్రామాల్లో కొళాయి లు ద్వారా సరఫరా చేస్తున్న ప్పటికీ అంత సురక్షితం శ్రేయస్కా రంగా లేకపో వడంతో నేరుగా గోదావరి నీటిని పై స్థాయి లో శుద్ధి చేసి పై ప్లైన్ల ద్వారా జిల్లా వ్యాప్తంగా సరఫరా చేయా లని సదుద్దేశంతో ఈ పథ కాన్ని మంజూరు చేశార న్నారు. మండలాలు, శాఖ ల వారీగా పైప్లైన్ ఏర్పాటు కు సంబంధించి క్షేత్ర స్థా యిలో విచారించి డా మేజీలు వివరాలను క్రోడీకరించి శాఖల వారీగా నివేదించాలన్నారు. తొలు త పవర్ పాయింట్ ప్రజెం టేషన్ ద్వారా పైపు లైన్ ఏర్పాటు వ్యవస్థపై అధికారులకు అవగాహన కల్పించారు. ఆ ప్రకారం ఈ నెలాఖరు నాటికి రహదారులు భవనాల జలవన రుల డ్రైనేజీ పంచాయ తీరాజ్ శాఖల వారీగా డామేజీలకయ్యే ఖర్చుల అంచనాలను నివేదించా లన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ పి శ్రీకర్, ఆర్డ బ్ల్యూ ఎస్ ఎస్ ఈ ఏవీఎస్ రాజన్, పంచాయతీరాజ్ ఎస్ ఈ పి రామకృష్ణారెడ్డి, ఆర్ అండ్ బి ఎస్ సి బి రాము, జల వనరుల శాఖ ఈ ఈ శ్రీనివాస్ వివిధ శాఖ ఇంజనీర్లు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్లకు డ్రైవింగ్, సైబర్ మోసాలు పై అవగాహన కల్పించిన ఎస్సై టీ.రామకృష్ణ



**కోటనందూరు (మనసులో మాట) నవంబర్ 4** కాకినాడ జిల్లా ఎస్పీ బిందు మాధవ్ ఐపిఎస్ పెద్దాపురం డీఎస్పీ హరిరాజు మరియు తుని రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జి. చెన్నకేశవరావు ఆదేశాల మేరకు కోటనందూరు పోలీస్ స్టేషన్ ఎస్సై టి. రామకృష్ణ కోటనందూరు ఆటో డ్రైవర్లతో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆటో డ్రైవర్లకు రాష్ డ్రైవింగ్ (అతి వేగంగా, నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం) వల్ల జరిగే ప్రమాదాల నివారణ. డ్రంక్ అండ్ డ్రైవ్ం మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల చట్టపరమైన చర్యలు మరియు ప్రాణనష్టం జరుగుతుందని వివరించడం జరిగింది అలాగే సైబర్ మోసాలు ఓటిపి షేరింగ్, డిజిటల్ అరెస్ట్ , ఏపీకే ఫైల్ మోసాలు మొదలైన వాటి గురించి పూర్తి అవగాహన కల్పిస్తూ ప్రజలు తమ బ్యాంక్, ఫోన్ లేదా వ్యక్తిగత వివరాలు ఎవరికీ ఇవ్వకూడదని సూచించారు. సమావేశంలో పెద్ద సంఖ్యలో ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు మరియు పోలీసు శాఖ చేపడుతున్న ప్రజా భద్రతా చర్యలకు తమ మద్దతు ప్రకటించారు.



# అయ్యో బాబోయ్.. గ్రామ సింహాలు

## బెంబేలెత్తిపోతున్న రౌతులపూడి గ్రామస్తులు

**రౌతులపూడి, (మనసులో మాట) నవంబర్ 4:** మండలంలోని రైతులపూడి గ్రామంలో గ్రామ సింహాల దాటికి గ్రామ ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. ఎవరి మీద ఈ సమయంలో దాడి చేస్తాయో తెలియడం లేదంటూ గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చిన్నపిల్లలను బయటికి పంపించాలన్న భయభ్రాంతులకు గురి అవుతున్నారు. చీకటి పడితే చాలు బయటకు రావాలంటేనే గ్రామస్తులు భయంతో వనికి పోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.

## దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తున్న సుధాకర్ శ్రీ వినాయక్ వర్మకు ఎమ్మెల్యే నెహ్రూ అభినందన



**జగ్గంపేట (మనసులో మాట) నవంబరు 4:** స్థానిక రావులమ్మ నగర్ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సంపరాస్ మల్టీ కాంట్రాక్టర్ ప్రైవేట్ సంపరాస్ ఏసియా లిమిటెడ్ అధినేత సంపర సుధాకర్ శ్రీ వినాయక్ వర్మ జగ్గంపేట శాసనసభ్యుడు, టీటీడీ బోర్డు సభ్యుడు జ్యోతుల నెహ్రూను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూసంపర సుధాకర్ శ్రీ వినాయక్ వర్మ చిల్లంగి వెంకటేశ్వర స్వామి ఆలయానికి 40 లక్షల రూపాయలతో అన్నదాన సత్రం నిర్మించారని, చిల్లంగి గుబ్బలమ్మ గుడికి 10 లక్షల రూపాయలతో వెండి కిరీటం చేయించారని చిల్లంగి అష్టలక్ష్మి గుడికి ప్రతిష్ట నిమిత్తం పదిమంది అమ్మవార్లకు 12 లక్షల రూపాయలతో బంగారు మంగళసూత్రములు చేయించారని హైదరాబాద్ లో స్థిరపడి ప్రపంచ వ్యాప్తంగా కన్స్ట్రక్షన్, బిల్డర్స్ వ్యాపారాలు నిర్వహిస్తూ పుట్టిన ఊరికి సేవ చేయాలని చల్లంగి గ్రామానికి దైవ కార్యక్రమాలు నిర్వహిస్తున్న సంపర సుధాకర్ శ్రీ వినాయక్ వర్మ అభినందనీయులు అని అన్నారు. ఈ కార్యక్రమంలో చదరం చంటిబాబు, రాష్ట్ర ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్త కొండబాబు, కాళ్ళ వెంకటేష్, నీలగిరి కాశీ, రామకృష్ణ మాస్టారు, తదితరులు పాల్గొన్నారు.

## ఏఆర్ కానిస్టేబుళ్ల ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు

### నిరుపేద కుటుంబాలకు నిత్యావసరాలు పంపిణీ



**తణుకు (మనసులో మాట) నవంబర్ 4:** ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ఏఆర్ కానిస్టేబుల్స్, వారి కుటుంబ సభ్యులు మంగళవారం తణుకులో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. 2009 బ్యాచ్ ఏఆర్ కానిస్టేబుళ్ల తాము ఉద్యోగ బాధ్యతలు చేపట్టి 16 ఏళ్ళు పూర్తి అయిన సందర్భంగా ఈ మేరకు తణుకు శివారులోని మురికివాడల్లో పేదలకు నిత్యవసరాలతో పాటు బియ్యం, నగదు అందజేశారు. ఒక్కో కుటుంబానికి 25 కిలోల బియ్యంతో పాటు నెలకు సరిపడా నిత్యావసరాలు, రూ. 1000 చొప్పున నగదును రెండు కుటుంబాలకు అందజేశారు. తమ బ్యాచ్ తరపున ప్రతి ఏటా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుంటామని చెప్పారు భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని ధ్యేయంగా ఉన్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డివిఎంసి ఎన్జీవో వి.ఆశాజ్యోతి, సచివాలయ సిబ్బంది, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# పాదగయ క్షేత్రంలో పెచ్చులు ఊడుతున్న పూజా మండపం స్లాబ్

- ▶ అధికారుల అశ్రద్ధతో ప్రజల భద్రతకు ముప్పు..
- ▶ స్లాబ్ శిథిలమై పెచ్చులు ఊడి పడుతున్న వైనం.
- ▶ భయాందోళనల మధ్యే పూజలు కొనసాగిస్తున్న భక్తులు.





**పిఠాపురం (మనసులో మాట) నవంబరు 4:** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పిఠాపురం పాదగయలో నిత్యం వందలాది మంది భక్తులు పూజలు, కైంకర్యాలు నిర్వహించుకునేందుకు విచ్చేస్తారు. పాదగయలో దత్తాత్రేయ స్వామి ఆలయం ఎదురుగా పూజ మండపం లో ప్రత్యేక పూజలు, హోమాలు, అన్నప్రాసనలు, నామకరణాలు, పిండ ప్రదానాలు వంటి పూజా కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహిస్తారు. అలాంటి పూజా మండపంలో భక్తులు భద్రతకు ముప్పు వాటిల్లుతుంది. వందలాది మంది భక్తులు పూజా కైంకర్యాలు నిర్వహించే మండపం స్లాబ్ దెబ్బతిని పెచ్చులు నేల రాలుతున్నాయి. మండప భవనం స్లాబు ఇనుప కడ్డీలు సైతం బయటకు కనబడడంతో భక్తులు భయభ్రాంతులకు గురవుతున్నారు. స్లాబు నుండి పెచ్చులు ఊడిపడి ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని భక్తులు ఆందోళన చెందుతున్నారు. ఇటీవల కాలంలో తరచూ పలుమార్లు పెచ్చులు ఊడి పడినప్పటికీ అదృష్టవశాత్తు ఎవరికీ ఎలాంటి గాయాలు కాకపోయినా భక్తులు భయాందోళనల మధ్యే పూజలు కొనసాగిస్తున్నారు.

**భక్తుల ఆవేదన**

భక్తుల భద్రతకు ఏమాత్రం ప్రాధాన్యత లేకపోవడం దారుణమని పలువురు భక్తులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారు అంటూ ఆందోళన చెందుతున్న భక్తులు. అధికారులు తక్షణమే స్పందించి మరమ్మత్తులు చేసి భక్తులకు భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు.

పాదగయ క్షేత్రం పూజా మండపం స్లాబ్ పెచ్చులు ఊడి పడుతున్న విషయంలో తక్షణ చర్యలు తీసుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఆలయం పవిత్రతను, భక్తుల భద్రతను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం, దేవాదాయ శాఖ అధికారులు వెంటనే స్పందించి, పెచ్చులు ఊడి పడుతున్న మండపానికి మరమ్మత్తులు చేయించి ఆలయానికి విచ్చేసే భక్తుల భద్రతకు పెద్దపీట వేయాలని పలువురు కోరుతున్నారు.

# సేవ ఏదైనా నగదు చెల్లించాల్సిందే - నో డిజిటల్ పేమెంట్

- డిజిటల్ ఇండియా లక్ష్యానికి తూట్లు

- నగదు రహిత లావాదేవీ సేవలు ప్రారంభించాలని పౌరుల డిమాండ్



**పిఠాపురం, (మనసులో మాట) నవంబరు 4:** పిఠాపురం పురపాలక సంఘ కార్యాలయంలో పౌరులకు అందించే వివిధ సేవల నిమిత్తం కేవలం నగదు రూపంలో చెల్లింపులు మాత్రమే స్వీకరిస్తున్నారు. నేటి డిజిటల్ యుగంలోనూ, ఆన్‌లైన్ లావాదేవీలు సర్వసాధారణంగా మారిన తరుణంలో, ఇక్కడ నగదు రహిత డిజిటల్ చెల్లింపుల విధానం అందుబాటులో లేకపోవడంపై ప్రజల నుండి అసంతృప్తి వ్యక్తమవుతోంది. ఆస్తి పన్ను, నీటి పన్ను, జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు, వంటి పలు సేవల కోసం కోసం చెల్లించాల్సిన రుసుములకు నగదు మాత్రమే అనుమతిస్తామని కార్యాలయ సిబ్బంది వెల్లడించారు. డిజిటల్ చెల్లింపులు, యూపీఐ నెట్ బ్యాంకింగ్, వంటి వాటిని ఉపయోగించి సులభంగా చెల్లింపులు చేయాలనుకునే వారికి సదుపాయం లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. పెద్ద మొత్తంలో పన్నులు చెల్లించే వారు నగదును వెంట తీసుకురావడానికి సంకోచిస్తున్నారు.

**డిజిటల్ ఇండియా లక్ష్యానికి తూట్లు**

దేశవ్యాప్తంగా నగదురహిత లావాదేవీలకి కేంద్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నప్పటికీ స్థానిక ప్రభుత్వ కార్యాలయాలలో ఈ సేవలు అందుబాటులో లేకపోవడం మూలంగా ప్రజలు తీవ్ర అసౌకర్యం చెందుతున్నారు. తక్షణమే స్పందించి పిఠాపురం మున్సిపల్ కార్యాలయంలో డిజిటల్ చెల్లింపులు సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకురావాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు. డిజిటల్ లావాదేవీల ద్వారా పౌర సేవలు సులభతరం అవుతాయని పారదర్శకంగా ఉంటాయని ప్రజలు తెలియజేస్తున్నారు.

ప్రతి ఒక్కరూ నేటి ఆధునిక కాలంలో క్యూఆర్ కోడుల ద్వారా నగదు లావాదేవీలు జరపడానికి అలవాటు పడ్డారు అలాగే మున్సిపల్ కార్యాలయంలో కూడా క్యూఆర్ కోడ్లు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

ఈ విషయంపై పిఠాపురం మున్సిపల్ కమిషనర్ డి రాజును వివరణ కోరగా కార్యాలయ సేవలకు రుసుము లు, పన్నులు చెల్లించేందుకు చెక్కులు మరియు డీడీలు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. నగదురహితంగా పన్నులు చెల్లించాలంటే పురమిత్ర మొబైల్ అప్లికేషన్ లేదా సిడిఎంఏ వెబ్సైట్ నందు చెల్లించవచ్చునని తెలిపారు.


# మాజీ ఎమ్మెల్యేలు ఆత్మీయ కలయిక



**అనపర్తి అనపర్తి,( మనసులో మాట) నవంబరు 4:** అనంతపురం జిల్లా రాప్తాడు మాజీ శాసనసభ్యులు తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి, తన సోదరుడు తోపుదుర్తి రాజశేఖర్ రెడ్డి కుమార్తె వివాహ పత్రికను, మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి కి అందజేశారు. అనంతరంతరం రెడ్డి సోదరుల ఐక్యతకు ప్రతీకగా, అనపర్తిలో కోస్తా ఆంధ్ర రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్తీక వన సమారాధనలో పాల్గొన్నారు.

# ఘనంగా సామ్యూల్ సాగర్ పుట్టినరోజు వేడుకలు..

## 100 మందికి పైగా రక్తదానం హాజరైన పొన్నాడ పితాని తదితరులు







**తాళ్లరేవు (మనసులో మాట), నవంబరు 4:** వైఎస్సార్సీపీ రాష్ట్ర మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి, తాళ్లరేవు జెడ్పీటీసీ సభ్యులు దొమ్మేటి సామ్యూల్ సాగర్ పుట్టినరోజు వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో సుమారు 100 మందికి పైగా రక్తదానం చేసారు. తాళ్లరేవు పరదేశమ్మ పేటలోని క్రీం కాంపౌండ్ ప్రాంగణంలో జరిగిన సామ్యూల్ సాగర్ పుట్టినరోజు వేడుకలకు ముమ్మిడివరం మాజీ ఎమ్మెల్యే పొన్నాడ వెంకట సతీష్ కుమార్, పార్టీ సీఈసీ సభ్యులు పితాని బాలకృష్ణ, రాష్ట్ర నాయకులు చింతలపాటి శ్రీనివాసరాజు, పెన్మెత్స చిట్టిరాజు తదితరులు హాజరై శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి జడ్పీమాజీ చైర్మన్ దున్నా జనార్ధనరావు, వైఎస్సార్సీపీ మండల అధ్యక్షుడు కాదా గోవిందకుమార్, లయన్స్ క్లబ్ ప్రతినిధులు, పలువురు సర్పంచ్లు, ఎంపీటీసీ సభ్యులు, అభిమానులు హాజరై సాగర్కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కాకినాడ రోటరీ క్లబ్ మెడికల్ ఆఫీసర్ పసుపులేటి కామరాజు నేతృత్వంలో జరిగిన రక్తదాన శిబిరంలో 102 మంది రక్తదానం చేసారు. ప్రతీయేటా తన పుట్టినరోజునాడు ఇలా రక్తదానం శిబిరం నిర్వహించి ప్రాణాపాయంలో ఉన్న అనేక మందికి అత్యవసర సమయాల్లో రక్తాన్ని అందించడం చాలా ఆనందంగా ఉందని సామ్యూల్ సాగర్ అన్నారు. స్థానిక ఎంపీటీసీ సభ్యులు నందికోళ్ల శ్రీదేవి, శ్రీమన్నారాయణ, చిట్టూరి చలపతి, వైస్ ఎంపీపీ ధూళిపూడి నాగేంద్రప్రసాద్, గ్రామ కమిటీ కన్వీనర్ పిల్లి మణికంఠ, నాయకులు పెయ్యల మంగేష్, శ్రీనివాస్, వెంటపల్లి నూకరాజు, ఆకుల వెంకటేశ్వర్లు, దడాల జగదీశ్వరరావు, పినపోతు చినకామేశ్వరరావు, కొటికెలపూడి చందు, కామాడి భైరవమూర్తి, పెట్ల సూర్యనారాయణరాజు, కొపనాతి నాగరాజు, మట్టపర్తి లోవరాజు, కొప్పిశెట్టి వెంకట్. దవులూరి శ్రీరామ్మూర్తి, బొంతు మోహన్, శాకా శంకరుడు, వెంటపల్లి నూకరాజు, పొన్నాడ భైరవమూర్తి, కొల్లు శ్రీను, నడింపల్లి వినోద్, గుత్తుల శ్రీను, పాస్టర్లు, వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## న్యాయవాది చాంబర్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

**జగ్గంపేట (మనసులో మాట) నవంబరు 4:** స్థానిక గోకవరం రోడ్ లోని శివ పార్వతి ఫంక్షన్ హాల్ వద్ద న్యాయవాదులు వేగి భద్రం, గవర సుధాకర్, బలబద్ధుని కామేష్ ఏర్పాటు చేసిన న్యాయవాది చాంబర్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జగ్గంపేట శాసనసభ్యుడు, టీటీడీ బోర్డు సభ్యుడు జ్యోతుల నెహ్రూ హాజరై అయన చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి విశిష్టఅతిథిగా జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ హాజరయ్యారు. అనంతరం న్యాయవాదులు ఏర్పాటు చేసిన సేవా కార్యక్రమం ఎమ్మెల్యే నెహ్రూ పాల్గొని హాస్టల్ విద్యార్థులకు పాదరక్షలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ జగ్గంపేట టౌన్ లో యువ న్యాయవాదులు న్యాయవాది చాంబర్ ఏర్పాటు చేయడం చాలా సంతోషమని అది నా చేతుల మీదుగా ప్రారంభించడం మరింత ఆనందం ఇచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, పాండ్రంకి రాంబాబు, పైడిపాల సూరిబాబు, వేములకొండ జోగారావు, సర్వసిద్ధి లక్ష్మణరావు, కంటే రామారావు, మండపాక అప్పన్న దొర, పీలా మహేష్, అరటా పోలీస్, జనసేన ఎంపీటీసీ దొడ్డ శ్రీను, కడిమిశెట్టి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## తుమ్మలపల్లి రమేష్ సహకారంతో డొక్కా సీతమ్మ క్యాంటీన్ నిర్వహణ



**జగ్గంపేట (మనసులో మాట) నవంబరు 4:** జగ్గంపేట నియోజకవర్గం జగంపేట పాత పోలీస్ స్టేషన్ ఆవరణలో తుమ్మలపల్లి సత్యనారాయణ భూపతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మరియు జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ కాంటీన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తుమ్మలపల్లి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యి పేదలకు అన్నం వడ్డించారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు మాట్లాడుతూ అందరికీ అన్నం పెట్టే డొక్కా సీతమ్మను మా పవన్ కళ్యాణ్ ఆదర్శంగా తీసుకుంటే మా నాయకుడు తుమ్మలపల్లి రమేష్ పవన్ కళ్యాణ్ ని స్ఫూర్తి గా తీసుకుని తన సొంత ఖర్చులతో ప్రతి మంగళవారం నిర్విరామంగా డొక్కా సీతమ్మ క్యాంటీన్ నిర్వహిస్తున్నారని, సేవా కార్యక్రమాలను చేస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా డొక్కా సీతమ్మ కాంటీన్ ద్వారా సుమారు 500 మందికి అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట టౌన్ అధ్యక్షుడు గవర సుధాకర్, రామవరం ఎంపీటీసీ దొడ్డా శ్రీను,మాదారపు వీరబాబు,ఉప్పలపాడు జనసేన నాయకులు అంకం ఓం కృష్ణ, సత్తి సోమరాజు, కాండ్రేగుల జనసేన నాయకులు గంధం శ్రీను, గోవిందపురం జనసేన నాయకులు తుమ్మల మనోజ్,కె. గోపాలపురం కనకరాజు, శ్రీమన్నారాయణ, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సైన్స్ పోటీలో మండల స్థాయి విజేతలుగా మాంటి సోరి విద్యార్థులు



**ఎటపాక( మనసులో మాట), నవంబర్ 4:** జనవిజ్ఞాన వేదిక ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో మంగళవారం అల్లూరి సీతారామరాజు జిల్లా కూనవరం జిల్లా పరిషత్ హైస్కూల్ లో జరిగిన చెకుముకి సైన్స్ పోటీలో టేకులబోరు మాంటిసోరి విద్యార్థులు మండల స్థాయి విజేతలుగా నిలిచారు. ఈ పోటీలో మండలంలోని 6 ప్రభుత్వ పాఠశాలల నుండి 18 విద్యార్థిని, విద్యార్థులు, కూనవరం విజయసాధన పాఠశాల నుండి ముగ్గురు విద్యార్థిని, విద్యార్థులు, టేకులబోరు మాంటిసోరి హైస్కూల్ నుండి ముగ్గురు విద్యార్థిని, విద్యార్థులు పరీక్ష రాశారు. వీరిలో మాంటిసోరి హైస్కూల్ 10 వ తరగతి విద్యార్థి బొర్రా.గౌరి శ్రీహరి, 9వ తరగతి విద్యార్థిని చుక్కా మేఘన రెడ్డి, 8వ తరగతి విద్యార్థిని కర్నాటి చందననిహారిక ఈ ముగ్గురు సమన్వయంతో పోటీ పరీక్ష రాసి విజయం సాధించారు. చెకుముకి సైన్స్ పోటీలో ప్రతిభ చాటిన మాంటిసోరి విద్యార్థిని, విద్యార్థులకు పాఠశాల ప్రిన్సిపాల్ విక్కిసింగ్, వైస్ ప్రిన్సిపాల్ రూబీ సింగ్ లు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ సిబ్బంది గంగరాజు, సంధ్యా రాణి, నోముల మహేష్ పాల్గొన్నారు.

## డ్రగ్స్ చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి




**పల్నాడు, నవంబర్ 4,(మనసులో మాట):** డ్రగ్స్ చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సత్తెనపల్లి పట్టణ సిఐ మల్లికార్జునరావు హెచ్చరించారు. పట్టణంలోని నాగార్జున కాలనీలో ఉన్న శ్రీ చైతన్య టెక్నో స్కూల్ క్యాంపస్ నందు డ్రగ్స్ పై యువత, మహిళలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చిన్న వయసు నుంచే క్రమశిక్షణ అలవర్చుకోవాలని, డ్రగ్స్ చెడు వ్యసనాలకు యువత దూరంగా ఉండాలని, ప్రతి విద్యార్థి ఒక లక్ష్యంతో చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, కన్న తల్లిదండ్రులకు పాఠాలు చెప్పిన గురువులకు మంచి పేరు ప్రఖ్యాతులు తేవాలని సూచించారు. విద్యార్థినిలు బాగా చదువుకొని మనోధైర్యంతో ఉండాలని, ఎక్కడికి వెళ్లినా ఏ ప్రాంతాల్లో ఉద్యోగాలు వచ్చిన మనోధైర్యంతో ఆత్మవిశ్వాసంతో ముందుకు వెళ్లాలన్నారు. ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో విద్యను అందిపుచ్చుకొని వాళ్ళ కాళ్ళ మీద వాళ్ళు నిలబడాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య టెక్నో స్కూల్ ప్రిన్సిపాల్ కె.విశ్వనాథ్, కానిస్టేబుళ్లు, ఉపాధ్యాయులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

### జిల్లాలో భద్రత వ్యవస్థను బలోపేతం చేసేందుకు వీలుగా

# కోరమండల్ ఎరువుల కర్మాగారం ప్రతినిధులు

### కాకినాడ జిల్లా ఎస్పీ జి బిందు మాధవ్ కి సీసీ కెమెరాల హెల్మెట్లను అందించిన కోరమండల్ కర్మాగార సంస్థ





**కాకినాడ( మనసులో మాట) నవంబర్ 4** జిల్లాలో భద్రతా వ్యవస్థను బలోపేతం చేసేందుకు వీలుగా కోరమాండల్ ఎరువుల కర్మాగారం ప్రతినిధులు పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ కు సీసీ కెమెరాలను,హెల్మెట్లు మంగళవారం అందజేశారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ కాకినాడ జిల్లా పోలీస్ వ్యవస్థలో భద్రతా పర్యవేక్షణను బలోపేతం చేయడం,ఆధునిక సాంకేతికత ఆధారంగా (స్ట్రాటజిక్ రెస్పాన్స్ సెంటర్ (కమాండ్ కంట్రోల్) పనితీరును మరింత అభివృద్ధి చేయడం,పబ్లిక్ సేఫ్టీ, నిఘా, ట్రాఫిక్ మానిటరింగ్, నేరాల నివారణలో సీసీ కెమెరాల వినియోగాన్ని విస్తరించడంలో భాగంగా కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ సంస్థ తరఫున రూ. 10 లక్షల విలువైన 96 సీసీ కెమెరాలు జిల్లా పోలీస్ శాఖకు అందజేయడం సంతోషదాయకమన్నారు. దఅదనంగా 94 హెల్మెట్లను కూడా పోలీస్ సిబ్బందికి అందజేశారు. ఈ సాంకేతిక పరికరాలు కాకినాడ జిల్లా పరిధిలో ముఖ్యమైన ప్రాంతాలలో ఇన్‌స్టాల్ చేయబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మనీష్ దేవరాజ్ పాటిల్, కాకినాడ ఎస్డిపిఓ కె.వి. సత్యనారాయణ డిఎస్పి, స్పెషల్ బ్రాంచ్,బి. పెద్దిరాజు ఇన్స్పెక్టర్, సర్పవరం పోలీస్ స్టేషన్ డి. దుర్గా శేఖర్ రెడ్డి ఇన్స్పెక్టర్, ఐటీ కోర్, కె. సన్యాసిరావ్ ఇన్స్పెక్టర్, పి సి ఆర్ (ఎస్ ఆర్ సి ), కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ సంస్థ నుండి కె. జగన్నాథన్ సీనియర్ ఏవిపి అండ్ యూనిట్ హెడ్, పురుషోత్తం పద్మనాభం సీనియర్ జనరల్ మేనేజర్ (హెచ్.ఆర్.), జీవీ సాయి కృష్ణ చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్,కె. వంశీకృష్ణ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ (హెచ్.ఆర్) ఎస్. లక్ష్మీనారాయణ డిప్యూటీ సీనియర్ మేనేజర్, వి. శ్రీను డిప్యూటీ సీనియర్ మేనేజర్, తదితరులు పాల్గొన్నారు.

### మడ అడవులు చెత్తడి నేలను కాపాడి, ఆక్రమిస్తున్న రియల్ ఎస్టేట్ వ్యాపారులపై

# ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి



**కాకినాడ (మనసులో మాట), నవంబరు 4:** ప్రకృతిని మానవుడు రక్షిస్తే, ఆప్రకృతే మానవ ప్రాణాలను కాపాడుతుంది " కానీ వ్యాపారమూ, లాభాలే పరమావిధిగా భావించే నేటి అక్రమ రియల్ ఎస్టేట్ వ్యాపారులు కాకినాడ రూరల్ తూరంగి పంచాయితీ పరిధిలో ప్రకృతి ప్రసాదించిన మడ అడవులను, చెత్తడి నేలను యదేచ్ఛగా ఆక్రమణలు సాగిస్తున్నారు. వీటిపై ప్రభుత్వ యంత్రాంగం తక్షణ చర్యలు తీసుకోవాలని, చట్ట విరుద్ధంగా వ్యవహరిస్తున్న రియల్టర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని సి పి ఎం పార్టీ డిమాండ్ చేస్తున్నది. తాళ్లరేవు వరకూ ఉన్న తీర ప్రాంత భూములు నేడు రియల్ ఎస్టేట్లుగా, చేపల చెరువులుగా, రొయ్యల చెరువులుగా మారిపోయాయి వీటిపై సర్వే నిర్వహించి తగిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని సి పి యం పార్టీ రూరల్ కార్యదర్శి తిరుమలశెట్టి నాగేశ్వరరావు డిమాండ్ చేశారు.

సిపిఎం పార్టీ కాకినాడ రూరల్ మండల కమిటీ సమావేశం ఈరోజు తొట్టిపూడి రాజా అధ్యక్షతన సుందరయ్య భవన్లో జరిగింది. ఈసందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ మొంథా తుఫానును సమర్థవంతంగా ఎదుర్కొని ప్రాణ, ఆస్తి నష్టాలను నివారించిన జిల్లా అధికార యంత్రాంగానికి, ప్రభుత్వానికి సిపిఎం పార్టీ అభినందనలు తెలియజేస్తున్నది. అదే సందర్భంగా ప్రకృతి మనకి వరంగా ఇచ్చిన మడ అడవులను, చెత్తడి నేలలను తూరంగి అల్లూరు సీతారామరాజు కాలనీ సర్వేనెంబర్ 218 లో చట్ట విరుద్ధంగా ఆక్రమణలు చేస్తున్న రియల్టర్లను నివారించడంలో ప్రభుత్వ యంత్రాంగం విఫలమైందని ఆయన అన్నారు. 14 ఎకరాల్లో విస్తరించిన మడ అడవులు, చిత్తడి నేలలో 2 ఎకరాలను ఆక్రమించి పెంకె జైన్ కుమార్, సోంబాబులు అక్రమ కట్టడాలు కడుతున్నా ఇవి సి ఆర్ జెడ్ ( కోస్టల్ రెగ్యులేటరీ జోన్) పరిధిలోకి వస్తున్నా రెవెన్యూ, పంచాయతీ, కు డా ప్రభుత్వ సంస్థలు ఏం చేస్తున్నాయని ? ఆయన ప్రశ్నించారు. దీనిపై వెంటనే తగ్గిన చర్యలు తీసుకోవాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తున్నది. తుఫాను ముంపులను, సముద్ర కోతలను నివారించడంలో మడ అడవులు దానికి సపోర్టుగా చెత్తడి నేలలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి. కాకినాడకు 20 కిలోమీటర్ల దూరంలో ఉన్న హోప్ ఐలాండ్ భారీ తుఫానుల నుండి కాకినాడను కాపాడుతున్నది. ఈ మడ అడవులు లేని ఉప్పాడ ప్రాంతం సముద్రం అలలకు కోతకు గురవుతున్న అనుభవం మనం చూస్తున్నాం. ఈ మడ అడవులను, చిత్తడి నేలలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రజలపై, పర్యావరణ వేత్తలపై ఎంతగానో ఉందన్నారు.

గతంలో వైసిపి హయాంలో దుమ్ములపేటలో మడ అడవులను ధ్వంసం చేసిన అంశంపై పర్యావరణవేత్తలు కేంద్ర స్థాయిలో పోరాటం చేయడం దానిని దుమ్ములపేట మడ అడవులను రక్షించుకోవడం ఈసందర్భంగా ఆయన గుర్తు చేశారు. నేటి టిడిపి కూటమి పార్టీల హయాంలో జరుగుతున్న పర్యావరణ విధ్వంసం ఆపాలన్నారు. ఈరెండు పార్టీలు అక్రమ సంపాదన కోసం ప్రకృతిని సహితం ఫణంగా పెడుతున్నాయి. ఈమడ అడవులను చెత్తడి నేలలను మనం రక్షించుకో లేకపోతే దుమ్ముల పేట నుండి ఏటిమొగ, ముత్తానగర్, మహాలక్ష్మి నగర్, అల్లూరి సీతారామరాజు కాలనీ, డ్రైవర్స్ కాలనీ, పగడాల పేట, ఉప్పలంక, తాళరేవు వరకూ పది ప్రాంతాలు భారీ ప్రమాదం పొంచి ఉన్నదని నాగేశ్వరరావు తెలియజేశారు. ప్రభుత్వ యంత్రాంగం తక్షణం కదిలి తగిన చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వం తీసుకొనే చర్యలను ప్రజలకు ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా ప్రజలకు తెలియజేయాలని సి పి యం పార్టీ డిమాండ్ చేస్తున్నది.ఈసమావేశానికి పార్టీ జిల్లా కార్యదర్శి కరణం ప్రసాద్ హాజరయ్యారు. మండల కమిటీ సభ్యులు చింతపల్లి అజయ్ కుమార్, పెద్దంశెట్టి రామకృష్ణ, సిహెచ్ విజయ్ కుమార్, సూర్యం లు పాల్గొన్నారు.

### ఉపాధి కోసం ఇజ్రాయిల్ దేశం వెళ్లి అక్కడ ప్రమాదవశాత్తు మృతి చెందిన

# వాడపల్లి ప్రసాద్ మృతదేహాన్ని ఇండియాకు రప్పించిన కలెక్టర్







**అమలాపురం (మనసులో మాట) నవంబర్ 4:** ఉపాధి కోసం దేశం కానీ దేశం వెళ్లి అక్కడ ఒక సిమెంట్ ఫ్యాక్టరీలో వర్కర్ గా పనిచేస్తూ ప్రమాదవశాస్తు బిల్డింగ్ పై నుండి పడి వానపల్లి ప్రసాద్ అనే వ్యక్తి మరణించగా విషయం తన కుటుంబ సభ్యులకు తెలిసిన వెంటనే స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యానందరావు కు విషయం తెలిపారు. దీంతో ఆయన జిల్లా కలెక్టర్కు విషయం చెప్పగా ఇజ్రాయిల్ దేశంలో ఉన్న భారత రాయబార కార్యాలయాన్ని సంప్రదించి ప్రసాద్ మృత దేహాన్ని ఇండియాకి రప్పించారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా రావులపాలెం మండలం రావులపాలెం గ్రామం కొత్తకాలనీలో నివసిస్తున్న వానపల్లి సత్తిరాజు కుమారుడు వానపల్లి ప్రసాద్( 35) ఉపాధి నిమిత్తం 2024 లో ఇజ్రాయిల్ దేశంలోని అష్దూద్ ప్రాంతంలోని ఒక సిమెంట్ ఫ్యాక్టరీలో పని నిమిత్తం జాయిన్ అయ్యారు. ఆ ఫ్యాక్టరీలో పనిచేస్తూ ఉండగా ప్రమాదవశాత్తు పై నుండి జారి పడి సెప్టెంబర్ 30,2025 నాడు ప్రాణాలు కోల్పోయాడు.

ఈ సంఘటనపై జిల్లా కలెక్టర్ డా. ఆర్. మహేష్ కుమార్, స్పందిస్తూ బాధి తుడి కుటుంబానికి సాను భూతినీ తెలిపారు. ఫ్యాక్టరీ అధికారులు వెంటనే సిపిఆర్ ప్రయత్నాలు చేసినా ఫలితం లేకపో వడంతో ఆయన మరణించినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.

మృతుని మరణ వార్త తెలియగానే కుటుంబ సభ్యులు తీవ్ర మానసిక ఆవేదనకు లోనై స్థానిక శాసనసభ్యులు బండారు సత్యానంద రావును సంప్రదించారు. ఆ విషయం తెలుసుకున్న శాసనస భ్యులు వెంటనే జిల్లా కలెక్టర్ వారితో మాట్లాడి, మృతుని కుటుంబ స భ్యులను జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని "కోనసీమ సెంటర్ ఫర్ మైగ్రేషన్" ను సంప్రదించాలని సూచిం చారు.కలెక్టర్ వారి ఆదేశాల మేరకు, కోనసీమ సెంటర్ ఫర్ మైగ్రేషన్ బృందం తక్షణమే బాధిత కుటుం బాన్ని కలసి మృతుని వివరాలు సేకరించి, భారత రాయబార కార్యాలయం తో మరియు ఇజ్రాయెల్ తెలుగు వర్కర్స్ అసోసి యేషన్ ప్రతినిధి గుండోజీ రమేష్ గారితో సంప్రదిం పులు జరిపింది. ఆ అసోసి యేషన్ ప్రతినిధి ఇజ్రాయెల్ లో మృతునికి సంబంధించిన అన్ని కార్యాచరణలను సమన్వయపరుస్తూ సహకరించడం జరిగింది.

కెసిఎం బృందం నిరంతరం కుటుంబ సభ్యులతో మరియు రాయబార కార్యాలయంతో కాంటాక్ట్‌లో ఉండి, అవసరమైన అన్ని పత్రాలను సేకరించి, అఫిడవిట్ లు రూపొందించడం టాక్సీకాలజీ పరీక్ష కోసం తండ్రి నుండి అంగీకార పత్రాన్ని తీసుకొని ఇజ్రాయెల్ లోని భారత రాయబార కార్యాల యానికి పంపించింది. ఈ ప్రక్రియలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, విదేశీ వ్యవహారాల శాఖ, ప్రొటెక్టర్ ఆఫ్ ఇమిగ్రెంట్స్ ఆంధ్రప్రదేశ్ నాన్ రెసిడెంట్ తెలుగు సొసైటీ, ఇజ్రాయెల్ భారత రాయ బార కార్యా లయం సంయుక్తం గా సమన్వయ%శీ%తో పని చేశాయి. భారత రాయబార కార్యాలయం అందించిన పత్రాలను పరిశీలించిన ఇజ్రాయెల్ ప్రభుత్వం, మృతదేహాన్ని రాయబార కార్యాలయానికి అప్పగించింది. అనంతరం రాయబార కార్యాలయం మృతదేహాన్ని కార్గో విమా నంలో హైద రాబాద్‌కు పంపించగా, అక్కడ నుండి APNRT వారు ఏర్పాటు చేసిన అంబులెన్స్ ద్వారా మృతదేహాన్ని రావులపాలెం గ్రామంలోని తల్లిదండ్రులకు అప్పగించారు. ఈ సమగ్ర సహాయ చర్యల్లో కొత్తపేట శాసన సభ్యులు బండారు సత్యానందరావు, కోనసీమ సెంటర్ ఫర్ మైగ్రేషన్ నోడల్ అధికారి కె. మాధవి, సమన్వయ అధికారి గోళ్ళ రమేష్, సిబ్బంది ఎం.ఎం. సఫియా, సత్తిబాబు, దుర్గా తదితరులు కీలక పాత్ర పోషించారు. జిల్లా కలెక్టర్ మృతుని ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని నింపారు

జిల్లాలో వలస కార్మికుల సంక్షేమం కోసం జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్, చూపిన దూరదృష్టి ఫలితంగా స్థాపిం చబడిన కోనసీమ సెంటర్ ఫర్ మైగ్రేషన్ నేటి రోజుల్లో వలస కుటుంబాలకు ఆశా కిరణంగా నిలు స్తోందని పలువురు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. విదేశాలకు వెళ్లే కార్మికులు ఎదుర్కొనే సమ స్యలను గుర్తించి, వారికి భద్రత, సలహాలు, అవగాహన, మరియు అత్యవసర సమయంలో తక్షణ సహాయం అందిం చాలన్న సంకల్పంతో ఈ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించడం జిల్లా వాసులు పూర్వజన్మ సుకృతంగా భావించాలి. ఇజ్రాయెల్‌లో జరిగిన వానపల్లి ప్రసాద్ ఘటనలో, %ఖజవీ% బృందం చూపిన స్పందన, సమన్వయ సామర్థ్యం, మరియు మానవతా దృక్పథం ఈ కేంద్ర పనితీరును మరింత ప్రతిష్ఠాత్మకంగా నిలబెట్టింది. ఎంతో నిబద్ధత, మానవతా విలువలకు అత్యంత ప్రాధాన్యతనిచ్చే జిల్లా కలెక్టర్ వారి మానస పుత్రిక అయిన కే సి ఎం దూర దృష్టి, సేవాతత్వం, మానవతా వాదం కోనసీమ ప్రజల మనసుల్లో చిరస్థా యిగా నిలిచిపోయే విధంగా మారింది. కోనసీమ సెంటర్ ఫర్ మైగ్రేషన్ చేసిన ఈ సేవా కార్యక్రమాలు మాన వతా విలువలకు వలసదా రుల మనసుల్లో విశ్వాసా న్ని నింపేందుకు నిదర్శనంగా నిలుస్తున్నాయి. గత అక్టోబర్ 28న జిల్లా పర్యటనకు ఓ డల రేవు విచ్చేసిన రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ కోనసీమ సెంటర్ ఫర్ మైగ్రేషన్ పనితీరు పట్ల ఆరా తీసి వ్యవస్థాపకులైన జిల్లా కలెక్టర్ వారికి కె సి ఎం సిబ్బందికి మనస్ఫూర్తిగా అభినందనలు తెలిపారు.



# హేమలతకు రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రవేశం

**గొల్లప్రోలు (మనసులో మాట) నవంబరు 4:** గొల్లప్రోలు మండలం పరిధి చేబ్రోలు ఉన్నత పాఠశాలకు చెందిన గుర్రం హేమలత సోమవారం జిల్లా స్టేడియంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా స్కూల్ గేమ్స్ ఆధ్వర్యంలో జరిగిన జిల్లా స్థాయి చక్ర విసురుట యు-14 విభాగ క్రీడల్లో అద్భుత ప్రతిభ కనబరిచి ద్వితీయ స్థానం సాధించింది. ఈ విజయంతో చక్ర విసురుట విభాగంలో హేమలత రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటుందని చేబ్రోలు ఉన్నత పాఠశాల హెచ్ఎం ప్రకాష్ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, తోటి విద్యార్థులు, పాఠశాల ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు అంతేకాకుండా రాష్ట్రస్థాయిలో కూడా విజయం సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పాఠశాల శారీరక విద్యా ఉపాధ్యాయులు విద్యార్థిని హేమలతకు రాష్ట్ర స్థాయి పోటీలకు సిద్ధం చేయడానికి ప్రత్యేక శిక్షణ ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు హెచ్ ఎమ్ ప్రకాష్ మాట్లాడుతూ...విద్యార్థిని యొక్క కృషి, శ్రమ, శారీరక శిక్షకుని మార్గదర్శకత వల్ల ఈ విజయం సాధ్యమైంది అని. అంతేకాకుండా రాష్ట్ర స్థాయిలో కూడా మా పాఠశాల పేరు గర్వంగా నిలుస్తుందనే నమ్మకం మాకు ఉంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో శారీరక విద్య ఉపాధ్యాయులు నరాలు శ్రీహరి, తోట వెంకటరాజు, గారపాటి శ్రీను, గారపాటి వరహాలు, తదితరులు పాల్గొన్నారు.

### స్వదేశీ నినాదంతో

# ప్రజల వద్దకు బీజేపీ



**రామచంద్రపురం(మనసులో మాట)నవంబరు 4:** స్వదేశీ నినాదంలో ప్రజల వద్దకు బీజేపీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు బీజేపీ సీనియర్ నాయకుడు అవసరాల వెంకటరమణ మూర్తి అన్నారు. పట్టణంలో పార్టీ నేత దునే శ్రీనివాస్ అధ్యక్షతన బీజేపీ నాయకుల కార్యకర్తల సమావేశం మంగళవారం నిర్వహించారు. పట్టణ పార్టీ ఇంచార్జ్ గా నియమితులైన బిజెపి సీనియర్ నాయకులు అవసరాల వెంకటరమణమూర్తి ముఖ్య అతిథిగా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఆత్మనిర్భర్ భారత్ సంకల్ప అభియాన్ కన్వీనర్, హసన్ బాద గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు ఈ సమావేశానికి పర్యవేక్షకుడిగా విచ్చేశారు. ఈ సందర్భంగా వెంకటరమణ మూర్తి కార్యకర్తలందరి చేత స్వదేశీ సంకల్ప ప్రతిజ్ఞ చేయించారు. ఇంటింటా స్వదేశీ ప్రతీ ఇంటా స్వదేశీ స్టిక్కర్లను అతికించారు. ఈ సమావేశంలో శక్తి కేంద్రాలు పోలింగ్ బూత్ కమిటీలు గురించి చర్చించారు. పార్టీ నాయకులు కుప్పెల సూర్యనారాయణ, కె.గంగవరం మండలం బీజేపీ ఇంచార్జి రాఘవేంద్ర, జిల్లా కార్యవర్గ సభ్యుడు కొట్టువాడ హరిబాబు, మాధవభట్ల కృష్ణమూర్తి, గొర్రెల శ్రీను, కుప్పెల సూర్యనారాయణ, రాయుడు మణికంఠ, తదితరులు పాల్గొన్నారు.

### సీతానగరంలో సంతకాల సేకరణలో పాల్గొన్న

# వైసీపీ శ్రేణులు



**జగ్గంపేట (మనసులోమాట) నవంబరు 4:** మాజీ మంత్రి,మాజీ పార్లమెంటు సభ్యుడు, జగ్గంపేట నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోట నరసింహం,రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి, విద్యార్థి విభాగం జోన్ 2 వర్కింగ్ ప్రెసిడెంట్, తోట శ్రీ రాంజీ ఆదేశాల మేరకు మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ చెయ్యడాన్ని వ్యతిరేకిస్తూ కోటి సంతకాల సేకరణ లో భాగంగా జగ్గంపేట మండలం సీతానగరం గ్రామం లో సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కాకినాడ జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కరుటూరి శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రంలో మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ చేయడం చాలా దుర్మార్గమైన చర్య అని, పేద, బడుగు బలహీన వర్గాలకు, విద్య, వైద్యం అందని ద్రాక్షలా మారుతుందని, కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వారికి నచ్చిన వారికి దోచి పెట్టే విధంగా జీవోలు ఉంటున్నాయని ఇలాంటి విధానాలను మానుకోవాలని మాను కునేంతవరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పోరాటలు చేస్తూనే ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీతానగరం గ్రామ వైసీపీ కార్యకర్తలు ,గ్రామ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆత్మకురీ భాస్కరరావు, చిట్టురీ సూర్యచంద్రం, ఆత్మకూరు భీమశంకరం, కరుటూరి రామక్రిష్ణ, కరుటూరి రవి, గద్దె భద్ర రావు.కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



### చంద్రాజుపాలెం గ్రామంలో భీర్సా ముండా

# 150వ జయంతి వేడుకలు

**పల్నాడు, నవంబర్ 4,(మనసులో మాట):** భీర్సా ముండా 150వ జయంతి సందర్భంగా జాతీయ గౌరవ్ దివాస్ 2025 వేడుకలలో భాగంగా కమ్యూనిటీ అవుట్ రీచ్ ఐఇసి ప్రచారం బెల్లంకొండ మండలంలోని చంద్రాజుపాలెం గ్రామం ఎస్టీ కాలనీలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఆవరణలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారి, మండల స్పెషల్ అధికారి అయిన డి వెంకటసుబ్బయ్య అధ్యక్షత వహించారు. కాలనీలో ఉన్న ప్రజలు హాజరై వారి సమస్యలను అధికారులకు తెలియజేశారు. సమస్యలను పరిష్కరించుటకు ప్రయత్నిస్తానని స్పెషల్ అధికారి హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో బెల్లంకొండ మండల బీసీ సెల్ అధ్యక్షుడు గుంజా గంగారావు గ్రామ టీడిపి పార్టీ అధ్యక్షుడు ఓర్చు రాంబాబు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, ఐసిడిఎస్ సూపర్వైజర్, పంచాయతీ కార్యదర్శి, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# రైతుకు భరోసా కల్పించలేని ప్రభుత్వం

### వైఎస్ఆర్ సీపీ కో ఆర్డినేటర్ సూర్యప్రకాశ్



**రామచంద్రపురం(మనసులో మాట) నవంబరు 4:** భారీ వర్షాలు, తుఫాను ప్రభావంతో రైతులు తమ పంటను ఎలా కాపాడుకోవాలని అల్లాడి పోతుంటే కూటమి ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు కూడా లేదని, ఖరీఫ్‌లో నష్టపోయిన ప్రతీ రైతును ప్రభుత్వం ఆదుకోవాలని వైఎస్ఆర్ సీపీ జిల్లా యువజన విభాగం అధ్యక్షులు, నియోజకవర్గ కో ఆర్డినేటర్ పిల్లి సూర్యప్రకాశ్ అన్నారు. కె.గంగవరం మండలంలో పలు గ్రామాల్లో భారీ వర్షాలు, తుఫాన్ల మూలంగా దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించి రైతుల వద్దకు వెళ్లి వారిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. సుందరపల్లి గ్రామంలో వరి మాసూలు చేసుకుంటున్న రైతుల వద్దకు వెళ్లి పంట నష్టం గురించి ఆరా తీశారు. ఈ సందర్భంగా సూర్యప్రకాశ్ మాట్లాడూతూ గత ప్రభుత్వం వైఎస్ఆర్‌సీపీ హాయంలో రైతులకు భరోసా కల్పిస్తు రైతు భరోసా ద్వారా ప్రతీ ఏటా రైతులకు ఖాతాలను డబ్బులు జమ చేశారన్నారు. రైతులు పండించే పంటకు ప్రభుత్వమే క్రాప్ ఇన్సూరెన్సు ప్రీమియంను జమ చేసి రైతులకు ఎటువంటి నష్టం వాటిల్లినా క్రాప్ ఇన్సురెన్సును వచ్చే విధంగా చేసినట్లు తెలిపారు. వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వంలో నియోజకవర్గంలో 2022%-%23లో అప్పటి ఖరీఫ్ పంట దెబ్బతింటే క్రాప్ ఇన్సు రెన్సుద్వారా సుమారుగా రూ. 123 కోట్లు రైతుల ఖాతాలకు జమచేయటం జరిగిందని ఇది రాష్ట్రంలోనే అప్పట్లో అత్యధికంగా పేర్కొన్నారు. కానీ ప్రస్తుత ప్రభుత్వం రైతులునష్టపోయినా క్రాప్ ఇన్సూరెన్సును ఇచ్చే పరిస్థితుల్లో లే దన్నారు. క్రాప్ ఇన్సూరెన్సు ప్రీమియంను ప్రభుత్వం భరించకుండా రైతులే చెల్లించుకోవాలని కూటమి ప్రభుత్వం చెప్పటంతో చాలా మంది రైతులు ప్రీమియం చెల్లించలేదని దీంతో రైతులు తీవ్రంగా నష్టపోయాల్సి వచ్చిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పంట నష్టాన్ని త్వరగా అంచనా వేసి రైతులను పూర్తి స్థాయిలో ఆదుకోవాలని సూర్యప్రకాశ్ కోరారు. పార్టీ నాయకులు పెట్టా శ్రీనివాసరావు, బత్తుల అప్పారావు, మండలంలోని పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# చెకుముకి పోటీల్లో భాష్యం విద్యార్థుల ప్రతిభ



**జగ్గంపేట (మనసులోమాట) నవంబరు 4:** జగ్గంపేట యుటిఎఫ్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన చెకుముకి మండల స్థాయి పోటీల్లో జగ్గంపేట భాష్యం విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారని ప్రిన్సిపాల్ కుసిరెడ్డి సత్యనారాయణ తెలియజేశారు. మండల స్థాయిలో నిర్వహించిన ఈ పోటీలకు మండలంలోని అన్ని పాఠశాల విద్యార్థులు హాజరవ్వగా భాష్యం స్కూల్ విద్యార్థులు సీనియర్స్ (కే అనూహ్య, కే వసంత, డి సాకేత్ )మరియు జూనియర్స్ (ఎం భవిష్య, బి కార్తీక్) విభాగంలో ప్రథమ స్థానంలో నిలిచారన్నారు. ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులు జిల్లా స్థాయిలో నిర్వహించే పోటీల్లో పాల్గొంటారన్నారు. ఈ సందర్భంగా గెలుపొందిన విద్యార్థులకు ప్రశంసా పత్రం అందజేశారు. గెలుపొందిన విద్యార్థులకు భాష్యం విద్యాసంస్థల చైర్మన్ భాష్యం రామకృష్ణ, జోనల్ ఇన్చార్జ్ గోవిందరాజు, ప్రైమరీ ప్రిన్సిపాల్ వాణి శుభాకాంక్షలు తెలియజేశారు.

# పురమిత్ర యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలి

### కాకినాడ నగరపాలక సంస్థ ఇంచార్జ్ కమిషనర్ సుధాకర్



**కాకినాడ (మనసులో మాట) నవంబర్ 4:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పురమిత్ర యాప్‌ను కాకినాడ నగర ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని నగరపాలక సంస్థ ఇంచార్జ్ కమిషనర్ కే.టి. సుధాకర్ పిలుపు నిచ్చారు. మంగళవారం మీడియాతో ఆయన మాట్లాడిన ప్లే స్టోర్‌లో పురమిత్ర యాప్ అందుబాటులో ఉందని, ప్రతి పౌరుడు దాన్ని డౌన్‌లోడ్ చేసుకొని వినియోగించు కోవాలని కోరారు . ఈ యాప్ ద్వారా పౌరులు ఇంటి వద్ద నుంచే పలు ప్రభుత్వ సేవలను పొందవచ్చుని, అలాగే తమ సమస్యలు, ఫిర్యాదులను నేరుగా అధికారుల దృష్టికి తీసుకు రావచ్చుని తెలిపారు. ఇంచార్జి కమిషనర్ సుధాకర్ మాట్లాడుతూ, ప్రజలు ఈ యాప్‌ను వినియోగించడం వల్ల సేవల అందజేత వేగవంతమవుతుంది. పారదర్శకత పెరుగుతుంది. అందరూ తప్పనిసరిగా పురమిత్ర యాప్‌ను ఇన్‌స్టాల్ చేసుకొని ఉపయోగించాలి అని సూచించారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక




## సమగ్ర పాఠశాల ఆరోగ్య వెల్ నెస్



**ఏలూరు (మనసులో మాట) నవంబరు 4**
బి.ఆర్. అంబేద్కర్ గురుకులములకు చెందిన 170 మంది సిబ్బంది నర్సులకు సంబంధించి సమగ్ర పాఠశాల ఆరోగ్య మరియు వెల్‌నెస్ కార్యక్రమం పై రెండు రోజుల నివాస శిక్షణా శిబిరం నవంబర్ 3 మరియు 4 తేదీలలో కృష్ణా జిల్లా, అగిరిపల్లిలోని హీల్ పరడైజ్ వద్ద నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి గౌరవనీయ సామాజిక సంక్షేమ, వృద్ధుల సంక్షేమ, సచివాలయ గ్రామ వాలంటీర్ శాఖల మంత్రి డా. డొల్ల శ్రీ బాల వీరాంజనేయ స్వామి , APSWREIS కార్యదర్శి డా. ప్రసన్న వెంకటేశ్ వి., యునిసెఫ్ ఆరోగ్య నిపుణురాలు డా. సలీమా భాతియా, మంగళగిరి రిజిస్ట్రార్ డా. ఎస్. సత్యనారాయణ, మరియు డా. రాజీవ్ అరవిందాక్షన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ, నర్సుల నైపుణ్యాభివృద్ధి కోసం నిర్వహించిన ఈ శిక్షణ ద్వారా "నివారణే ఉత్తమ వైద్యం" అనే భావనను అమలులో పెట్టాలని సూచించారు. వైద్య పరికరాలు ( మీటర్, గ్లూకోమీటర్) సమర్థవంతంగా వినియోగించాలనీ, విద్యార్థుల తల నుంచి కాలి వరకు ఆరోగ్య పరిశీలనలు నిర్వహించాలని తెలిపారు. సమయానుకూల నివేదికల ద్వారా 37 మంది విద్యార్థుల ప్రాణాలు రక్షించగలిగామని అన్నారు. కార్యదర్శి డా. ప్రసన్న వెంకటేశ్ వి., మాట్లాడుతూ, విద్యార్థుల్లో వ్యక్తిగత పరిశుభ్రత, వ్యక్తిగత స్థలం పట్ల అవగాహన కల్పించాలనీ, చైల్డ్ హెల్ప్‌లైన్ (1098) మరియు చైల్డ్ ప్రొటెక్షన్ సెల్ సమాచారం పోస్టర్ల రూపంలో ప్రతి సంస్థలో ప్రదర్శించాలని సూచించారు.

## తాత్కాలిక ఆనందం కోసం తప్పు మార్గాలను ఎంచుకోవద్దు




**కాకినాడ (మనసులో మాట) నవంబరు 4:** కాకినాడ జేఎన్టీయూకేలోని ఎన్ ఎస్ ఎస్ యూనిట్ల ఆధ్వర్యంలో కాకినాడ జిల్లా పోలీస్ అధికారులతో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జేఎన్టీయూకే ఉపకులపతి ప్రొ. సి.ఎస్.ఆర్.కే. ప్రసాద్, కాకినాడ జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ జి. బిందు మాధవ్, కాకినాడ సబ్ డివిజన్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ శ్రీ పాటిల్ దేవరాజ్ మనీష్ హాజరైయ్యారు. జిల్లా ఎస్పీ బిందు మాధవ్ మాట్లాడుతూ విద్యార్థులకు మత్తు పదార్థాల దుర్వినియోగం, సైబర్ నేరాలు మరియు మహిళలపై జరిగే నేరాలపై అవగాహన కలిగివుండాలన్నారు. మీ భవిష్యత్తు మీ చేతుల్లోనే ఉందని తాత్కాలిక ఆనందం కోసం తప్పు మార్గాలను ఎంచుకోవద్దన్నారు. ప్రతి విద్యార్థి నైతిక విలువలు, క్రమశిక్షణ మరియు సైబర్ అవగాహనతో ముందుకు సాగితేనే సురక్షిత సమాజాన్ని నిర్మించగలం" అన్నారు. విద్యార్థులు ఆన్లైన్ గేమ్స్ మరియు బెట్టింగ్ల బారిన పడకుండా పోస్టర్ల ద్వారా అవగాహన కల్పించాలన్నారు. ఈ సందర్భంగా డిఎస్పీ పాటిల్ దేవరాజ్ మనీష్ మాట్లాడుతూ, "ప్రస్తుత తరుణంలో మత్తు పదార్థాల దుర్వినియోగం, సైబర్ నేరాలు మరియు మహిళలపై జరుగుతున్న దాడులు సమాజానికి తీవ్రమైన సవాళ్లుగా మారాయని, విద్యార్థులు తమ ఆలోచనలను సాంకేతికతను సమాజ అభివృద్ధికి వినియోగించాలని నేరాలకు సాధనంగా మార్చుకూడదన్నారు. ప్రతి విద్యార్థి చైతన్యవంతుడై, ఇతరులకు అవగాహన కల్పించే మార్గదర్శకులుగా మారాలన్నారు. ఈ కార్యక్రమాన్ని డాక్టర్ జీ. శ్యామ్కుమార్, జేఎన్టీయూకే ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్, ఎన్. రమణాజీ, ఎన్ఎస్ఎస్ యూనిట్-1 ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎం. వి.ఎస్.వి. కిరణ్మయి, ఎన్ ఎస్ ఎస్ యూనిట్ - 2 ప్రోగ్రామ్ ఆఫీసర్, డాక్టర్ పి. వీరలక్ష్మి, యూనిట్-3 ప్రోగ్రామ్ ఆఫీసర్ ల సమన్వయంతో విజయవంతంగా నిర్వహించారు. డాక్టర్ ఎన్. మోహన్ రావు, యూసీఈకే ప్రిన్సిపల్, విశ్వవిద్యాలయానికి చెందిన అధ్యాపకులు, డైరెక్టర్లు, విద్యార్థులు మరియు జిల్లా పోలీస్ అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# ప్రైవేటు ఆలయాలపై దృష్టి

- ▸▸ పటిష్ఠ భద్రత, రక్షణ చర్యలు చేపట్టాలని ప్రభుత్వ నిర్ణయం
- ▸▸ సమగ్ర వివరాలు సేకరించాలని దేవాదాయ జిల్లాల అధికారులకు ఆదేశాలు
- ▸▸ పలు అంశాలతో మార్గదర్శకాలు జారీ
- ▸▸ ఆలయాలనుపరిశీలించనున్న దేవదాయ శాఖ సిబ్బంది ▸▸ మూడు రోజుల్లో వివరాలు సేకరణ



**కాకినాడ (మనసులో మాట), నవంబరు 4:** కార్తీకశుద్ధ ఏకాదశి రోజైన శనివారం శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో జరిగిన తొక్కిసలాటలో తొమ్మిది మంది భక్తులు మృతిచెందిన ఘటనను ప్రభుత్వం తీవ్రంగా పరిగణించింది.. భవిష్యత్తులో మరే ఆలయంలో కూడా ఇటువంటి సంఘటనలు జరగకుండా పటిష్ట రక్షణ, భద్రత చర్యలు చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. దేవదాయ శాఖ పరిధిలో వున్న ఆలయాల తోపాటు ప్రైవేటు వ్యక్తులు, ట్రస్టులు, సంస్థల నిర్వహణలో వున్న ఆలయాల గురించి సమగ్ర వివరాలు సేకరించాలని జిల్లా కలెక్టర్లను, ఎస్పీలు, దేవదాయ శాఖ అధికారులను ప్రభుత్వం ఆదేశించింది.

వాస్తవానికి దేవదాయ శాఖ పరిధిలో సిక్స్-ఏ సిక్స్- బి, సిక్స్-సీ, సిక్స్ - డి కేటగిరీలో వున్న ఆలయాల గురించి మాత్రమే ఆ శాఖ అధికారుల వద్ద పక్కా సమాచారం వుంటుంది. దేవదాయ శాఖ పరిధిలో వున్న ఆల యాల్లో ముఖ్య జాతర్లు వార్షికోత్సవాలు, కళ్యాణోత్సవాలు, బ్రహ్మత్సవా లు జరిగేటప్పుడు ఈవోలు, జూనియర్/ సీనియర్ అసిస్టెంట్లు, ఇతర సి బ్బందిని డిప్యూటేషన్ పై నియమిస్తారు. అవసరమైన క్యూ లైన్లు, ఇతర సమపాయాలను కల్పిస్తుంటారు. కానీ ప్రైవేటు ఆలయాలకు సంబంధించి జిల్లా వ్యాప్తంగా ఎన్ని వున్నాయనే సమాచారం దేవదాయ శాఖ వద్ద లేదు. ఈ నేపథ్యంలో కాశీబుగ్గలో ఒక ప్రైవేటు వ్యక్తి నిర్వహణలో వున్న ఆలయంలో జరిగిన విషాద ఘటనను పరిగణలోకి తీసుకుని రాష్ట్రవ్యాప్తంగా వున్న ప్రైవేటు ఆలయాల పై నివేదికలు సిద్ధం చేయాలని మం త్రులు నారా లోకేశ్, ఆనం రామనారాయణరెడ్డి, వంగలపూడి అనిత.. అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలకు దేవదాయ శాఖ డిప్యూటీ కమిషనర్లు, అసిస్టెంట్ కమిషనర్లకు సూచించారు. అధికారుల ఆదేశాల మేరకు దేవదాయ శాఖ ఈవోలు గ్రామాలు, పట్టణాల్లో ప్రైవేటు ఆలయాల వివరాలను సేకరించే పనిలో పడ్డారు. ఏ ఊరులో ఎన్ని ప్రైవేటు గుడులు వున్నాయి. వాటిని ఎవరు నిర్మించారు? ప్రస్తుతం ఎవరు నిర్వహిస్తున్నారు? జాతరలు, ముఖ్యమైన పండుగలు, వార్షికోత్సవాలు ఏయే రోజుల్లో జరుగుతాయి? ఎంతమంది భక్తులు ఈ కార్యక్రమాలకు వస్తుంటారు. ఏటేటా భక్తులు ఎంత మీద పెరుగుతున్నారు? తదితర ఆలంశాలపై సోమవారం నుంచి వివరాలు సేకరించనున్నారు. ఇంకా భక్తులు ఆలయంలోకి వెళ్లే మార్గాలు/ వచ్చే మార్గాలు ఎలా వున్నాయి? వారి కేడ్లు/రెయిలింగ్ సామర్థ్యం ఎంత ఆలయ గర్భగుడిలో ఒకేసారి ఎంతమంది భక్తులు వుండవచ్చు విద్యుత్ లైన్లు ఎలా వున్నాయి? సీసీ కెమెరాలు వున్నాయా అంశాలపైనా సమగ్ర నివేదికలను రూపొందించి సంబంధిత అసిస్టెంట్ కమిషనర్లు, డిప్యూటీ కమిషనర్లకు అందజేయాలి. ప్రైవేటు ఆలయాల వివరాలు సేకరించేటప్పుడు ఆలయ భౌగోళిక పరిస్థితులను ప దేశీలించడంతోపాటు ఇతర వివరాలను సేకరించడంలో తహశీల్దార్లు. ఎంపీడీవోలు, ఎస్ఐలను సమన్వయపర్చుకోవాలని సూచించారు. ఈ సమాచారం ఆధారంగా ఉత్సవాలు, భక్తుల రద్దీ అధికంగా వుండే రోజు ల్లో కాశీబుగ్గ లాంటి దుర్ఘటనలు జరగకుండా తగిన భద్రతా ఏర్పాట్లు. చేపట్టే యోచనలో ప్రభుత్వం వుంది, ఆయ ఉత్సవాలు జరిగే రోజుల్లో పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేస్తారు. ప్రభుత్వ ఆదేశాలపై దేవదాయ శాఖ జిల్లా అధికారి నాగేశ్వరావు ను వివరాలు కోరగా ఇప్పటి వరకూ 72 ప్రవేటు ఆలయాలను గుర్తించడం జరిగిందన్నారు. ప్రైవేటు ఆలయాల స్థితిగతులు, భద్రతా ఏర్పాట్లపై అసిస్టెంట్ కమిషనర్లకు సూచనలిచ్చామని, మూడు రోజుల్లో అన్ని ఆలయాల సమాచారాన్ని సేకరిస్తామని చెప్పారు.

# విప్లవ అమరవీరుల స్ఫూర్తితో ప్రజా సమస్యలపై పోరాడాలి

## ఏపీ ఆర్ సి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల డిమాండ్




**గండేపల్లి (మనసులో మాట) నవంబర్ 4:** గండేపల్లి మండలం జెడ్. రాగంపేట లో ఉన్న సీలింగ్ భూమిని ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలుగా కేటాయించాలని ఏపీ ఆర్ సి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు డిమాండ్ చేశారు. గండేపల్లి మండలం జెడ్ రాగంపేట గ్రామం, ఎస్సీ పేటలో ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం, అఖిల భారత కార్మిక సంఘాల సమాఖ్య , పిడిఎస్యు ( వి) 'ప్రగతిశీల మహిళా సంఘం (స్త్రీ విముక్తి ) ప్రజా సంఘాల ఆధ్వర్యంలో విప్లవ అమరవీరుల సంస్మరణ సభను ఏపీ ఆర్ సి ఎస్ జిల్లా నాయకులు కె రామలింగేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ సభకు ప్రధాన వక్తగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు హాజరై మాట్లాడారు. ముందుగా గ్రామ పురవీధులలో ర్యాలీ నిర్వహించి, అనంతరం సభ నిర్వహించడం జరిగింది. సభలో రెండు నిమిషాలు మౌనం పాటించి విప్లవ అమరవీరులకు నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కర్నాకుల వీరాంజనేయులు మాట్లాడుతూ సమాజంలో అందరూ సమానంగా బ్రతకాలని, వివక్షత, అస్పృశ్యత,దోపిడి, పీడన లేని సమాజం కోసం ఎందరో వీరులు తమ ప్రాణాలను తునప్రాయంగా అర్పించారని, కొనియాడారు. ముఖ్యంగా గోదావరి లోయ ప్రతిఘటన పోరాట యోధుడు కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి, కామ్రేడ్ జంపాల చంద్రశేఖర్ ప్రసాద్, కామ్రేడ్ రంగవల్లి అక్క, కామ్రేడ్ నీలం రామచంద్రయ్య వంటి అనేకమంది వీరులు నవంబర్ మాసంలోనే అమరులయ్యారని,. అందుచేత నవంబర్ మాసం అంతా గ్రామ, గ్రామాన సభలు సమావేశాలు నిర్వహించాలని, ఏపీ ఆర్ సి ఎస్, ఏఐఎఫ్టియు, పిడిఎస్యు ( వి) , ప్రగతిశీల మహిళా సంఘం ( స్త్రీ విముక్తి) తదితర ప్రజా సంఘాల పిలుపులో భాగంగా సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జగ్గంపేట 11 న, కాకినాడ 15న, రంపచోడవరం 22న,రాజమండ్రి 25న సభలు జరుగుతాయని , ఈ సభలను ప్రజలు జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన ఇళ్ల స్థలాలు హామీను నేటికీ అమలు చేయలేదని విమర్శించారు. జెడ్ .రాగంపేట, నీలాద్రి రావు పేట గ్రామాలకు చెందిన దళిత ఇతర పేదలు ఉండడానికి ఇల్లు లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. జెడ్. రాగంపేట గ్రామంలోని నిరుపయోగంగా ఉన్న సీలింగ్ భూములను పేదలకు ఇళ్ల స్థలాలుగా కేటాయించాలని రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో పోరాడుతున్న నేటికీ ప్రభుత్వం చొరవ చూపకపోవడం శోచనీయమన్నారు. ఒకపక్క ఇళ్ల స్థలాలు ఇస్తాము అని పెద్ద ఎత్తున ప్రసారం చేసుకుని స్థలం అందుబాటులో ఉన్న పేదలకు ఇవ్వకపోవడం చూస్తుంటే పెత్తందారులకు ఆ భూములను కట్టబెట్టే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. తక్షణమే ఆ భూములను జెడ్. రాగంపేట, నీలాద్రి రావు పేట గ్రామాలలోని ఇల్లు లేని నిరుపేదలకు కేటాయించి పట్టాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా, కార్మిక, రైతాంగ వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా, దోపిడి, పీడన, వివక్షత, అసమానతలు లేని సమాజం కోసం ప్రజలు ఐక్యంగా అమరుల పోరాట స్ఫూర్తితో పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఆర్ సి ఎస్ జిల్లా అధ్యక్షులు వల్లూరి రాజబాబు, ఏఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి కుంచె అంజిబాబు,పిడిఎస్యు (వి) రాష్ట్ర కార్యదర్శి కడితి సతీష్, ప్రగతిశీల మహిళా సంఘం (స్త్రీ విముక్తి) నాయకులు రెడ్డి దుర్గాదేవి , నాగమణి తదితరులు పాల్గొని ప్రసంగించారు. కర్నాకుల రామలింగేశ్వర రావు ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## శానిటేషన్ కార్మికుల సమస్యల పట్ల

# నిర్లక్ష్యంగా ఉన్న అధికారులు

### శానిటేషన్ కార్మికుల ఆందోళన మరింత ఉధృతం చేస్తాం - సిఐటియు నగర్ కన్వీనర్ మలకా వెంకటరమణ




**కాకినాడ (మనసులోన మాట) నవంబర్ 4**
కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి నందు శానిటేషన్ విభాగంలో కాంట్రాక్ట్ ప్రాతిపదికన పనిచేస్తున్న కార్మికులు తమ జీతాలు పెంపుదల చేయాలని ఇతర సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ గత వారం రోజుల నుంచి ఆందోళన బాట పట్టారు. అందులో భాగంగా మంగళవారం కూడ జిజిహెచ్ తల్లి పిల్ల విగ్రహం వద్ద నుంచి కార్మికులందరూ హాస్పటల్ లోపల ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి శానిటేషన్ యూనియన్ నాయకులు శేషు మాట్లాడుతూ గత 25 సంవత్సరాల నుంచి శానిటేషన్ కార్మికులుగా హాస్పటల్ నందు విధులు నిర్వహిస్తున్నామని నాటి నుంచి నేటి వరకు చాలీచాలని వేతనాలతో పనిచేస్తున్నామని అన్నారు. కొత్తగా వచ్చిన క్రిస్టల్ ఇంటిగ్రేటెడ్ సర్వీస్ కాంట్రాక్ట్ సంస్థ వారు జీవో ప్రకారం 18600 వేతనం ఇవ్వవలసి ఉండగా 14200 మాత్రమే వేతనం ఇస్తామని ముందుకు వస్తున్నారని అన్నారు. చట్ట ప్రకారం ఇచ్చిన జీవోను అమలు చేస్తూ కార్మికుల జీతం నుంచి ఒకవైపు మాత్రమే పిఎఫ్ కట్ చేయాలని అట్లా కాకుండా రెండు వైపులా కార్మికుల జీతం నుంచి యజమానివాట కార్మికుల వాటా రెండు కలిపి కట్ చేస్తూ జీతాన్ని తక్కువ చేసి చూపిస్తున్నారని ఇది సరైన పద్ధతి కాదని అన్నారు. జిజిహెచ్ ఆవరణలో శానిటేషన్ పనులు నిర్వహించే క్రమంలో జిజిహెచ్ అధికారులు పనులు సక్రమంగా చేయలేదని పలుమార్లు విమర్శలు చేస్తూ కార్మికులను ఇబ్బందులు గురి చేసే వారు నేడు జీతం పెంపుదల విషయానికి వచ్చేటప్పుడు కాంట్రాక్టర్ వారితో మాట్లాడటం ఎందుకు చేయట్లేదని ప్రశ్నించారు. కార్మికులకు పనిని చెప్పడమే కాకుండా వారి బాగోగులు కూడా జిజిహెచ్ అధికారులు చూడాలని అన్నారు. తక్షణమే అధికారులు, కాంట్రాక్టర్ వారు మా సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళన మరింత ఉధృతం చేయడానికి సిద్ధపడుతున్నామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నగర కన్వీనర్ మలకా వెంకటరమణ కోకన్వీనర్ పలివెల వీరబాబు, మేడిశెట్టి వెంకటరమణ జిజిహెచ్ శానిటస్ యూనియన్ నాయకులు రమేష్, తలుపులమ్మ, కృష్ణవేణి, మంగతాయారు, ఏసు, వాసు, కుమారి, సూరి పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే నెహ్రూను కలిసిన

# అభివృద్ధి ప్రణాళిక సిబ్బంది

**జగ్గంపేట (మనసులోమాట) నవంబరు 4..** స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ను కలిసిన జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి ప్రణాళిక కార్యాచరణ సిబ్బంది. ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యేకు వివరిస్తూ స్వర్ణాంధ్ర 2047 మొదటి సూత్రం పి ఫోర్ కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు గ్రామ దత్తత గురించి విశ్లేషణ చేయడం జరిగింది. అందులో భాగంగా మల్లి సాల గ్రామాన్ని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ సూచనల మేరకు ఎంపిక చేయడం జరిగింది. అందులో భాగంగా గ్రామంలో అవసరమైన మౌలిక వసతులు విభాగాల వారీగా అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. మొదటిగా మహిళా శిశు సంక్షేమ శాఖ లో అంగన్వాడి సెంటర్లను అభివృద్ధి పరచాలని గ్రామంలోని అంగన్వాడీ సెంటర్లను మోడల్ అంగన్వాడి సెంటర్లుగా తీర్చిదిద్దాలని ఎమ్మెల్యే కోరారు. దీనికోసం నియోజకవర్గ పరిధిలో గల పారిశ్రామికవేత్తలను, ఎన్నారై లను, విద్యావేత్తలను మొదలగువారును నియోజకవర్గ అభివృద్ధికి సహకరించి ముందుకు వచ్చి స్వర్ణ జగ్గంపేట గా తీర్చిదిద్దాలని ఎమ్మెల్యే నెహ్రూ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి జగ్గంపేట అభివృద్ధి ప్రణాళిక అధికారి ఎన్ వివి సత్యనారాయణ, యంగ్ ప్రొబిషన్ విజయ్ కుమార్, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త కొండబాబు నియోజకవర్గ అభివృద్ధి కార్యాచరణ ప్రణాళిక సిబ్బంది పాల్గొన్నారు.

## పిఠాపురం లో ప్రైవేటు మెడికల్ కాలేజీలకు

# వ్యతిరేకంగా సంతకాల సేకరణ




**పిఠాపురం,( మనసులో మాట) నవంబరు 4.** కూటమి సర్కారు ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయడం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని ఆ పార్టీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యుడు సీనియర్ నాయకుడు గండేపల్లి బాబి అన్నారు. పిఠాపురం పట్టణంలోని మూడవ వార్డు తారకరామా నగర్ మరియు నాలుగ వ వార్డు చింత వారి వీధులలో వైకాపా శ్రేణులు రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ప్రైవేటు మెడికల్ కాలేజీలకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా ఆయా వార్డులలో పర్యటించి ప్రజల నుండి సంతకాలను సేకరించారు.

ఈ సందర్భంగా వైకాపా రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యుడు గండేపల్లి బాబీ మాట్లాడారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ముందు చూపుతో పేద విద్యార్థులందరికీ వైద్య విద్యను అందించేందుకు గత ప్రభుత్వంలో గవర్నమెంట్ మెడికల్ కాలేజీల కోసం అనుమతులు తీసుకుని పనులు ప్రారంభించారన్నారు. కూటమి ప్రభుత్వం కుట్ర పన్నుతూ వ్యాపార దృక్కోణంలో మెడికల్ కాలేజీ లను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించడానికి ప్రయత్నిస్తుందన్నారు. ప్రైవేటు పరం చేస్తే వైద్య విద్య పేద విద్యార్థులకు అందని ద్రాక్షగా మారుతుందన్నారు. తక్షణమే మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ రద్దు చేయాలన్నారు. ఆందోళన మరింత ఉధృతం చేస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ పశ్చిమల్ల జ్యోతి అప్పలరాజు, పట్టణ వైకాపా అధ్యక్షుడు రావుల మాధవరావు, కౌన్సిలర్లు పట్టణ మహిళా అధ్యక్షరాలు సమారౌతు లలితాదేవి, కౌన్సిలర్లు బొజ్జ పెద్దకాపు, పెద్దపాటి రాజేష్ కుమార్, బోనసుల శివ, చెల్లూరి లోవరాజు, ముమ్మిడి శ్రీనివాస్ నాయకులు బత్తుల నాగ సాయి రామ్, జోగా రాజు, దత్తుడు, వివిఎస్ రెడ్డి, మొహిద్దిన్,అలీ, నాయుడు, రాజా, ఖండవెల్లి చిన్న లోవ రాజు, చోడిశెట్టి వాసు రాజాల చక్రం తదితరులు పాల్గొన్నారు.

## అమరావతి లో జరిగే రాజ్యాంగ దినోత్సవలో

# సిరిదేవి ఎంపిక

**అనపర్తి( మనసులో మాట) నవంబర్ 4:** సిరిదేవి నియోజకవర్గ స్థాయిలో జరిగిన వ్యాసరచన పోటీలో ఎంపిక అయినది, నవంబర్ 26న దేశవ్యాప్తంగా జరిగే రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశానుసారంగా, అనపర్తి నియోజకవర్గం జరిగిన పోటీలలో జడ్పీ.హెచ్.ఎస్ ఓల్డ్ టౌన్ అనపర్తి విద్యార్థిని, టి. సిరిదేవి విజేతగా నిలిచింది. పాఠశాల స్థాయి నుండి మండల స్థాయికి, మండల స్థాయి నుండి నియోజకవర్గ పోటీలకు ఎంపిక కాబడి నియోజకవర్గస్థాయిలో జరిగిన వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు, నిర్వహించే క్విజ్ పోటీలలో విజయం సాధించడంతో, సిరి దేవిని అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, మండల విద్యాశాఖ అధికారి నల్లమిల్లి సత్తిరెడ్డి, ఓల్డ్ టౌన్ ప్రధానోపాధ్యాయిని కర్రి సుజాత మరియు పాఠశాల ఉపాధ్యాయనీ, ఉపాధ్యాయులు అభినందించారు. సిరి దేవి 26 నవంబర్ న అమరావతిలో జరిగే రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమంలో పాల్గొంటుంది.



మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక



## రాజమహేంద్రవరం జీజీహెచ్ సూపరింటెండెంట్‌గా డాక్టర్ సత్యనారాయణ

రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 4:

రాజమహేంద్రవరం ప్రభుత్వ వైద్య కళాశాలలో జనరల్ మెడిసిన్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న డాక్టర్ పీవీవీ సత్యనారాయణని ప్రభుత్వం స్థానిక ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి (జీజీహెచ్) సూపరింటెండెంట్‌గా పూర్తి అదనపు ఛార్జ్ (ఎఫ్ఏసీ) ప్రాతిపదికన నియమించింది.
ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్న డాక్టర్ బీ సౌభాగ్యలక్ష్మి పదవీ విరమణ చేయడంతో, డాక్టర్ పీవీవీ సత్యనారాయణని సూపరింటెండెంట్‌గా ప్రభుత్వం నియమించింది. కొత్తగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా డాక్టర్ సత్యనారాయణ మంగళవారం క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరిని మర్యాదపూర్వకంగా కలసి పుష్ప గుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి ఆయనను అభినందిస్తూ, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు పూర్తి సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

## రాజమండ్రి అమ్మాయికి జపాన్ లో ఉద్యోగం

### బొర్రా దివ్య కృపను అభినందించిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు



**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 4:** జపాన్‌లోని ఎసెట్యూర్ కంపెనీలో ఉద్యోగం సాధించిన రాజమహేంద్రవరం 13వ డివిజన్ టీడీపీ నాయకుడు బొర్రా చిన్ని కుమార్తె బొర్రా దివ్య కృపను రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అభినందించారు. సదరు కంపెనీలో ఉద్యోగం సాధించిన దివ్య కృప మంగళవారం స్థానిక తిలక్ రోడ్డులోని నగర టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ని తన తండ్రి బొర్రా చిన్ని, మేనత్త కప్పల వెలుగు కుమారితో వెళ్లి మర్యాదపూర్వకంగా కలిసింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ మన రాజమహేంద్రవరం నుంచి ఒక యువతి జపాన్ వెళ్లి ఉద్యోగం చేయడం చాలా గర్వంగా ఉందన్నారు. భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

## పత్తి రైతుకు మద్దతు ధర లభించిన చర్యలు



**ఏలూరు (మనసులో మాట) నవంబర్ 4..** జిల్లాలో ప్రత్తి పంట కొనుగోలు అన్ని ఏర్పాట్లు చేయాలనీ జిల్లా జాయింట్ కలెక్టర్ యం.జె.అభిషేక్ గౌడ అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్లో మంగళవారం ప్రత్తి కొనుగోలుపై అధికారులతో జేసీ సమీక్షించారు. ఈ సందర్భంగా జేసీ అభిషేక్ గౌడ మాట్లాడుతూ ప్రత్తి రైతులకు మద్దత్తు ధర లభించేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.ప్రతీ ప్రత్తి రైతు ఈ-క్రాప్ బుకింగ్, ఈ పంట లో తప్పనిసరిగా నమోదయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రత్తి కొనుగోలు దారులతో చర్చించి, ప్రత్తిని రైతులనుండి మద్దత్తు ధరకే కొనుగోలు చేసేలా జంగారెడ్డిగూడెంలో సీసీఐ సెంటర్లో ప్రత్తి పంట అమ్మకాలకు సంబంధించి అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద ఎటువంటి అగ్నిప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఫైర్ డిపార్ట్మెంట్ అధికారులను జేసీ ఆదేశించారు. ప్రత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుపై రైతు సేవా కేంద్రాలు, ప్రత్తి పండించు మండలాలు, గ్రామాలలో విస్తృతంగా ప్రచారం చేయాలనీ జేసీ అధికారులను ఆదేశించారు.సమావేశంలో వ్యవసాయ, రవాణా, పోలీసు, మార్కెటింగ్, అగ్నిమాపక, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

### శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి మఠం

# పీఠాధిపతి నియామకం చేపట్టండి

- ▶▶ తుపాను కారణంగా అభిప్రాయ సేకరణకు మరొక అవకాశం ఇవ్వండి
- ▶▶ దేవదాయ శాఖ కమిషనర్ కు ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పావులూరి హనుమంతరావు విజ్ఞప్తి



**విజయవాడ :** శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి మఠం పీఠాధిపతి నియామక విషయంలో త్వరతగతిన చర్యలు చేపట్టాలని దేవదాయ శాఖ కమిషనర్ రామచంద్ర మోహన్ ను ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ సంఘము రాష్ట్ర అధ్యక్షులు పావులూరి హనుమంతరావు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మంగళవారం విజయవాడ కమిషనర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సపర్పించారు. ఈ సందర్భంగా పావులూరి మాట్లాడుతూ.. శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారు జగద్గురువైన ఆదిశంకరులు ప్రతిపాదించిన అద్వైత సిద్ధాంతాన్ని ఆచరించి చూపిన ఆధ్యాత్మికవేత్త. భవిష్యత్ కాలజ్ఞానాన్ని రచించి, ప్రవచించి సమస్త మానవాళికి మహోపకారం చేసిన మహనీయుడు. తెలుగునాట విస్తృతంగా పర్యటించి ఆధ్యాత్మిక సత్యాన్ని ఆత్మ జ్ఞానాన్ని ప్రబోధించారు. పండితులకే పరిమితమైన ఆత్మజ్ఞానాన్ని కులమత రహితంగా పామరులకు సైతం పంచిన బ్రహ్మజ్ఞాని. వీరబ్రహ్మేంద్ర స్వామివారిని సాక్షాత్ భగవత్స్వరూపుడిగా లక్షలాదిమంది భక్తులు ఆరాధిస్తున్నారు. వీరబ్రహ్మేంద్రస్వామి గారు 1693లో వైశాక శుద్ధ దశమి నాడు వేలాది మంది భక్త జనుల సమక్షంలో సమాధి నిష్ట వహించే సందర్భంలో రెండవ కుమారునికి మఠాధిపతి బాధ్యతలను అప్పగించారు. తమ కుమార్తె మహాసాధ్వి వీరనారాయణమ్మకు భవిష్యత్తులో తమ సంతతి వారు ఈ మఠానికి అధిపతిగా కొనసాగుతారని సెలవిచ్చారు. ఈ క్రమంలో కర్నూలు జిల్లా నొస్సం గ్రామస్థులైన వీరనారాయణమ్మ పౌత్రులు మొదలు వారి పరంపర మఠాధిపత్యం వహిస్తూ వచ్చారు. నొస్సం వారి వంశంలో 9 మంది పీఠాధిపతుల పరంపర 2021 వరకు సాగింది. 11వ పీఠాధిపతిగా 52 సంవత్సరాలు దివంగత వీరభోగ వసంత వెంకటేశ్వరస్వామి కొనసాగారు. ఆయన మరణాంతరం గత నాలుగున్నర ఏళ్లుగా పీఠాధిపతి నియామకం విషయంలో గందరగోళం నెలకొంది. మఠాధిపత్యం కోసం తన మొదటి భార్య సంతతి వారిలో ప్రథమ కుమారుడు వెంకటాద్రి స్వామి, రెండవ కుమారుడు వీరభద్రస్వామి, ద్వితీయ భార్య కుమారుడు గోవిందస్వామి ఆశావహులుగా ఉన్నారు. వీరి మధ్య నెలకొన్న మనస్పర్థల్పతో పీఠం అభివృద్ధి కుంటుపడుతుంది. స్వామివారి మఠం ఔన్నత్యాన్ని, సంప్రదాయాలను, కోట్లాదిమంది భక్తుల మనోభావాలను కాపాడేందుకు..
ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులను క్షుణ్ణంగా పరిశీలించి చర్చించిన మీదట విశ్వబ్రాహ్మణ ధర్మపీఠం వారిచే ప్రత్యేకంగా అక్టోబర్ 26వ తేదిన చర్చావేదిక కల్పించబడింది. వారిచ్చినటువంటి సలహాలను, సూచనలను పరిగణనలోకి తీసుకుని ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ సంఘం చేసిన తీర్మానాలను తమరి ద్వారా దార్మిక పరిషత్ కు పంపించాలని పీఠాధిపతి నియామకంలో తమ మనోభావాలకు అనుగుణంగా నిర్ణయం తీసుకోవాలని కమిషనర్ ను పావులూరి హనుమంతరావు కోరారు. అదేవిధంగా పీఠాధిపతి నియామకం కోసం తీసుకున్న అభిప్రాయసేకరణ అసంబద్ధంగా జరిగిందని, తుపాను ప్రభావం కారణంగా చాలామంది స్వామివారి శిష్యులు, భక్తులు హాజరుకాలేకపోయారని, విజయవాడలో మరోసారి అభిప్రాయ సేకరణకు అనుమతివ్వాలని కోరారు. అలాగే ఇటీవల కురిసిన వర్షాలకు స్వామివారి నివాస గృహం కూలిపోయిందని, త్వరలోనే పునఃనిర్మించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై కమిషనర్ సానుకూలంగా స్పందించారని బ్రహ్మశ్రీ పావులూరి హనుమంతరావు తెలిపారు. విశ్వబ్రాహ్మణ సంఘం గౌరవ అధ్యక్షులు బ్రహ్మశ్రీ జవ్వాది కూర్మాచార్యులు, కొండోజు ప్రభాకరాచారి, బ్రహ్మశ్రీ మేడవరపు రంగనాయకులు తదితరులు పాల్గొన్నారు.

**సూచనలు :**
1. దివంగత పీఠాధిపతి శ్రీ వెంకటేశ్వరస్వామి వారి మొదటి భార్య పెద్ద కుమారులు బ్రహ్మశ్రీ నొస్సం వెంకటాద్రి స్వామి వారిని మఠాధిపతిగా 10 సంవత్సరాలు నియమించాలి. రెండవ కుమారుడు నొస్సం వీరభద్రస్వామి వారిని కార్యనిర్వహణాధికారిగా నియమించాలి. రెండో భార్య మారుతి మహాలక్ష్మీ అమ్మగారి పెద్ద కుమారుడు గోవిందస్వామిని 'ఉత్తరాధికారి' గా నియమించాలి.
2. మఠం కార్యకలాపాలు నిర్వహణకు ఈ ముగ్గురు సంయుక్తంగా చెక్ పవర్ ఉండే విధంగా ఏర్పాటు చేయాలి.
వీరి ముగ్గురి చేత ధార్మిక పరిషత్ అధికారులు పట్టాభిషేక మహోత్సవం జరిపించి వీరబ్రహ్మేంద్రస్వామి వారి సిద్ధాంతాలు ఆశయాలు, లక్ష్యాలకు అనుగుణంగా మఠం ప్రాంగణంలో బ్రహ్మవిద్య, యోగవిద్య, ఆత్మజ్ఞానాన్ని, అందించే కార్యక్రమాలు చేపట్టాలి.
3. ఈ తీర్మానమునకు ముగ్గురు సమ్మతించనిచో పీఠాధిపతి నియామకం ప్రక్రియ 'పూర్తయ్యే వరకు భావసారుప్యత కలిగిన స్థానిక వీరబ్రహ్మేంద్రస్వామి వారి పౌత్రి జగన్మాత ఈశ్వరిదేవి మఠాధిపతి శ్రీశ్రీశ్రీ వీర శివకుమార స్వామివారికి లేదా దివంగత పీఠాధిపతి సోదరులు నొస్సం వీరభద్ర స్వామి తండ్రి పదవ మఠాధిపతి శ్రీ శ్రీ శ్రీనివాస స్వాములు వారిని తక్షణం నియమించాలి.

**మేనేజర్ పై చర్యలు తీసుకోవాలి**
శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వాములవారి మఠంలో మేనేజరుగా పనిచేయుచున్న నార్నమంగళం ఈశ్వరయ్య మఠంనకు వచ్చిన విరాళలములను దేవదాయ శాఖ నిబంధనలకు వ్యతిరేకంగా తన సొంత బ్యాంక్ ఖాతాలో జమ చేసుకొంటూ.. దేవదాయశాఖలో పెద్ద అవినీతిపరునిగా చలామణి అవుతున్నారు. మఠంలో స్వామి వారిని దర్శించుకొనే భక్తులకు కనీస సౌకర్యాలు కూడా కల్పించకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాడు. తక్షణమే అతనిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని, క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టాలని కొండోజు ప్రభాకరాచారి కోరారు.

### రబీ సీజన్‌లో యూరియా

# కొరత లేకుండా చర్యలు

### -జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి






**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 4:** రానున్న రబీ సీజన్‌లో యూరియా కొరత లేకుండా సమర్థవంతమైన చర్యలు చేపట్టామని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. మంగళవారం సాయంత్రం బొమ్మూరు కలెక్టరేట్ నుండి క్షేత్ర స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పలు అంశాలపై సమీక్షించారు.
ఈ సందర్భంగా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ రైతులకు ఎరువుల కొరత తలెత్తకుండా ముందస్తుగా సరిపడా యూరియా నిల్వలు కల్పించామని చెప్పారు. గత మూడు సంవత్సరాల రబీ సీజన్లలో వినియోగించిన ఎరువుల సగటును పరిగణనలోకి తీసుకుని ఈ సీజన్‌కు తగినంత యూరియా అందుబాటులో ఉంచామని వివరించారు. ప్రస్తుతం జిల్లాలో 6,958 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలో ఉందన్నారు. ఈ రబీ సీజన్ లో 1,10,353 మెట్రిక్ టన్నుల ఎరువులు అవసరం కాగా ప్రస్తుతానికి 22,202 మెట్రిక్ టన్నుల ఎరువులు నిల్వ లో ఉన్నాయన్నారు. ప్రతి నెలా ఎరువుల వినియోగం, అవసరాలకు అనుగుణంగా అందుబాటులో ఉంచేలా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో వరిలో ఇ పంట నమోదు 100 శాతం పూర్తయిందని, ఇతర పంటలను కలుపుకుని మొత్తం 78 శాతం ఇ పంట నమోదు పూర్తయ్యిందని తెలిపారు. త్వరితగతిన పంటల నమోదును 100 శాతం పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. తుపాను ప్రభావం కారణంగా నష్టపోయిన పంటలకు సంబంధించి ఎన్యూమరేషన్ ను పూర్తి చేయాలన్నారు.
జిల్లాలో అందరికీ ఇళ్లకు సంబంధించి వీఆర్వో, తహసీల్దార్ లాగిన్ లో దరఖాస్తులు పెండింగ్ లో లేకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. భూముల మ్యుటేషన్ కు సంబంధించిన దరఖాస్తులను ఎస్ఎల్ఏ పిరియడ్ లోపు డిస్పోస్ చెయ్యాలన్నారు. ఆర్డీఓలు ప్రతి శనివారం వారి కార్యాలయాలలో ఆర్ఓఆర్ కేసులకు సంబంధించి కోర్టులు నిర్వహించి సమస్యలు పరిష్కరించాలన్నారు.
గ్రీవెన్స్ కార్యక్రమం ద్వారా అందుతున్న ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి సారించి సమస్యలను త్వరితగతిన నాణ్యతతో పరిష్కరించాలని సూచించారు. గ్రీవెన్సును క్షేత్ర స్థాయిలో పరిశీలించి పరిష్కరించాలన్నారు. గ్రీవెన్సును క్లోజ్ చేసేటప్పుడు ఎండోర్స్మెంట్ కచ్చితంగా ఇవ్వాలన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న దేవాలయాలు, మసీదులు, చర్చిలు ఇతర ప్రధాన ఆధ్యాత్మిక ప్రదేశాల జాబితా సిద్ధం చేసుకుని ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత చర్యలు తీసుకోవాలన్నారు. క్రౌడ్ మేనేజ్‌మెంట్‌కు సంబంధించిన అన్ని జాగ్రత్త చర్యలను ముందస్తుగా చేపట్టాలని, ముఖ్యంగా ఆధ్యాత్మిక, సామాజిక ప్రదేశాల్లో భద్రతా ఏర్పాట్లు పటిష్టంగా ఉండేలా చూడాలని సూచించారు. ఆ ప్రదేశాల నిర్వహణ కమిటీలతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి తగిన సూచనలు ఇవ్వాలని, ప్రతి ఆధ్యాత్మిక ప్రాంతంలో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసి, వాటి లింక్‌ను పోలీస్, రెవెన్యూ అధికారులు పర్యవేక్షించాలన్నారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన గ్రామీణ పథకం కింద నూతన గృహాలు మంజూరు చేసేందుకు అర్హులైన లబ్ధిదారులను ఎంపీడీవో లు సర్వే చేసి గుర్తించాలన్నారు.
సర్వే , పంచాయతీ రాజ్ శాఖలు సమన్వయంతో పనిచేస్తూ ముందస్తు ప్రణాళికలతో స్వమిత్వ సర్వేలో పురోగతి సాధించాలన్నారు. ప్రతి వారం స్వామిత్వ సర్వే పై సమీక్ష చేస్తామన్నారు.
ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు తమ పరిధిలో ఉన్న అన్ని సంక్షేమ వసతి గృహాలను సందర్శించి, మౌలిక సదుపాయాలు, పారిశుద్ధ్యం, విద్యార్థుల వ్యక్తిగత శుభ్రత, భోజనం నాణ్యత, వార్డెన్ల అందుబాటుతో పాటు విద్యార్థుల సంక్షేమంపై సమగ్రంగా పరిశీలించి, నివేదికను సమర్పించాలని సూచించారు. రోడ్లు భవనాల అధికారులు సంక్షేమ వసతి గృహాలు, గురుకుల పాఠశాలలను సందర్శించి భవనాల ఫిటనెస్ ల పై నివేదిక ఇవ్వాలన్నారు. ప్రతి నెలా ఒక రోజు సంక్షేమ వసతి గృహాల పరిసరాలలో చక్కని పారిశుధ్యం నిర్వహించేలా డ్రైవ్ లు నిర్వహించాలన్నారు.
ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ వై మేఘ స్వరూప్, డీఆర్ఓ టి సీతారామ మూర్తి, ఎస్డిసి ఎస్ భాస్కర్ రెడ్డి, డీఏఓ ఎస్ మాధవ రావు, డీపీఓ శాంతమణి, డీడీఓ వీణాదేవి, ఏడీ సర్వే బీ లక్ష్మీనారాయణ, సీపీఓ అప్పాలకొండ తదితరులు పాల్గొన్నారు.



## గ్రామాల్లో మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి

### అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలన్న ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి

**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 4:** గ్రామాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి, అధికారులు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి సూచించారు. మంగళవారం ఉదయం ఎమ్మెల్యే కార్యాలయంలో ఎంపీడీఓ సునీల్ ఆర్మ్ స్ట్రాంగ్, రూరల్ మండలంలోని పంచాయతీ కార్యదర్శులు సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోరంట్ల పంచాయతీలు వారీగా వసూలు చేయవలసిన బకాయిలు, ఖర్చులు, ఇతర పరిపాలన అంశాలపై సమీక్ష నిర్వహించారు. అధికారులు తరచుగా గ్రామాలను సందర్శించి తనిఖీలు జరపాలని, పారిశుధ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. పారిశుద్ధ్య కార్మికులకు ప్రతి నెల జీతాలు సమయానికి చెల్లించేలా చూడాలని ఆదేశించారు. రూరల్ మండలంలోని గ్రామాల్లో ఇప్పటి వరకు వేసిన సీసీ రోడ్లు, డ్రెయినేజీలు, వాటికి సంబంధించిన బిల్లులు వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే గ్రామాల్లో అత్యవసరంగా పూర్తి చేయాల్సిన పనులకు అంచనాలు సిద్ధం చేయాలని, ప్రజల అభీష్టాన్ని దృష్టిలో ఉంచుకుని రోడ్లు, డ్రెయినేజీ పనులు పూర్తిచేసే దిశగా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఎంపీడీఓ సునీల్ ఆర్మ్ స్ట్రాంగ్, పంచాయతీ కార్యదర్శులకు ఎమ్మెల్యే గోరంట్ల సూచించారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్సీ సోము



**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 4:** ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా వైద్య చికిత్సల నిమిత్తం మంజూరైన రూ.15 లక్షల చెక్కులను మంగళవారం స్థానిక ఎమ్మెల్సీ కార్యాలయంలో శాసన మండలి సభ్యుడు సోము వీర్రాజు లబ్ధిదారులకు అందజేశారు. వైద్య చికిత్సల ఖర్చులతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న దిగువ తరగతి కుటుంబాలకు ఈ ఆర్థిక సహాయం ఎంతో తోడ్పడుతోందన్నారు. ఈ కార్యక్రమంలో తీగిరెడ్డి దుర్గాభవాని, పైల నూకరాజు, పీర్ ముఖార్జా షేక్, బోడేటి ప్రమోద్ కుమార్ లకు మొత్తం రూ.15 లక్షల చెక్కులు ఎమ్మెల్సీ సోము వీర్రాజు చేతుల మీదుగా అందజేశారు. ఈ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తూ నిజమైన లబ్ధిదారులకు నేరుగా ప్రయోజనం చేకూరేలా చర్యలు తీసుకుంటున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి లబ్ధిదారుల తరపున హృదయపూర్వక ధన్యవాదాలను ఎమ్మెల్సీ సోము వీర్రాజు తెలియజేశారు.

## వీరవేణి మృతికి రాష్ట్ర నాయిబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్, డైరెక్టర్లు సంతాపం



**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 4:** డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మామిడికుదురు మండలం మాకనపాలెం గ్రామంలో మొంథా తుపాను సందర్భంగా తాడిచెట్టు పడి గూడపల్లి వీర వేణి మృతిచెందిందిన విషయం విదితమే. రాష్ట్ర నాయిబ్రాహ్మణ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం, అలాగే డైరెక్టర్లతో కలిసి మాకనపల్లి గ్రామంలో గూడపల్లి వీర వేణి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీరవేణి మృతికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆమె చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా రాష్ట్ర నాయిబ్రాహ్మణ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం మాట్లాడుతూ తమ వంతు సాయంగా రూ.5 వేలు అందజేశామని, రాష్ట్ర ప్రభుత్వం తరపున రూ.4 లక్షలను అందించడం జరిగిందని అన్నారు. వీరవేణి మృతి బాధాకరమన్నారు. మొంథా తుపాను నుంచి ప్రజల ప్రాణాలను కాపాడేందుకు ప్రభుత్వం పటిష్ఠ చర్యలు తీసుకున్నా ఎవరూ ఊహించని విధంగా తాటిచెట్టు కూలి వీరవేణి మృత్యు వాతపడటం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ డైరెక్టర్స్ కొరుప్రోలు నూకరాజు, యానాపు ఏసు, లంకా రత్నారావు, ధనంత్వరి నాయి బ్రాహ్మణ సమైక్య రాష్ట్ర అధ్యక్షుడు సుందరపల్లి గోపాలకృష్ణ, కాకినాడ జిల్లా నాయిబ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు మెలిపాక నాగ సత్యనారాయణ, వెదురుపావులూరి నాని, స్వయంవరం వీరభద్రరావు, కొమ్మన అమ్మన్న, అగినాడ కృష్ణమోహన్, కోనసీమ జిల్లా తెలుగుదేశం నాయకులు, నాయిబ్రాహ్మణ సంఘ సభ్యులు, బిజెపి నాయకులు నక్క తిలోచనరావు. అబ్బాస్ మానుకొండ దుర్గాప్రసాద్, రాలి లోవరాజు, ఆర్ శ్రీను, సత్తిబాబు, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## కాకినాడ నగరపాలక కమిషనర్ గా సచ్చిదానంద వర్మ



**కాకినాడ(మనసులో మాట) నవంబర్ 4:** కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ గా సంగాని సచ్చిదానంద వర్మ (ఎస్ఎస్ వర్మ) రానున్నారు. వర్మ గ్రేటర్ విశాఖ నగరపాలక సంస్థలో ఫైనాన్స్ విభాగం అదనపు కమిషనర్ గా సుమారు మూడేళ్ల నుంచి విధులు నిర్వహిస్తున్నారు. ఇప్పటివరకు కాకినాడ నగర పాలక సంస్థకు ఇన్చార్జి కమిషనర్ గా కేటీ సుధాకర్ బాధ్యతలు నిర్వహించారు. కమిషనర్గా వర్మ ఈనెల 10వ తేదీ తర్వాత బాధ్యతలు తీసుకోనున్నట్లు తెలిసింది.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# జగన్ రైతుల నమ్మకానికి అనర్హుడు..

- రాష్ట్ర అమ్మకానికి, వ్యవసాయ భూముల దోపిడీకి మాత్రమే జగన్ అర్హుడు : మాజీమంత్రి ప్రత్తిపాటి
- రైతులు, వ్యవసాయం గురించి జగన్ మాట్లాడుతుంటే నాగలి నవ్వుతోంది.. నేలతల్లి బోరుమంటోంది
- బురదలో కాలుపెట్టకుండా పొలాల్లో సెట్టింగులు వేయించినప్పుడే వ్యవసాయంపై జగన్ కు చిన్నచూపని అర్థమైంది
- చంద్రబాబు నాయకత్వ పటిమతో ఏపీకి వస్తున్న పెట్టుబడులు, పరిశ్రమలతో జగన్ లో పైశాచికత్వం అధికమవుతోంది



**పల్నాడు, నవంబర్ 4, (మనసులో మాట)** ఏనాటికీ.. ముమ్మాటికీ రాష్ట్ర రైతాంగం అభిమానం. నమ్మకానికి జగన్ అనర్హుడు.. రాష్ట్ర అమ్మకానికి, వ్యవసాయ భూముల దోపిడీకి మాత్రమే జగన్ అర్హుడు. ఐదేళ్ల పాలనలో ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్తుల తాకట్లు, అమ్మకాలే అందుకు నిదర్శనం. రైతుల పేరిట రాజకీయ డ్రామాలు.. ప్రభుత్వంపై విమర్శలు జగన్ పెయిడ్.. ఫేక్ పాలిటిక్స్ లో ఒక అధ్యాయం మాత్రమే. నమ్మి గెలిపించిన జనాన్ని మోసగించి, కల్తీమద్యం.. వనరుల దోపిడీతో వేలకోట్లు దోచేసిన జగన్.. తన పార్టీవారిని రైతులు, వ్యవసాయం గురించి జగన్ మాట్లాడుతుంటే నాగలి నవ్వుతోంది.. నేలతల్లి బోరుమంటోంది. బురదలో కాలుపెట్టకుండా పొలాల్లో సెట్టింగులు వేయించినప్పుడే వ్యవసాయంపై జగన్ కు చిన్నచూపని అర్థమైంది. చంద్రబాబు నాయకత్వ పటిమతో ఏపీకి వస్తున్న పెట్టుబడులు, పరిశ్రమలతో జగన్ లో నానాటికీ పైశాచికత్వం పెరుగుతోంది. తుపాను ప్రభావం పూర్తిగా తగ్గి, ప్రభుత్వం ప్రజల్ని ఆదుకున్నాక జగన్ కు రాష్ట్రం గుర్తురావడం దానిలో భాగమే. రైతులు నష్టపోయారని గొంతుచించుకుంటున్న జగన్.. ముందు తన ప్రభుత్వంలో సంభవించిన విపత్తుల నష్టానికి ఎంతమేర రైతులకు సాయం చేశాడో, ఎన్ని కుటుంబాలను ఆదుకున్నాడో సమాధానం చెప్పాలి.

**అధికారంలో ఉన్నప్పుడు రైతుసంక్షేమానికి మంగళం పాడి.... నేడు రాజకీయ విమర్శలా?**

అధికారంలో ఉన్నప్పుడు రైతు సంక్షేమానికి మేలు చేసే పోలవరం సహా ప్రధాన ప్రాజెక్టులనిర్వీర్యం.. ఉచితవిద్యుత్.... డ్రిప్ఇరిగేషన్.. మద్దతుధర.. పంటలబీమా..ఇన్ పుట్ సబ్సిడీలకు మంగళం పాడిన జగన్.. నేడు స్వప్రయోజనాలతో రైతుల పేరుతో రాజకీయ విమర్శలు చేస్తున్నాడు. మొంథా తుపాను నష్టపరిహారం పొందే రైతుల ఉత్పత్తులు ప్రభుత్వం కొనదనేది కేవలం వైసీపీ..సాక్షి మీడియా దుష్ప్రచారమే. రైతాంగాన్ని ఆందోళనకు గురి చేసి, వారిని రెచ్చగొట్టాలన్నదే అవినీతి మీడియా కుట్రపూరిత ఆలోచన. తుపాన్ల నష్టం కంటే పరామర్శల పేరుతో జగనే ఎక్కువ నష్టం చేస్తున్నాడని రైతులు వాపోతున్నారు. ప్రాజెక్టుల గేట్లకు గ్రీజు పెట్టించలేని నాయకుడు తమకేం మేలు చేస్తాడంటున్నారు. హెక్టారుకు ఎన్ని ఎకరాలో, ఆలుగడ్డేదో – ఉల్లిగడ్డేదో, కిలో పొగాకు ధరెంతో తెలియని జగన్ ను నమ్మి మరోసారి మోసపోమంటున్నారు. తన పాలనలో సంభవించిన ప్రకృతి విపత్తులతో జరిగిన పంటనష్టానికి జగన్ ఎంతమేర రైతుల్ని ఆదుకున్నాడో, ఎందరికి ఆర్థికసాయం చేశాడో చెప్పాలంటున్నారు.

**జగన్ నైజానికి భిన్నం.. అన్నదాతల పరామర్శ**

తన నైజానికి భిన్నంగా 'అన్నదాతలకు అండగా' అంటూ జగన్ ప్రదర్శించిన వీధినాటకం రక్తి కట్టక వైసీపీ శ్రేణులు డీలాపడ్డాయి. అవినీతిపరులు, దోపిడీదారులు, క్రిమినల్స్, డెకాయిట్స్ కు అండగా నిలవాలిగానీ, తనకు సూటుకాని వేషాలెందుకంటున్నాయి. తాడేపల్లిలో ప్రారంభమైంది మొదలు మచిలీపట్నం చేరేవరకు రోడ్డుప్రయాణాన్ని కావాలనే జాప్యం చేసినా, ప్రజలు వైసీపీ కార్యక్రమాన్ని పట్టించుకోకపోవడం తో వైసీపీ నేతలు తీవ్రంగా నిరుత్సాహానికి గురయ్యారు. మామిడి, మిర్చి, పొగాకు రైతుల పరామర్శ డ్రామాలు అభాసుపాలైనా అన్న వైఖరి మారదా అని వైసీపీ నాయకులు తలలు పట్టుకుంటున్నారు. రెడ్ కార్పెట్లు.. పోలీస్ పహారాలు..పరదాలు.. భారీ స్టేజ్ లు, కూలీ అభిమానుల కుప్పిగంతులు లేకుండా రోడ్లపైకి వస్తోంది జగనేనా అని ప్రజలు నివ్వెరపోతున్నారు. ప్రజా జీవనానికి ఇబ్బందులు కలగకూడదనే సదుద్దేశంతో సూచించిన నిబంధనలను బేఖాతరు చేస్తూ, రాజకీయ నినాదాలు.. బలప్రదర్శనలే లక్ష్యంగా పరామర్శల పేరుతో జగన్ చేస్తున్న పర్యటనలు ప్రజలకు సమస్యలు తెచ్చిపెడుతున్నాయి. జగన్ కావాలనే పోలీస్ నిబంధనలు, ప్రభుత్వ యంత్రాంగం సూచనలు ధిక్కరిస్తున్నాడని ప్రజలు బహిరంగంగానే చెప్పుకుంటున్నారు." అని మాజీమంత్రి ప్రత్తిపాటి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## పారా స్విమింగ్ చాంపియన్‌షిప్‌లో కాకినాడ సచివాలయ ఉద్యోగి విజయం



**కాకినాడ(మనసులో మాట), నవంబరు :** ఇటీవల ఏలూరులో జరిగిన 7వ ఆంధ్రప్రదేశ్ స్టేట్ పారా స్విమింగ్ చాంపియన్‌షిప్ – 2025లో కాకినాడ సచివాలయానికి చెందిన ఉద్యోగి లంక నాగేశ్వరరావు ప్రతిభ కనబరిచి రెండు పతకాలు సాధించారు.కాకినాడ డ్రైఫిష్ మార్కెట్ సచివాలయంలో అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీగా విధులు నిర్వర్తిస్తున్న నాగేశ్వరరావు, ఈ చాంపియన్‌షిప్‌లో అద్భుత ప్రతిభతో మెడల్స్ సాధించారు. మంగళవారం నగర పాలక సంస్థ కార్యాలయంలో ఇన్‌చార్జ్ కమిషనర్ కె.టి. సుధాకర్, డిప్యూటీ కమిషనర్ కె. శ్రీనివాసరావులను నాగేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిసి తాను సాధించిన పతకాలను ప్రదర్శించారు.ఈ సందర్భంగా కమిషనర్ సుధాకర్, డిప్యూటీ కమిషనర్ శ్రీనివాసరావులు నాగేశ్వరరావును అభినందిస్తూ, ఆయన భవిష్యత్తులో మరిన్ని జాతీయ, అంతర్జాతీయ స్థాయి విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## అభివృద్ధితో పాటు పరిశుభ్రతకు ప్రాధాన్యత నివ్వాలి



**ఏలూరు జిల్లా, దెందులూరు (మనసులో మాట) నవంబర్ 4..** దెందులూరు నియోజకవర్గం పరిధిలోని గ్రామాల్లో అభివృద్ధితో పాటు పరిశుభ్రతకు సైతం అధిక ప్రాధాన్యత ఇవ్వాలంటూ అధికారులకు సిబ్బందికి దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ సూచించారు. గాలాయగూడెం గ్రామంలో వైసీపీ ప్రభుత్వ హయాంలో నిర్మించిన ఆనాటి రైతు సేవా కేంద్రం భవనంలో ప్రస్తుతం సచివాలయం నిర్వహిస్తున్నారని, అయితే ఆ భవనం నిర్మించిన అనతి కాలంలోనే అధ్వాన స్థితికి చేరుకోవడం, ఫ్లోరింగ్ పగిలిపోయి కుంగి పోయిందని, నిర్మాణంలో అక్రమాలు, అవకతవకలు జరిగాయనీ, ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరారు. ఈ సందర్భంగా గాలయగూడెంలోని సచివాలయ భవనాన్ని సందర్శించిన దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ గారు దీనిపై అధికారులు సమగ్ర విచారణ చేసి తనకు నివేదిక అందించాలని పంచాయతీరాజ్ అధికారులను ఆదేశించారు.గ్రామ పర్యటనల్లో భాగంగా మంగళవారం ఉదయం దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ గారు దెందులూరు మండలంలోని సోమవరప్పాడు, గంగన్నగూడెం, గాలయిగూడెం , గోపన్నపాలెం గ్రామాల్లో ప్రధాన రహదారికి ఇరువైపుల ఉన్న చెత్త మరియు వాడి పడేసిన ప్లాస్టిక్ వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగిస్తూ గ్రామాలను పరిశుభ్రవంతంగా ఉంచేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.. గ్రామాల్లో చెత్త పేరుకుపోవడం వల్ల ప్రజలకు అనారోగ్య సమస్యలు, విష జ్వరాలు ప్రబలే ప్రమాదం ఉందని అందువల్ల అధికారులు సిబ్బంది ప్రజలు స్వచ్ఛందంగా చొరవ చూపాలని తెలిపారు.అదేవిధంగా గ్రామాల్లోని వీధి వ్యాపారస్తులు, దుకాణ దారులు, ప్రజలు కూడా తమ చెత్తను బహిరంగ ప్రదేశాల్లో , వీధుల్లో పడేయకుండా పంచాయతీ సిబ్బందికి సహకరిస్తూ గ్రామాలను పరిశుభ్రవంతంగా ఉంచేలా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, అలా కాకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ, గ్రామాలను చెత్త మయం చేస్తూ ప్రజల అనారోగ్యానికి కారణం అవుతున్న దుకాణదారులపై సైతం చర్యలు తీసుకోవాలని పంచాయతీ అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక కూటమి నాయకులు , పంచాయతీ, సచివాలయాల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## మూఢనమ్మకాలు తొలగించేందుకే చెకుముకి సంబరాలు



**కాజులూరు (మనసులో మాట) నవంబర్ 4..** సమాజంలో ఉన్న మూఢనమ్మకాలు తొలగించేందుకే చెకుముకి సంబరాలు నిర్వహించడం జరుగుతుందని మండల విద్యాశాఖ అధికారి డేవిడ్ తెలిపారు. మంగళవారం మండల స్థాయిలో నిర్వహించిన చెకిముఖి సంబరాలలో విజేతగా నిలిచిన విద్యార్థులకు బహుమతి పంపిణీ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి డేవిడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంఈఓ డేవిడ్ మాట్లాడుతూ గత నెలలో పాఠశాల స్థాయిలో నిర్వహించిన చెకిముకి సంబరాలలో ఆరో తరగతి నుండి పదవ తరగతి వరకు విద్యార్థులను ప్రతి క్లాసులో మొదటి స్థానంలో నిలిచిన విద్యార్థులకు మండల స్థాయిలో ఈరోజు చెకుముకి సంబరాలు నిర్వహించడం జరిగిందని వీరిలో విద్యార్థిగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగింది అన్నారు బహుమతిసంబరాలు కాజులూరు మండలంలో మండల స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలను కాజూలూరు చెకుముకి కన్వీనర్ శీరం దుర్గాప్రసాద్ ఘనంగా నిర్వహించడం జరిగింది .కాజులూరు ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు విష్ణుమూర్తి , కాజులూరు కాంప్లెక్స్ సెక్రటరీ దుర్గారావు ,కాజులూరు ఉన్నత పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు చింత నారాయణ మూర్తి , జగన్నాధ్గిరి ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్ ఇతర ఉపాధ్యాయ బృందం హాజరయ్యారు. మండలంలో ఉన్నటువంటి ప్రైవేట్ మరియు ప్రభుత్వ ప్రాథమికోన్నత మరియు ఉన్నత పాఠశాలల నుండి సుమారు 100 మంది విద్యార్థుల వరకు హాజరయ్యారు మండల స్థాయి చెకుముకి సైన్స్ పరీక్షలో ప్రభుత్వ పాఠశాల నుండి సీనియర్స్ విభాగంలో జడ్.పి.హెచ్.ఎస్ కాజులూరు విద్యార్థులు ప్రథమ స్థానంలోను, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గొల్లపాలెం ద్వితీయ స్థానంలోనూ, జిల్లా పరిషత్ హై స్కూల్ కుయ్యేరు తృతీయ స్థానంలోనూ నిలిచారు. అలాగే జూనియర్స్ విభాగం నుండి జడ్.పి.హెచ్.ఎస్ అయితపూడి ప్రథమ స్థానంలోనూ, జడ్పీహెచ్ఎస్ శీల ద్వితీయ స్థానంలోనూ, ఎంపీయుపిఎస్ చేదువాడ తృతీయ స్థానంలోనూ నిలిచాయని అదే విధంగా ప్రైవేట్ స్కూల్ సీనియర్స్ విభాగం నుంచి శ్రీ నవోదయ విద్యానికేతన్ ప్రథమ స్థానంలోనూ, వింగ్స్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ ద్వితీయ స్థానంలోనూ,వినాయక ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ తృతీయ స్థానంలోనూ నిలిచాయి. జూనియర్స్ విభాగం నుండి శ్రీ నవోదయ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రథమ స్థానంలోనూ, శ్రీ కోటి ఇంగ్లీష్ మీడియం స్కూల్ ద్వితీయ స్థానంలోనూ, వింగ్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ తృతీయ స్థానంలోనూ నిలిచాయని విజేతలుగా నిలిచిన వీరందరికీ మండల స్థాయి అధికారులు మెమెంటోస్ అండ్ సర్టిఫికెట్స్ అందించడం జరిగింది . అదేవిధంగా జిల్లా స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలకు ఎంపిక అయినందుకు గాను జిల్లా పరిషత్ హై స్కూల్ కాజులూరు(సీనియర్స్),జిల్లా పరిషత్ హైస్కూల్ అయితపూడి ( జూనియర్స్ )శ్రీ నవోదయ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్( జూనియర్స్ & సీనియర్స్) విద్యార్థులను అభినందిస్తూ విద్యార్థులు అందరిలోనూ శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించే విధంగా ప్రతి సంవత్సరం చెకుముకి సైన్స్ సంబరాలను ఘనంగా నిర్వహిస్తున్నారని అభినందించారు.



## తుఫాన్ బాధితులకు ఆర్థిక సహాయం అందించిన ఎమ్మెల్యే బడేటి

**ఏలూరు (మనసులో మాట) నవంబర్ 4 ..** తుఫాను ప్రభావంతో నష్టపోయిన వారికి కూటమి ప్రభుత్వం చేయూతనందిస్తోందని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి పేర్కొన్నారు. పునరావాస కేంద్రాల్లో ఉన్నవారితో పాటు భారీ వర్షాలు కారణంగా పని దినాలు నష్టపోయిన పేదలకు కూడా సాయం అందిస్తున్నట్లు తెలిపారు.ఏలూరు మినీ బైపాస్ రోడ్ లో గుడారాలు వేసుకుని బొమ్మలు తయారు చేసుకుంటూ జీవిస్తున్న పేదలు ఇటీవల భారీ వర్షాలకు ఉపాధి కోల్పోయారు. పనులు లేక నానా అవస్థలు పడుతున్నారు. విషయం తెలుసుకున్న ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి పెద్ద మనసుతో స్పందించారు. ఇప్పటికే వారికి నిత్యవసర సరుకులు అందించగా మంగళవారం ఒక్కొక్క కుటుంబానికి మూడు వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ పేదలు ఎవరు ఇబ్బంది పడకూడదన్న ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం అవసరమైన ప్రతి ఒక్కరికి ఆర్థిక సహాయం అందించాలని నిర్ణయించిందన్నారు. దీనిలో భాగంగానే పని దినాలు కోల్పోయిన బొమ్మల తయారీ కార్మికులకు ఆర్థిక సహాయాన్ని అందించినట్లు తెలిపారు. పేదల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం చేస్తున్న మంచిని ప్రతి ఒక్కరూ గుర్తించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ గాయత్రి, ఈడా చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, ఏఎంసీ చైర్మన్ మామిళ్లపల్లి పార్థసారథి, ఏలూరు నగర టిడిపి అధ్యక్షులు చోడే వెంకటరత్నం, క్లస్టర్ ఇంచార్జ్ నాగేశ్వరరావు, డివిజన్ కార్పొరేటర్ గూడూరి దుర్గాప్రసాద్, డివిజన్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ కప్పా ఉమామహేశ్వరరావు డివిజన్ నాయకులు ఆకుల ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## బాలికల చదువుతోనే సమాజం అభివృద్ధి

### ఎమ్మెల్యే రాధాకృష్ణ సూచనలతో మురికివాడల్లో అవగాహన



**తణుకు (మనసులో మాట) నవంబర్ 4..** ప్రతి బాలిక చదువుకోవడం ద్వారా ఆ కుటుంబంతోపాటు సమాజం అభివృద్ధి చెందుతుందనే ధ్యేయంతో తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ ఆశయాలకు అనుగుణంగా మురికివాడల్లోని తల్లిదండ్రులకు మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. తణుకు పట్టణ శివారులోని డంపింగ్ యార్డు వద్ద గత కొన్నేళ్లుగా తాత్కాలిక నివాసాలు వద్ద డీవీఎంసీ ఎన్జీవో వి.ఆశాజ్యోతి ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆశాజ్యోతి మాట్లాడుతూ మురికివాడల్లో నివాసం ఉంటూ తమ పిల్లలను చదువుకు దూరంగా ఉంచడం వల్ల వారు అభివృద్ధి చెందలేకపోతున్నారని చెప్పారు. తల్లిదండ్రులు వారి పిల్లల చదువుపై దృష్టి సారించి వారి భవిష్యత్తును ఉన్నతంగా తీర్చి దిద్దాలని కోరారు. ముఖ్యంగా కుటుంబ నియంత్రణపై వారికి అవగాహన కల్పించారు. ఒకరు లేదా ఇద్దరు పిల్లలతోనే సంతానం నిలిపివేయాలని వారికి సూచించారు. స్థానిక ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ సహకారంతో త్వరలోనే ప్రతిఒక్కరికి ఆధార్‌కార్డు అందజేసి తద్వారా వారిని ప్రభుత్వం కల్పించే నివాసాలు ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటారని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైద్యశిబిరం నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ ఆర్.ఎన్.భూషణం, అడ్మిన్ సెక్రటరీ బి.రాజేష్, సచివాల సిబ్బంది ఇ.మదన్‌మోహన్, పి.మహాశ్రీ, కనకదుర్గ, వి.కిశోర్‌కుమార్, డి.శాంతిసుధ, ఎం.సునీత తదితరులు పాల్గొన్నారు.

## రాయవరం గ్రామం లో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణి



**పిఠాపురం (మనసులో మాట) నవంబరు 4..** పిఠాపురం మండలం పి రాయవరం గ్రామంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను బాధితులకు జనసేన నాయకుడు కారపురెడ్డి వెంకటేష్ ఆధ్వర్యంలో మంగళవారం పంపిణీ చేశారు.మాదేపల్లి వీరబాబు 25 వేల రూపాయలు కర్నీడి వెంకటరత్నం 37000 జట్ల సాయి బాబా కి 40000 రూపాయల చెక్కులను ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కృషితో అందజేసినట్లు వెంకటేష్ తెలిపారు. కార్యక్రమంలో జనసేన నాయకులు వాకపల్లి సూర్యప్రకాష్,బుర్ర విజయబాబు, గ్రామ జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## సైబర్ నేరాలు, మత్తు పదార్థాల వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన

**పిఠాపురం మనసులో మాట నవంబరు 4.** పిఠాపురం పట్టణంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు సైబర్ క్రైమ్ మాదకద్రవ్యాల వినియోగం వలన కలిగే దుష్పరిణామాలు మరియు మహిళల భద్రతకు సంబంధించిన అంశాలపై అవగాహన సదస్సు మంగళవారం నిర్వహించారు. పిఠాపురం పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ మణికుమార్ మరియు సిబ్బంది ఈ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పట్టణ ఎస్ ఐ మణికుమార్ విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ పలు విషయాలను ప్రస్తావించారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు సులభంగా నగదును కాజేసేందుకు ఓటీపీల ద్వారా మరియు వివిధ రకాల లింకుల ద్వారా కేటుగాళ్లు ప్రయత్నిస్తారని అలాంటి వాటిని ఎట్టి పరిస్థితుల్లోనూ క్లిక్ చేయవద్దు అన్నారు. ఆన్లైన్ ఆఫర్ల పేరిట సైబర్ వాట్సాప్ లో పంపే సందేశాలకు స్పందించవద్దన్నారు. అలాగే నేటి యువత మత్తు కోసం మాదకద్రవ్యాలను వినియోగిస్తున్నారని వాటి ద్వారా ఆరోగ్యం చిత్తు అవుతుందనన్నారు. జీవితం నాశనం అవుతుందన్నారు. మత్తుపదార్థాల వినియోగం వలన సామాజికంగా కూడా పలు సమస్యలు ఎదుర్కొంటారన్నారు.యువత అంతా బాధ్యతగా వ్యవహరిస్తూ సన్మార్గంలో నడుచుకోవాలని పిలుపునిచ్చారు. మహిళల భద్రతకు సంబంధించిన పలు అంశాలపై అవగాహన కల్పించారు.ఎవరైనా లైంగిక లేదా మరి ఇతర వేధింపులు అనుచిత ప్రవర్తన ఎదురైనప్పుడు శక్తి యాప్ ఉపయోగించి ఫిర్యాదు చేయాలని పిలుపునిచ్చారు. లేదా నేరుగా పోలీసులను సంప్రదించాలన్నారు. విద్యార్థులంతా జీవితంలో ఉన్నతంగా స్థిరపడాలని అందుకోసం విద్యార్థి దశ నుండే కష్టపడి విద్యాభ్యాసించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కళాశాల సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## భూపతిపాలెం గురుకుల లో 471 మందికి నేత్ర పరీక్షలు



**గోకవరం (మనసులో మాట), నవంబర్ 4 :** గోకవరం మండలం భూపతి పాలెం ప్రభుత్వ గురుకుల పాఠశాల లో ప్రిన్సిపాల్ పి సోమ సత్య శేఖర్ ఆధ్వర్యంలో అప్తాలమిక్ ఆఫీసర్ సి హెచ్ ఆనందరావు పి.హెచ్. సి.జి. కొత్తపల్లి వైద్య సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులకు 471 మందికి నేత్ర పరీక్షలు నిర్వహించారు. వారిలో 35 గురు విద్యార్థులకు దృష్టి లోపం వున్నట్లు గుర్తించారు. వీరందరికీ త్వరలో కళ్ళజోళ్ళు పంపిణీ చేస్తామన్నారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ కంటికి సంబంధించిన దృష్టిలోపములు, విద్యార్థులు క్లాస్ రూంలో ఎక్కువసమయం గడుపుతారు కాబట్టి ఉపాధ్యాయులు గమనించాలని, సంబంధించిన అధికారులకు తెలియజేసినచో వెంటనే వారికి పరీక్షలు నిర్వహించి కళ్ల జోళ్ళు పంపిణీ చేస్తారన్నారు. విధిగా ప్రతీ ఒక్క విద్యార్థి కంటి పరిక్షలు చేయంచు కొని, దృష్టి లోపం లేకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో విద్యార్థులతో నేత్రధానం గురించి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమం లో హాస్టల్ నర్స్ , టీచర్స్, వైద్య ఆరోగ్య సిబ్బంది ఎల్. హెచ్.పి. వినోలియా, ఆశా మణికుమారి పాల్గొన్నారు.


## రామచంద్రపురం డివిజన్ జట్లు ఎంపిక



**రామచంద్రపురం(మనసులో మాట)నవంబరు 4 ..** స్థానిక కృత్తివెంటి పేర్రాజు పంతులు క్రీడా ప్రాంగణలో మంగళవారం అండర్ 14-17 బాలబాలికల కబడ్డీ,ఖోఖో, వాలీబాల్ ఎంపిక పోటీలను నిర్వహించినట్లు ఎస్‌జీఎఫ్ ఇన్‌ఛార్జ్ ఆని శ్రీనివాస్ వెల్లడించారు. రామచంద్రపురం ఉప విద్యాశాఖధికారి పీ.రామలక్ష్మణ మూర్తి ఆధ్వర్యంలో జరిగిన ఈ ఎంపిక పోటీలలను ఎంఈఓ 1 తాడి వీరరాఘవరెడ్డి పర్యవేక్షించారు. రామచంద్రపురం, కె. గంగవరం, రాయవరం, కపిలేశ్వరపురం, మండపేట మండలాల నుంచి మొత్తం 350 మంది బాల బాలికలు ఈ పోటీలలో పాల్గొన్నారు. డివిజన్ స్థాయిలో ఎంపికైన క్రీడాకారులు త్వరలో జరగబోయే జిల్లా స్థాయి ఎంపికల్లో పాల్గొంటారన్నారు. డివిజన్ స్థాయి ఎంపికలు విజయవంతం అవడానికి కృషి చేసిన డివిజన్ వ్యాయామ ఉపాధ్యాయులను, ప్రధాన ఉపాధ్యాయులను ఉప విద్యాశాఖధికారి అభినందనలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘం కార్యదర్శి ఏవీవీ సత్యనారాయణ, ఎస్‌జీఎఫ్ మండల ఇంచార్జిలు సీహెచ్ లక్ష్మీశ్రీనివాస్, సురేష్, శ్రీనివాస్, సత్యనారాయణ,వీర్రాజు పాల్గొనగా సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు అనురాధ, కృష్ణమోహన్, కే.నాగార్జున, వి నాగార్జున, రాఘవ, కామేశ్వరి, కృపారావు,( సుజాత, అన్నపూర్ణ, శ్రీరామ్, శ్రీనివాస్, నాగేశ్వరావు డీఎస్‌సీ 2025 లో నూతనంగా సెలెక్ట్ అయిన వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటా స్వదేశీ, ఇంటింటా స్వదేశీ

### జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు ముసలిగంటి సురేష్ దిశా నిర్దేశం



**గోకవరం, (మనసులో మాట) నవంబర్ 4 :** గోకవరం మండల బిజెపి సమావేశంలో స్థానిక బిజెపి నాయకులు, రైల్వే బోర్డు మెంబర్ బత్తుల వెంకన్న బాబు నివాసంలో జరిగిన మండల బిజెపి సమావేశానికి కాకినాడ జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు ముసిలి గంటి సురేష్ ముఖ్యఅతిథిగా విచ్చేసి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటా స్వదేశీ, ఇంటింటా స్వదేశీ జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు ముసలిగంటి సురేష్ దిశా నిర్దేశం చేశారు. అలాగే పార్టీ విజయానికి బూత్ కమిటీ సభ్యుల కృషి కారణమన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు రైల్వే బోర్డు మెంబర్ బత్తులవెంకన్న బాబు, బిజెపి స్టేట్ కౌన్సిల్ మెంబర్ వెంకటరెడ్డి, మండల బిజెపి అధ్యక్షుడు ఇనకోటి బాపన్న దొర, జగ్గంపేట నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ కాకి మణికంఠ, మండల ప్రధాన కార్యదర్శి ముప్పిడి నాగేశ్వరరావు, కోశాధికారి ముమ్మిడివరపు రామకృష్ణ, ఉపాధ్యక్షురాలు ఏగి దుర్గాదేవి, ఏగి సాంబశివ, ఉంగరాల ఆది విష్ణు, ముక్క శ్రీను, సిద్ధ వాసు, కరిబండి వెంకటేశ్వరరావు, పిల్లా సత్యనారాయణ, కటకం బూరయ్య తదితరులు పాల్గొన్నారు

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



## బిజెపిపార్టీ బలోపేతంపై ప్రవాస్ యోజన కార్యక్రమం

**కిర్లంపూడి (మనసులోమాట) నవంబరు 4..** కాకినాడ జిల్లాకిర్లంపూడి మండలం సోమరాయణం పేట గ్రామంలో బుద్ధ సత్యనారాయణ ఇంటి దగ్గర మంగళవారం కిర్లంపూడి మండలం బిజెపి అధ్యక్షులు శరకణం రాజబాబు ఆధ్వర్యంలోప్రవాస్ యోజన కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి ఇన్ చార్జ్ గా జిల్లా మాజీ ఉపాధ్యక్షురాలు కామినేని జయశ్రీ అధ్యక్షతన, పార్టీ బూత్ అధ్యక్షులను, క్రీయాశీలక సభ్యులను, శక్తి కేంద్ర అధ్యక్షులను పరిశీలించి, కమిటీ లు నియమించి సీనియర్ నాయకులను కలిసి, స్వదేశీ వస్తువులు వాడదామని ప్రతిజ్ఞ చేసి, పార్టీ బలోపేతం పై బిజెపి పార్టీ సంక్షేమ పథకాలు గురించి, ఇంటింటికి వెళ్లి స్వదేశీ వస్తువులు గురించి స్టిక్కర్లు అంటించి, ప్రజలకు వివరించుట జరిగింది. ఈ కార్యక్రమంలో గోనేడ ఎంపీటీసీ మెంబర్ బీజేపీ సీనియర్ నాయకులు అల్లు శివరామకృష్ణ, కిర్లంపూడి మండలం పూర్వ అధ్యక్షులు యడాలి రాంబాబు, మండల ప్రధాన కార్యదర్శులు కంట కాశీ విశ్వనాథం, ఐ వి వి సత్యనారాయణ, ఉపాధ్యక్షులు కోనేటి శ్రీనివాసరావు, బుద్ధ పెద్దకాపు, కార్యదర్శులు తణుకు మంగ తయారు, మారిశెట్టి త్రిమూర్తులు, బుద్ధ సత్యనారాయణ, భీమనాధుల వీరబాబు, మండల ఓబిసి అధ్యక్షులు పెంటకోట సత్యనారాయణ, బూత్ అధ్యక్షులు ఆడారి రామచంద్రరావు, బొడ్డేటి చిన్నబ్బాయి, బొడ్డేటి బాబురావు, రాపేటి కోటేశ్వరరావు, అరట పెద్ద పోలీస్ తదితర బిజెపి నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## అనపర్తి బాలుర హైస్కూల్ నందు అండర్ 14 ఎంపిక జరిగినది



అనపర్తి( మనసులో మాట) అనపర్తి బాలుర హైస్కూల్ నందు జరిగిన రాజమహేంద్రవరం డివిజన్ స్కూల్ బాల బాలికల గేమ్స్ అండర్ 14,17 బాల బాలికలకల ఖో ఖో, కబడ్డీ మరియు అండర్ 14 బాలబాలికల వాలీబాల్ సెలెక్షన్స్ నిర్వహించి డివిజన్ టీములను ఎంపికచేయడం జరిగినది, ఇక్కడ ఎంపికయిన క్రీడాకారులు 10/11/2025 వ తేదీన డి. ఎస్. ఏ. గ్రౌండ్స్ కాకినాడలో జరుగు, జిల్లాస్థాయి స్కూల్ గేమ్స్ సెలెక్షన్స్ నిర్వహించిన రాజమహేంద్రవరం డివిజన్ స్పోర్ట్స్ కోఆర్డినేటర్ పి. శ్రీనివాసరెడ్డి తెలిపారు, ఈరోజు జరిగిన పోటీలలో 1100 మంది బాలబాలికలు 85 మంది వ్యాయామోపాధ్యాయులు పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా వ్యాయామోపాధ్యాయుల సంఘం కార్యదర్శి ఎస్. వీరబాబు, అనపర్తి, బిక్కవోలు మండల స్పోర్ట్స్ కోఆర్డినేటర్లు, రాఘవరెడ్డి, ధనరాజు పాల్గొన్నారు.

## ఈస్టర్న్ డెల్టా ఛైర్మన్ మురాలశెట్టి సునీల్ కుమార్ దాతృత్వం



**పిఠాపురం, (మనసులో మాట) నవంబరు 4..** పిఠాపురం నీటిపారుదల కార్యాలయం నందు లస్కర్లకు రైన్ కోట్లు పంపిణీ చేసిన గోదావరి తూర్పు ప్రాంత డెల్టా ప్రాజెక్టు ఛైర్మన్ మురాలశెట్టి సునీల్ కుమార్. పిఠాపురం నీటిపారుదల శాఖ పరిధిలో గల 14 మంది లస్కర్లకు రైన్ కోట్లు ను మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సునీల్ కుమార్ మాట్లాడుతూ తుఫాను సమయంలో సమర్థవంతంగా విధులు నిర్వహించిన వారికి చిరు సహాయంగా రైన్ కోట్లు అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో కోటిపల్లి డిసి విజయ గోపాల్ రాజు, కాజులూరు డిసి కృష్ణ చైతన్య, సిరిపురం డిసి నారాయణరావు, ఎర్ర పోతవరం డిసి సుబ్రహ్మణ్యేశ్వర చౌదరి, కొమరిపాలెం డిసి వేణుగోపాలరెడ్డి,కాకినాడ డిసి వీరాస్వామి, రామచంద్రపురం డిసి సత్య నంద రెడ్డి, ఇరిగేషన్ డి ఇ సంతోష్ కుమార్, జేఈ పద్మజా, జేఈ భవాని,ఇరిగేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ సర్వేలు సకాలంలో పూర్తి చేయాలి

**కాజులూరు (మనసులో మాట) నవంబర్ 4..** ప్రభుత్వ సర్వేలు సకాలంలో పూర్తి చేయాలని ఎంపీడీవో జే రాంబాబు కోరారు .మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో వెల్ఫేర్ అసిస్టెంట్లతో ప్రభుత్వ యాప్ల సర్వేలపై సమీక్ష నిర్వహించారు .ఈ సందర్భంగా ఎంపీడీవో రాంబాబు సంక్షేమ సహాయకులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వం అందించిన సర్వేలను సకాలంలో పూర్తి చేయాలని ప్రభుత్వం నిర్దేశించిన కార్యక్రమాలను యాప్లో నిర్దిష్ట సమయంలో పూర్తి చేయాలన్నారు .ప్రభుత్వం అందిస్తున్న పెన్షన్ నగదును సకాలంలో బ్యాంకులో జమచేసి వాటి వివరాలను యాప్లో పొందుపరచాలన్నారు .ఐదు సంవత్సరాల లోపు 15 సంవత్సరాలలోపు పిల్లలకు సంబంధించి ఆధర్ అప్డేట్ ను పరిశీలించి ఆధార్ సెంటర్లలో నమోదు చేయించాలన్నారు.గ్రామీణ ఉపాధి పనుల్లో భాగంగా వాటిల్లో పనిచేసే ఉపాధి కూలీలకు ఈకేవైసీ నమోదు సకాలంలో పూర్తి చేయాలి అన్నారు. సమీక్షలో సచివాలయ సిబ్బంది రుద్ర కుమార్ , అశోక్ , సుహాస్ , నాగేంద్ర , వినాయక్, శుభా దేవి, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రవీణ్ చౌదరిని అరెస్టు చేయాలి..

## లేదంటే ఆత్మహత్యలే శరణ్యం

- తమ ఫిర్యాదుపై పోలీసులు స్పందించి న్యాయం చేయాలి
- మమ్మల్ని మోసం చేసిన ప్రవీణ్ చౌదరిని అరెస్టు చేసేదాకా ఆందోళన కొనసాగిస్తాం
- ప్రవీణ్ చౌదరికి మాజీ ఎంపీ భరత్ కొమ్ముకాయడం శోచనీయం
- తమ సమస్యలపై స్పందించిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసుకి ధన్యవాదాలు
- పేపర్ మిల్లు వద్ద పరంపర కార్మికుల ధర్నా - రోడ్డుపై బైఠాయించి నిరసన



**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 4:** తమను నమ్మించి, మభ్యపెట్టి లక్షలాది రూపాయలు గుంజుకుకున్న చిట్టూరి ప్రవీణ్ చౌదరి తీరని అన్యాయం చేశాడని, అతనిపై తక్షణం చర్యలు తీసుకోవాలని పేపరు మిల్లు పరంపర కార్మికులు డిమాండు చేశారు. ఈ మేరకు మంగళవారం మిల్లు గేటు ఎదురుగా 110మంది కార్మికులు ధర్నా నిర్వహించారు. రోడ్డుపై బైఠాయించి 'ప్రవీణ్ చౌదరిని అరెస్టు చేయాలని' నిందించారు. మాజీ ఎంపీ భరత్ కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కళ్యాణ్ అనే కార్మికుడు కళ్యాణ్ మీడియాతో మాట్లాడుతూ తమ సమస్యల పరిష్కారానికై చేస్తున్న పోరాటానికి రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు స్పందించి, తమకు భరోసా ఇచ్చారన్నారు. ఎప్పటికప్పుడు తమ సమస్యల పరిష్కారానికి కృషిచేస్తున్నారని తెలిపారు. ఇందుకు వారికి ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. అయితే తమకు అన్యాయం చేసిన ప్రవీణ్ చౌదరిపై ఆరు నెలల క్రితం ఫిర్యాదు చేశామని, దీనిపై తక్షణం పోలీసులు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండు చేశారు. ఉద్యోగాలు ఇప్పించడానికి తమ దగ్గర లక్షలకు లక్షలు తీసుకుని అన్యాయం చేసిన ప్రవీణ్ చౌదరి విలాసవంతమైన జీవితం గడుపుతున్నాడని కళ్యాణ్ ఆరోపించారు. ఆ మోసగాడికి మాజీ ఎంపీ భరత్ కొమ్ముకాయడం దారుణమన్నారు. ఏనాడూ తమ సమస్యలపై భరత్ స్పందించిన దాఖలాలు లేవన్నారు. ఇప్పటికీ భరత్ మనిషినని ప్రవీణ్ చౌదరి బాహాటంగానే చెప్పుకుని తిరుగుతున్నాడని, పైగా అతను వైసిపిలోనే కొనసాగుతున్నాడని అన్నారు. ఇప్పటికైనా ప్రవీణ్ చౌదరిపై తామిచ్చిన ఫిర్యాదుపై పోలీసులు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు. గణేష్ అనే కార్మికుడు మాట్లాడుతూ ప్రవీణ్ చౌదరి చేసిన అన్యాయం కారణంగా 110మంది రోడ్డెక్కాల్సిన పరిస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటి వ్యక్తికి భరత్ కొమ్ముకాయడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. మమ్మల్ని మోసం చేసి మారుమూల దాక్కుని విలాసవంతంగా ఉన్నాడని ఆయన విమర్శించారు. అతడిని భరత్ దాచిపెట్టి, అండగా ఉండటం శోచనీయమన్నారు. తమ సమస్యల విషయంలో ఎమ్మెల్యే వాసు, ఆదిరెడ్డి అప్పారావు స్పందించి న్యాయం చేశారని చెప్పారు. ఇప్పటికైనా ప్రవీణ్ చౌదరిని అరెస్టు చేసి తమకు న్యాయం చేయాలని, అంతవరకూ ఇక్కడ నుంచి కదలబోమన్నారు. తమకు న్యాయం చేయకపోతే అత్మహత్యే శరణ్యమని తెగేసి చెప్పారు. ఈ కార్యక్రమంలో పేపరు మిల్లు 'పరంపర' కార్మికులంతా పాల్గొన్నారు.

# రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు లక్ష కోట్ల ఆస్తి

- చంద్రబాబు బినామీలకు ఇచ్చేందుకే ప్రభుత్వం మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ
- ప్రజల ఆస్తిని ప్రజలే కాపాడుకోవాలి
- మద్యం షాపులపై ఎమ్మెల్యేకు నెలకు రూ.60 లక్షల ఆదాయం
- మద్యంపై ప్రజల మీద భారం.. ఎమ్మెల్యేకు ఆదాయం
- మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కోటి సంతకాల సేకరణ, రచ్చబండ కార్యక్రమం
- కోటి సంతకాల కార్యక్రమంలో మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్, రాజమండ్రి వైసీపీ పార్లమెంట్ ఇన్చార్జ్ డాక్టర్ గూడూరి శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్యప్రకాశరావు



**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 4 :** రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు లక్ష కోట్లు ఆస్తి అని, వాటిని ప్రైవేట్ పరం చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కుట్ర చేస్తున్నారని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధికార ప్రతినిధి, మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ ఆరోపించారు. మంగళవారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు మార్తి లక్ష్మి , వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మార్తి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తున్న కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా స్థానిక 13, 14, 15 వార్డులకు సంబంధించి రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధికార ప్రతినిధి, మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్, రాజమండ్రి పార్లమెంటరీ నియోజకవర్గ వైసీపీ ఇన్చార్జి డాక్టర్ గూడూరి శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్యప్రకాశరావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి..పేదల పిల్లలకు వైద్య విద్య అందుబాటులో ఉంచాలనే లక్ష్యంతో రాష్ట్ర వ్యాప్తంగా 17 మెడికల్ కాలేజీలు తీసుకువచ్చారని అన్నారు. వాటి విలువ సుమారు లక్ష కోట్లు ఉంటుందని వివరించారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీలను చంద్రబాబు బినామీలకు కట్టబెట్టేందుకు కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. వైద్య విద్యను వ్యాపారం చేయడానికే ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ చేస్తున్నారని ఆరోపించారు. రాజమండ్రి సెంట్రల్ జైలు దగ్గర ఉన్న ప్రభుత్వ మెడికల్ కాలేజ్ 36 ఎకరాలు స్థలమని తెలిపారు. భూమి ఒక్కటే రూ. 50 కోట్లు ఉంటుందని, దానిలో రూ.1700 కోట్లతో భవనాల నిర్మించారని వివరించారు. రాజమండ్రి ప్రభుత్వ మెడికల్ కాలేజ్ విలువ సుమారు రూ. 500 కోట్లు ఉంటుందని దానిని ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టేందుకు చంద్రబాబు చూస్తున్నాడని అన్నారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రజల ఆస్తి అని దానిని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలోని 17 మెడికల్ కళాశాలలు నిర్వహించడానికి కేవలం రూ. 5 వేల కోట్లు ఖర్చు అవుతుందని, దానిని ప్రభుత్వం ఖర్చు పెట్టలేదా ? అని ప్రశ్నించారు. మద్యం సిండికేట్ లో ఈవీఎం ఎమ్మెల్యే కి రూ.1.4 కోట్లు ఇచ్చి, బాటిల్ కు రూ. 10 నుంచి రూ. 20లు ఎక్కువ ధరలకు అమ్ముకునేలా మద్యం సిండికేట్ లు పథకం రచించారని, టీడీపీ నాయకుడు కిలపర్తి శ్రీనివాస్ ఫోన్ లో మాట్లాడిన సంభాషణ బయటపడిందని తెలిపారు. రాజమండ్రి సిటీ, రూరల్ పరిధిలో 39 మద్యం షాపులు ఉన్నాయని వాటి మీద ఎమ్మెల్యేకు నెలకు రూ. 60 లక్షలు ఆదాయం వస్తుందని తెలిపారు. రాజమండ్రి పుష్కర్ ఘాట్ వద్ద సెప్టిక్ ట్యాంక్ లీక్ అయ్యి అపరిశుభ్ర వాతావరణం నెలకొందని దీనికి కారుకులైన వర్క్ ఇన్స్పెక్టర్, ఎన్ హెచ్ ఓ లపై చర్యలు తీసుకోవాలని కోరారు. సనాతన ధర్మాలను పరిరక్షిస్తామని చెప్పిన కూటమి ప్రభుత్వం దేవాలయాల వద్ద అపరిశుభ్ర వాతావరణం నిర్మూలించలేకపోతోందని, భక్తులకు కనీస సౌకర్యాలు కల్పించలేకపోతోందని విమర్శించారు.

# రూ.11కోట్లతో జంక్షన్లు, బీటీ రోడ్లు

-ఈ నెలాఖరు నాటికి టెండర్లు -మరోపక్క గుంతలు పూడ్చే కార్యక్రమం చేపడతాం

-గతంలో మాదిరిగా ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసే కార్యక్రమాలు ఉండవు

-నిర్మాణాత్మకంగా కార్యక్రమాలు చేయాలన్నదే తమ ఆలోచన

-పాట్ హోల్ ఫ్రీ సిటీ కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు వెల్లడి





**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 4 :** నగరంలో కీలకమైన జంక్షన్లు, బీటీ రోడ్ల అభివృద్ధికి రూ.11కోట్లతో ఈ నెలాఖరు నాటికి టెండర్లు పిలవనున్నట్లు రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ చెప్పారు. పనులు ఇప్పటికే ప్రారంభించాలని అనుకున్నప్పటికీ అకాల వర్షాలు, తుపానుల కారణంగా జాప్యం ఏర్పడిందన్నారు. అయితే ఇది సాకుగా చెప్పడం లేదని, బాధ్యతతో చెబుతున్న మాట అన్నారు. వర్షాల వలన రోడ్లు దెబ్బతిన్నాయని ఎమ్మెల్యే వాసు గుర్తుచేశారు. స్థానిక కంబాల చెరువు సమీపంలోని ఇన్ కమ్ టాక్స్ ఆఫీసు వద్ద రాజమహేంద్రవరం మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన పాట్ హోల్ ఫ్రీ సిటీ కార్యక్రమాన్ని కూటమి నాయకులు మజ్జి రాంబాబు, కాశీ నవీన్ కుమార్, అత్తి సత్యనారాయణ, వై శ్రీను, నగర పాలక సంస్థ కమిషనర్ రాహుల్ మీనా తదితరులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాసు మాట్లాడుతూ నగరంలో సుమారు 507 పాట్ హోల్స్ ఉన్నాయని, అందులో బాగా దెబ్బతిన్న 79 ఫిల్ చేశామన్నారు. ఇంకా 428 చేయాల్సి ఉందని, వాటిని ఈ రోజు నుంచి కంబాల చెరువు నుంచి ప్రారంభిస్తున్నామని ఆయన చెప్పారు. దీంతో పాటు కేంద్ర ప్రభుత్వ ఎన్ క్యాప్ అనే నిధి ఉందని, దాని ద్వారా నగరంలో జంక్షన్లు, రోడ్ల అభివృద్ధి చేయాలని నిన్నటి రోజున ఎమ్మెల్సీ సోము వీర్రాజు, కమిషనర్, ఇతర అధికారులతో కలిసి చేసిన సమీక్షలో నిర్ణయించినట్లు ఎమ్మెల్యే వాసు తెలిపారు. రూ. 95 లక్షలతో 12వ వార్డు సోమాలమ్మ టెంపుల్ రోడ్డు, రూ. కోటి 95 లక్షలతో వీఎల్ పురం నుంచి జాతీయ రహదారి మీదుగా మోరంపూడి కనెక్ట్ చేసే రోడ్డు, రూ. కోటీ 80 లక్షలతో బైబిల్ ప్లేస్ నుంచి ఆర్ట్స్ కాలేజీ మీదుగా వెళ్ళడానికి 2, 3, 4, 8 వార్డుల కు సంబంధించిన బీటీ రోడ్డు, రూ. 46 లక్షలతో సిటీఆర్ ఐ జంక్షన్ నుంచి క్వారీ మార్కెట్ జంక్షన్ దాకా 49వ వార్డు పరిధిలో బీటీ రోడ్డు, రూ. 90లక్షలతో 8వ వార్డు దానవాయిపేట డొమినోస్ నుంచి బైపాస్ రోడ్డు కనెక్టివిటీ బీటీ రోడ్డు వేయబోతున్నట్లు ఎమ్మెల్యే వాసు వివరించారు. జంక్షన్ అభివృద్ధిలో భాగంగా జాగృతి బ్లడ్ బ్యాంకు రోడ్డు ఇప్పటికే మొదలు పెట్టామని ఎమ్మెల్యే వాసు చెప్పారు. రూ.70 లక్షలతో రామాలయం జంక్షన్ , వీఎల్ పురం జంక్షన్, రూ.98 లక్షలతో 11వ వార్డు కేఎల్ఎం షాపింగ్ మాల్ తూర్పు వైపు రాజా స్ట్రీట్ నుంచి తిలక్ రోడ్డు వరకు, రూ.90 లక్షలతో 9వ వార్డు జేఎన్ రోడ్డు, అలాగే రూ. 80 లక్షలతో 10వ వార్డు గాదాలమ్మ రోడ్డు, రూ.83 లక్షలతో 9వ వార్డు తారకరామా నగర్ రోడ్డు, రూ. 26 లక్షలతో నారాయణపురం నుంచి ఆవ రోడ్డు ఈ నెలాఖరు నాటికి టెండర్లు పిలుస్తారని ఎమ్మెల్యే వాసు తెలిపారు. ఈ మేజర్ కనెక్టింగ్ రోడ్లు రూ. 11కోట్లతో వేసే కార్యక్రమంతో పాటు మరోపక్క వర్షాల వలన పాడైన రోడ్ల గుంతలు పూడ్చే కార్యక్రమాన్ని కూడా చేపడతామన్నారు. కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానిక పెద్దలు తదితరులు ఆయన వెంట ఉన్నారు.

## భార్యను పీకనొక్కి దారుణంగా చంపిన భర్త

### 6 ఏళ్లకుమార్తె వద్ద మృత దేహాన్ని ఉంచి.. పరారీ





**యానాం (మనసులో మాట), నవంబరు 4:** భార్యభర్తల మధ్య మనస్పర్థలు.. మద్యంకు బానిసైన భర్త వేధింపులు ఆఖరుకి అతనే యముడై భార్య ప్రాణాలు తీసిన విషాధ ఘటన యానాంలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం స్థానిక బళ్లవారివీధిలో నివాసం ఉంటున్న పెమ్మాడి దీనా(28)ను ఆమె భర్త పెమ్మాడి నాని సోమవారం అర్ధరాత్రి ఆమె పీకనొక్కి హత్యచేసాడని ఎస్సైలు పునీత్రారాజ్, శేరు నూకరాజు తెలిపారు. గుత్తినదీవికి చెందిన పెమ్మాడి నాని తో దీనాకు 6 ఏళ్ల క్రితం వివాహం అయ్యింది. వీరికి 8 ఏళ్ల కుమార్తె ఉందన్నారు. అయితే కొన్నాళ్లు కాపురం సజావుగా సాగినా అనంతరం ఇద్దరి మధ్య మనస్పర్థలు చోటుచేసుకున్నాయన్నారు. యానాం సబ్ కోర్టులో విడాకులకు సైతం దరఖాస్తు చేసుకున్నారన్నారు. భర్త నాని సరిగ్గా పనికి వెళ్లకపోవడం మద్యం తాగుతూ తిరుగుతుండేవాడని దీంతో విరక్తి చెందిన భార్య దీనా నాలుగు నెలల క్రితం యానాంలో బల్లావారివీధిలో గృహం అద్దెకు తీసుకుని విడిగా ఉంటుందన్నారు. ఇంటర్ వరకు చదువుకున్న ఆమె కుటుంబపోషణకు టైలరింగ్ చేసుకుంటూ కుట్టే జాకెట్లు తదితర వాటి నుంచి వచ్చే డబ్బులతో జీవితాన్ని నెట్టుకొస్తుందన్నారు. ఈ నేపథ్యంలో ఆమె భర్త నాని కొద్ది రోజుల క్రితం దీనా ఉంటున్న ఇంటికి వచ్చి తాను బాగా చూసుకుంటానని, నీవులేకుండా ఉండలేనని దీనాను నమ్మించాడన్నారు. మళ్లీ మద్యం తాగేసి రావడం భార్యను కొట్టడం, ఆమె పట్ల అనుమానం వ్యక్తం చేసి వేధింపులకు గురిచేసేవాడన్నారు. ఈ నేపథ్యంలో సోమవారం అర్ధరాత్రి 10 గంటల ప్రాంతంలో ఇంటికి వచ్చి భోజనం చేసాడన్నారు. అనంతరం దీనా ను ముఖంపైన, వివిధ భాగాలపై తీవ్రంగా కొట్టి పీకనొక్కి చంపేసి అనంతరం ఆమె మృత దేహాన్ని నిద్రపోతున్న 6 ఏళ్ల పాప వద్ద పెట్టి అతను పరారయ్యాడన్నారు. మంగళవారం ఉదయానే నిద్రలేచిన పాప పక్కనే రక్తమోడుతున్న తల్లి మృతదేహాన్ని చేసిన ఆమె స్థానికులకు తెలపగా అనంతరం యానాం పోలీసులకు సమాచారం అందించారు. ఎస్పీ వరదరాజన్ ఆదేశాల మేరకు ఎస్సై పుష్పరాజ్ ఆధ్వర్యంలో రెండు బృందాలు నిందితుడికై గాలిస్తున్నట్లు తెలిపారు. ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ కు సైతం సమాచారం అందించినట్లు తెలిపారు.

## అత్త, వదినలపై కొడవలితో దాడి

### అత్త పరిస్థితి విషమం కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు



**ఏలేశ్వరం మనసులో మాట నవంబర్ 4:** ఏలేశ్వరం మండలం తిరుమలి గ్రామం లో రామకుర్తి అప్పలరాజు(40)ను అల్లుడు పెంటపాటి హరిబాబు కొడవలితో దాడి చేసి మెడ భాగంలో తీవ్రంగా గాయపరిచాడు. అడ్డువచ్చిన వదిన అయిన కేశన శెట్టి నాగ దుర్గా సాయిని విచక్షణారహితంగా కొడవలితో దాడి చేయడంతో రెండు చేతులకు, మెడ పై భాగం గడ్డం పై తీవ్ర మైన గాయాలయ్యాయి. ఇది గమనించిన స్థానికులు బంధువులు ఏలేశ్వరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న ఏలేశ్వరం పోలీసులు, వీఆర్వో ముసిరపు అప్పలరాజు లు ఆసుపత్రికి వచ్చి వివరాలు సేకరించారు. ఆసుపత్రి వైద్యులు క్షతగాత్రులకు అత్యవసర ప్రాథమిక చికిత్స చేసి రామకుర్తి అప్పలరాజు పరిస్థితి విషమంగా ఉండటంతో కాకినాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. స్థానిక పోలీసులు, బంధువులు తెలిపిన వివరాల ప్రకారం, మండల పరిధిలోని తిరుమాలి గ్రామానికి చెందిన రామకుర్తి అప్పలరాజుకు ఇద్దరు కుమార్తెలు. అప్పలరాజు చిన్న కుమార్తె అయిన దుర్గాదేవి కి వెదురుపాక రాయవరం కు చెందిన పెంటపాటి హరిబాబుతో వివాహమైంది. వీరిద్దరికీ మనస్పర్థలు రావడంతో 6 నెలల క్రితం విడాకులు తీసుకున్నారు. దీంతో ఇటీవల చిన్న కుమార్తె దుర్గాదేవి తిరుమాలి గ్రామానికి చెందిన కానూరు సత్యతో ప్రేమ వివాహం చేసుకుంది. రామకుర్తి అప్పలరాజు చిత్తూరు జిల్లా తిరుపతిలో హోటల్లో పనిచేస్తుంది. పెన్షన్ తీసుకునేందుకు పెద్ద కూతురు కేసన శెట్టి నాగ దుర్గ సాయి(భర్త మణికంఠ స్వామి) ఇంటికి తిరుమాలి గ్రామానికి వచ్చింది. విషయం తెలుసుకున్న హరిబాబు అత్తపై కొడవలితో మెడ భాగంలో దాడి చేసాడు. తన తల్లిపై దాడి జరుగుతుండటంతో హరిబాబును అడ్డుకుంది. దీంతో నాగ దుర్గ సాయి పై దాడి చేశాడు. తీవ్రంగా గాయపడిన తల్లి కూతుర్లను స్థానికులు ఏలేశ్వరం ప్రభుత్వాసుపత్రికి తరలించి వైద్య సేవలు అందించారు. ఈ మేరకు వివరాలు సేకరించిన ఏలేశ్వరం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



## ఆత్మహత్య చేసుకుని బాలిక మృతి



**రామచంద్రపురం(మనసులో మాట)నవంబరు 4..** పట్టణంలో ఒక ప్రవేటు పాఠశాలలో 5వ తరగతి చదువుతున్న ఒక బాలిక అత్మహత్య చేసుకుని మృతి చెందింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. పట్టణంలోని సూర్యనగర్కు చెందిన చిర్రా రంజిత(11)పట్టణంలోని ఒక ప్రవేటు పాఠశాలలో 5వ తరగతి చదువుతుంది.. మంగళవారం యధావిధిగా స్కూల్కు వెళ్లిన రంజిత సాయంత్రం సమయంలో స్కూల్ నుంచి ఇంటికి వెళ్లి ఇంటి వద్ద ఎవ్వరూ లేని సమయంలో ఇంటిలో సున్నీతో ఉరి వేసుకుంది. గమనించిన కుటుంబీకులు హుటా హుటిన స్థానిక ఏరియా ఆసుపత్రికి తరలించారు. అప్పటికే రంజిత మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. రామచంద్రపురం ఎస్సై ఎస్ నాగేశ్వరరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇదిలా ఉండగా పాఠశాలలో ఒక ఉపాధ్యాయుడు వేధింపులు కారణంగానే ఇలా జరిగిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

## యానాం వంతెన పైనుంచి దూకి యువతి గల్లంతు





**యానాం (మనసులో మాట), నవంబరు 4:** కేంద్ర పాలిత ప్రాంతమైన యానాం- నీలపల్లి వంతెన పైనుండి ఒక యువతి మంగళవారం రాత్రి గోదావరిలో దూకి గల్లంతయింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు తాళ్లరేవు మండల పరిధిలోని జార్జి పేట గ్రామపంచాయతీ సమీపంలోని తూర్పు పేట గ్రామానికి చెందిన యువతి సిహెచ్ కళ్యాణి వంతెన పైనుంచి దూకింది. ఆమె ఆచూకీ కోసం యానం పోలీసులు ముమ్మర గాలింపు చర్యలు చేపట్టారు. వివరాలు తెలియాల్సి ఉంది.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక
రాయలసీమ
కర్నూలు | అనంతపురం
చిత్తూరు | కడప
బుధవారం 5 నవంబర్ 2025


## రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన ధర్మవరం క్రీడాకారుల సన్మానం



**ధర్మవరం నవంబర్ 4 (మనసు మాట):** 35వ సబ్ జూనియర్ రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ధర్మవరం నుండి ఎంపికైన ప్రతిభావంతులైన క్రీడాకారులను ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు మాట్లాడుతూ ధర్మవరం పట్టణం క్రీడా రంగంలో రాష్ట్ర స్థాయికి ప్రతినిధులుగా నిలుస్తున్న క్రీడాకారులు ఉండడం మనందరికీ గర్వకారణం అని తెలిపారు. యువత క్రీడలలో ప్రతిభ కనబరుస్తే, అది పట్టణం, జిల్లా మాత్రమే కాకుండా రాష్ట్రానికి గౌరవం తెస్తుంది అన్నారు. క్రీడలు క్రమశిక్షణ, ధైర్యం, పట్టుదల వంటి విలువలను పెంపొందిస్తాయి అన్నారు. మీ అందరి కృషి, పట్టుదల, క్రమశిక్షణ కారణంగానే ఈ స్థాయి వరకు రావడం జరిగిందన్నారు. భవిష్యత్తులో జాతీయ స్థాయిలో కూడా మెరుగైన ప్రదర్శన చేసి, ధర్మవరం పేరును మరింత ఎత్తుకు తీసుకెళ్లాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అన్నారు. అలాగే ఆయన తల్లిదండ్రులు, కోచ్‌లు, క్రీడాశాఖ అధికారులు, శిక్షకులకు ధన్యవాదాలు తెలిపారు. యువత క్రీడలతో పాటు సమాజ సేవలో కూడా ముందుండాలి అన్నారు. బీజేపీ ప్రభుత్వం క్రీడా మైదానాల అభివృద్ధి, క్రీడా సామగ్రి సరఫరా, ప్రతిభావంతులైన క్రీడాకారులకు ప్రోత్సాహక పథకాలు అందించే దిశగా కట్టుబడి ఉంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం పట్టణానికి చెందిన కబడ్డీ క్రీడాకారులు బి. నవ్య, జి.ఎస్. సాజియా, హిమబిందు, శాంతి, మహమ్మద్ ఆసిఫ్, ఏసు రాజు, నవదీప్, నూరు మొహమ్మద్, 35వ సబ్ జూనియర్ రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన సందర్భంగా శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కబడ్డీ కోచ్ పృద్వి, బీజేపీ నాయకులు పోతుకుంట రాజు, లక్ష్మీనారాయణ, క్రీడాభిమానులు, తల్లిదండ్రులు, స్థానిక కార్యకర్తలు పాల్గొన్నారు.

## ధర్మవరం పట్టణ అభివృద్ధి దిశగా మరొక కీలక అడుగు



**ధర్మవరం నవంబర్ 4 (మనసులో మాట):** పట్టణ అభివృద్ధి దిశగా మరొక కీలక అడుగు కావడం జరిగిందని, కదిరి గేటు నుండి గోరీల వరకు గ్రావెల్ పరచడం ప్రారంభం కావడం శుభదాయకమని మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి ధర్మవరం శాసనసభ్యులు సత్యకుమార్ యాదవ్ ఆదేశాల మేరకు, ధర్మవరం పట్టణంలోని కదిరి గేటు నుండి గోరీల వరకు రహదారి మీద గ్రావెల్ పరచే పనులు ప్రారంభమయ్యాయి అయ్యాయని, ఈ పనులు రోడ్లు మరియు భవనాల శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్నాయి అని తెలిపారు. మంత్రి సత్యకుమార్ యాదవ్ పట్టణంలోని ప్రతి ప్రాంతంలో రహదారులు, డ్రైనేజీ, ఫ్లైఓవర్‌లు, పౌర సదుపాయాల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి పెట్టారు. కదిరి గేటు నుండి గోరీల వరకు ఆర్ అండ్ బి శాఖ ద్వారా జరుగుతున్న ఈ గ్రావెల్ పనులు పూర్తయిన తర్వాత ప్రజలకు ఎంతో సౌకర్యం కలుగుతుంది అన్నారు. కదిరి గేటు వద్ద నిర్మించబోయే కొత్త ఫ్లైఓవర్‌కు సంబంధించిన పలు సాంకేతిక, పరిపాలనా అంశాలు తుది దశకు చేరుకున్నాయి అన్నారు. త్వరలోనే ఫ్లైఓవర్ నిర్మాణ పనులు ప్రారంభమవుతాయి అన్నారు. ఈ ఫ్లైఓవర్ పూర్తయితే ధర్మవరం పట్టణ రవాణా వ్యవస్థ మరింత సులభతరం అవుతుంది అన్నారు. ట్రాఫిక్ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుంది అన్నారు.

## అంత క్రియలకు భారీగా తరలి వచ్చిన వామపక్ష పార్టీల నాయకులు ప్రజా సంఘాల నాయకులు, కార్మికులు

**ధర్మవరం నవంబర్ 4 (మనసులో మాట)** :సిపిఎం, సిఐటియు నాయకులు కామ్రేడ్ హైదర్ వలీ మృతికి సంతాపం తెలుపుతూ అంతక్రియలకు భారీగా వామపక్ష పార్టీ నాయకులు ప్రజాసంఘాల నాయకులు కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అదేవిధంగా జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు, స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, వైఎస్ఆర్సిపి నాయకులు, అదేవిధంగా స్థానిక ప్రజలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని కామ్రేడ్ హైదర్ వలీ గారి భౌతిక కాయానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి, అంత్యక్రియలలో పాల్గొన్నారు. అనంతరం హైదర్ వలీ పేద ప్రజలకు చేసిన సేవలు, సిపిఎం, సిఐటియుకు



చేసిన సేవలను కొనియాడారు.

## పార్టీ సంస్థాగతంగా బలోపేతానికి ప్రవాస్ యోజన



**ధర్మవరం నవంబర్ 4 (మనసులో మాట):** పార్టీ సంస్థాగతంగా పలోపేతానికి ప్రభాస్ యోజన ఎంతో అవసరమని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శిలు అమర్ దేవేంద్ర సాకే ఓబులేషు తెలిపారు. ఈ సందర్భంగా వారు బిజెపి జాతీయ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు మంత్రివర్యులు సత్యకుమార్ యాదవ్ సూచన తో మండల ప్రవాస్ యోజన లో భాగంగా ధర్మవరం రూరల్ మండలంలో గొట్లూరు చంద్ర అధ్యక్షతన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శులు అమర్ దేవేంద్ర, సాకే ఓబులేసు లు హాజరు అయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీ భారతీయ జనతా పార్టీని అన్నారు. అలాంటి పార్టీలో పనిచేయడం మనందరి అదృష్టంగా భావించాలని వారు అన్నారు. భారతీయ జనతా పార్టీకి కార్యకర్తలే బలమైన పునాది అని అన్నారు. ధర్మవరం రూరల్ మండలం లో ప్రతి పోలింగ్ బూత్ కమిటీలు , శక్తి కేంద్రాలు అదేవిధంగా వివిధ మోర్చాల కమిటీ లు పూర్తి చేయాలని పార్టీ నాయకులకు సూచించారు. భారతీయ జనతా పార్టీ విలువలు, సిద్ధాంతాలు కలిగిన పార్టీ అని తెలిపారు. ధర్మవరం లో బిజెపి పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి గడపకు చేరే విధంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని అన్నారు. కేంద్రంలో నరేంద్ర మోడీ గారు అధికారం చేపట్టి తరువాత ఈ దేశం లో ఉన్నటువంటి అనేక రకాల సమస్యల ను పరిష్కరించారని అన్నారు.

స్వదేశీ పిలుపు తో ఆత్మ నిర్భర భారత్ ద్వారా రాబోయే ఎన్నికలకు ప్రతి కార్యకర్త సిద్దంగా ఉండాలని గ్రామాలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించాలని సూచించారు. సమావేశ అనంతరం గొట్లూరు లో స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించాలని ఇంటింటా కరపత్రాలను పంపిణీ చేసి స్టిక్కర్లను అతికించారు . ఈ కార్యక్రమం లో పోతుకుంట చంద్ర మహేష్ పోతుకుంట రాజు లక్ష్మీనారాయణ పోతుల నాగేపల్లి జిల్లా కార్యవర్గ సభ్యులు భక్తవత్సల నాయుడు కృష్ణయ్య ఎలుకుంట్ల లక్ష్మీనారాయణ నేలకోట నందనాయక్ దర్శనమల ధనుంజయ చింతలపల్లి కొండయ్య చౌదరి తదితరులు పాల్గొన్నారు.

# రైలు కిందపడి వ్యక్తి మృతి



**ధర్మవరం నవంబర్ 4 (మనసులో మాట):** పట్టణంలోని కదిరి రైల్వే గేట్ సమీపంలో ఒక గుర్తు తెలియని వ్యక్తి (20–30 సంవత్సరాలు వయసు) రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నారు. జి ఆర్ పి రైల్వే పోలీసులు తెలిపిన వివరాల మేరకు మృతుడు ప్లాస్టిక్ వస్తువులు, ప్లాస్టిక్ బాటిళ్లు ఏరుకొని కదిరి గేట్ సమీపంలో గల గుజిరి షాపులో వేస్తూ జీవనం కొనసాగించేవాడు. ఇదే తీరిలో రైల్వే పట్టాల పక్కన ఓ చెట్టు కింద కూర్చొని, రైలు వస్తుండగా క్షణాల్లో రైలుకు అడ్డం పోగా అక్కడికక్కడే మృతి చెందాడని తెలిపారు. మృతుడు నీలం రంగు షర్టు, నలుపు రంగు షార్ట్ ధరించి ఉన్నాడని తెలిపారు. ఈ వ్యక్తి వివరాలు ఎవరైనా తెలిసి ఉంటే సెల్ నెంబర్ 89 78656463 కు గాని 9951325345కు సంప్రదించాలని తెలిపారు. తదుపరి ధర్మవరం జిఆర్పి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

మన రక్తదానం మరొకరి

## ప్రాణదానం హెూంగార్డ్ మారుతి



**ధర్మవరం నవంబర్ 4 (మనసులో మాట)** :నియోజకవర్గంలోనిబత్తలపల్లి ఆర్డిట్ హాస్పిటల్ ఉదయశ్రీ అనే చిన్నారి తలసేమియా తో బాధపడుతూ అడ్మిషన్ అయ్యారు వారికి అత్యవసరంగా రక్తం అవసరము ఉందని వైద్యుల తెలపగా వెంటనే సోషల్ మీడియా ద్వారా వాళ్లు ఓ పాజిటివ్ రక్తం ఎమర్జెన్సీ గా కావాలని రక్త బంధం ట్రస్ట్ సభ్యులు కన్నా వెంకటేష్ కు తెలుసుకొని, ధర్మవరం పట్టణంలో హెూంగార్డుగా విధులు నిర్వహిస్తున్న మారుతి కి తెలియజేస్తూన వెంటనే స్పందించి రక్త దాత మారుతి, హెూంగార్డ్ వెంటనే స్పందించి బత్తలపల్లి ఆర్ డి టి హాస్పిటల్ కి స్వచ్ఛందంగా వెళ్లి రక్త దానం చేసి ప్రాణ దాతలుగా నిలిచారు. అనంతరం అత్యంత ఎమర్జెన్సీ ఉన్న సమయంలో రక్త దాత మారుతి ఓ పాజిటివ్ ని రక్త దానం చేసినందుకు చిన్నారి వాళ్లు రక్తదాత మారుతి కి ధన్యవాదములు తెలిపారు. కావున ప్రతి ఒక్కరు మూడు నెలలు ఒకసారి రక్త దానం చేయాలని, తలసేమియా పిల్లలకు ప్రతి మూడు వారాల ఒకసారి రక్తదానం చేసి వారి ప్రాణాలను కాపాడాలని రక్త బంధం ట్రస్ట్ సభ్యులు తెలిపారు.

## ముసలిమడుగు పర్యటక ప్రాంతంగా అభివృద్ధి చెందాలి

పలమనేరు నవంబర్ 4 (మనసులో మాట): రూరల్ మండలంలోని ముసలిమడుగు పర్యటక ప్రాంతంగా అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం పలమనేరు మండల పరిధిలోనిముసలిమడుగు పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈ ప్రాంతం పర్యటక ప్రాంతంగా అభివృద్ధి చేయడానికి చర్యలు చేపట్టాలని అందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు కార్తీక మాసం సందర్భంగా ఈ ప్రాంతానికి ప్రజలు మరింతగా వస్తారని తెలిపారు ఇక్కడే వనమహెూత్సవాల కార్యక్రమాలనిర్వహించడానికి ఏర్పాట్లు త్వరితగతిన పనులు చేపట్టాలని తెలిపారు. ఏనుగులను ప్రధాన వేదికకు సురక్షితమైన దూరంలో మహావత్‌లు వెటర్నరీ సిబ్బంది పర్యవేక్షణలో ఉంచాలని ఆదేశించారు.



ఏనుగుల ప్రాంతం చుట్టూ పరిశుభ్రత, బ్యారికేడింగ్ వంటి ఏర్పాట్లుఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎఫ్ఓ సుబ్బరాజు, డి.ఎస్.పి దేగల ప్రభాకర్, పలమనేరు సబ్ డిఎఫ్ఓగో పాల్, ఎఫ్ ఆర్ వో నారాయణ, ఆర్డీవో భవాని తదితరులు పాల్గొన్నారు.

# ప్రశ్నించడం విజ్ఞానాభివృద్ధికి ప్రారంభం

పలమనేరు నవంబర్ 4 ( మనసులో మాట):జన విజ్ఞాన వేదిక న నిర్వహిస్తున్న మండల స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు స్థానిక బాలికల ఉన్నత పాఠశాల పలమనేరులో ఘనంగా జరిగింది. ఈ సంబరాలలో పలమనేరు మరియు గంగవరం మండలాల నుండి 105 విద్యార్థులు (35 టీములు ) పాల్గొని చెకుముకి పరీక్ష రాశారు. ఈ పరీక్షలను ప్రారంభిస్తూ పలమనేరు మండల జన విజ్ఞాన వేదిక ప్రధాన కార్యదర్శి సుదర్శనాచారి మాట్లాడుతూ.... జనవిజ్ఞాన వేదిక నిర్వహించే మండల స్థాయి ప్రశ్నాపత్రం పిల్లలకు ప్రశ్నించడానికి అలవాటు చేస్తుందని, ప్రశ్నించడం ద్వారానే విజ్ఞాన అభివృద్ధి ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. ప్రధానోపాధ్యాయిని సుజాత మాట్లాడుతూ... జనవిజ్ఞాన వేదిక ప్రజలలో మూఢ విశ్వాసాలను నిర్మూలనకు కృషి చేస్తూ పిల్లలలో సృజనాత్మకతను పెంచుతోందని అభినందించారు. శ్రీపురం సీతారామయ్య నరేంద్ర సునీల్ బృందం పిల్లలందరికీ రైటింగ్ ప్యాడ్స్ బహుమతిగా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి యుగంధర్ బాబు, కల్లుపల్లి ప్రధాన ఉపాధ్యాయుడు చైతన్య, కోశాధికారి గిరిధర్ మూర్తి, సిద్ధార్థ, మల్లిచెట్ల దేవేంద్ర ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ పోటీలలో ప్రథమ బహుమతి పొందిన వారు ఈనెల 23వ తేదీన చిత్తూరులో జరగబోయే జిల్లా స్థాయి చెకుముకి సంబరాలలో పాల్గొనుటకు అర్హత సాధించారు. ఈ సంబరాలలో పోటీల ఫలితాలు ఈ విధంగాఉన్నాయి. పలమనేరు



మండలంప్రభుత్వ పాఠశాలలోప్రథమ బహుమతి :– గవర్నమెంట్ హై స్కూల్ పలమనేరుద్వితీయ బహుమతి:– జడ్పీ బాలికల పాఠశాల పలమనేరు తృతీయ బహుమతి:– జడ్పీ హైస్కూల్ దొడ్డిపల్లి ప్రైవేట్ పాఠశాలల్లో ప్రథమ బహుమతి:–శ్రీ శారద స్కూల్ ద్వితీయ బహుమతి: ఓఎల్ ఎల్ స్కూల్ తృతీయ బహుమతి:–ఎలినా బెట్టినీ స్కూల్ గంగవరం మండలంలోప్రభుత్వ పాఠశాలలో ప్రథమ బహుమతి:– జడ్పీహెచ్ఎస్ పొన్నమాకులపల్లి ద్వితీయ బహుమతి జడ్పీహెచ్ఎస్ పత్తికొండ తృతీయ బహుమతి జడ్పీహెచ్ఎస్ జిఎల్ఎస్ ఫామ్ ప్రైవేట్ పాఠశాలలోప్రథమ బహుమతి:– యూనివర్సల్ స్కూల్ సాధించడం జరిగిందన్నారు.

# అర్హత కలిగిన ప్రతీ రైతుకి అన్నదాత సుఖీభవ

**స్మార్ట్ రేషన్ కార్డ్స్ పంపిణీ వేగవంతం చేయాలి**
**మ్యుటేషన్, రీ సర్వే ప్రక్రియపై దృష్టి సారించండి**
**వృద్ధులకు ఇంటి వద్దకే నిత్యవసర సరుకులు**
**జిల్లా కలెక్టర్ ఎస్ దినేష్ కుమార్**



పాడేరు నవంబర్ 4 ( మనసులో మాట ): పట్టా భూమి, ఆర్ ఓ ఎఫ్ ఆర్ భూమి, జిరాయితీ భూమి లో పంట పండించే ప్రతి రైతుకి అన్నదాత సుఖీభవ పథకం అందేలాగా చూడాలని జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ స్పష్టం చేశారు. మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ హాల్లో అన్ని మండలాల తహసిల్దార్, మండల సర్వే అధికారుల, గ్రామ రెవెన్యూ, సర్వే, పౌర సరఫరాల శాఖ అధికారులతో వారాంతపు రెవెన్యూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు లబ్ధి పొందడానికి సంబంధిత పత్రాలు అందజేయడంలో ఆలస్యం కాకూడదని అధికారులకు ఆదేశించారు. పి జి ఆర్ ఎస్ కు వచ్చిన ఫిర్యాదులు వెనువంటనే పరిష్కరించాలని దీనిపై తాసిల్దార్ శ్రద్ధ చూపాలని, ఎస్ ఎల్ ఎ పీరియడ్ దాటకుండా చూడాలని పేర్కొన్నారు. ఇల్లు స్థలాల పట్టాలు తీసుకున్న లబ్ధిదారులు ఇల్లు నిర్మాణంలో జాప్యం ఎందుకు ఉందని ఆరా తీశారు. రీ సర్వే ప్రక్రియలో గ్రామం యొక్క సరిహద్దుల లో ఉన్న సంబంధిత శాఖ భూములకు నోటీసులు ఇవ్వాలని తెలిపారు. అటవీ, రెవెన్యూ సమస్యలు ఉన్న గ్రామాలలో సమస్యలు వేగవంతంగా పరిష్కరించాలన్నారు. ఆన్లైన్ పద్ధతిలో టెక్నికల్ సమస్యలు ఉంటే కలెక్టరేట్ ఈడీఎం కు ఫిర్యాదు చేయాలని తెలిపారు. స్మార్ట్ కార్స్ పంపిణీలో జాప్యం ఎందుకు అవుతోందని ఆరా తీసి, పంపిణీ త్వరితగత చేయాలని ఆదేశించారు. మైగ్రేషన్ లేదా గవర్నమెంట్ ఎంప్లాయిస్ ఉన్న స్మార్ట్ రేషన్ కార్డుదారుల వివరాలు పక్కాగా తెలుసుకొని, కార్డు రద్దు చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో రేషన్ డిపోలన్నీ ఆన్లైన్ చేయాలని పౌరసరఫరాల శాఖకు ఆదేశించారు. వృద్ధులకు ఇంటి వద్దకే నిత్యవసర సరుకులు అందించాలని రేషన్ డిపో డీలర్స్ కు ఆదేశించారు. తాసిల్దారులను, గ్రామ రెవెన్యూ అధికారులను రేషన్ డిపోలు తనకి చేయాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్, పాడేరు ఐటీడీఏ పిఓ తిరుమణి శ్రీ పూజ, జిల్లా రెవెన్యూ అధికారి కే పద్మలత, ఏడి రీ సర్వే కే దేవేంద్రుడు, జిల్లా పవర్ సరఫరాల అధికారి వి మోహన్ తదితరులు పాల్గొన్నారు

## ఉపాధ్యాయుడు కిల్లో భగవాన్ ఆకస్మిక మృతి



హుకుంపేట నవంబర్4 (మనసులో మాట):మండలంలోని గత్తుం జిపిఎస్ టి.డబ్ల్యూ. పాఠశాల ఉపాధ్యాయుడు కిల్లో భగవాన్ అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు. ఆయన గత్తుం పాఠశాలలో సేవలందిస్తూ విద్యార్థుల మన్ననలు పొందారు. ఈ ఘటనతో విద్యా వర్గాల్లో విషాదం నెలకొంది. ఎంఈఓ–02 ఈశ్వరరావు,జి గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికలు పాఠశాల బొడ్డపుట్టు ప్రధానోపాధ్యాయులు,కె. పద్మ బోధనా సిబ్బంది గత్తుం పాఠశాలను సందర్శించి భగవాన్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన ఆకస్మిక మరణం అందరినీ కలచివేసిందని, కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసి పరామర్శించారు. ఉపాధ్యాయ వర్గాలు ఆయన మరణాన్ని తీవ్రంగా సంతాపం వ్యక్తం చేశాయి.

# కాఫీ కార్మికులకు సౌకర్యాలు కల్పించాలి



**పెదబయలు నవంబర్ 4 ( మనసులో మాట) :** కాఫీ కార్మికుల సంగం సిఐటియు అధ్యక్షులు బోనంగి చిన్నాయా పాడల్, బోండా సన్నిబాబు, ఎల్ .సుందర్ రావు, కిముడు. సిద్దేశ్వరరావు, కొర్ర.కొండబాబు, ఈ సమక్షం లో కాఫీ తోటలా సమస్యలు సమస్యల కోసం ఈ నెల 6 నుంచి సమ్మెకి తప్పదని ప్రభుత్వానికి అధికారులకు డిమాండ్ చేస్తున్నారు. కాఫీ పండ్లు 10 రూపాయలు పెంచాలి అలాగే కూలి రేట్లు 500 పెంచాలి... కార్మికులకు వర్షకాలం రైన్ కోట్స్, ఇవ్వాలి వర్క్ సమయం ఏదైనా ప్రమాదం జరిగిన చో యాజమాన్యం భరించాలి, మరియు నూతనంగా ప్లాంటేషన్ కండక్ట్ గా నియమించి కొత్తగా హెల్పర్స్ ని నియమించాలి లేని పక్షం లో సమ్మె కి సిద్ధం మరియు కాఫీ కార్మికులు కె. నాగరాజు, కె. స్వామి, కె. కృష్ణ రావు,వి.సోనియా కె. మాధవరావు, కె. మల్లేష్, కె. ఈశ్వరరావులు పాల్గొన్నారు

## పి ఆర్ టి యు సభ్యత్వ నమోదు కార్యక్రమం



**చీడికాడ, నవంబర్ 4, (మనసులో మాట)** :మండలంలో పలు పాఠశాలలో పి ఆర్ టి యు సభ్యత్వ నమోదు కార్యక్రమం మంగళవారం జరిగింది మండల పిఆర్టియు అధ్యక్ష కార్యదర్శులు దొడ్డి శ్రీను దూది శ్రీను మాట్లాడుతూ మండలంలో వివిధ పాఠశాల సందర్శించి ఉపాధ్యాయుల సమస్యలను అడిగి తెలుసుకుని వాటిని పరిష్కరించుటకు తమ వంతు ప్రయత్నం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పి ఆర్ టి యు నాయకులు హరికృష్ణ, ప్రసాద్ పాల్గొన్నారు.

# మా గ్రామానికి బీటీ రోడ్డు నిర్మించండి

**పెదబయలు నవంబర్ 4(మనసులోని మాట ) :** అల్లూరి సీతారామరాజు జిల్లా పెదబయలు మండలం పోయిపల్లి పంచాయతీ హెడ్ క్వార్టర్ పోయిపల్లి గ్రామం నుంచి పంచాయతీ ఆఫీస్ మీదిగా పిల్లి పుట్టు గ్రామం వరకు బిటి రోడునిర్మిచాలని మరియు పిల్లిపుటు వయా సున్నం కల్లం మిల్లిమిచ్చికలా మామిడి నీలువరా మీదిగా కొరవంగి రూడకోట వెళు ృటకు కనక్టీ బిటిరోడు నిర్మించాలని గతంలో %జీజ%.జాయింట్ కలెక్టర్ నీ కోరిన టిఆర్ఎస్ చైర్మన్, ట్రైబల్ రైట్స్ ఫోరమ్ జిల్లా అధ్యక్షులు సతీష్ కుమార్ పొయిభరెడ్డి చెప్పారు ఐతే .జాయింట్ కలెక్టర్ మరియు ఈ ఈ ఎగ్జికూటివ్ ఇంజనీర్ బొండపల్లి సచివాలయ సిబందికి మెజార్మెంట్స్ వేయ్యాలని ఆదేశాలు జరిచేసారు,ఇంజనీరింగ్ అసెస్టెంట్, మరియు టిఆర్ ఎఫ్ చైర్మన్ ట్రైబల్ రైట్స్ ఫోరమ్ జిల్లా అధ్యక్షులు సతీష్ కుమార్ పొయభరెడ్డి పోయిపల్లి పంచాయతీ సూపర్ సర్పంచ్ బొండ, భాస్కర్ రావు జనసేన నాయకులు బద్రి నాయక్ వీఆర్ఏ పొయభ, ప్రసాద్ రావు పొయిభ.శ్రీనివాస్, పొయిభ,రాంబాబు ఆధ్వర్యంలో మెజార్మెంట్స్ వేసి ప్రభుత్వం నికి తెలియపరచటం జరిగింది మరియు ఈ కనాక్టివిటీ రూటు చెయ్యడం ద్వారా ఇటువైపు రెండు పంచాయతీలు పోయిపల్లి, మరియు బొండపల్లి,అటువైపు కొరవంగి, కుమాడా, రూడకోట, పంచాయతీ ప్రజలకు మేలుజరుగుతుంది మరియు సంతాలు రూడకోట, బూసిపుటు బెజ్జింగి సంతాలు కలుస్తుంది సీలేరు సీతరు కొండా అటు ఒడిశా వెళు ృటకు ప్రజలకు మేలు జరుగుతుంది అని చైర్మన్ ట్రైబల్ రైట్స్ ఫోరమ్ జిల్లాఅధ్యక్షులు సతీష్ కుమార్,పొయిభరెడ్డిలు తెలిపారు



మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

జిల్లాలో సూక్ష్మ, చిన్న మధ్య తరహా

# పరిశ్రమల అభివృద్ధికి సమగ్రమైన ప్రణాళికలు రూపోదించాలి



పాడేరు, నవంబర్ 04, ( మనసులో మాట ): జిల్లాలో ఖనిజాల లభ్యత పై మండలాల వారీగా సమగ్ర సమాచారం తయారు చేయాలనీ , క్వారీల నిర్వహణ ఆ ప్రాంత స్థానిక ప్రజలకు ఇబ్బంది లేకుండా నిర్వహించాలని , స్థానికులకు ఆ క్వారీ లలో ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. అరకు నియోజకవర్గంలో రూ.9.8 కోట్ల వ్యయంతో ఐదు ఎకరాల్లో 36 యూనిట్లతో డుంబ్రిగుడ మండలం అరకు సంతబయలు వద్ద ఐదు ఎకరాల్లో ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ నిర్మించనున్నామని కలెక్టర్ దినేశ్‌కుమార్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ ఏర్పాటుతో గిరిజన యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయన్నారు. ఈ కాంప్లెక్స్‌లో అరకు బ్రాండ్ పేరున కాఫీ, మిరియాలు, పసుపు, చిరుధాన్యాలు, ఇతర గిరిజన ఉత్పత్తులను ప్రోత్సహించే అవకాశం ఉంటుందన్నారు. సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమలను ప్రోత్సహిస్తామని, రూ.500 కోట్లతో పరిశ్రమల పార్కు ఏర్పాటుకు అవసరమైన ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపించనున్నామన్నారు. చింతపల్లి మండలంలోని ఎమ్ఎస్ఎమ్ఈ పార్క్ మంజూరు చేయడం జరిగిందని , ప్రతి మండలానికి ఒక డిజిటల్ ఇంజనీరింగ్ అసిస్టెంట్ ని మండల ఇండస్ట్రియల్ ప్రమోషన్ ఆఫీసర్ గా నియమించడం జరుగుతుందని వారి ద్వారా ప్రతి మండలంలోని మూడు నుండి ఐదు ఇండస్ట్రియల్ యూనిట్స్ ని ఏర్పాటు చేసే విధముగా ఔ త్సాహికులను గుర్తించి ఆన్లైన్ లో దరఖాస్తు చేసేవిధముగా ప్రోత్సాహించాలన్నారు. జిల్లా లో ఎమ్ ఎస్ ఎమ్ ఈ పరిశ్రమల అభివృద్ధికి మూడు ఐటిడిఏ పరిధిలోని మండల అభివృద్ధి అధికారులుతో , డిజిటల్ ఇంజనీరింగ్ అసిస్టెంట్ కి ప్రత్యేకమైన శిక్షణా శిబిరాలు నిర్వహించాలన్నారు . జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆద్వర్యంలో నిర్వహించ బడుతున్న వన్ ధన్ వికాస్ కేంద్రాల ఆర్థిక లావాదేవిలపై ఐటిడిఏ పివో నిరంతరం పర్యవేక్షించాలని వాటి అభివృద్ధికి సమగ్రమైన ప్రణాళికలు రుపోదించాలన్నారు. జిల్లాలో రభీకి సంబంధించి ప్యాడీ ప్రో క్యూర్ మెంట్ సెంటర్ లలో సిబ్బందికి నియమించి ధాన్యం ,రాగి సేకరణ చేపట్టడానికి పకడ్బందీగా ఏర్పాట్లు చెయ్యాలి. నెహ్రూ యువ కేంద్రాల సహకారముతో జిల్లాలో యూత్ క్లబ్స్ ని ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతీ, యువకులకుసాంకేతిక శిక్షణలు ఇప్పించి నాయకత్వ లక్షణాలు , కమ్యూనికేషన్ స్కిల్ల్స్ పెంపోదించి ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. అంగన్వాడీలకు శాశ్వత భవనాలు నిర్మించాలని జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్ అన్నారు.జిల్లా సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా పరిశ్రమలు , మైన్స్ అండ్ జియాలజి , పౌరసరఫరాలు , గ్రామ/వార్డు సచివాలయాలు, ఆర్.డబ్ల్యూ.ఎస్., ఆరోగ్య శాఖ, గృహ నిర్మాణం, స్త్రీ శిశు సంక్షేమ శాఖల పనితీరుపై జిల్లా కలెక్టర్ అధ్యక్షతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంగళవారం వర్చువల్‌గా సమీక్షా సమావేశం నిర్వహించారు.ఆర్.డబ్ల్యూ.ఎస్ ఇంజనీరింగ్ అధికారులు, ఎం.పి.డి.ఓలు, ఈ.వో.పీ.ఆర్.డీలు క్షేత్ర స్థాయిలో పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకోవాలన్నారు.
అంగన్వాడీ కేంద్రాలలో మరుగుదొడ్లు, తాగునీటి సౌకర్యాలు కల్పించాలని ఆర్.డబ్ల్యూ.ఎస్. అధికారులకు ఆదేశించారు. అద్దె భవనాలలో ఉన్న అంగన్వాడీలకు శాశ్వత భవనాలు నిర్మించాలని స్పష్టం చేశారు. గ్రామ/వార్డు సచివాలయాల ద్వారా పెండింగ్‌లో ఉన్న సిటిజన్స్ ఈ–కేవైసీ, ఆధార్ సీడింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. డిజిటల్ అసిస్టెంట్లు కార్యాలయ పని వేళల్లో అందుబాటులో ఉండాలని, దివ్యాంగుల ఆరోగ్య పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని వారికి పనులు అప్పగించాలని సూచించారు.'ఫ్రైడే–డ్రైడే'లో భాగంగా జిల్లాను మలేరియా రహిత జిల్లాగా మార్చాలని ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. హై రిస్క్ గర్భిణీ స్త్రీలను గుర్తించి మెరుగైన సౌకర్యాలు అందించాలన్నారు. ?రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమం ద్వారా అంగన్వాడీ, పాఠశాల పిల్లల సమగ్ర ఆరోగ్య సమాచారం అందుబాటులో ఉంచాలని తెలిపారు. ?పీఎం జనమన్, పీఎం గ్రామీణ హౌసింగ్ పథకాల్లో ఇళ్ల నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేయడానికి ఐ.టి.డి.ఏ. పీవోలు ప్రత్యేక కార్యచరణ రూపొందించాలని ఆదేశించారు.?ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్, ఐ.టి.డి.ఏ. పి.ఓ. తిరుమణి శ్రీ పూజ, రంపచోడవరం ప్రాజెక్టు అధికారి స్మరన్ రాజ్, రంపచోడవరం సబ్ కలెక్టర్ శుభమ్ నోక్వాల్, ఆర్.డబ్ల్యూ.ఎస్. ఈ.ఈ. బి.వి.వి. నాగేశ్వరరావు, డిఆర్ డిఏ పిడి వి. మురళి , జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి పి . ప్రసాద్ , జిల్లా పరిశ్రమల అధికారి ఆర్.వి రమణారావు , జిల్లా సహకార శాఖ అధికారి కృష్ణం రాజు, వివిధ శాఖల ఇంజనీరింగ్ అధికారులు, ఎం.పి.డి.ఓలు, సీ.డి.పి.ఓలు తదితరులు పాల్గొన్నారు.

## మునగపాక శూలాల మహోత్సవంలో ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు



**మునగపాక, నవంబర్ 4, మనసులో మాట** :మండల కేంద్రం మునగపాక లో సోమవారం శ్రీ సాంబశివుని శూ లాల మహోత్సవంలోఅర్ధరాత్రి ప్రదర్శించిన వివిధ సాంస్కృతిక ప్రదర్శనలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఉత్సవ కమిటీ చైర్మన్ బూడిద శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వివిధ సాంస్కృతిక ప్రదర్శనలు సాంబశివుని ఊరేగింపు ముందు ఏర్పాటు చేశారు. రిక్షాబళ్లపై వివిధ వేషధారణలతో మునగపాక గ్రామస్తులు ఊరేగింపులో పాల్గొన్నారు. సనాతన నుండి వస్తున్న ఆచారాలను మునగపాక లో ప్రదర్శించడం పట్ల మహోత్సవాన్ని తిలకించడానికి వచ్చిన భక్తులు ఆనందం వ్యక్తం చేశారు. సోమవారం రాత్రి 10 గంటలకు ప్రారంభమైన వివిధ సాంస్కృతిక ప్రదర్శనలు గ్రామ వీధుల్లో ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. తెల్లవారు 3:00 వరకు ఈ సాంస్కృతిక ప్రదర్శనలు భక్తులను విశేషంగా రంజింపజేశాయి. మునగపాక గ్రామానికి చెందిన సబ్బి సాంబ మూర్తి గత 40 సంవత్సరాలుగా వివిధ వేషధారణలతో సాంబశివునిపై ఉన్న మక్కువతో ప్రతి సంవత్సరం తమ మొక్కును తీర్చుకుంటున్నానని తెలిపారు.

# హక్కుల పట్ల అవగాహన పెంచుకోవాలి



**చోడవరం , నవంబర్ 4 (మనసులో మాట ):** విద్యార్థి దశలో ప్రతి ఒక్కరూ మేధో సంపత్తి హక్కుల ప్రాముఖ్యత, సృజనాత్మక ఆలోచనలు రక్షణలో వాటి పాత్ర గురించి అవగాహన పెంచుకోవాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కిరణ్ కుమార్ సూచించారు . మంగళవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో "వికసితం భారత్‌ఏ2047–లైఫ్ స్టైల్ ఫర్ ఎన్విరాన్మెంట్ " ఐపిఆర్ ల పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు . జాతీయ మేధో సంపత్తి అవగాహన మిషన్ ( నిపమ్– నేషనల్ ఇంటిలెక్చ్యల్ ప్రాపర్టీ అవేర్ నెస్ మిషన్ ) ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులను ఉద్దేశించి ప్రిన్సిపాల్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఇటువంటి కార్యక్రమాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు . దీంట్లో భాగంగా "శపథ సమారోహం", "మేధో సంపత్తి హక్కుల " కు సంబంధించిన వీడియో ప్రదర్శన నిర్వహించారు .ఉమెన్ ఎంపవర్మెంట్ కమిటీ , ఐఐసీ సమన్వయ కర్త లక్ష్మి మంగమ్మ , కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఐవివి సత్యవతి, జాతీయ సేవా పథకం మూడు యూనిట్ల పీవోలు రత్న భారతి, బి.పిచ్చమ్మ, డి.మాల్యాద్రి సీనియర్ ఉపన్యాసకులు పాల్గొన్నారు .

# దేవాలయాలు, స్నాన ఘట్టాలలో భద్రతా ఏర్పాట్లు పూర్తి చేయాలి



**అనకాపల్లి, నవంబరు 4 (మనసు లో మాట):** కార్తీక పౌర్ణమి పర్వదినాన శివాలయాలు, ప్రముఖ దేవాలయాలు, స్నాన ఘట్టాలు, ప్రయివేటు వ్యక్తులు నిర్వహిస్తున్న దేవాలయాలలో భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టంగా నిర్వహించాలని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరు కార్యాలయం నుండి రెవిన్యూ, దేవాదాయశాఖ, పోలీసు, వైద్యశాఖ, మండల అభివృద్ధి అధికారులతో దేవాలయాల వద్ద భద్రతా ఏర్పాట్లపై వీడియో కాన్ఫెరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ మాట్లాడుతూ కార్తీక పౌర్ణమి సంధర్భంగా జిల్లాలో గల శివాలయాలు, ప్రముఖ దేవాలయాలు, స్నానఘట్టాలు, ప్రయివేటు వ్యక్తులు నిర్వహిస్తున్న దేవాలయాలలో బుధవారం భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టంగా నిర్వహించాలని, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ అధికారులను ఆదేశించారు. దేవాలయాలలో ప్రజల సంఖ్యకు అనుగుణంగా క్యూలైన్లు బారికేడ్లు, మంచినీరు, మరుగుదొడ్లు, పార్కింగు, విద్యుత్ సదుపాయం తదితర సదుపాయాలు ఏర్పాటుచేయాలని తెలిపారు. సముద్ర, నదీ స్నానఘట్టాల వద్ద గజఈతగాళ్లను, బోట్లను సిద్దంచేసుకోవాలని, మహిళలు బట్టలు మార్చుకొనుటకు సదుపాయం ఏర్పాటుచేయాలని తెలిపారు. ప్రైవేటు వ్యక్తులు నిర్వహిస్తున్న దేవాలయాలకు సంబంధించిన వివరాలు తహశీల్దార్లు, మండల అభివృద్ది అధికారులు తీసుకొని వారితో సమావేశం ఏర్పాటుచేయాలని, శ్రీకాకుళంలో జరిగిన సంఘటనను దృష్టిలో పెట్టుకొని తగినంత భద్రతా ఏర్పాట్లు కల్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రాంబిల్లి మండలం పంచదార్ల, కశింకోట మండలం సత్యనారాయణ స్వామి వార్ల గిరిప్రదక్షణ కు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని, మంచినీరు తోపాటు ప్రతి మూడుకిలోమీటర్లకు వైద్య శిభిరం ఏర్పాట్లు చేయాలని తెలిపారు. జిల్లా ఎస్.పి. తుహిన్ సిన్హా మాట్లాడుతూ దేవాలయాల వద్ద బందోబస్తు ఏర్పాటుకు దేవాదాయ శాఖ నిర్వహిస్తున్న దేవాలయాలకు సంబంధించిన సమాచారం పోలీసు శాఖకు అందిస్తున్నారని, దానికి తగినట్లుగా పోలీసు సిబ్బందిని నియమించడం జరుగుతుందన్నారు. ప్రైవేటు వ్యక్తులు నిర్వహిస్తున్న దేవాలయాలకు సంబంధించిన సమాచారం రావడం లేదని తెలిపారు. తహశీల్దారు, ఎంపిడిఒ, పోలీసు అదికారులు ఆయా దేవాలయాల ధర్మకర్తలతో సమావేశం నిర్వహంచి భక్తులు రాక, ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించాలని తెలిపారు. ప్రతి దేవాలయం వద్ద సిసి కెమెరాలు ఏర్పాటుచేయాలన్నారు. ప్రతి దేవాలయాలని ప్రవేశ, నిష్క్రమ మార్గాలు విడిగా ఉండాలని, నిష్క్రమణ మార్గాలు ఎక్కువగా ఏర్పాటుచేయాలని తెలిపారు. బోజనం, ప్రసాదం కౌంటర్లు తగినన్ని ఏర్పాటు చేయాలని, తగినంతమంది సిబ్బందిని నియమించాలని తెలిపారు. ఈ సమావేశంలో ఇంచార్జి జిల్లా రెవిన్యూ అధికారి సుబ్బలక్ష్మి, రెవిన్యూ డివిజినల్ అధికారులు, జిల్లా ఎండోమెంటు అధికారి కె.ఎల్. సుధారాణి, గ్రామ వార్డు సచివాలయాల అధికారి మంజులవాణి, తహశీల్దార్లు, మండల అభివృద్ది అదికారులు, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ఆదేశాలు మేరకు పోలం పిలుస్తుంది కార్యక్రమం



**గూడెం/ సీలేరు నవంబర్ 04( మనసు లో మాట).**అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం జర్రెల పంచాయతీకి చెందిన వంతడ పల్లి గ్రామంలో మంగళవారం పోలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల వ్యవసాయ శాఖ అధికారి గిరిబాబు హాజరు అయ్యారు ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పొత్తూరు విష్ణుమూర్తి పంచాయతీ అధ్యక్షులు చిక్కుడు అశోక్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఆదేశాలు మేరకు సిజన్లలో మార్పులు తీసుకురావడానికి నూతన వ్యవసాయ పద్ధతులు పంట పరిశీలనాలు రైతులకు సమస్యల పరిష్కారం అవగాహన పెంచడానికి చేపట్టిన కార్యక్రమాన్ని తక్కువ పెట్టుబడులతో ప్రోత్సాహన పంటలలోకాల గుర్తింపు సేంద్రియ వ్యవసాయానికి ప్రోత్సాహమని రైతు మిత్ర సంఘాల ఏర్పాటు చర్యలు ఉంటాయని అధికారులు శాస్త్రవేత్తలు రైతులకు నూతన పద్ధతులు ఆధునిక పద్ధతులపై అవగాహన కల్పిస్తూ ప్రత్యేక్షంగా గ్రామాలలో సందర్శనాలు జరుగుతున్నాయని అన్నారు వ్యవసాయం కొత్త మార్పులకు రైతు సమస్యలకు పరిష్కారం కోసం ప్రభుత్వ నూతన కార్యక్రమం చేపట్టిందన్నారు రైతులు చిరుధాన్యాల సాగుపై తక్కువ పెట్టుబడులతో రైతులు అధిక దిగుబడులు సాధించేలా అవగాహన చేశామన్నారు ప్రభుత్వ అధికారులతో వ్యవసాయ శాఖ అధికారులు పంట సేనులను సందర్శించం జరిగిందన్నారు తెగులు చీడ పీడల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు ప్రభుత్వ పథకాలు సంకేతిక సలహాలు అక్కడికక్కడే అందిస్తారని దింతో పాటు అందుబాటులోకి వచ్చిన యంత్రికరణ తక్కువ పెట్టుబడులతో అధిక దిగుబడులు సాధన తదితాలపై అవగహన కల్పిస్తారని అన్నారు ప్రభుత్వం అందించే వివిధ పథకాలకు అర్హులను గుర్తించి వారి వివరాలు నమోదు చేయ్యటం జరుగుతుందాని వ్యవసయాని లాభసాటిగా మార్చడమే లక్ష్యంగా ప్రభుత్వం పోలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించిందన్నారు ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఉపాధ్యక్షులు మనుగురు ప్రసాద్ సత్తిబాబు టిడిపి నాయకులు పంచాయితి అధ్యక్షులు ముర్ల సంతోష్ రంగరావు బోంజ్జిబాబు ఈశ్వరావు ఆర్టి కల్చర్ అసిస్టెంట్ మధన్ గ్రామస్తులు పాల్గోన్నారు .

# అనకాపల్లి పట్టణం లో ఆకట్టుకున్న ఐక్యత యాత్ర




**అనకాపల్లి రూరల్ నవంబర్ 4 మనసులో మాట:**భారత ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 జయంతి సందర్భంగా అనకాపల్లి పట్టణంలో మంగళవారం నిర్వహించిన ఐక్యత యాత్ర విజయవంతమైంది. కేంద్ర యువజన సర్వీసులు క్రీడల మంత్రిత్వ శాఖ లోని మై భారత్ నిర్వహించిన ఈ యాత్రను అనకాపల్లి లోక్ సభ సభ్యులు సీఎం రమేష్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ విజయ కృష్ణన్, ఎస్పీ గుల్తిన్ సింహ్, మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ, టిడిపి నాయకులు దాడి రత్నాకర్ తదితరులు ముఖ్య అతిథులుగా విచ్చేసారు. శారదా నది ఒడ్డున ప్రారంభమైన ఐక్యత యాత్ర నెహ్రూ చౌక్, మెయిన్ రోడ్డు, చిన్న నాలుగు రోడ్ల జంక్షన్, రింగ్ రోడ్డు, పార్క్ సెంటర్ మీదుగా సుంకరమెట్ట శ్రీ సూర్యనారాయణ స్వామి ఆలయం వరకు సాగింది. ఈ సందర్భంగా కోలాటాలు, వివిధ సాంస్కృత కార్యక్రమాలు ర్యాలీ ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి, విద్యార్థులతో ఐక్యతా ప్రతిజ్ఞ చేయించారు. మై భారత్ డిప్యూటీ డైరక్టర్ గొర్లి మహేశ్వరరావు స్వాగత ఉపన్యాసంలో ఐక్యత యాత్ర గురించి వివరించారు. ముఖ్య అతిథి ఎంపీ సీఎం రమేష్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్న ఐక్యతా యాత్ర అనకాపల్లి పట్టణంలో కూడా నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. స్వతంత్ర భారత తొలి ఉప ప్రధాని, హోం మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ సారధ్యంలో 565 సంస్థానాలు విలీనమయ్యాయని చెప్పారు. ఐక్యతకు స్ఫూర్తిగా నిలిచిన పటేల్ 150వ జయంతిని దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నారని తెలియజేశారు. స్కూల్ ఆఫ్ జర్నలిజం అండ్ కమ్యూనికేష్ నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్ ఇండియా ఛైర్మన్ నాగనబోయిన నాగేశ్వరావు, కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడా మంత్రిత్వ శాఖ నెహ్రూ యువ కేంద్రం రాష్ట్ర సలహా కమిటీ మాజీ సభ్యులు కాంద్రేగుల వెంకటరమణ, భాజపా జిల్లా అధ్యక్షుడు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు, ఐక్యత మార్చ్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ బొడ్డేడ నాగేశ్వరరావు, బిజెపి ప్రధాన కార్యదర్శి జి రత్న భారత్ ఉపాధ్యక్షులు పలక రవి అనకాపల్లి జిల్లా క్రీడా ప్రాధికారి అధికారి పూజారి శైలజ, వివిధ శాఖల అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు, ఎన్‌సీసీ క్యాడెట్లు, మై భారత్ వాలంటీర్లు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు. పట్టణంలోని వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్న ఈ యాత్రలో భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేస్తూ వారి దేశభక్తిని చాటుకున్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ ని స్మరించు కుంటూ సాగిన యాత్రలో జాతీయ పతాకాలు, ప్ల కార్డులను చేత పట్టుకొని నినాదాలతో యాత్ర సాగింది.

## ఆంధ్రప్రదేశ్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్-14 విద్యార్థులు ఎంపిక




**కె కోటపాడు, నవంబర్ 4 ( మనసులో మాట ):** ఆంధ్రప్రదేశ్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్–14 ఉమ్మడి విశాఖ జిల్లా బాల(60 మంది), బాలికల (60 మంది) వాలీబాల్ జిల్లాస్థాయి సెలక్షన్స్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు అనకాపల్లి జిల్లా ఎస్ జి టి సెక్రెటరీ కె.ఎం. నాయుడు సమక్షంలో వ్యాయాను ఉపాధ్యాయుల సెలక్షన్ కమిటి పర్యవేక్షణలో పాఠశాల ప్రదానోపాద్యాయులు వేచలపు నాగేశ్వరరావు. వ్యాయామ ఉపాద్యాయులు బుడ్డ కృష్ణ, %వాీజ% చైర్మన్ జామి ఉమాదేవి ఆద్వర్యంలో నిర్వహించి 12 మంది బాలికలు, 12 మంది బాలురు రాష్ట్రస్థాయికి ఎంపిక చేశారు . ఈ కార్యక్రమంలో దాతలు మరియు పెద్దలైన పాతవలస సర్పంచ్ జామి శ్రావణ్, సూదివలస ఎంపీటీసీ. వద్రి రామునాయుడు, మద్రివలస %వీూజ% కొటాన అశోక్ సూరిదేవుడు, సూదివలస సర్పంచ్, ఆదిరెడ్డి సన్యాసినాయుడు, గొట్లాం సర్పంచ్ గంతకర్ల గంగునాయుడు, మద్రివలస సర్పంచ్ పొంతపల్లి అప్పలనర్సమ్మ, శృంగవరం సర్పంచ్ సింగంపల్లి శ్రీనివాస్, మద్రివలస వాస్తవ్యులు ద్వారపూడి శ్రీను. శృంగవరం వాస్తవ్యులు కోటాన రాము, పాతవలస పంచాయితీ సెక్రెటరీ సూర్యమణి, మద్రివలస వాస్తవ్యులు కొల్లి అజయ్, బాగాది వాస్తవ్యులు గుమ్మడి సత్య శివ గణేష్ పాతవలస వాస్తవ్యులు మతల వాసు, గండి–ఈశ్వరరావు, జామి బుచ్చిరాజు మరియు పాఠశాల అనుబంద అన్ని గ్రామాల పెద్దలు,ప్రజలు పాల్గొన్నారు.

## జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెకుముకి పోటీలు



**నర్సీపట్నం నవంబర్ 4 (మనసులో మాట):**జనవిజ్ఞాన వేదిక చెకుముకి సైన్స్ సంబరాల్లో భాగంగా ఈరోజు జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో చెకుముకి మండల స్థాయి ప్రతిభా పాటవ పరీక్ష జరిగింది. ఈ పోటీలలో పాఠశాల స్థాయిలో గెలుపొందిన విద్యార్థులు 14 పాఠశాల నుండి 24 బృందాలుగా 72 మంది పాల్గొన్నారు.
ప్రభుత్వ పాఠశాలల నుండి ఎం.జె.పి స్కూల్ ప్రథమ స్థానంలోనూ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (మెయిన్) ద్వితీయ స్థానంలోనూ విజేతలుగా నిలిచారు. ప్రైవేట్ పాఠశాల నుండి అమరావతి స్కూల్ గెలుపొందారు.

## పుస్తక పఠనంతోనే లోకజ్ఞానం లభిస్తుంది: స్పీకర్ అయ్యన్నపాత్రుడు



**అనకాపల్లి రూరల్, నవంబర్ 4 మనసులో మాట:**ఆధునిక యుగంలో వేగవంతమైన జీవనశైలి కారణంగా ప్రజలు, ముఖ్యంగా యువత పుస్తక పఠనానికి దూరమవుతున్నారని ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ఆవేదన వ్యక్తం చేశారు. అనకాపల్లిలో ఎన్టీఆర్ స్టేడియం లో ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శనను ఆయన మంగళవారం సందర్శించారు. ఆయన వెంట మాజీ ఎమ్మెల్యే పిలా గోవింద సత్యనారాయణ, గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ల సురేంద్ర ఉన్నారు ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ, "ప్రస్తుతం అందరూ 'బిజీ లైఫ్' అంటూ గడుపుతున్నారు. కనీసం సొంత కుటుంబ సభ్యులతో, పిల్లలతో మాట్లాడటానికి కూడా సమయం దొరకడం లేదు. కానీ, తీరా చూస్తే అంత బిజీగా ఉన్నా అసలు పనేమీ ఉండదు," అని ఆయన చమత్కరించారు.
?పూర్వం రోజుల్లో తల్లులు పిల్లలకు అన్నం తినిపించడానికి 'చందమామ'ను చూపిస్తే, నేటి తరం తల్లులు 'సెల్ ఫోన్' చూపిస్తూ తినిపిస్తున్నారని ఆయన ప్రస్తుత పరిస్థితిని వివరించారు. ఈ సెల్ ఫోన్ సంస్కృతి వల్ల నేటి యువత లోకజ్ఞానం కొరవడుతోందని అన్నారు."మన ఉత్తరాంధ్ర ప్రాంతం ఎంతో మంది మహనీయులకు పుట్టినిల్లు. ఇక్కడే ఉన్న గురజాడ అప్పారావు , ఆదిభట్ల నారాయణదాసు , కోడి రామ్మూర్తి వంటి ఎందరో గొప్పవారి చరిత్ర, వారి సందేశాలు నేటి తరంలో ఎంతమందికి తెలుసు?" అని ఆయన ప్రశ్నించారు. రామాయణం, భారతం వంటి గొప్ప ఇతిహాసాల గురించి కేవలం పేర్లు తెలియడమే కాకుండా, వాటిలోని అసలైన నీతిని, సారాంశాన్ని ప్రతి ఒక్కరూ గ్రహించాలని సూచించారు.గతంలో తాను 1983లో ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు రాత్రిపూట రైలు ప్రయాణాల్లో పుస్తకాలు చదివేవాడినని, కానీ నేటి ఫ్లైట్ యుగంలో ఆ అవకాశం తగ్గిపోయిందని తన పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.గతంలో కేవలం హైదరాబాద్, విజయవాడ వంటి నగరాలకే పరిమితమైన పుస్తక ప్రదర్శనలను, నేడు అనకాపల్లికి తీసుకువచ్చిన నిర్వాహకులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. అనకాపల్లి ప్రాంత ప్రజలు, విద్యార్థులు, యువత ఈ గొప్ప అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, పుస్తకాలు చదివి జ్ఞానాన్ని పెంచుకోవాలని, తద్వారా సమాజానికి, దేశానికి ఉపయోగపడాలని ఆయన పిలుపునిచ్చారు.

## వైజాగ్ చెన్నై ఇండస్ట్రీయల్ కారిడార్ నిర్వాసితులను పూర్తి స్థాయిలో ఆదుకోవాలి



నక్కపల్లి మండలం వైజాగ్ చెన్నై ఇండస్ట్రీయల్ కారిడార్ నిర్వాసితులను పూర్తి స్థాయిలో స్థాయిలో ఆదుకో కుండా ఆర్సెలార్ మిట్టల్ నిప్పన్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు ఈనెల పద్నాలుగు, పదిహేను తేదీ లలో శంఖుస్థాపన ఎలా చేస్తారని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు, సిపిఎం మండల కార్యదర్శి ఎం.రాజేష్ ప్రశ్నించారు.మంగళవారం మూలపర్ర లో జరిగిన నిర్వాసితులుతో జరిగిన సమావేశంలో నాయకులు మాట్లాడుతూ అర్హత కలిగిన అందరికీ ప్యాకేజీ ఇవ్వాలని, వివాహం అయిన ఆడపిల్లలు కు భూ సేకరణ సందర్భంగా అధికారులు ఇచ్చిన హామీ మేరకు ప్యాకేజీ ఇవ్వాలి, మూలపర్ర, తుమ్మల పేట, తమ్మయ్యపేట గ్రామాలలో ఇళ్ళు కు వెంటనే నష్టపరిహారం చెల్లించాలి, నిర్వాసితులు అందరికీ ఆర్ కార్డు లు ఇవ్వాలని, వెంటనే స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ నిర్మాణం ప్రారంభించాలని డిమాండ్ చేశారు.
ప్రభుత్వానికి ఎంత తొందరగా ఆర్సెలార్ మిట్టల్ నిప్పన్ స్టీల్ ప్లాంట్ కు భూములు అప్పగించాలని ఆద్రుత తప్ప భూములు, ఇళ్ళు కోల్పోయి సర్వం త్యాగం చేసిన నిర్వాసితులను ఆదుకోవడానికి చర్యలు చేపట్టకపోవడం నిర్వాసితులను నిలువునా దగా చేయడమే అవుతుంది.
2013 భూ సేకరణ చట్టం ప్రకారం నిర్వాసితులకు పూర్తి స్థాయిలో పునరావాసం, పునర్నిర్మాణం పూర్తి స్థాయిలో పరిష్కారం చేయకుండా ఎటువంటి పనులు చేపట్టకోడదని తెలియజేస్తున్నా చట్టాన్ని ఎందుకు అమలు చేయరని ప్రశ్నించారు, చట్టాలను అమలు చేయాల్సిన ప్రభుత్వమే నిర్వాసితును మోసం చేయడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు.నిర్వాసితులను పూర్తి స్థాయిలో ఆదుకో కుండా ఎటువంటి పనులు చేపట్టి కూడదని తెలిపారు.ఈ కార్యక్రమంలో చంటమ్మ,భవానీ, కళావతి, లలితమ్మ, లక్ష్మి, ముసలమ్మ,అమ్మాజీ,రమణ, అప్పారావు, సురేష్ తదితరులు పాల్గొన్నారు

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక
తెలంగాణ
హైదరాబాద్ | రంగారెడ్డి | మహబూబ్ నగర్ | మెదక్ | నల్గొండ
నిజామాబాద్ | ఆదిలాబాద్ | కరీంనగర్ | వరంగల్ | ఖమ్మం
బుధవారం 5 నవంబర్ 2025


# చేవెళ్ల ఘటనపై హెచ్ఆర్సీ కేసు

**హైదరాబాద్, నవంబర్ 4 (మనసులో మాట):**

రంగారెడ్డి జిల్లా చేవెళ్లలో జరిగిన బస్సు ప్రమాద ఘటన ఎన్నో కుటుంబాల్లో విషాదాన్ని నింపింది. తమ వారిని కోల్పోయి కుటుంబసభ్యులు గుండెలవిసేలా రోదించారు. చేవెళ్ల బస్సు ప్రమాద ఘటనను రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ సుమోటోగా కేసు నమోదు చేసింది. మీడియా ఛానల్స్, పలు పత్రికల్లో వచ్చిన కథనాల ఆధారంగా కమిషన్ చర్యలు తీసుకుంది. ఈ సంఘటనపై డిసెంబర్ 15లోగా సమగ్ర నివేదిక సమర్పించాలని రోడ్లు రవాణా, భవనాల శాఖ, హోంశాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీలకు కమిషన్ ఆదేశాలు జారీ చేసింది. రంగారెడ్డి జిల్లా కలెక్టర్, ఆర్టీసీ ఎండీ, నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా హైదరాబాద్ రీజినల్ ఆఫీసర్ కు కూడా నివేదిక సమర్పించాలని హెచ్ఆర్సీ ఆదేశించింది. మరోవైపు చేవెళ్ల బస్సు ప్రమాదంపై పోలీసుల విచారణ కొనసాగుతోంది. ప్రమాదం జరిగిన స్థలాన్ని డీజీపీ శశిధర్ రెడ్డి, సీపీ అవినాష్ మహంతి, ఇతర పోలీస్ ఉన్నతాధికారులు పరిశీలించారు. కాగా... నిన్న(సోమవారం) తెల్లవారుజామున తాండూరు నుంచి హైదరాబాద్‌కు బయలుదేరిన ఆర్టీసీ బస్సు చేవెళ్ల మండలం మీర్జాగూడ వద్ద ఘోర రోడ్డు ప్రమాదానికి గురైంది. బస్సును కంకర లోడ్‌తో వెళ్తున్న లారీ బలంగా ఢీకొట్టింది. దీంతో లారీలో ఉన్న కంకర మొత్తం బస్సులో కుప్పగా పడిపోయింది. ఈ ప్రమాదంలో 19 మంది అక్కడికక్కడే మృతి చెందారు. మరో 34 మంది గాయపడటంతో వారిని స్థానిక ప్రభుత్వాస్పత్రికి తరలించారు. టిప్పర్ అతివేగం కారణంగానే ప్రమాదం జరిగిందని పోలీసులు నిర్ధారించారు.




# ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై ప్రభుత్వం కీలక నిర్ణయం

## సంస్కరణల అధ్యయనానికి కమిటీ

### కమిటీలో ప్రొఫెసర్లు కంచ ఐలయ్య, కోదండరాంలకు చోటు





**హైదరాబాద్, నవంబర్ 4 (మనసులో మాట):**

రాష్ట్రంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ విధానంలో మార్పులకు ప్రభుత్వం సంకల్పించింది. ఇందులో చాలా అవతకవకలతో పాటు, అక్రమాలు చోటుచేసుకుంటున్నాయన్న ఆరోపణల నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఫీజుల చెల్లింపుల్లో తీవ్ర జాప్యం చోటు చేసుకొంటున్న నేపథ్యంలో కాలేజీ యాజమాన్యాలు ఆందోళనకు దిగాయి. కాలేజీల బంద్ కొనసాగి స్తున్నాయి. ఈ క్రమంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు సంబంధించి సంస్కరణలపై కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రభుత్వం మంగళవారం ప్రకటించింది. అందుకు సంబంధించిన ఉత్తర్వులను జారీ చేసింది. స్పెషల్ చీఫ్ సెక్రటరీతో పాటు 15 మందితో ఈ కమిటీని నియమించింది. ఇక కాలేజీల నుంచి ఈ కమిటీలో ముగ్గురికి చోటు కల్పిస్తున్నట్లు జారీ చేసిన ఉత్తర్వుల్లో పేర్కొంది. అలాగే ఈ కమిటీలో ప్రొఫెసర్లు కంచ ఐలయ్య, కోదండరాంలకు చోటు కల్పించినట్లు స్పష్టం చేసింది. ఈ కమిటీ.. ఫీజు రీయింబర్స్‌మెంట్ పాలసీపై ప్రభుత్వానికి సూచనలు ఇవ్వనుంది. అలాగే ప్రత్యేక ట్రస్ట్ ద్వారా ఫీజు రీయింబర్స్‌మెంట్ సాధ్యాసాధ్యాలను ఈ కమిటీ పరిశీలిస్తుంది. మూడు నెలల్లో ఈ కమిటీ నివేదిక అందజేయాలని ప్రభుత్వం జారీ చేసిన జీవోలో స్పష్టంగా సూచించింది. అలాగే విద్యా సంస్థలు స్పష్టం చేసిన సూచనలపై సైతం అధ్యయనం చేయాలని ఈ సందర్భంగా కమిటీకి రాష్ట్ర ప్రభుత్వం సూచించింది. ఫీజు రీయింబర్స్‌మెంట్ విషయంలో ప్రైవేట్ కాలేజీల యాజమాన్యం, ప్రభుత్వానికి మధ్య దూరం బాగా పెరుగుతోంది. సమయానికి ప్రభుత్వం ఈ ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించకపోవడంతో.. కాలేజీ యాజమాన్యం తమ కళాశాలల బంద్‌కు పిలుపునిస్తుంది. ఆ క్రమంలో కాలేజీ యాజమాన్యంతో ప్రభుత్వం చర్చలు జరుపుతోంది. దీంతో వాయిదాల రూపంలో నగదు చెల్లిస్తామంటూ కాలేజీల యాజమాన్యానికి ప్రభుత్వం తెలుపుతోంది. అందుకు ఆ కాలేజీల యాజమాన్యం సానుకూలంగా స్పందించకుండా ఆందోళనలకు దిగింది.

# వ్యవసాయం మనజీవన విధానంలో భాగం

- 54 శాతం జనాభా వ్యవసాయంపై ఆధారపడి జీవనం
- దేశ జీడీపీలో 18 శాతం భాగస్వామ్యం కలిగి ఉంది
- 149 మిలియన్ టన్నుల ధాన్యం ఉత్పత్తితో ప్రపంచంలోనే తొలిస్థానం
- అగ్రి బిజినెస్ అవార్డుల ప్రదానంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



**హైదరాబాద్, నవంబర్ 4 (మనసులో మాట):**

దేశంలో ఎన్ని మార్పులు వచ్చినా.. వ్యవసాయం ఇప్పటికీ మన జీవన విధానంలో భాగమేనని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. దేశంలోని 54 శాతం జనాభా ఇప్పటికీ వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారని చెప్పుకొచ్చారు. వ్యవసాయ రంగం దేశ జీడీపీలో 18 శాతం భాగస్వామ్యం కలిగి ఉందని వివరించారు. అగ్రి బిజినెస్ అవార్డులు ఇవ్వడం ద్వారా భారతదేశ వ్యవసాయరంగానికి ఎనలేని సేవలు అందిస్తున్న రైతులకు, ఇన్నోవేటర్స్, అగ్రిప్రెన్యూర్స్‌ని గౌరవించు కోవడమేనని పేర్కొన్నారు. మంగళవారం హైదరాబాద్ పార్క్ హయత్ హోటల్‌లో అగ్రి బిజినెస్ అవార్డుల కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. రైతులు సుభిక్షంగా ఉంటేనే దేశం సుభిక్షంగా ఉంటుందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ బలంగా నమ్ముతారని నొక్కిచెప్పారు. అందుకే అనేక పథకాలు రైతులకు మేలు చేసేలా రూపొందించారని తెలిపారు. ఈ ఏడాది చైనాను దాటేసి 149 మిలియన్ టన్నుల ధాన్యం ఉత్పత్తితో భారతదేశం ప్రపంచంలోనే తొలిస్థానంలో నిలిచిందని ఉద్ఘాటించారు. 2014 నుంచి 2015 మధ్యలో పాల ఉత్పత్తి 63 శాతం పెరిగిందని చెప్పు కొచ్చారు. ఇప్పటికీ ప్రపంచంలోనే అత్యంత ఎక్కువ పాలు ఉత్పత్తి చేసే దేశంగా మనం నిలిచామని పేర్కొన్నారు. ఆత్మ నిర్భర భారత్ దిశగా దూసుకెళ్లేందుకు వ్యవసాయ రంగం కీలక పాత్ర పోషిస్తోందని ఉద్ఘాటించారు. పప్పు ధాన్యాల ఉత్పత్తిలో ప్రపంచలోనే తొలిస్థానంలో నిలిచామని వివరించారు. దేశంలో 26 మిలియన్ టన్నుల పప్పు ధాన్యాల ఉత్పత్తి జరుగుతోందని వెల్లడించారు. కరోనా సమయంలో ప్రపంచవ్యాప్తంగా సరఫరా విషయంలో ఎన్ని ఇబ్బందులు తలెత్తినా ఆహార ధాన్యాలు సరఫరా జరిగేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. వేరే దేశాలకు కూడా భారతదేశం నుంచి ఎగుమతి చేశామని వివరించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలో దేశంలోని 80 కోట్ల మందికి ఉచితంగా 5 కేజీల చొప్పున బియ్యం ఇస్తున్నామని తెలిపారు. పీఎం కిసాన్, పీఎం కృషి సించాయి యోజన వంటి అద్భుతమైన పథకాలను అమలు చేస్తున్నామని పేర్కొన్నారు కిషన్‌రెడ్డి. 2019లో పీఎం సమ్మాన్ నిధి యోజన ప్రారంభించినప్పటి నుంచి 11.8 కోట్ల మంది రైతులకు 21 విడతల్లో రూ.4 లక్షల కోట్ల నగదు రైతుల ఖాతాల్లో జమ చేశామని స్పష్టం చేశారు. ఈ పథకం ద్వారా చిన్న, మధ్య తరహా రైతులకు భరోసా దక్కిందని నొక్కిచెప్పారు. దళారుల ప్రమేయం లేకుండా రైతులు లబ్ది పొందుతున్నారని వివరించారు. 2014 నుంచి ఇప్పటివరకు వరి ధాన్యం కనీస మద్దతు ధర భారీగా పెంచామని వెల్లడించారు. జీఎస్టీ 2.0 ద్వారా రైతులకు ఉపయోగపడేలా ట్రాక్టర్లు, మెషీన్లపై భారీగా జీఎస్టీ తగ్గించామని ప్రకటించారు. జీఎస్టీ తగ్గించడంతో రైతులకు ఎంతో మేలు జరుగుతోందని చెప్పుకొచ్చారు. సాగు ఖర్చు కూడా భారీగా తగ్గి, రైతుల ఆదాయం మరింత పెరుగుతుందని తెలిపారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, డ్రోన్స్ వంటి అగ్రి టెక్నాలజీ ద్వారా వ్యవసాయ రంగాన్ని మరింతగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

# చిన్నారితో డ్యాన్స్ మాస్టర్ అసభ్య ప్రవర్తన

## పోలీసులకు ఫిర్యాదుతో పోక్సో చట్టం కింద కేసు

**హైదరాబాద్, నవంబర్ 4 (మనసులో మాట):**




నగరంలోని బోయిన్‌పల్లి పీఎస్ పరిధిలో దారుణం చోటు చేసుకుంది. ఓల్డ్ బోయిన్‌పల్లిలో సుబ్బు డాన్స్ స్టూడియో నిర్వాహకుడు జ్ఞానేశ్వర్ నాలుగేళ్ల చిన్నారితో అసభ్యంగా ప్రవర్తించాడు. గత రెండు నెలలుగా తన వద్ద డ్యాన్స్ నేర్చుకునేందుకు వస్తున్న బాలిక పట్ల స్టూడియోలో ఎవరూ లేని సమయంలో అసభ్యంగా ప్రవర్తించాడు. ఈ నేపథ్యంలో కొన్నాళ్లుగా డ్యాన్స్ స్కూల్‌కు వెళ్లనని మారాం చేస్తుండటంతో.. చిన్నారిని తల్లిదండ్రులు ప్రశ్నించగా అసలు విషయం బయటకువచ్చింది. జ్ఞానేశ్వర్.. స్టూడియోలో చిన్నారిపై లైంగిక వేధింపులకు గురి చేయడంతో పాటు అసభ్యంగా ప్రవర్తిస్తున్నట్లు తల్లిదండ్రులకు చెప్పడంతో వెంటనే బోయిన్‌పల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి.. నిందితుడిని అరెస్టు చేసినట్లు ఉత్తర మండల డీసీపీ రష్మీ పెరుమాళ్ తెలిపారు. జ్ఞానేశ్వర్‌ను రిమాండ్‌కు తరలించడంతోపాటు స్టూడియోను సీజ్ చేసినట్టు తెలిపారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ.. పాఠశాలలోనే చిన్నారులకు మంచి, చెడు స్పర్శలపై అవగాహన కల్పించాలన్నారు. ఇలాంటి డ్యాన్స్ స్టూడియోలకు పంపే ముందు జాగ్రత్తలు తీసుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు.

# తెలంగాణలో క్రీడా ప్రోత్సాహక విధానాలు

## బ్యాడ్మింటన్ పోటీలు ప్రారంభించిన మంత్రి వాకిటి



**హైదరాబాద్, నవంబర్ 4 (మనసులో మాట):**

తెలంగాణ ప్రభుత్వ క్రీడా ప్రోత్సాహక విధానాల వల్లనే పలు జాతీయ, అంతర్జాతీయ క్రీడా పోటీలకు హైదరాబాద్ వేదికగా మారుతోందని రాష్ట్ర క్రీడలు, యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో జరిగిన 'తెలంగాణ ఇండియా ఇంటర్నేషనల్ చాలెంజ్ 2025' బ్యాడ్మింటన్ పోటీలను మంత్రి శ్రీహరి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం క్రీడల ప్రోత్సాహక విధానాన్ని అమలు చేస్తోంది. దాని ఫలితంగా హైదరాబాద్ మాత్రమే కాకుండా తెలంగాణలోని పలు జిల్లాల్లో కూడా భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ క్రీడా టోర్నమెంట్లు నిర్వహించే ప్రణాళిక ఉందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ క్రీడల సలహాదారు ఏపీ జితేందర్ రెడ్డి మాట్లాడుతూ, హైదరాబాద్ బ్యాడ్మింటన్ క్రీడకు హబ్ లాంటిదే. దేశానికి అనేక బ్యాడ్మింటన్ ఛాంపియన్లను అందించిన ఘనత తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీకి దక్కిందని అన్నారు. స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి మాట్లాడుతూ, ఈ టోర్నమెంట్ విజయవంతంగా సాగేందుకు స్పోర్ట్స్ అథారిటీ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందని, గత రెండేళ్లలో అనేక మెగా ఈవెంట్లను విజయవంతంగా నిర్వహించిన ఘనత సంస్థకు దక్కిందని తెలిపారు. పద్మభూషణ్ పుల్లెల గోపీచంద్ మాట్లాడుతూ, ఈ టోర్నమెంట్ నిర్వహణలో స్పోర్ట్స్ అథారిటీ అందిస్తున్న సహకారం ప్రశంసనీయమని అన్నారు. కార్యక్రమంలో స్పోర్ట్స్ అథారిటీ ఎండీ డా. సోని బాలాదేవి, డిప్యూటీ డైరెక్టర్లు చంద్రారెడ్డి, రవీందర్, డా. రవితేజ, అనిత, సుజాత, పద్మావతి, స్పెషల్ ఆఫీసర్ భాష పి ఆర్. ఓ కాలేరు సురేష్ స్టేడియం అడ్మినిస్ట్రేటర్ కన్నం మధు, బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ ప్రతినిధులు యువిఎన్ బాబు, వంశీధర్, లక్ష్మణ్, కె. శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

# రేపటి నుంచి పార్టీ మారిన ఎమ్మెల్యేల వరుస విచారణ

## మరోమారు షెడ్యూల్ ప్రకటించిన స్పీకర్

**హైదరాబాద్, నవంబర్ 4 (మనసులో మాట):**



తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారిన పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసు విచారణలో మరో అడుగు పడింది. ఎల్లుండి నుండి ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసు విచారణ జరుగనుంది. ఈనెల 6 నుంచి ఈ కేసును స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ విచారించనున్నారు. పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై విచారణకు అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ షెడ్యూల్ ఇచ్చారు. గత ఎన్నికల్లో బీఆర్ఎస్ గుర్తుపై గెలిచిన పదిమంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరిన విషయం తెలిసింది. దీంతో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలను అనర్హులుగా ప్రకటించాలంటూ బీఆర్ఎస్ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. దీంతో మూడు నెలల్లోగా విచారించి నిర్ణయం వెల్లడించాలని సీజేఐ నేతృత్వంలోని ధర్మాసనం జూలై 31న తీర్పునిచ్చింది. ఈ నేపథ్యంలో నలుగురు ఎమ్మెల్యే విచారణను పూర్తిచేసిన స్పీకర్.. తాజాగా ఈ నెల 6 నుంచి మరో నలుగురు ఎమ్మెల్యేలు పోచారం శ్రీనివాస్ రెడ్డి, అరికెపూడి గాంధీ, తెల్లం వెంకట్రావు, డాక్టర్ సంజయ్ అనర్హతపై విచారణ చేపట్టనున్నారు. నవంబర్ 6న తెల్లం వెంకట్రావ్, సంజయ్ పిటిషన్లను విచారిస్తారు. ఈ నెల 7న పోచారం శ్రీనివాస్ రెడ్డి, అరికెపూడి గాంధీని విచారించనున్నారు. 12న తెల్లం వెంకట్రావ్, సంజయ్ పిటిషన్లపై రెండోసారి విచారణ కొనసాగనుంది.. 13న పోచారం, ఆరికెపూడి గాంధీల పిటిషన్లపై మరోసారి విచారణ నిర్వహిస్తారు. కాగా.. సుప్రీంకోర్టు ఇచ్చిన గడువు గత నెల 31న ముగిసిన విషయం తెలిసిందే. దీంతో నాలుగు రోజుల క్రితం ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై విచారణకు మరో రెండు నెలల గడువు ఇవ్వాలని శాసనసభ స్పీకర్ కార్యాలయం సుప్రీంకోర్టును కోరింది. నలుగురు ఎమ్మెల్యేల విచారణ మాత్రమే పూర్తయిందని.. అంతర్జాతీయ సదస్సులు ఉండటంతో గడువు సరిపోలేదని దేశ అత్యున్నత న్యాయస్థానానికి తెలిపింది. 6వ తేదీన భద్రాచలం నియోజకవర్గ ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్, జగిత్యాల నియోజకవర్గ ఎమ్మెల్యే సంజయ్ కుమార్ లను విచారించనున్నారు. 13న కామారెడ్డి ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి, ఖైరతాబాద్ ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ కేసు విచారించనున్నారు. ఇప్పటికే నలుగురు ఎమ్మెల్యేలను స్పీకర్ విచారించిన విషయం తెలిసిందే. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచిన 10 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరిన విషయం తెలిసిందే. ఈ మేరకు ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ నేతలు స్పీకర్‌కు ఫిర్యాదు చేశారు. స్పీకర్ నుంచి సరైన స్పందన రాకపోవడంతో హైకోర్టును ఆశ్రయించారు. అత్యున్నత న్యాయస్థానం నుంచి బీఆర్ఎస్‌కు సానుకూల తీర్పు రాకపోవడంతో సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. ఈ మేరకు విచారణ చేపట్టిన సర్వోన్నత న్యాయస్థానం.. ఈ వ్యవహారంపై మూడు నెలల్లోగా స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని జూలై 31న ఆదేశాలు జారీ చేసింది. కాగా, ఆ గడువు అక్టోబర్ 31తో ముగిసింది. దీంతో పార్టీ మారిన ఎమ్మెల్యేలను స్పీకర్ విచారించనున్నారు.

# ఐవీఎఫ్ కేంద్రాలపై జిల్లా ఆరోగ్యశాఖ ఆకస్మిక తనిఖీలు

- డాక్యుమెంట్లను క్షుణ్ణంగా పరిశీలించిన అధికారులు
- అల్ట్రాసౌండ్ యంత్రాల పనితీరు పరిశీలన
- క్వాలిఫైడ్ స్పెషలిస్టుల సర్టిఫికెట్లు వెరిఫై

**కరీంనగర్, నవంబర్ 4 (మనసులో మాట):**



ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ నేతృత్వంలో స్పెషల్ డ్రైవ్ టీమ్ సభ్యులు కరీంనగర్ పట్టణంలోని పలు ఇన్ విట్రో ఫెర్టిలైజేషన్ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీ సమయంలో ఐవీఎఫ్ కేంద్రాలలోని అల్ట్రా సౌండ్ యంత్రాల పనితీరును పరిశీలించారు. వారు నిర్వహిస్తున్న రిజిస్టర్లు, పేషెంట్ అనుమతి పత్రాలు, కేస్ రికార్డ్స్, ఇతర డాక్యుమెంట్లను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ముఖ్యంగా ఫామ్ ఎఫ్ పత్రాల నిర్వహణను ధృవీకరించారు. హాస్పిటల్ రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లతో పాటు, ప్రత్యేక వైద్య నిపుణులైన గైనకాలజిస్టు, ఆండ్రాలజిస్టులు, ఎమ్బ్రియాలజిస్టులు వంటి క్వాలిఫైడ్ స్పెషలిస్టుల ఒరిజినల్ సర్టిఫికెట్ను కూడా వెరిఫై చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ వెంకటరమణ మాట్లాడుతూ, గర్భస్థపూర్వ మరియు గర్భస్థ పిండ లింగ నిర్ధారణ (లింగ ఎంపిక నిషేధ చట్టం) చట్టం 1994, నిబంధనలు 1996 మరియు మెడికల్ టర్మినేషన్ ప్రెగ్నెన్సీ చట్టం, అలాగే అసిస్టెంట్ రిప్రొడక్టివ్ టెక్నిక్స్ మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించాలని ఐవీఎఫ్ కేంద్రాల నిర్వాహకులను హెచ్చరించారు. ఈ చట్టాలను ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారము చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ తనిఖీలు నిరంతరాయంగా కొనసాగుతాయని ఆయన పేర్కొన్నారు. ఈ తనిఖీ కార్యక్రమంలో పిఓ డిటిటి డాక్టర్ ఉమాశ్రీ, పిఓ ఎంహెచ్ఎన్ డాక్టర్ సనజవేరియా, డాటా ఎంట్రీ రమేష్, సూపర్వైజర్ సయ్యద్ సాబీర్ పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

## వరుస బస్సు ప్రమాదాలు
# కలవరపరుస్తున్నాయి

- రోడ్డు భద్రతపై రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే దృష్టి సారించాలి
- కేంద్ర మంత్రి బండి సంజయ్



**కరీంనగర్/హైదరాబాద్, నవంబర్ 4 (మనసులో మాట):**

రాష్ట్రంలో వరుసగా జరుగుతున్న బస్సు ప్రమాదాలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని, ముఖ్యంగా రోడ్డు భద్రతా ప్రమాణాలను మెరుగుపరచాల్సిన అవసరం ఎంతైనా ఉందని కేంద్ర మంత్రి బండి సంజయ్ అభిప్రాయపడ్డారు. మంగళవారం తెల్లవారుజామున కరీంనగర్ జిల్లా, తిమ్మాపూర్ మండలం, రేణికుంట బ్రిడ్జి వద్ద జరిగిన బస్సు-ట్రాక్టర్ ప్రమాదంపై ఆయన తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ప్రమాద ఘటన గురించి తెలిసిన వెంటనే జిల్లా కలెక్టర్ శ్రీమతి ప్రమేల సత్పత్తితో పాటు ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు, పోలీస్ అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు.

**క్షతగాత్రులకు మెరుగైన చికిత్సకు ఆదేశం**

క్షతగాత్రులకు అత్యుత్తమ చికిత్స అందించాలని, అవసరమైతే మెరుగైన వైద్యం కోసం వారిని తక్షణమే హైదరాబాద్‌కు తరలించాలని అధికారులకు కేంద్రమంత్రి స్పష్టం చేశారు. ఈ విషయంలో ఎలాంటి సహాయం అవసరమైనా అందించడానికి కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని, తన వంతుగా పూర్తి సహకారాన్ని అందిస్తామని ఆయన వెల్లడించారు. ఈ ప్రమాదంలో మెట్‌పల్లి డిపోకు చెందిన బస్సులో ప్రయాణిస్తున్న 15 మంది గాయపడినట్లు తెలిపారు. గాయపడిన వారందరూ త్వరగా కోలుకోవాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు కేంద్ర మంత్రి బండి సంజయ్ పేర్కొన్నారు.

**రాష్ట్ర ప్రభుత్వానికి సూచన**

వరుస ప్రమాదాల నేపథ్యంలో ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి కీలక సూచన చేశారు. "ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం రోడ్డు భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలి," అని ఆయన అన్నారు. ప్రజలకు రోడ్డు భద్రతా నియమాలు, ట్రాఫిక్ నిబంధనలపై పూర్తి అవగాహన కల్పించేందుకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహించాల్సిన అవసరం ఉందని ఆయన నొక్కి చెప్పారు. రోడ్డు ప్రమాదాలను నివారించడానికి పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.



## రేణిగుంట బస్సు ప్రమాదం
# కలచివేసింది

- క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందిస్తాం
- మంత్రి పొన్నం ప్రభాకర్

**కరీంనగర్, నవంబర్ 4 (మనసులో మాట):**

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం రేణిగుంట బ్రిడ్జి వద్ద ఈ తెల్లవారుజామున జరిగిన బస్సు ప్రమాదం పట్ల రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. హైదరాబాద్ నుండి కరీంనగర్ వైపు వస్తున్న మెట్‌పల్లి డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ప్రమాదానికి గురైన ఘటన తనను తీవ్రంగా కలచివేసిందని ఆయన అన్నారు. ఈ దుర్ఘటన గురించి తెలిసిన వెంటనే తాను తక్షణమే స్పందించానని తెలిపారు.

**ఆర్టీసీ అధికారులకు తక్షణ ఆదేశాలు**

ప్రమాదం జరిగిన వెంటనే ఆర్టీసీ అధికారులు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. తాను వెంటనే జిల్లా కలెక్టర్‌తో స్వయంగా మాట్లాడానని, ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులకు ఎలాంటి లోపం లేకుండా నాణ్యమైన వైద్యం అందించాలని స్పష్టంగా ఆదేశించినట్లు తెలిపారు. అవసరమైన వారికి మెరుగైన చికిత్స కోసం అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను కోరారు. బస్సులో ప్రయాణిస్తున్న వారందరూ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించిన మంత్రి, ఈ రకమైన ప్రమాదాలు పునరావృతం కాకుండా ఉండేందుకు ఆర్టీసీ అధికారులు, రవాణా శాఖాధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

## కేసీఆర్ ఫాం హౌస్ నుండే రావడం లేదు

మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



**జూబ్లీహిల్స్, నవంబర్ 4 (మనసులో మాట):**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ భారీ మెజారిటీతో గెలవబోతుందని రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా రహ్మత్ నగర్ డివిజన్‌లోని పీజేఆర్ టెంపుల్ వద్ద కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు మద్దతుగా ఆయన ప్రచారం నిర్వహించారు. పేదల మేలు కోరే కాంగ్రెస్ హస్తం గుర్తుపై ఓటు వేసి నవీన్ యాదవ్‌ను గెలిపించాలని ఆయన జూబ్లీహిల్స్ ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మీడియాతో మాట్లాడుతూ... బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. "రెండేళ్లలో కేసీఆర్ మళ్లీ వస్తారు" అనే కేటీఆర్ మాటలు అర్థరహితమని కొట్టిపారేశారు. "కేసీఆర్ ఇప్పుడు ఫాం హౌస్ నుండే వస్తలేడు. అలాంటిది మళ్లీ అధికారంలోకి ఎలా వస్తాడు?" అని ఆయన వ్యంగ్యంగా ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం మూడు సంవత్సరాలు కాకుండా, రాబోయే పూర్తి ఐదేళ్లు... ఆ తర్వాత కూడా సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోనే ప్రజా ప్రభుత్వం ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తూ... బీఆర్ఎస్ వాళ్లు కమీషన్ల కోసం రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని ఆరోపించారు. కేవలం కమిషన్ల కోసమే కాళేశ్వరం ప్రాజెక్టును పూర్తి చేసి, కూలగొట్టారని విమర్శించారు. కాళేశ్వరం లాంటి ప్రాజెక్టులు తప్ప, ఎస్ఎల్‌బీసీ లాంటి మిగతా ప్రాజెక్టులు ఆగిపోయాయని మంత్రి అన్నారు. పేరుకు జూబ్లీహిల్స్ అయినప్పటికీ ఇక్కడ ఎక్కువగా పేద ప్రజలే నివసిస్తున్నారని, వారందరికీ అభివృద్ధి ఫలాలు అందేలా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని మంత్రి హామీ ఇచ్చారు. ప్రజలు, బుద్ధిజీవులు, మేధావులు ఆలోచించాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటేనే కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రానికి మేలు జరుగుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. పేదల సంక్షేమం కోసం పనిచేసే కాంగ్రెస్ పార్టీనే ప్రజలు ఆదరిస్తారని, జూబ్లీహిల్స్ ప్రజల ఆశీర్వాదంతో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజారిటీతో గెలవబోతున్నారని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఈ ప్రచారంలో మంత్రి వెంట ఎమ్మెల్యేలు బాలు నాయక్, వేముల వీరేశం, పలువురు కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

## ఆందోళన కలిగిస్తున్న
# వరుస ప్రమాదాలు

పలు కుటుంబాల్లో తీరని విషాదాలు

**హైదరాబాద్, నవంబర్ 4 (మనసులో మాట):**

ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులు ప్రమాదాలకు కేరాఫ్‌గా మారుతున్నాయి. గత వారం కర్నూలు జిల్లాలో వేమురి కావేరి బస్సు ప్రమాదంలో 19 మంది సజీవ దహనమైన విషయం తెలిసిందే. తాజాగా మంగళవారం తెల్లవారుజామున మూడు ట్రావెల్స్ బస్సులు ప్రమాదాలకు గురయ్యాయి. నల్లగొండ జిల్లా వేములపల్లి మండలం బుగ్గబావిగూడెం వద్ద అద్దంకి-నార్కట్‌పల్లి హైవేపై వేగంగా వచ్చిన ప్రైవేట్ ట్రావెల్ బస్సు అదుపుతప్పి ముందువెళ్తున్న ట్రాక్టర్‌ను వెనుక నుంచి ఢీ కొట్టింది. దీంతో ట్రాక్టర్ రోడ్డుపై బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ట్రాక్టర్‌లో ప్రయాణిస్తున్న నలుగురికి గాయాల య్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను మిర్యాలగూడ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. ఆంధ్రప్రదేశ్‌లోని సత్యసాయి జిల్లా చెన్నే కొత్తపల్లి మండలం దామరాజు పల్లి దగ్గర జబ్బార్ ట్రావెల్స్ బస్సు ఓ ట్రక్కును ఢీ కొట్టింది. ఈ ఘటనలో బెంగుళూరుకు చెందిన ఓ మహిళ మరణించగా మరో 8 మంది గాయపడ్డారు. ఈ బస్సు బెంగళూరు నుంచి హైదరాబాద్ వస్తోంది. మృతురాలు బెంగళూరుకు చెందిన వారిగా గుర్తించారు. మరోవైపు.. ఏలూరు జిల్లా లింగపాలెం మండలం జూబ్లీనగర్‌లో భారతి ట్రావెల్స్‌కి చెందిన బస్సు బోల్తా పడింది. ఈ ప్రమాదం లో ఒకరు మృతి చెందారు. పది మందికి గాయాలయ్యాయి. ఆయా ఘటనలపై కేసు నమోదుచేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఇకపోతే సోమవారం తెల్లవారు జామున చేవెళ్లలో జరిగిన ప్రమాదంలో 19మంది దుర్మరణం చెందారు. చేవెళ్లలో తెల్లవారక ముందే బస్సెక్కిన 19 మంది ప్ర యాణికుల బతుకులు తెల్లారేలోగా కానరానిలోకాలకు మరలిపోయాయి. గమ్యస్థానాలకు చేరుకోక ముందే తమ వారికి దూరమయ్యా రు. క్షేమంగా వెళ్లొచ్చని ఆర్టీసీ బస్సు ఎక్కిన వారికి కంకర టిప్పర్ రూపంలో మృత్యుశకటం ఎదురొచ్చి ప్రాణాలనే బలి తీసుకున్నది. నిద్రలో ఉన్నవారు కొందరు శాశ్వత నిద్రలోకి జారిపోయారు. కర్నూలు జిల్లా చిన్నటేకూరు సమీపంలో ట్రావెల్స్ బస్సు అగ్నిప్రమాదానికి గురై 19 మంది సజీవ దహన మైన ఘటనను మరువకముందే రంగారెడ్డి జిల్లా చేవెళ్ల సమీపంలోని మిర్జాగూడ గేట్ వద్ద సోమవారం తెల్లవారుజామున మరో ఘోర రోడ్డు ప్రమా దం జరిగింది. ఈ దుర్ఘటనలో టిప్పర్, బస్సు డ్రైవర్లు ఇద్దరు సహా 19 మంది దుర్మరణం పాలయ్యారు. తాండూరు నుంచి హైదరాబాద్ వైపు వస్తున్న ఆర్టీసీ బస్సును అతివేగంగా వచ్చిన కంకర టిప్పర్ బలంగా ఢీకొనడంతో ఈ ఘటన చోటుచేసుకున్నది. హైదరాబాద్- బీజాపూర్ హైవేపై చేవెళ్ల నుంచి వికారాబాద్‌కు కంకర లోడ్‌తో వెళ్తున్న టిప్పర్ (టీజీ 06టీ3879) వాహనం ఎదురుగా అతి వేగంగా వచ్చి ఆర్టీసీ బస్సును ఢీకొట్టి, దానిపై పూర్తిగా ఒరిగిపోయింది. దానిలో ఉన్న కంకరమొత్తం బస్సులోకి జా రింది. దీంతో ఆర్టీసీ బస్సు కుడివైపున 8 వరుసల సీట్లు పూర్తిగా నుజ్జునుజ్జయ్యాయి. ఆ సీట్లలో కూర్చున్న కొందరు ప్రయాణికులు బలమైన గాయాలతో మరణించగా, మరికొందరు కంకరలో కూరుకుపోయి ఊపిరాడక విలవిల్లాడుతూ చనిపోయారు.





## ట్రాక్టర్‌ను ఢీకొన్న ట్రావెల్ బస్సు

### రోడ్డుకు అడ్డంగా పడ్డ ట్రాక్టర్..నలుగురికి గాయాలు

**నల్లగొండ, నవంబర్ 4 (మనసులో మాట):**

చేవెళ్లలో ఘోర బస్సు ప్రమాద ఘటన మరవక ముందే మరో యాక్సిడెంట్ జరిగింది. నల్లగొండ జిల్లా వేములపల్లి మండలం బుగ్గబావిగూడెం వద్ద అద్దంకి-నార్కట్‌పల్లి హైవేపై వేగంగా వచ్చిన ప్రైవేట్ ట్రావెల్ బస్సు అదుపుతప్పి ముందువెళ్తున్న ట్రాక్టర్‌ను వెనుక నుంచి ఢీ కొట్టింది. దీంతో ట్రాక్టర్ రోడ్డుపై బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ట్రాక్టర్‌లో ప్రయాణిస్తున్న నలుగురు కూలీలు గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను మిర్యాలగూడ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. ట్రావెల్స్ బస్సు ఆంధ్రప్రదేశ్ లోని కావలి నుంచి హైదరాబాద్‌కు వెళ్తుండగా ప్రమాదం జరిగిందని తెలిపారు. తెల్లవారుజామున 3 గంటల సమయంలో ఈ ఘటన జరిగిందన్నారు. ప్రమాద సమయంలో బస్సులో 45 మంది ప్రయాణికులు ఉన్నారని చెప్పారు. ఎవరికీ ప్రాణాపాయం లేకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## బస్సు ప్రమాద మృతుల కుటుంబాలకు
# మంత్రి పొన్నం పరామర్శ



**హైదరాబాద్, నవంబర్ 4 (మనసులో మాట):**

రంగారెడ్డి జిల్లా చేవెళ్ళ మండలం మీర్జాగూడ సమీపంలో జరిగిన ఘోర బస్సు ప్రమాదంలో మృతి చెందిన బోరబండ బ్రహ్మ శంకర్ నగర్ కు చెందిన అత్తా కోడళ్ళు గంగుల గున్నమ్మ, గంగుల కల్పనల కుటుంబాలను రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పరామర్శించారు. గున్నమ్మ, కల్పనల నివాసానికి వెళ్లిన మంత్రి పొన్నం ప్రభాకర్, వారి చిత్రపటాలకు నివాళులు అర్పించారు. శోకసంద్రంలో మునిగిన కుటుంబ సభ్యులను ఆయన ఓదార్చి, ప్రగాఢ సాన-ుభూతి తెలిపారు. ప్రభుత్వం వారి కుటుంబానికి అండగా ఉంటుందని ఈ సందర్భంగా మంత్రి హామీ ఇచ్చారు. కాగా, ఈ ప్రమాదంలో మృతి చెందినవారికి ప్రభుత్వం ఇప్పటికే రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా (ఆర్టీసీ ద్వారా అదనంగా రూ.2 లక్షలు) మరియు గాయపడిన వారికి రూ.2 లక్షల పరిహారం ప్రకటించిన విషయం తెలిసిందే. మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ ప్రమాద ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసి, విచారణకు ఆదేశించారు. అలాగే, రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై రవాణా శాఖ అధికారులతో ఉన్నతస్థాయి సమావేశం కూడా నిర్వహించారు.

## మీర్జాగూడ మృతులకు
# కొవ్వొత్తులతో నివాళులు



**కొడంగల్, నవంబర్ 4 (మనసులో మాట):**

బీజాపూర్-హైదరాబాద్ జాతీయ రహదారిపై మీర్జాగూడ దగ్గర జరిగిన బస్సు-టిప్పర్ ఘటనలో మృతిచెందిన వారికి కెడిపి జేఏసీ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల తో నివాళులర్పించారు. చనిపోయిన వారి పవిత్ర ఆత్మలకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ఇవ్వాలని ఆకాంక్షించారు. మృతుల కుటుంబ సభ్యులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూ.50 లక్షలు ఎక్స్ గ్రేషియా ప్రకటించి, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలన్నారు. ఈకార్యక్రమంలో కెడిపి జెఏసి నాయకులు గంటి సురేష్, ఎర్రన్ పల్లి శ్రీనివాస్, పవన్ కుమార్ లాహోటి, షాకిర్, యు.రమేష్ బాబు, భీమరాజు, సూర్య నాయక్, మాసాని వెంకటయ్య, ప్రవీణ్ కుమార్, రమేష్, అన్నారం సాయిలు, వెంకటయ్య, చిన్నయ్య, మహేష్, పాల్గొన్నారు.

# టిప్పర్ వేగంతోనే బస్సుకు ప్రమాదం

- డ్రైవర్ నిర్లక్ష్యమే ప్రమాదానికి కారణం
- చేవెళ్ల రోడ్డు ప్రమాదస్థలిని సందర్శించిన డీజీపీజి
- దర్యాప్తులో పూర్తి వివరాలు తెలుస్తాయని వెల్లడి



**హైదరాబాద్, నవంబర్ 4 (మనసులో మాట):**

రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం మిర్జా గూడ వద్ద జరిగిన బస్సు ప్రమాదంపై పోలీసుల దర్యాప్తులో అన్ని విషయాలు వెల్లడవుతాయని తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ బస్సు ప్రమాదం జరిగిన ప్రదేశాన్ని మంగళవారం ఆయన పరిశీలించారు. అనంతరం డీజీపీ శివధర్ రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. టిప్పర్ అతివేగంగా వచ్చి ఆర్టీసీ బస్సును ఢీ కొనడంతో ఈ ప్రమాదం జరిగిందన్నారు. ప్రమాదం జరిగిన తీరు చూస్తే టిప్పర్ డ్రైవర్ నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుందని డీజీపీ శివధర్ రెడ్డి పేర్కొన్నారు. ఇక రోడ్డు ప్రమాదానికి గురైన టిప్పర్ కండిషన్‌ను మెకానిక్ ద్వారా పరిశీలిస్తున్నా మన్నారు. దాదాపు 40 మీటర్లు టిప్పర్ లాక్కెళ్లడంతో ఈ ప్రమాద తీవ్రత పెరిగిందని వివరించారు. ఈ ప్రమాద సమయంలో ఆర్టీసీ బస్సులో రైట్ సైడ్ కూర్చున్న వారు చాలా మంది తమ ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. అయితే రోడ్డు మలుపు ఉంది కానీ.. అది యాక్సిడెంట్ అయ్యేంత తీవ్రంగా లేదన్నారు. ఈ ప్రమాదంలో గాయపడిన టిప్పర్ లారీ ఓనర్ లక్ష్మణ్ నాయక్ ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాలను ప్రభుత్వ పరంగా చూడకూడదని.. ఇది అందరి బాధ్యతగా చూడాల్సి ఉందని ఈ సందర్భంగా ఆయన అభిప్రాయపడ్డారు. రోడ్డు ప్రమాదాలు పెద్ద సమస్యగా మారిందంటూ ఆందోళన వ్యక్తం చేశారు. చాలా మంది ప్రయాణికులు రోడ్డు ప్రమాదాల కారణంగానే మరణిస్తున్నారని గుర్తు చేశారు. రోడ్డు మీద డ్రైవ్ చేసే వారు డిఫెన్స్ కండిషన్‌ను అంచనా వేసుకొని డ్రైవ్ చేయాల్సి ఉందన్నారు. రోడ్డు ప్రమాదాలపై వచ్చే నెల నుంచి అవగాహనా కార్యక్రమాలు చేపడుతున్నట్లు ప్రకటించారు. ఈ ప్రమాదాన్ని చేవెళ్ల ఏసీపీ విచారణ అధికారగా దర్యాప్తు చేస్తున్నారని తెలిపారు. ఈ ప్రమాదానికి సంబంధించిన అన్ని వివరాలు త్వరలో వెల్లడిస్తామని డీజీపీ శివధర్ రెడ్డి వెల్లడించారు.

# అకాల వర్షం.. తీరని నష్టం

- ఉమ్మడి వరంగల్ తోపాటు పలు జిల్లాల్లో మరోసారి భారీ వర్షం
- తడిసిన పత్తి, ధాన్యం
- ఆందోళనలో అన్నదాతలు
- హైదరాబాద్‌లోనూ వానలు



**హైదరాబాద్/వరంగల్, నవంబర్ 4 (మనసులో మాట):**

ఉమ్మడి వరంగల్ జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఉరుములతో వర్షాలు దంచికొట్టాయి. మంగళవారం ఉదయం నుంచి కుండపోత వానలు కురిశాయి. వరంగల్ నగరంలో ఒక్కసారిగా వాతావరణం మారింది. ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. సుమారు అరగంట పాటు కురిసిన కుండపోత వర్షానికి నగర రహదారులు చెరువులను తలపించాయి. దీంతో పలు చోట్ల ట్రాఫిక్ జామ్ అయింది. వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. వర్షానికి ఎనుమాముల మార్కెట్‌లో పత్తి, మొక్కజొన్న తడిసిపోయింది. దీంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల ఏర్పడ్డ 'మొంథా' తుపాను



ముంపు నుంచి ఇంకా వరంగల్, హనుమకొండ, కాజీపేట ప్రాంతాలు పూర్తిగా తేరుకోలేదు. మరోసారి వర్షాలు కురవడంతో లోతట్టుప్రాంత ప్రజల్లో ముంపు భయం నెలకొంది. వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట, రంగారెడ్డి, మహబూబ్ నగర్, వనపర్తి, నాగర్ కర్నూల్, నారాయణపేట, గద్వాల్, మేడ్చల్ – మల్కాజిగిరి, యాదాద్రి – భోంగీర్ వంటి పశ్చిమ, మధ్య, దక్షిణ తెలంగాణలో అక్కడక్కడా ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు పడుతాయని తెలంగాణ వెదర్ మ్యాన్ అంచనా వేశారు. రాజన్న సిరిసిల్ల, నల్గొండ, సూర్యాపేట, ఖమ్మం, మహబూబాబాద్, హన్మకొండ, వరంగల్, జనగాం జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉందని పేర్కొన్నారు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మేయర్ గుండు సుధారాణి, స్థానిక కార్పొరేటర్, సంబంధిత అధికారులతో కలిసి జీడబ్ల్యూఎంసీ పరిధిలోని 11వ డివిజన్ పోతన నగర్‌లో క్షేత్ర స్థాయి పర్యటన నిర్వహించారు. నాళాల భౌతిక స్థితి పరిశీలించి, వరద నీరు నిల్వ ఉండకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా నిరంతర పర్యవేక్షణ కొనసాగించాల సూచించారు. ఇదిలావుంటే హైదరాబాద్‌లో మధ్యాహ్నం ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది. పలుచోట్ల జల్లులు కురిసాయి. రాష్ట్రంలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కుస్తాయనివాతావరణ శాఖ తెలిపింది. ఉమ్మడి హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్, మెదక్, నిజామాబాద్, నిర్మల్ జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని వెల్లడించింది. ఇప్పటికే ఉమ్మడి వరంగల్, నల్లగొండతోపాటు పలు జిల్లాల్లో భారీ వాన కురుస్తున్నది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఉదయం భారీ వర్షం పడింది. సుమారు అరగంటపాటు ఈదురు గాలులతో కూడిన వాన కుండపోతగా కురిసింది. దీంతో రహదారులు జలమయమయ్యాయి. ఇక నల్లగొండ జిల్లాలో భారీ వర్షం కురుస్తున్నది. అరేబియా సముద్రం నుంచి తెలంగాణ వైపు తేమ గాలులు వీస్తున్నాయి. దీంతో రాష్ట్రంలో సాధారణం కంటే 2 నుంచి 3 డిగ్రీలు అధికంగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. గురువారం నుంచి పొడి వాతావరణం కొనసాగే అవకాశం ఉందని తెలిపింది.



## ప్రభుత్వ పెన్షనర్ల సంఘం అధ్యక్షుడిగా మోహన్ శర్మ

**మంథని నవంబర్ 4 (మనసులో మాట):**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు జీవన్ రాజు ఆదేశాల మేరకు మంథని మండల పెన్షనర్ల సంఘం అధ్యక్షుడిగా మంగళవారం అవధాని మోహన్ శర్మను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారి నరసింహారావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం మంథని మండల అధ్యక్షుడిగా అవధాని మోహన్ శర్మ, ప్రధాన కార్యదర్శిగా చందుపట్ల సుధాకర్ రెడ్డి, ఆర్థిక కార్యదర్శిగా మారుపాక సత్యనారాయణ, అసోసియేట్ ప్రెసిడెంట్ గా పోలోజు సత్యనారాయణ, ఉపాధ్యక్షులుగా ఎరుకల పోశం, కొండేల శ్యామల మారుతి, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా కుక్కడపు రామయ్య, రామడుగు శైలజ, పబ్లిక్ సెక్రటరీగా ఖాజా మొయినుద్దీన్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు ఎన్నికల అధికారి నరసింహారావు తెలిపారు.

## అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ లో ముందస్తు కార్తీక పౌర్ణమి వేడుకలు



**కరీంనగర్, నవంబర్ 4 (మనసులో మాట):**

కార్తీక మాసం అత్యంత పవిత్రమైనదని, సకల శుభాలకు గొప్ప మాసమని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు. స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్‌లో కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని ముందస్తుగా నిర్వహించిన వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.ప్రారంభానికి ముందు, డా. నరేందర్ రెడ్డి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన దీపాలను వెలిగించి, శివుని చిత్రపటానికి పూలమాల వేసి కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పవిత్రమైన కార్తీక మాసంలో నిర్వహించే పూజలు, వ్రతాల వలన పాపాల నుండి విముక్తి పొందడమే కాకుండా అష్టైశ్వర్యాలు, ఆయురారోగ్యాలు సిద్ధిస్తాయని పురాణాలు, వేదాల ద్వారా తెలుస్తోందని అన్నారు. ఈ ఆచారం నేటికీ చాలా ప్రదేశాలలో పాటించడం గొప్ప విషయమని కొనియాడారు. ఈ మాసంలో ప్రతి దినం పవిత్రమైనదని, ప్రతిరోజు కార్తీక పురాణాన్ని పారాయణం చేయడం సాంప్రదాయంగా కొనసాగుతోందని తెలిపారు. ముఖ్యంగా ఈ మాసంలో చేసే దీపారాధన వలన సకల శుభాలు కలుగుతాయని, అనుకున్న కార్యాలు విజయవంతమవుతాయని డా. నరేందర్ రెడ్డి చెప్పారు. వేడుకల సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆలోచింపజేశాయి. పాఠశాల ప్రాంగణాన్ని వివిధ రకాల పూలతో చక్కగా అలంకరించి పండుగ శోభను రెట్టింపు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గవర్నర్ పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు

- కలెక్టర్ పమేలా సత్పతి




**కరీంనగర్, నవంబర్ 4 (మనసులో మాట):**

ఈనెల 7న రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ శాతవాహన యూనివర్సిటీ స్నాతకోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరుకానున్న నేపథ్యంలో అవసరమైన పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ పమేలా సత్పతి.. అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీకిరణ్, నగర పాలిక కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, పోలీసు, వైద్య, విద్యుత్ శాఖ తదితర శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గవర్నర్ పర్యటనలో ప్రోటోకాల్ పాటిస్తూ ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా బందోబస్తు కార్యక్రమాలకు సమయపాలన పాటించాలని అధికారులకు సూచించారు. విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని విద్యుత్ శాఖ



అధికారులను మెడికల్ టీం, 108,104 ,ప్రత్యేక డాక్టర్ల బృందం ఏర్పాటు చూడాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని, అలాగే డయాస్ ఇతర ఏర్పాట్లు ఆర్అండ్ బీ అధికారులు చూడాలని , తాగునీరు, శానిటేషన్, ఫాగింగ్ వంటి ఏర్పాట్లు చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు . ఈ సందర్భంగా ఏర్పాటు చేసే స్టాళ్లు, సాంస్కృతిక కార్యక్రమాల గురించి పలు సూచనలు చేశారు. యూనివర్సిటీలో పూర్తిస్థాయిలో భద్రత ఉంటుందని.. ఐడెంటిటీ కార్డులు ఉన్నవారిని మాత్రమే లోని కి అనుమతి ఇస్తామని.. గేటు వద్ద తనిఖీ కోసం యూనివర్సిటీ తరఫున సిబ్బందిని ఏర్పాటు చేయాలని కోరారు. గవర్నర్ కార్యక్రమానికి హాజరయ్యే వారి పేర్ల జాబితాను ముందే సమర్పించాలన్నారు. యూనివర్సిటీ వీసీ ఉమేష్ కుమార్ మాట్లాడుతూ ఈనెల 7న ఉదయం శాతవాహన యూనివర్సిటీ స్నాతకోత్సవంలో ముఖ్య అతిథిగా గవర్నర్ పాల్గొంటారన్నారు. ఉదయం 10 గంటల వరకు చేరుకుంటారన్నారు. మరో అతిథి ప్రొఫెసర్ బీ.జే రావు హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులకు గోల్డ్ మెడల్, పీహెచ్ డీ పట్టాలు ప్రదానం చేస్తారన్నారు. అనంతరం గవర్నర్ ప్రసంగం ఉంటుందన్నారు. పలు కార్యక్రమాల అనంతరం సెమినార్ హాల్ ప్రారంభిస్తారన్నారు. కార్యక్రమం సవ్యంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు. సమావేశంలో డీఆర్ఓ వెంకటేశ్వర్లు, ఆర్డీవో మహేశ్వర్, డిసిపి వెంకటరామిరెడ్డి, ఏసీపీలు పోలీసు, వైద్య, విద్య , రెవెన్యూ, మున్సిపల్, విద్యుత్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## యథావిధిగా జేఎన్‌టీయూ ఫార్మసీ పరీక్షలు




**హైదరాబాద్, నవంబర్ 4 (మనసులో మాట):**

ఫీజు రియింబర్స్‌మెంట్ నిధుల కోసం ప్రయివేటు కాలేజీల యాజమాన్యాలు చేపట్టిన బంద్ నేపథ్యంలో హైదరాబాద్‌లోని జవహర్ లాల్ నెహ్రూ టెక్నాలజీకల్ యూనివర్సిటీ కీలక ప్రకటన చేసింది. మంగళవారం నుంచి ప్రారంభం కావాల్సిన బీ ఫార్మసీ ఫస్టియర్ పరీక్షలు షెడ్యూల్ ప్రకారం జరుగుతాయని వీసీ కే వెంకటేశ్వర్ రావు ప్రకటించారు. ఉదయం ప్రారంభం కావాల్సిన ఎగ్జామ్స్ కొనసాగుతున్నాయని తెలిపారు. తదుపరి ఎగ్జామ్స్ కూడా నిర్వహిస్తామన్నారు. రూ. 10 వేల కోట్ల ఫీజు రియింబర్స్‌మెంట్ బకాయిలు ఉండగా, ప్రస్తుతం రూ 5 వేల కోట్ల బకాయిలు విడుదల చేయాలని ప్రయివేటు కాలేజీల యాజమాన్యాలు డిమాండ్ చేస్తున్నాయి.

## ఓయూ హాస్టల్‌లో కల్తీ ఆహారం

### గోదావరి హాస్టల్ వద్ద విద్యార్థుల ఆందోళన



**హైదరాబాద్, నవంబర్ 4 (మనసులో మాట):**

ఉస్మానియా యూనివర్సిటీలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. కల్తీ ఆహారం పెడుతున్నారని ఓయూ విద్యార్థులు నిరసన చేపట్టారు. దీంతో ఓయూలో పోలీసులు భారీగా మోహరించారు. ఉస్మానియా యూనివర్సిటీలోని గోదావరి హాస్టల్ వద్ద విద్యార్థులు నిరసన దిగారు. ఆహారం బాగాలేదని, నాణ్యత పెంచాలని కాంట్రాక్టర్‌కు విద్యార్థులు సూచించారు. కల్తీ ఆహారం తిని అనారోగ్యానికి గురవుతున్నామని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. కాంట్రాక్టర్‌కు, ఓయూ అధికారులకు వ్యతిరేకంగా విద్యార్థులు ఓయూ ప్రధాన రహదారిపై భోజనంతో కూడి పాత్రలతో నిరసనకు దిగారు. ఆహారం బాగాలేదని చెప్తే.. ఏం చేసుకుంటారో చేసుకోండి అని కాంట్రాక్టర్ నిర్లక్ష్యపు సమాధానం ఇచ్చారని విద్యార్థులు పేర్కొన్నారు. నాణ్యత లేని కల్తీ ఆహారాన్ని పెడుతున్న కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకొని, నాణ్యమైన ఆహారాన్ని అందించాలని విద్యార్థులు డిమాండ్ చేశారు.

## 'రీడ్ ఇండియా' అంతర్జాతీయ పోటీల్లో పారమిత విద్యార్థుల సత్తా



**కరీంనగర్, నవంబర్ 4 (మనసులో మాట):**

నగరంలోని మంకమ్మతోటలోని పారమిత ఉన్నత పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు దేశవ్యాప్తంగా జరిగిన 'రీడ్ ఇండియా సెలబ్రేషన్' అంతర్జాతీయ స్థాయి పోటీల్లో అద్భుత ప్రతిభ కనబరిచి, రెండవ రౌండ్‌కు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలాజి తెలిపారు. 10వ తరగతి చదువుతున్న విద్యార్థిని రాచమల్ల ఆద్య మరియు 8వ తరగతి విద్యార్థిని గాదం సుధీక్ష ఈ పోటీలో పాల్గొన్నారు. పుస్తక పఠనంపై విద్యార్థులలో ఆసక్తిని పెంచి, వారి నైపుణ్యాలను వెలికితీయాలనే ఉద్దేశ్యంతో 'చద[illegible]వు.. ఆలోచించు.. స్పందించు..' అనే లక్ష్యంతో రీడ్ ఇండియా సంస్థ ఈ పోటీలను నిర్వహిస్తోంది. దేశవ్యాప్తంగా ఈ పోటీల్లో ఎంపికైన మొదటి 91 మంది విజేతలలో పారమిత పాఠశాలకు చెందిన ఈ ఇద్దరు విద్యార్థులు ఉండడం జిల్లాకు గర్వకారణమని ప్రధానోపాధ్యాయులు బాలాజీ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా, రీడ్ ఇండియా సెలబ్రేషన్ పోటీలో ప్రతిభ కనబరచిన విద్యార్థులను పాఠశాల అధినేత డాక్టర్ ఇనుగంటి ప్రసాదరావు, పారమిత విద్యాసంస్థల డైరెక్టర్లు ప్రసూన, అనుకర్ రావు, రశ్మిత, వినోదరావు, వి. యు.ఎం ప్రసాద్, హనుమంతరావు, ప్రధానోపాధ్యాయులు బాలాజీ, ప్రశాంత్, కవిత, సమన్వయకర్త శ్రీనాథ్, గైడ్ టీచర్ చంద్రసేన మరియు ఉపాధ్యాయ బృందం ప్రత్యేకంగా అభినందించారు.

## నవంబర్ 15లోగా ఉపకారవేతనాల ప్రాసెసింగ్ పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్, నవంబర్ 4 (మనసులో మాట):**

జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ఉపకారవేతనాల విడుదల ప్రక్రియను ఈ నెల 15లోగా పూర్తిచేసి షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ లాగిన్‌కు పంపించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా 2023–24, 2024–25, 2025–26 విద్యా సంవత్సరాలకు సంబంధించిన పోస్ట్, ప్రీ–మెట్రిక్ ఉపకారవేతనాల పురోగతిని సమీక్షిస్తూ కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, డిసెంబర్ 31 తర్వాత లావాదేవీలు నిలిచిపోతాయని, ఈ లోపు విద్యార్థుల వివరాలు ఈ పాస్ లాగిన్‌లో నమోదు చేయకపోతే సంబంధిత ప్రిన్సిపాళ్లు, ప్రధానోపాధ్యాయులు బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ప్రతి విద్యార్థి బ్యాంకు ఖాతా ఆధార్‌తో సీడ్ చేయడం తప్పనిసరి అని స్పష్టం చేశారు. ఈ సంవత్సరం నుంచి ప్రైవేట్ పాఠశాలల్లో 9వ, 10వ తరగతులు చదువుతున్న విద్యార్థులకు కూడా ఉపకారవేతనాలు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. వారి కుటుంబ వార్షిక ఆదాయం రూ.2.50 లక్షలను మించరాదని పేర్కొన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 4,900 మంది విద్యార్థులు అర్హులుగా గుర్తించడం జరిగిందని, వారిని వెంటనే ఈపాస్ లాగిన్‌లో నమోదు చేయాలని మండల విద్యాధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో శిక్షణ కలెక్టర్ సలోని చబ్రా, తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# జూబ్లీహిల్స్‌లో బీఆర్ఎస్ విజయం ఖాయం

మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**వరంగల్, నవంబర్ 4 (మనసులో మాట):**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ విజయం సాధించేది ఖాయమని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. మధురానగర్ బీఆర్ఎస్ పార్టీ నాయకులతో సమీక్షా సమావేశం ఏర్పాటు చేసి, స్థానిక నాయకులకు,కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. మధురానగర్ కాలనీలోని 130 నుండి 140 బూత్ లలో ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. గత బీఆర్ఎస్ హయాంలో చేసిన అభివృద్ధిని ఓటర్లకు వివరించారు. కార్యక్రమంలో స్థానిక మధురానగర్ నాయకులు, పాలకుర్తి నియోజకవర్గం నుంచి జిల్లా బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, యూత్ సోషల్ మీడియా నాయకులు మరియు స్థానిక నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ ఓటమి ఖాయం

- రెండేళ్లలో కాంగ్రెస్ పానలో తెలంగాణ విధ్వంసం
- మాజీమంత్రి నిరంజన్ రెడ్డి



**హైదరాబాద్, నవంబర్ 4 (మనసులో మాట):**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఓటమి ఖాయమని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత నిరంజన్ రెడ్డి జోస్యం చెప్పారు. సమైక్య పాలనలో తెలంగాణ రెండు తరాలు నష్టపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక కాంగ్రెస్ ప్రభుత్వంపై రెండేళ్లకే ఆశలన్నీ పటాపంచలయ్యా యన్నారు. మంగళవారం తెలంగాణ భవన్‌లో నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డికి.. నీటి విలువ, నోటి విలువ తెలియదన్నారు. ఆయనకు జూబ్లీహిల్స్ ఓటమి భయం పట్టుకుందని విమర్శించారు. జూబ్లీహిల్స్‌లో ఉప ఎన్నికల కోసం ప్రచారం చేస్తోన్నది సీఎం రేవంత్ రెడ్డి మాత్రమేనని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌పై ఇష్టమెచ్చినట్లు మాట్లాడటమే సీఎం రేవంత్ రెడ్డికి తెలుసునని మండిపడ్డారు. తమ పార్టీ అధినేత కేసీఆర్‌పై కోపంతో మెత్తం వ్యవస్థను నాశనం చేస్తున్నా రంటూ రేవంత్ రెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నీళ్ల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి నల్గొండ తప్ప ఏమీ తెలియదని ఎద్దేవా చేశారు. పాలమూరు అల్లుడు ఉత్తమ్ కుమార్ రెడ్డి.. ఆ జిల్లాలోని ప్రాజెక్టును పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. 2014 ముందు వరకు ఎస్ఎల్బీసీని కాంగ్రెస్, టీడీపీలు ఎందుకు పూర్తి చేయ లేదని ఆ యా పార్టీల నేతలను మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ప్రశ్నించారు. ఎస్ఎల్బీసీ విషయంలో అవాస్తవాలు చెప్తుందంటూ కాంగ్రెస్ సర్కార్‌పై మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి నిప్పులు చెరిగారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ మరణంతో జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక అనివార్యమైంది. ఈ ఉప ఎన్నిక నవంబర్ 11వ తేదీన జరగనుంది. బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ పార్టీల మధ్య ప్రధాన పోరు జరగనుంది. ఈ మూడు పార్టీలు తమ తమ అభ్యర్థులను బరిలోకి దింపాయి. ఈ ఎన్నికల్లో ప్రచార జోరు ఉపందుకొంది. ఆ పార్టీల అగ్రనేతలు సైతం రంగంలోకి దిగి.. తమ అభ్యర్థిని గెలిపించాలంటూ ఓటర్లకు సూచిస్తున్నారు. ఈ సందర్భంగా కీలక హామీలు గుప్పిస్తున్నారు. ఈ ఉప ఎన్నిక ఫలితం నవంబర్ 14వ తేదీన వెలువడనుంది.

# పౌష్టికాహారం రాజ్యాంగ హక్కు

- విద్యార్థులందరికీ వైద్య పరీక్షలు చేయాలి
- తూచా తప్పకుండా మెనూ పాటించాలి
- తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి

**మెదక్, నవంబర్ 4(మనసులో మాట):**

పౌష్టికాహారం అనేది ఏ ప్రభుత్వ పథకం కాదని, ఇది రాజ్యాంగమైన హక్కు అని ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం మెదక్ జిల్లాలో తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, సభ్యులు ఓరగంటి ఆనంద్,మూలుకుంట్ల భారతి, రంగినేని శారద గార్లు క్షేత్రస్థాయిలో తనిఖీలు చేశారు. నర్సాపూర్ చేరుకున్న కమిషన్ చైర్మన్, సభ్యులకు జిల్లా అదునపు కలెక్టర్ నగేష్, జిల్లా అధికారులు పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. నర్సాపూర్ పట్టణంలోని రేషన్ షాప్ నెంబర్ 1741014 ను, ఎంఎల్ఎస్ పాయింట్ ను, రెడ్డిపల్లి గ్రామంలోని అంగన్వాడి కేంద్రాన్ని, కౌడిపల్లి మండలం లోని ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేశారు.పర్యటన అనంతరం కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ , అదనపు కలెక్టర్ నగేష్, జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పౌష్టికాహారం అనేది ఏ ప్రభుత్వ పథకం కాదని, ఇది రాజ్యాంగమైన హక్కు అన్నారు. రేషన్ షాపుల్లో ఫిర్యాదుల బాక్సులను, ఫిర్యాదులు స్వీకరించే అధికారుల పేరు హోదా ఫోన్ నెంబర్లను నోటీస్ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. అంతోధ్యాయ కార్డు కలిగిన వారికి చక్కెర ఇవ్వడం లేదని, తూకంలో తేడాలు ఉన్నాయని, ఎం ఎల్ ఎస్ పాయింట్లో సిబ్బంది సరిగా ప్రవర్తిస్తలేరనే రాతపూర్వక ఫిర్యాదులు అందాయన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకి ఇచ్చే గుడ్డు సైజు చాలా చిన్నగా ఉందని, పిల్లలు ఆడుకునే ఆట వస్తువులను అధికారుల పర్యటన వచ్చినప్పుడు మాత్రమే చూపించకుండా, అంగన్వాడి సమయాల్లో పిల్లలకు ఆట వస్తువులు ఇవ్వడం ద్వారా మానసిక పరిపక్వత వస్తుందన్నారు. రెడ్డిపల్లి హైస్కూల్లో మధ్యాహ్న భోజనం సరిగా లేదని, మధ్యాహ్న భోజనం పంపిస్తున్న నిర్వాహకులకు అధికారులు నోటీసులు ఇచ్చి, రాతపూర్వక సమాధానం ఇవ్వాలన్నారు. అక్షయపాత్ర నుండి వచ్చే మధ్యాహ్న భోజనం పాఠశాలకు వచ్చేసరికి చల్లారిపోయి, గడ్డలు గా మారిపోతుండడంతో పిల్లలు ఎవరు తినడం లేదనీ దీనిపై అక్షయపాత్ర సంస్థ సమాధానం చెప్పాలన్నారు. ఆశ్రమ పాఠశాలలో మెనూ పాటించడం లేదని,నాన్ వెజ్ పిల్లలకు అందడం లేదని దాన్ని సరిచూసుకోవాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఉన్న దాదాపు లక్ష మంది విద్యార్థులకు అన్ని రకాల ఆరోగ్య పరీక్షలు చేసి రిపోర్ట్ అందించాలన్నారు. అన్ని శాఖల సమన్వయంతో మరింత ముందుకెళ్లాలని తెలిపారు. ఫుడ్ కమిషన్ సభ్యులు ఓరుగంటి ఆనంద్ మాట్లాడుతూ ఆహారం ఒక హక్కుగా రాజ్యాంగం కల్పించిందన్నారు. ప్రతి పాఠశాల ,అంగన్వాడీలలో తల్లిదండ్రులతో సమావేశ ఏర్పాటు చేయాలన్నారు. తల్లిదండ్రుల కమిటీలు కూడా వేసి పాఠశాల అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. వంటగదిని పూర్తిగా శుభ్రపరిచి దుమ్ము ధూళి లేకుండా పరీక్షించి మధ్యాహ్న భోజనం వండాలని అధికారులకు సూచించారు. గర్భిణీ స్త్రీలకు, ప్రసూతి స్త్రీలకు ప్రభుత్వ నుంచి వచ్చే ఆహార పదార్థాలు అందించాలన్నారు. వారికి నగదు రూపంలో వచ్చే ఆరువేల రూపాయలు పథకాన్ని అమలు చేసి పేదవారికి సహాయం చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ఫుడ్ కమిషన్ చైర్మన్, సభ్యులు చేసిన ఆదేశాలను తూచ తప్పకుండా పాటించి, అధికారుల సమన్వయంతో పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో , జిల్లా వైద్యాధికారి శ్రీరామ్ ,డి ఈ ఓ రాధకిషన్, బి డబ్ల్యు ఓ హేమ భార్గవి, సివిల్ సప్లై అధికారి నిత్యానంద, నర్సాపూర్ ఆర్డిఓ మైపాల్ రెడ్డి, డి ఆర్ డి ఏ పి డి శ్రీనివాసరావు,తహసిల్దార్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మంచి మెజార్టీతో జూబ్లీహిల్స్ గెలవబోతున్నాం

- మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- కాంగ్రెస్ లో భారీగా చేరికలు



**హైదరాబాద్, నవంబర్ 4 (మనసులో మాట):**

మంచి మెజార్టీతో జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించబోతుందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి, రెహమత్ నగర్ డివిజన్ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం రెహమత్ నగర్ డివిజన్‌లోని ఓమ్ నగర్ చర్చి కమిటీ సభ్యులు, వివిధ పార్టీల నాయకులు మంగళవారం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమక్షంలో రోడ్ సేఫ్టీ అథారిటీ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వీరికి కాంగ్రెస్ కండువాలు కప్పి మంత్రిగారు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో గడచిన 23 నెలల్లో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీకి విజయాన్ని చేకూర్చిపెడతాయని ధీమా వ్యక్తం చేశారు. ఈ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు మంచి మెజార్టీతో విజయం తథ్యమని అన్నారు. ఇప్పటికే ఈ డివిజన్‌లో పెద్ద ఎత్తున వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు, నాయకులు, ఆటో యూనియన్ సభ్యులు కాంగ్రెస్ పార్టీలో చేరారని అన్నారు. త్వరలో మరికొంతమంది కాంగ్రెస్ పార్టీలో చేరనున్నారని అన్నారు. పదేళ్లలో జూబ్లీ హిల్స్ నియోజకవర్గంలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేని బిఆర్ఎస్ పార్టీ నాయకులకు ఓట్లు అడిగే హక్కు ఎక్కడిదని ప్రశ్నించారు. 22 నెలల్లోనే జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో అర్హులైన 14వేల కొత్త రేషన్ కార్డులు ఇచ్చామని, అలాగే సుమారు 8 వేల మంది పేర్లను చేర్పించామని అన్నారు.

# రేగా ఉడత బెదిరింపులకు భయపడేది లేదు

- వందకోట్ల బేరంతో దొరికిన అసలు తెలంగాణ ద్రోహి
- పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు విమర్శలు



**భద్రాద్రి కొత్తగూడెం,నవంబర్ 4 (మనసులో మాట):**

మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు చేస్తున్న ఉడత ఊపులకు, తాటాకు చప్పుళ్లకు కాంగ్రెస్ నాయకులు గానీ కార్యకర్తలు కానీ భయపడే పరిస్థితులు లేవని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. పార్టీ ఫిరాయింపులో 100 కోట్ల బేరసారాలు ఆడి అడ్డంగా దొరికిన తెలంగాణ ద్రోహి రేగా అని, ఆయనకు ప్రజాస్వామ్యం గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. క్యాంపు కార్యాలయంలో డీసీసీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్యతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన కాంగ్రెస్ కార్యాలయానికి సంబంధించిన చరిత్రను వివరించారు. స్థలం దానంగా ఇచ్చినప్పటి నుంచి భూమి పూజ, ప్రారంభోత్సవంతో పాటు ఇంటి పన్నుల వివరాలు అందరికీ తెలుసని, వాటి రశీదులు, కరెంటు బిల్లులు, అన్ని ధ్రువపత్రాలు ఉన్నాయని తెలిపారు. 2009లో రెడిమెడ్‌గా వచ్చిన నాయకుడు రేగాకు నియోజకవర్గ దిక్కులు కూడా తెలియవని, నాడు అతడిని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కష్టపడి పార్టీ గెలిపిస్తే బేరసారాలు చేసి ఫార్టీ ఫిరాయించిన సంగతి అందరికీ తెలుసునన్నారు. ఆయన పార్టీ మారుతూ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల శక్తితో కట్టుకున్న భవనాన్ని కబ్జా చేశాడని ఆరోపించారు. తాను గెలిచిన తర్వాత నాయకులు, కార్యకర్తలు మన ఆఫీసును మనం స్వాధీనం చేసుకుందామని అన్నా.. తాను సముదాయించానన్నారు. కానీ ఆదివారం నాయకులు, కార్యకర్తలు ఆఫీసుకు వెళ్లిన సమయంలో బీఆర్ఎస్ వారు తమ వారిపట్ల వ్య వహరించిన తీరు ఉద్రిక్తతకు కారణమైందన్నారు. రేగా కాంతారావు రెచ్చగొట్టగా.. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు రెచ్చిపోయారని, దాన్ని తమ పార్టీ వారు ప్రతిఘటించారన్నారు. తమ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు చేసిన చర్యను తాను అభినందిస్తున్నానని ఎమ్మెల్యే పాయం తెలిపారు. తన ముఖ్య అనుచరుడు నవీన్‌కు చందా హరికృష్ణ ఆ భవనాన్ని అమ్మాడని, ఇందుకు సంబంధించి పత్రాలు తమ వద్ద ఉ న్నాయన్న పాయం వాటిని విలేకరులకు చూపారు. భద్రాచలం మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య మాట్లాడుతూ.. మణుగూరులో కాంగ్రెస్ పార్టీ భవనాన్ని తిరిగి స్వాధీనం చేసుకోవడం సాహసోపేత నిర్ణయమన్నారు. పార్టీ మారిన రేగా తర్వాత తెలంగాణ భవన్‌గా మార్చాడని, ఆభవనం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల ఆస్తి అని అన్నారు. పినపాక నియోజక వర్గ కాంగ్రెస్ శ్రేణులకుశిరస్సు వంచి నమస్కారాలు తెలియజేసుకుంటున్నానని పొదెం వీరయ్య తెలిపారు. రేగా మాటలు ఆయన విజ్ఞతకే వదిలే స్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో పలువురు నియోజకవర్గ నాయ కులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మరమ్మతులు త్వరితగతిన పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్, నవంబర్ 4 (మనసులో మాట):**

వర్షాకాలం భారీ వర్షాలు కురిసి వరదలు సంభవించినప్పుడు జిల్లాలోని వివిధ ప్రాంతాలలో జరిగిన నష్టానికి సంబంధించి నివారణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్లోని తన ఛాంబర్ లో వివిధ విభాగాల ఇంజనీరింగ్ శాఖల అధికారులతో వరద నష్ట నివారణ చర్యలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో చేపట్టిన వరద నష్ట నివారణ పనులకు సంబంధించి వివరాలను ఆయా అధికారులను అడిగి తెలుసుకున్నారు. చేపట్టిన పనులను నిర్ణిత సమయంలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఇప్పటివరకు పూర్తయిన పనులకు సంబంధించి సమాచారాన్ని అధికారులు కలెక్టర్ కు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. చేపట్టిన పనులన్నింటినీ నిర్ణీత గడువులోగా నాణ్యవంతంగా పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో వివిధ విభాగాల ఇంజనీరింగ్ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల నిర్వహణ మెరుగుపడాలి

- కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి



**నిజామాబాద్, నవంబర్ 04 (మనసులో మాట):**

ప్రభుత్వ పాఠశాలల నిర్వహణ తీరు మరింతగా మెరుగుపడేలా అంకితభావంతో కృషి చేయాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో మంగళవారం అన్ని మండలాల ఎం.ఈ.ఓలతో విద్యా శాఖ పనితీరుపై కలెక్టర్ సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి పాఠశాలలో కనీస మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చొరవ చూపాలని అన్నారు. ఆహ్లాదకర వాతావరణంలో విద్యార్థులకు నాణ్యతతో కూడిన విద్యను బోధిస్తూ, ఫలితాలు గణనీయంగా మెరుగుపడేలా చూడాలన్నారు. ప్రత్యేకించి పదవ తరగతిలో ఉత్తీర్ణత మెరుగుపడాలన్నారు. పాఠశాలల్లో మంజూరయ్యే అభివృద్ధి, మరమ్మతు పనులకు సంబంధించిన పూర్తి వివరాలు ఎం.ఈ.ఓలు, పాఠశాల ప్రధానోపాధ్యాయులకు తెలిసి ఉండాలని అన్నారు. అప్పుడే వారు ఆ పనులను పర్యవేక్షిస్తూ, నాణ్యతతో సకాలంలో పూర్తయ్యేలా చూడగల్గుతారని కలెక్టర్ అన్నారు. ఏయే పనులకు ఎన్ని నిధులు కేటాయించబడ్డాయి, పనులు చేపట్టాల్సిన ఏజెన్సీ గురించి వివరాలు సేకరించి పనులు సకాలంలో చేపట్టేలా చొరవ చూపాలన్నారు. ఆయా పాఠశాలల్లో పెండింగ్ లో ఉండిపోయిన పనులను వెంటనే పూర్తి చేయించాలని ఆదేశించారు. మధ్యాహ్న భోజనం అమలులో నిర్లక్ష్యానికి తావులేకుండా, విద్యార్థులకు నాణ్యతతో కూడిన పౌష్టికాహారం అందేలా చర్యలు తీసుకోవాలని, ప్రతి రోజు మెనూ ప్రకారం భోజనం అందించాలని సూచించారు. మధ్యాహ్న భోజన ఏజెన్సీల నిర్వాహకులకు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు జరిపించాలని అన్నారు. యూడైస్ లో వివరాలను నమోదు చేయడంతో పాటు విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరును ఎఫ్.ఆర్.ఎస్ పద్ధతిన శత శాతం అమలు చేయాలని సూచించారు. లైబ్రరీ, కిచెన్ గార్డెన్ వంటి వాటిని ప్రతి పాఠశాలలో తప్పనిసరిగా నిర్వహించాలని అన్నారు. మిషన్ భగీరథ జలాలు ప్రతి బడికి అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. విద్యుత్ సదుపాయం, కంప్యూటర్ల మరమ్మతులు వంటి అంశాలపై దృష్టిని కేంద్రీకరించాలని సూచించారు. ఈ సంవత్సరం తక్కువ మొత్తం ప్రవేశాలు జరిగిన పాఠశాలల్లో కనీసం వచ్చే విద్యా సంవత్సరంలో లక్ష్యానికి మించి అడ్మిషన్స్ జరిగేలా ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని హితవు పలికారు. ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల కోసం ఉద్దేశించిన భవిత కేంద్రాలను సమర్థవంతంగా నిర్వహించేలా పర్యవేక్షణ జరపాలన్నారు. కస్తూర్బా గాంధీ విద్యాలయాల్లో ఖాళీలను భర్తీ చేస్తూ, నాణ్యమైన విద్యా బోధన అందించేలా కృషి చేయాలన్నారు. ఎక్కడైనా లోపాలు నెలకొని ఉంటే, వాటిని సవరించుకుని జిల్లాలోని అన్ని పాఠశాలల నిర్వహణ మెరుగుపడేలా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అంకిత్, డీ.ఐ.ఈ.ఓ రవికుమార్, డీ.ఈ.ఓ అశోక్ పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి పరిహారం



**చేవెళ్ల, నవంబర్ 4 (మనసులో మాట):**

చేవెళ్ల మండలం మీర్జాగూడ వద్ద జరిగిన ఘోర బస్సు ప్రమాదంలో మరణించిన వికారాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ధన్నారం తాండా (శ్రీరాంనగర్ తాండా)కు చెందిన తారాబాయి కుటుంబానికి తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి, వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ ప్రమాదంలో మృతి చెందిన తారాబాయి కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రూ. 7 లక్షల నష్టపరిహారంతో కూడిన చెక్కును స్పీకర్ ప్రసాద్ కుమార్ అందజేశారు. దీనికి అదనంగా, తన స్వంతంగా ₹1 లక్ష రూపాయలను కూడా బాధిత కుటుంబ సభ్యులకు ఆయన అందించారు. ఈ సందర్భంగా స్పీకర్ ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ.. నిన్నటి బస్సు ప్రమాదం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. “చనిపోయిన మనిషిని తీసుకురాలెం, కానీ ఆపదలో ఉన్న ఆ కుటుంబానికి అండగా ఉ ండాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం రూ. 7 లక్షల నష్టపరిహారం ప్రకటించింది. ఈరోజు ఆ మొత్తానికి సంబంధించిన చెక్కును వారి కుటుంబ సభ్యులకు అందించడం జరిగింది. అదేవిధంగా నా వంతు సహాయంగా లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించాను” అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ఇతర అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు స్పీకర్ ప్రసాద్ కుమార్ వెంట ఉన్నారు.

# చేప పిల్లల విడుదలకు పక్కా కార్యాచరణ

- ఇన్ చార్జి జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీజ




**ఖమ్మం, నవంబర్ 4 (మనసులో మాట):**

నీటి వనరుల్లో చేప పిల్లల విడుదలకు పక్కా కార్యాచరణ అమలు చేయాలని ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ లో మంగళవారం చేప పిల్లల పంపిణీపై మత్స్యశాఖ ఆధ్వర్యంలో ఇంచార్జ్ కలెక్టర్, సంబంధిత మండల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ చేప పిల్లల పంపిణీకి సంబంధించి ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను తూ.చ. తప్పకుండా పాటించాలని అన్నారు. ప్రతి మండలంలో ఉన్న నీటి వనరులలో చేప పిల్లల పంపిణీ విడుదల పక్కాగా జరిగేలా చూడాలని అన్నారు. కాలుష్యం అధికంగా ఉన్న నీటి వనరులలో, వరద అధికంగా వస్తూ ఓవర్ ఫ్లో అవుతున్న నీటి వనరులలో చేప పిల్లలను వెంటనే విడుదల చేయవద్దని అన్నారు. ఖమ్మం జిల్లాలో ఉన్న 882 చెరువులలో ఉచితంగా చేప పిల్లల పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. 35 -40 ఎం.ఎం., 80-100 ఎం.ఎం. సైజ్ చేప పిల్లలు నీటి వనరుల ఆధారంగా విడుదల చేయడం జరుగుతుందని అన్నారు. ఎంపిడిఓ, ఇరిగేషన్ ఏఈ, మండల వ్యవసాయ అధికారి, ఫిషరిస్ కో ఆపరేటివ్, ఆపరేటివ్ సోసైటీ అధ్యక్షులు, మత్స్యకార సంఘాల సభ్యులతో మండల స్థాయి కమిటీలు, పంచాయతీ కార్యదర్శి, ఏ.ఈ.ఓ, ఫిషరీస్ కో ఆపరేటివ్ సభ్యులతో గ్రామ కమిటీలను గురువారం నాటికి ఏర్పాటు చేయాలని ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రతి మండలంలో ఉన్న నీటి వనరులలో వేసే చేప పిల్లల పంపిణీ వివరాలు టీ-మత్స్య యాప్ లో నమోదు చేయాలని అన్నారు. నీటి వనరుల్లో నిర్దిష్ట సంఖ్య, సైజ్ లో చేప పిల్లలు విడుదల చేసేలా పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని అన్నారు. 35 - 40 ఎం.ఎం. చేప పిల్లల ప్యాకేట్స్ మండలానికి వస్తాయని, వాటిని ర్యాండెంగా క్రాస్ చెక్ చేసి నిర్దిష్ట సంఖ్యలో చేప పిల్లలు ఉన్నాయా లేదా ధృవీకరించుకోవాలని అన్నారు. ప్యాకెట్ లో ఆక్సిజన్ సరిగ్గా ఉండేలా చూడాలని అన్నారు. నీటి వనరుల్లో చేపలు విడుదల చేసే సమయంలో కమిటీ సభ్యులు, మత్స్యకారులు అందుబాటులో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులను ఆహ్వానించాలని అన్నారు. మత్స్యకార కో ఆపరేటివ్ సోసైటీ సభ్యులతో చర్చించి చేప పిల్లలు విడుదల షెడ్యూల్ తయారు చేసుకొని 15 రోజులలో చేప పిల్లల విడుదల పూర్తి అయ్యేలా చూడాలని ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రతి రోజూ చేప పిల్లల విడుదలకు సంబంధించి నివేదిక రూపోందించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా మత్స్యశాఖ అధికారి శివ ప్రసాద్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, జిల్లా పంచాయతీ అధికారిణి ఆశాలత, వ్యవసాయ శాఖ ఏడిఏలు, నీటి పారుదల శాఖ అధికారులు, ఎంపీడీఓ లు, మత్స్య శాఖ ఫీల్డ్ అసిస్టెంట్ లు, తదితరులు పాల్గొన్నారు.

## మూడు రోజులు
# పత్తి తీసుకురావొద్దు

### కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి, నవంబర్ 4 (మనసులో మాట):**

రాబోయే మూడు రోజుల పాటు జిల్లాలోని మార్కెట్ యార్డులు, సీసీ కేంద్రాలకు పత్తి తీసుకొని రావద్దని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రైతాంగానికి విజ్ఞప్తి చేశారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పత్తి కొనుగోలు పై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర పత్తి జిన్నింగ్ మిల్లు అసోసియేషన్ వారు ఇచ్చిన పిలుపు మేరకు రాష్ట్రంలోని అన్ని జిన్నింగ్ మిల్స్, సిసిఐ, ప్రైవేటు కొనుగోలు నిలిపి వేస్తున్నామని అసోసియేషన్ వారు తెలిపారని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు రైతులు మార్కెట్ కు గాని లేదా జిన్నింగ్ మిల్ వద్దకు పత్తి తీసుకొని రావద్దని అన్నారు. సీసీఐ విధించిన నిబంధనలో ఎల్ 1, ఎల్ 2, ఎల్ 3 విధానం, పక్క జిల్లాల రైతులను అనుమతి అనుమతించడం, పత్తి రైతు ఎకరానికి 7 క్వింటాలు అమ్ముకునే వీలు కల్పించడం విషయంలో సీసీఐ వారు కఠినంగా ఉన్నందున వెంటనే ఈ విషయంలో వెసులుబాటు కల్పించేంత వరకు పత్తి కొనుగోలు నిలిపేస్తున్నామని జిన్నింగ్ మిల్లు అసోసియేషన్ వారు ప్రకటించడం జరిగిందని అన్నారు. ఈ అంశాలను రైతులు గమనించి రాబోయే మూడు రోజుల వరకు పత్తిని మార్కెట్ యార్డ్ , తీసుకు రాకూడదని, తదుపరి కొనుగోలు తేదీలను మరల ప్రకటించడం జరుగుతుందని అన్నారు.

# కొడంగల్ ఏఓగా శ్రీలత

### బాధ్యతలు చేపట్టినమండల వ్యవసాయ అధికారిణి

**కొడంగల్, నవంబర్ 4 (మనసులో మాట):**



వికారాబాద్ జిల్లా కొడంగల్ మండల వ్యవసాయ అధికారిణిగా శ్రీలత బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతుల సంక్షేమం, పంట ఉత్పాదకత పెంపు, మరియు వ్యవసాయ రంగంలో నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రోత్సహించేందుకు కృషి చేస్తానని తెలిపారు. అలాగే రైతు మిత్రులు, వ్యవసాయ సహాయక సిబ్బంది, మరియు ఇతర విభాగాల సమన్వయంతో మండలంలోని వ్యవసాయాభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.



# పత్తి కొనుగోళ్లకు పకడ్బందీ చర్యలు

- కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్, నవంబర్ 4 (మనసులో మాట):**

రాష్ట్రవ్యాప్తంగా పత్తి కొనుగోళ్లపై జిన్నింగ్ మిల్లుల అసోసియేషన్ తీసుకున్న నిర్ణయం నేపథ్యంలో పత్తి కొనుగోళ్లు సజావుగా కొనసాగేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ రాజార్షి షా తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ అధ్యక్షతన సీసీఐ, జిన్నింగ్ మిల్లుల యజమానులు, మార్కెటింగ్, వ్యవసాయ, రవాణా, అగ్నిమాపక తదితర శాఖల అధికారులతో పత్తి కొనుగోళ్లపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్రంలోని జిన్నింగ్ మిల్లులు నవంబర్ 6వ తేదీ నుండి నిరవధికంగా మూసివేయనున్నట్లు తెలంగాణా కాటన్ జిన్నింగ్ మిల్స్ అసోసియేషన్ ప్రకటించిన నేపథ్యంలో, జిల్లా స్థాయిలో పరిస్థితులను సమీక్షించామని తెలిపారు. సీసీఐ వారు జిన్నింగ్ మిల్లులకు జాబ్ వర్క్ కేటాయింపును %ూ1, ూ%2 విధానంలో నిర్వహించడం పట్ల మిల్లుల యజమానులు అభ్యంతరం వ్యక్తం చేశారని, ఈ అంశంపై జిల్లా స్థాయి కమిటీ చర్చించి అభిప్రాయాలను రాష్ట్ర స్థాయికి నివేదించనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం, కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ముంబాయి) స్థాయిలో తీసుకునే తుది నిర్ణయం ప్రకారం పత్తి కొనుగోళ్లు కొనసాగుతాయని తెలిపారు. రైతుల ప్రయోజనాలు దృష్టిలో ఉంచుకుని కొనుగోలు ప్రక్రియ ఎటువంటి అంతరాయం లేకుండా జరిగేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ పేర్కొన్నారు. అలాగే సీసీఐ వారు నవంబర్ 3వ తేదీ నుండి ఎకరాకు పత్తి కొనుగోలు పరిమితిని 11.74 క్వింటాళ్ల నుంచి 7 క్వింటాళ్లకు తగ్గించినట్లు తెలిపారు. రాష్ట్ర స్థాయి మార్కెటింగ్ శాఖ నిర్ణయం వచ్చిన తరువాత, సాఫ్ట్‌వేర్‌లో ఎకరానికి 7 క్వింటాళ్లకు మించి దిగుబడి ఉన్న రైతుల పత్తి కొనుగోళ్లు సంబంధిత వ్యవసాయ విస్తరణాధికారి ధృవీకరణతోనే అనుమతిస్తామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని పత్తి మార్కెట్‌యార్డుల్లో కొనుగోలు కేంద్రాలను సక్రమంగా నిర్వహించాలని, తగిన రవాణా, అగ్నిమాపక, భద్రతా చర్యలను చేపట్టాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. రైతులు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా కొనుగోలు కేంద్రాల వద్ద తాగునీరు, విశ్రాంతి ఏర్పాట్లు, పారదర్శకతకు కట్టుబడి ఉండాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, శిక్షణ కలెక్టర్ సలోని చబ్రా, అదనపు ఎస్పీ సురేందర్ రావు, మార్కెటింగ్ అధికారి గజానన్, జిన్నింగ్ మిల్లుల యజమానులు, అధికారులు పాల్గొన్నారు.

# పాఠశాల అభివృద్ధిలో ప్రధానోపాధ్యాయుడి పాత్ర కీలకం

- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



**భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 4 (మనసులో మాట):**

పాఠశాలల అభివృద్ధికి ప్రధానోపాధ్యాయుల పాత్ర, వారి కృషి కీలకమని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. మంగళవారం సుజాతనగర్ జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్శనలో భాగంగా ఆయన పాఠశాల నిర్వహణ, పరిశుభ్రత, విద్యార్థుల హాజరు, సౌకర్యాలు వంటి అంశాలను సమీక్షించారు. స్వచ్ఛత కాంపైన్ 5.0 కార్యక్రమం కింద పాఠశాలలో చేపట్టిన శుభ్రతా చర్యల గురించి ఉపాధ్యాయులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఈ రోజున పాఠశాలలో ఏ ఏ పనులు చేపట్టారు అని ఉపాధ్యాయులను అడిగి , ఈ రోజున చేయవలసిన పనులు సక్రమంగా జరగకపోవడంతో కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ,ప్రభుత్వం చేపడుతున్న ప్రతి విద్యా కార్యక్రమాన్ని పాఠశాల స్థాయిలో ఉపాధ్యాయుల సమన్వయంతో, విద్యార్థుల భాగస్వామ్యంతో, తల్లిదండ్రుల సహకారంతో అమలు చేసినప్పుడు మాత్రమే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. పాఠశాల అభివృద్ధి అనేది కేవలం భవన నిర్మాణం లేదా వసతుల పెంపు కాదని, అది ఒక సమగ్ర ప్రక్రియ. అందులో ప్రధానోపాధ్యాయుడు కీలక నాయకత్వ పాత్ర పోషించాలన్నారు. విద్యా ప్రమాణాలు, క్రమశిక్షణ, పరిశుభ్రత, విద్యార్థుల వ్యక్తిత్వ వికాసం ఇవన్నీ ప్రధానోపాధ్యాయుని దిశానిర్దేశంపై ఆధారపడి ఉంటాయి అని అన్నారు. పాఠశాలలోని టాయిలెట్లను పరిశీలించిన కలెక్టర్, కొన్ని టాయిలెట్లు మూసివేసి తాళం వేసి ఉంచినట్లు గమనించి అసహనం వ్యక్తం చేశారు. విద్యార్థుల ఆరోగ్యం, పరిశుభ్రత కోసం అందుబాటులో ఉన్న వసతులను వినియోగించకపోవడం నిర్లక్ష్యమని పేర్కొని, వెంటనే టాయిలెట్లను తెరిచి మరమ్మతులు పూర్తి చేయాలని పాఠశాల మేనేజ్మెంట్ గ్రాంట్ ద్వారా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. త్రాగునీటి సౌకర్యం తగిన విధంగా లేని విషయం గమనించిన కలెక్టర్, పాఠశాలలో కొత్త బోర్ వేయడం కోసం తక్షణమే ప్రతిపాదనలు సమర్పించాలని విద్యాశాఖాధికారి మరియు మిషన్ భగీరథ ఈ ఈ కు ఆదేశించారు. విద్యార్థులకు నిరంతరంగా శుద్ధమైన త్రాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇది పీఎం శ్రీ పాఠశాల కావడంతో, ఆటస్థల అభివృద్ధి నిధులను సక్రమంగా వినియోగించి, విద్యార్థుల క్రీడా ప్రతిభను పెంపొందించే దిశగా అన్ని ఆటలకు సంబంధించిన కోర్టులను ఏర్పాటు చేయాలని సూచించారు. విద్యార్థులు క్రీడల్లో పాల్గొనడం ద్వారా శారీరక, మానసిక దృఢత్వం పెంపొందుతుందని, క్రమశిక్షణతో పాటు సమూహ భావన కూడా పెరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. పాఠశాల ప్రాంగణం బయట నిర్మాణంలో ఉన్న భవిత కేంద్రంను కూడా ఆయన పరిశీలించారు. భవనం చాలా లోతులో నిర్మించబడినందున వర్షపు నీరు నిలిచే ప్రమాదం ఉందని గమనించి, సరైన ఎత్తు పెంచి మిగతా నిర్మాణ పనులు కొనసాగించాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. భవిత కేంద్రాలు పాఠశాలలకు విలువైన వనరుల కేంద్రాలుగా మారాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఏర్పాటు చేస్తోందని, కాబట్టి వాటి నిర్మాణం నాణ్యతతో కూడినదిగా ఉండాలని ఆయన స్పష్టం చేశారు. కలెక్టర్ ఈ సందర్భంగా ఉపాధ్యాయులతో మాట్లాడి, విద్యార్థుల హాజరు, విద్యా ప్రమాణాలు, మరియు విద్యార్థుల ప్రతిభను పెంపొందించే పద్ధతులపై చర్చించారు. ప్రతి ఉపాధ్యాయుడు పాఠశాల స్థాయిలో మార్పు తీసుకురాగలడని, వారి కృషితోనే ప్రభుత్వ పాఠశాలలు మరింత ఆదర్శవంతమైనవిగా మారుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ ప్లానింగ్ కోఆర్డినేటర్ ఎన్. సతీష్ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆదిలాబాద్ జిల్లా
# అన్ని రంగాల్లో ముందుండాలి

### జిల్లా కలెక్టర్ రాజర్షి షా




**ఆదిలాబాద్, నవంబర్ 4 (మనసులో మాట):**

జిల్లా యువత చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించి ఆదర్శంగా నిలవాలని, ఆదిలాబాద్ జిల్లాను అన్ని రంగాల్లో ముందుంచాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక జడ్పీ సమావేశ మందిరంలో యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి యువజనోత్సవాలు కార్యక్రమాన్ని ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. కార్యక్రమంలో ముందుగా విద్యార్థులు, యువత, కళాకారులు ఆకర్షణీయమైన సాంస్కృతిక ప్రదర్శనలు ఇచ్చారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, ఆదిలాబాద్ జిల్లా అన్ని రంగాల్లో ముందుండాలనే లక్ష్యంతో ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. విద్యార్థి దశలోనే మంచి మార్గంలో నడవడం అలవాటు చేసుకోవాలని సూచించారు. అందుకే జిల్లాలో ఆరోగ్య పాఠశాల కార్యక్రమంను ప్రారంభించామని, ఆరోగ్యంగా ఉంటేనే విద్యలో, జీవితంలో విజయం సాధించవచ్చని అన్నారు. ఉన్నత విద్యాపరంగా విద్యార్థులు ఐఐటీ, నీట్, జెఈ లాంటి జాతీయ స్థాయి పోటీలకు సిద్ధం కావాలని సూచించారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వంవారి స్టార్ 50, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ పథకాలు అమలులో ఉన్నాయని తెలిపారు. ఈ అవకాశాలను విద్యార్థులు వినియోగించుకోవాలని సూచించారు. మన దేశ సంస్కృతి, సాంప్రదాయాలు, సంప్రదాయ కళల పట్ల యువతకు అవగాహన కల్పించాలన్నారు. గుస్సాడీ నృత్యానికి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కళాకారులు పొందిన పద్మశ్రీ పురస్కారం మన గర్వకారణమని తెలిపారు. అలాగే మహువ లడ్డుకి ఇటీవల లభించిన జాతీయ స్థాయి గుర్తింపు, ప్రధాని మన్ కీ బాత్ కార్యక్రమంలో ప్రస్తావన మన జిల్లాకు ప్రత్యేక గౌరవం తీసుకొచ్చాయని కలెక్టర్ గుర్తుచేశారు. మారుమూల ప్రాంతాల్లో రక్తహీనత నివారణకు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఏర్పాటు చేసిన ఇన్నోవేషన్ స్టాళ్లను కలెక్టర్ సందర్శించి విద్యార్థుల ప్రతిభను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో శిక్షణ కలెక్టర్ సలోని చబ్రా, జిల్లా బిసి సంక్షేమ అధికారి రాజలింగు, డివైఎస్ఓ శ్రీనివాస్, అధికారులు, విద్యార్థులు, యువత, పోషకులు, కవులు, కళాకారులు, ప్రజలు పాల్గొన్నారు.

# 'ప్రైవేట్' ఉపాధి అవకాశాలను వినియోగించుకోవాలి

- జిల్లా ఉపాధి అధికారి ఎం.రాజశేఖర్
- జాబ్ మేళాకు విశేష స్పందన



**పెద్దపల్లి , నవంబర్ 4 (మనసులో మాట):**

ప్రైవేట్ రంగంలో ప్రభుత్వం కల్పిస్తున్న ఉపాధి అవకాశాలను నిరుద్యోగ యువతీ, యువకులు వినియోగించుకోవాలని జిల్లా ఉపాధి అధికారి ఎం.రాజశేఖర్ తెలిపారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా ఉపాధి కార్యాలయంలో మెడ్ ప్లస్ కంపెనీ నిర్వహించిన జాబ్ మేళా కార్యక్రమానికి విశేష స్పందన వచ్చినట్లు జిల్లా ఉపాధి అధికారి తెలిపారు. వివిధ ప్రాంతాల అభ్యర్థులు ధృవ పత్రాలతో పాల్గొన్నారని, కంపెనీ ప్రతినిధులు ఎంపిక విధానం , ఉద్యోగం గురించి వివరించి ఇంటర్వ్యూలు నిర్వహించారని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలు కాకుండా ప్రైవేట్ రంగంలో ప్రభుత్వం కల్పిస్తున్న ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఉపాధి కల్పన అధికారి సూచించారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు, మెడ్ ప్లస్ కంపెనీ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## రసాయన వ్యర్థాలను
# సాధారణ చెత్తలో కలపొద్దు

### కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్, నవంబర్ 4 (మనసులో మాట):**

ఆసుపత్రులు, వెటర్నరీ హాస్పిటల్స్, పరిశ్రమల్లో ఉత్పత్తి అయ్యే మానవ, రసాయన వ్యర్థాలను సాధారణ చెత్తలో కలపరాదని జిల్లా కలెక్టర్ రాజర్షి షా స్పష్టం చేశారు. మంగళవారం ఆయన క్యాంపు కార్యాలయంలో బయో మెడికల్ వేస్ట్ మేనేజ్‌మెంట్ రూల్స్-2016 అమలుపై జిల్లా స్థాయి పర్యవేక్షణ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, బయో మెడికల్ వ్యర్థాలను గుర్తింపు పొందిన సంస్థల ద్వారా మాత్రమే శాస్త్రీయ పద్ధతిలో ధ్వంసం చేయాలని సంబంధిత విభాగాల అధికారులకు సూచించారు. ఆసుపత్రులు, వెటర్నరీ విభాగాలు, పరిశ్రమలు ఉత్పత్తి చేసే వ్యర్థాలను మున్సిపల్ చెత్తలో కలిపితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. బయో మెడికల్ వ్యర్థాల నిర్వహణలో నిర్లక్ష్యం ప్రాణాంతకమని, ప్రజారోగ్యానికి తీవ్రమైన ముప్పు కలగవచ్చని కలెక్టర్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యాధికారి డా. నరేందర్ రాథోడ్, రిమ్స్ డైరెక్టర్ డా. జై సింగ్ రాథోడ్, మున్సిపల్ కమిషనర్ రాజు, కమిటీ సభ్యులు, బయో మెడికల్ వేస్ట్ మేనేజ్‌మెంట్ సంస్థల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# కొందరి చేతుల్లోనే ఎక్కువ సంపద

- ప్రపంచవ్యాప్తంగా తీవ్ర ఆర్థిక అసమానతలు
- భారత కుబేరుల సంపదలో 62 శాతం వృద్ధి
- స్పష్టం చేసిన 'జీ20' నివేదిక
- నేతృత్వం వహించిన నోబెల్ బహుమతి గ్రహీత జోసెఫ్ స్టిగ్లిట్జ్



**బిజినెస్ బ్యూరో, నవంబర్ 4 (మనసులో మాట):**

ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక అంతరాలు పెరిగిపోవడం ఒక తీవ్రమైన సంక్షోభంగా పరిణమించిందని, అది ఇప్పటికే అత్యయిక (ఎమర్జెన్సీ) పరిస్థితికి చేరుకుందని నోబెల్ బహుమతి గ్రహీత జోసెఫ్ స్టిగ్లిట్జ్ నేతృత్వంలోని జీ20 నివేదిక సవివరంగా తెలియజేసింది. సంపద ఒక చిన్న వర్గం చేతుల్లోనే కేంద్రీకృతం అవుతున్న తీరు, సామాజిక న్యాయం, ఆర్థిక స్థిరత్వం పట్ల తీవ్ర ఆందోళనలను రేకెత్తిస్తోంది. ఈ నివేదిక ప్రకారం, గత రెండు దశాబ్దాలకు పైగా, అంటే 2000 సంవత్సరం నుంచి 2023 మధ్యకాలంలో, ప్రపంచం మొత్తం సృష్టించిన సంపదలో సింహభాగం, దాదాపు 41 శాతం, కేవలం అగ్రశ్రేణిలో ఉన్న ఒక శాతం కుబేరుల వద్దే పోగుపడింది. ఈ సంపద కేంద్రీకరణ ఎంత తీవ్రంగా ఉందంటే, ఈ కాలంలో దిగువ స్థాయిలో ఉన్న 50 శాతం మంది ప్రజలు కేవలం నామమాత్రపు వాటా, అంటే మొత్తం సంపదలో ఒక శాతం మాత్రమే పొందగలిగారు. ఈ అపారమైన అంతరాన్ని అధ్యయనంలో పాల్గొన్న ప్రముఖ ఆర్థిక నిపుణులందరూ ఏకగ్రీవంగా అత్యయిక పరిస్థితిగా పేర్కొన్నారు, తక్షణమే విధానపరమైన పరిష్కారాలు అవసరమని ఉద్ఘాటించారు. ఈ సందర్భంలో భారతదేశంలో సైతం ధనవంతులు మరింత ధనవంతులుగా మారుతున్నారు. కేవలం 23 ఏళ్ల వ్యవధిలో భారత్‌లో అత్యంత ధనవంతులైన ఒక శాతం కుబేరుల సంపద ఏకంగా 62 శాతం పెరిగింది. అయితే, అభివృద్ధి మార్గంలో పయనిస్తున్న చైనా, భారతదేశం వంటి కొన్ని దేశాలలో అసమానతల అంతరాలు కొంతవరకు తక్కువగా ఉన్నప్పటికీ, ప్రపంచంలోని చాలా దేశాలలో ఆర్థిక అంతరాలు విపరీతంగా పెరిగాయని నివేదిక స్పష్టం చేసింది. ఈ ఆర్థిక అసమానతలను విస్మరించడం వల్ల కలిగే నష్టాలు చాలా తీవ్రమైనవిగా నివేదిక ఎత్తి చూపింది. సంపద కేంద్రీకరణ కేవలం సామాజిక అన్యాయం మాత్రమే కాదని, అది దేశాల అస్థిరతకు దారితీసే ప్రమాదకరమైన అంశమని హెచ్చరించింది. అంచనాల ప్రకారం, తీవ్రమైన అసమానతలను ఎదుర్కొంటున్న దేశాలు ప్రజాస్వామ్య తిరోగమనాన్ని చూసే అవకాశం సాధారణ దేశాల కంటే ఏకంగా ఏడు రెట్లు ఎక్కువగా ఉంటుందని నివేదిక పేర్కొంది.

### అధికశాతం జనాభాపై ప్రభావం

సామాజిక కోణంలో చూస్తే, ఈ అసమానతలు ఇప్పటికే బిలియన్ల మంది ప్రజల జీవితాలను ప్రభావితం చేస్తున్నాయి. సుమారు 2.3 బిలియన్ల మంది ప్రజలు నేడు ఆహార భద్రత లేకుండా జీవిస్తున్నారు. అదేవిధంగా, వైద్య ఖర్చుల వంటి అనివార్యమైన వ్యయాలను భరించలేక సుమారు 1.3 బిలియన్ల మంది ప్రజలు దారిద్ర్యంలోకి జారిపోయారు. ఈ మానవ సంక్షోభాన్ని పరిష్కరించడానికి మరియు అస్థిరతను నివారించడానికి, కొద్దిమంది చేతుల్లో సంపద కేంద్రీకృతం కాకుండా అడ్డుకోవడానికి తక్షణమే విధానపరమైన చర్యలను రూపొందించి, అమలు చేయాల్సిన అవసరం ఉందని జీ20 నివేదిక స్పష్టంగా సూచించింది.



# మరోమారు స్వల్పంగా తగ్గిన బంగారం ధరలు

**హైదరాబాద్, నవంబం 4 (మనసులో మాట):**

గత కొన్ని రోజులుగా బంగారం ధరల్లో హెచ్చుతగ్గులు కనిపిస్తున్నాయి. సోమవారం స్వల్పంగా పెరిగి రూ.1.23 లక్షల మార్కు దాటిన బంగారం ధర మంగళవారం మళ్లీ దిగొచ్చింది. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, మధ్యాహ్నం 12.30 గంటల సమయంలో దేశంలో 24 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర రూ.710 మేర తగ్గి రూ.1,22,460కు చేరుకుంది. 22 క్యారెట్ 10 గ్రాముల పసిడి ధరలో రూ.650 మేర కోత పడి రూ..1,12,250కు దిగింది. వెండి ధర ఏకంగా రూ.3 వేల మేర తగ్గింది. ప్రస్తుతం కిలో వెండి రూ.1,51,000గా ఉంది . హైదరాబాద్, విజయవాడల్లో ప్రస్తుతం 24 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర రూ.1,22,460గా ఉంది. 22 క్యారెట్ ఆర్నమెంటల్ బంగారం ధర రూ.1,12,250గా ఉంది. రెండు నగరాల్లో వెండి రేట్ కిలోకు రూ.1,65,000 వద్ద కొనసాగుతోంది. మదపర్లు ప్రాఫిట్ బుకింగ్‌కు దిగడం, ఫెడ్ వడ్డీ రేట్ల కోతపై నానాటికీ సన్నగిల్లుతున్న ఆశలు, మళ్లీ పుంజుకున్న డాలర్ వెరసి బంగారం ధరలను తగ్గిస్తున్నాయని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు.

## పరిశ్రమలు స్థాపించి

# ఆర్థికాభివృద్ధి సాధించాలి

**కలెక్టర్ రాజర్షి షా**



**ఆదిలాబాద్, నవంబర్ 4 (మనసులో మాట):**

ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకొని పరిశ్రమల స్థాపన ద్వారా ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని జిల్లా కలెక్టర్ రాజార్షి షా పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక ఎస్సీ స్టడీ సర్కిల్‌లో పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో ఎంఎస్ఎంఈ, ఉద్యమ్ రిజిస్ట్రేషన్, పీఎంఈజీపీ, పీఎంఎఫ్ఎంఈ, ఫైనాన్షియల్ లిటరసీ, వివిధ సంక్షేమ పథకాలపై నిర్వహించిన ఒకరోజు అవగాహన సదస్సులో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న పథకాలపై ప్రజలందరూ అవగాహన పెంచుకుంటేనే సమాజంలో ఆర్థిక స్వావలంబన సాధ్యమవుతుందని పేర్కొన్నారు. పరిశ్రమల స్థాపనతో స్వయం ఉపాధి మాత్రమే కాకుండా మరికొంతమందికి ఉపాధి అవకాశాలు సృష్టించవచ్చని తెలిపారు. రుణాల మంజూరు ప్రక్రియలో ఇబ్బందులు రాకుండా అవసరమైన ధ్రువపత్రాలను సమగ్రంగా జతపరచడం ఎంతో అవసరమని సూచించారు. ఇప్పటికే జిల్లాలో డ్వాక్రా రుణాలను సద్వినియోగం చేసుకుంటూ యువత సెంటరింగ్, సిమెంట్ బ్రిక్స్ తయారీ, టెంట్ హౌస్, బ్యూటీ పార్లర్ వంటి వ్యాపారాలను ప్రారంభించి లబ్ధి పొందుతున్నారని పేర్కొన్నారు. ఇలాంటి వ్యాపారాలను మరింత విస్తరించేందుకు ప్రభుత్వం పలు రకాల ప్రోత్సాహక పథకాలను అందుబాటులో ఉంచిందని వివరించారు. కార్యక్రమంలో పరిశ్రమల స్థాపన, రుణాల దరఖాస్తు విధానం, యూడియామ్ రిజిస్ట్రేషన్, ప్రాజెక్ట్ రిపోర్ట్ తయారీ వంటి అంశాలపై అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో శిక్షణ కలెక్టర్ సలోని చబ్రా, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ పద్మభూషణ్ రాజు, లీడ్ బ్యాంక్ మేనేజర్ ఉత్పల్ కుమార్, ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మనోహర్, మైనార్టీ సంక్షేమ అధికారి ఖలీం, వివిధ శాఖల అధికారులు, వ్యాపారులు, లబ్ధిదారులు, నిరుద్యోగ యువత, తదితరులు పాల్గొన్నారు.

# నైపుణ్య మార్పిడితో ఉమ్మడి పురోగతి

- ఐటీ, ఫార్మా, క్రీడల్లో సహకారానికి 'తెలంగాణ' సంసిద్ధం
- స్టార్టప్స్ కు మార్గ నిర్దేశం... జీనోమ్ వ్యాలీని సందర్శించండి
- క్యూబా రాయబారితో భేటీలో మంత్రి శ్రీధర్ బాబు పిలుపు



**మంథని, నవంబర్ 4 (మనసులో మాట):**

ద్వైపాక్షిక సహకారం ద్వారా నైపుణ్యాలను పరస్పరం ఇచ్చిపుచ్చుకొని ఉమ్మడి పురోగతి వైపు కలిసి అడుగేద్దామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పిలుపునిచ్చారు. 'తెలంగాణ – క్యూబా' మధ్య సత్సంబంధాలను పెంపొందించేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. క్యూబా రాయబారి జువాన్ కార్లోస్ మార్సన్ అగులేరా, ఫస్ట్ సెక్రటరీ మిక్కీ డియాజ్ పెరెజ్ తో ఆయన మంగళవారం డా.బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. బయో టెక్నాలజీ, ఫార్మా, హెల్త్ కేర్, ఐటీ, ఏఐ, ఇన్నోవేషన్, అగ్రికల్చర్, సస్టైనబుల్ ఫార్మింగ్, స్పోర్ట్స్ ఎక్స్ లెన్స్, కల్చర్ తదితర అంశాల్లో ద్వైపాక్షిక సహకారం, నైపుణ్య మార్పిడికి గల అవకాశాలపై చర్చించారు. అంతర్జాతీయ భాగస్వామ్యాల ద్వారా తెలంగాణను దేశంలోని ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్ గా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున చేస్తున్న కృషిని ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు వివరించారు. టీ–హబ్, టీ–వర్క్స్, వీ–హబ్ ద్వారా క్యూబా స్టార్టప్స్ కు మార్గనిర్దేశం చేసేందుకు తెలంగాణ సిద్ధంగా ఉందన్నారు. ఏఐ ఆధారిత డయాగ్నోస్టిక్స్, ఫార్మా రీసెర్చ్, పబ్లిక్ హెల్త్ డేటా తదితర అంశాల్లో సహకారం అందిస్తామన్నారు. ప్రపంచంలోని టాప్– 7 లైఫ్ సైన్సెస్ క్లస్టర్లలో ఒకటిగా నిలిచిన 'జీనోమ్ వ్యాలీ'ని సందర్శించాలని క్యూబా ప్రతినిధులను ఆహ్వానించారు. బాక్సింగ్, అథ్లెటిక్స్ లో క్యూబా నైపుణ్యాన్ని తెలంగాణకు అందించాలని కోరారు. నూతన ఆవిష్కరణలు, ఇన్నోవేషన్ డ్రివెన్ ప్రోగ్రెసివ్ విధానాలను అవలంభిస్తున్న తెలంగాణ లాంటి రాష్ట్రాలతో కలిసి పని చేసేందుకు ఆసక్తిగా ఉన్నామని క్యూబా రాయబారి జువాన్ కార్లోస్ మార్సన్ అగులేరా పేర్కొన్నారు. కార్యక్రమంలో తెలంగాణ ఇన్వెస్ట్ మెంట్ అండ్ ప్రమోషన్ సెల్ డైరెక్టర్ మధుసూదన్, తెలంగాణ లైఫ్ సైన్సెస్ ఫౌండేషన్ డైరెక్టర్ శక్తి నాగప్పన్ తదితరులు పాల్గొన్నారు.

# పత్తి కొనుగోలు నిబంధనలను సడలించాలి

**స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్**



**వికారాబాద్, నవంబర్ 4 (మనసులో మాట):**

పత్తి కొనుగోళ్లలో కేంద్ర ప్రభుత్వ నిబంధనలను ఉపసంహరించుకోవాలని, కనీసం ఎకరాకు 13 క్వింటాళ్ల చొప్పున పత్తిని కొనుగోలు చేయాలని తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వికారాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (%జజ×%) ఆధ్వర్యంలో జరుగుతున్న పత్తి కొనుగోళ్లలో రాష్ట్ర ప్రభుత్వం కేవలం మధ్యవర్తిగా మాత్రమే వ్యవహరిస్తుందని, రైతులకు మేలు చేయాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ ఉద్దేశమని స్పీకర్ స్పష్టం చేశారు. గత ఏడాది వరకు ఎకరాకు 11 క్వింటాళ్ల వరకు పత్తిని కొనుగోలు చేయగా, ఈ ఏడాది దానిని 7 క్వింటాళ్లకు తగ్గించడం సరికాదని ఆయన అన్నారు. ఈ నిర్ణయం వలన పత్తి పండించే రైతులకు తీవ్ర నష్టం జరుగుతుందని పేర్కొన్నారు. కాబట్టి, కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని, ఎకరాకు 13 క్వింటాళ్ల వరకు కొనుగోలు చేయాలని తాము డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. ఈ ఏడాది వర్షాలు ఎక్కువగా కురవడంతో పత్తిలో తేమ శాతం పెరిగిందని స్పీకర్ ప్రసాద్ కుమార్ అన్నారు. ప్రస్తుతం ఉన్న సీసీఐ నిబంధనల ప్రకారం, 8 నుండి 12 శాతం ఉన్న తేమశాతం నిబంధనను తొలగించి, 16 శాతం వరకు తేమ ఉన్నా రైతుల నుండి పత్తిని కొనుగోలు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అలాగే, ఎల్1, ఎల్2, ఎల్3 అనే సిస్టంను తీసివేసి, రైతులు ఏ మిల్లుకైనా తీసుకువెళ్లి అమ్ముకునే వెసులుబాటు కల్పించాలని కోరారు. తెలంగాణ రాష్ట్రం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న ఎనిమిది మంది బీజేపీ ఎంపీలు (అందులో ఇద్దరు కేంద్ర మంత్రులుగా ఉన్నారు) ఈ విషయాన్ని పరిగణనలోకి తీసుకోవాలని స్పీకర్ కోరారు. రాష్ట్ర పత్తి రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని, తమ విజ్ఞప్తిని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పత్తి రైతులను కాపాడాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ఫిన్ టెక్ "గ్లోబల్ కమాండ్ సెంటర్"గా

# హైదరాబాద్

- రీసెర్చ్, బ్రేక్‌త్రూ ఐడియాలకు ప్లాట్‌ఫామ్‌గా "గ్లోబల్ ఇన్నోవేషన్ హబ్"
- "డాయిష్ బోర్స్ గ్రూప్" జీసీసీ ప్రారంభోత్సవంలో మంత్రి శ్రీధర్ బాబు



**హైదరాబాద్, నవంబర్ 4 (మనసులోమాట):**

హైదరాబాద్ ను గ్లోబల్ ఫైనాన్షియల్ టెక్నాలజీ(ఫిన్ టెక్)కి అత్యంత కీలకమైన గ్లోబల్ కమాండ్ సెంటర్ గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. మంగళవారం రాయదుర్గంలో అంతర్జాతీయ దిగ్గజ ఫైనాన్షియల్ మార్కెట్ సంస్థ "డాయిష్ బోర్స్ గ్రూప్" గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్(జీసీసీ)ను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.... ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు పిల్లర్‌గా ఉన్న డాయిష్ బోర్స్ గ్రూప్ హైదరాబాద్‌ను ఎంచుకోవడం రాష్ట్ర ప్రభుత్వ పటిష్ఠమైన పాలసీలు, స్థిరత్వం, ఇక్కడి టాలెంట్ పూల్‌పై గ్లోబల్ కంపెనీలకు ఉన్న నమ్మకానికి నిదర్శనమన్నారు. ప్రపంచంలోని టాప్ టెన్ అసెట్ మేనేజ్‌మెంట్ సంస్థలలో ఏడు ఇక్కడ నిర్వహిస్తుండటం మనకు గర్వకారణమన్నారు. డాయిష్ బోర్స్ రాకతో హైదరాబాద్ గ్లోబల్ క్యాపిటల్, సంపదకు శక్తినిచ్చే కేంద్రంగా అంతర్జాతీయ యవనికపై మరోసారి నిరూపించుకుందన్నారు. నగరాన్ని కేవలం ఇంక్యుబేషన్ హబ్‌గా మాత్రమే కాకుండా "గ్లోబల్ ఆవిష్కరణ పవర్‌హౌస్"గా మార్చేలా ఒక ప్రత్యేక గ్లోబల్ ఇన్నోవేషన్ హబ్‌ను ప్రారంభించబోతున్నట్లుగా వెల్లడించారు. ఈ హబ్ రీసెర్చ్, బ్రేక్‌త్రూ ఐడియాలకు ప్లాట్‌ఫామ్‌గా నిలుస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కేవలం పెట్టుబడులను ఆకర్షించడంపైనే కాకుండా, ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు మద్దతు ఇచ్చే వాల్యూను సృష్టించేందుకు ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఈ జీసీసీ షాంఘై స్టాక్ ఎక్స్ఛేంజ్ వంటి ప్రధాన ఎక్స్ఛేంజీలతో సహా 24 ట్రిలియన్ డాలర్లకు పైగా ఆస్తులను నిర్వహించే గ్లోబల్ మార్కెట్లకు అత్యున్నత సేవలు అందిస్తుందన్నారు. తొలిదశలో ఏఐ, సైబర్ సెక్యూరిటీ, క్లౌడ్ ఇంజనీరింగ్ వంటి డీప్ టెక్నాలజీ రంగాల్లో 1,000 మందికి హై స్కిల్డ్ ఉద్యోగాలు లభిస్తాయన్నారు. రాబోయే రోజుల్లో ఈ సంఖ్య రెండింతలు అవుతుందన్నారు. కార్యక్రమంలో జర్మనీఅంటూ కాన్సుల్ జనరల్ మైకేల్ హోస్పర్, స్పెషల్ సీఎస్ సంజయ్ కుమార్, డ్యుయిష్ బోర్స్ సీఐవో/ సీవోవో డాక్టర్ క్రిస్టోఫ్ బోమ్, డైరెక్టర్ డాక్టర్ లుడ్విగ్ హీన్సెల్‌మన్ తదితరులు పాల్గొన్నారు.

# మరో ఆసక్తికర పోరుకు భారత జట్టు సిద్ధం!




**నాలుగో టీ20లో ఆసీస్‌తో అమీతుమీ..**

**గోల్డ్ కోస్ట్ వేదికగా నాలుగో టీ20 మ్యాచ్**

**కుల్దీప్, సంజూకు ఉద్వాసన పలికే అవకాశం**

ఆస్ట్రేలియాతో ఐదు టీ20ల సిరీస్‌లో 1-1తో సమంగా నిలిచిన భారత జట్టు మరో ఆసక్తికర పోరుకు సిద్ధమైంది. గురువారం గోల్డ్ కోస్ట్ వేదికగా జరిగే నాలుగో టీ20లో ఆసీస్‌తో అమీతుమీ తేల్చుకోనుంది. మూడో టీ20లో అద్వితీయమైన ప్రదర్శనతో ఐదు వికెట్ల తేడాతో గెలుపొందిందిన భారత్.. అదే జోరును నాలుగో టీ20లోనూ కొనసాగించాలనుకుంటుంది. మరోవైపు ఈ మ్యాచ్ గెలిచి సిరీస్‌పై పట్టు సాధించాలని ఆసీస్ భావిస్తోంది. దాంతో ఈ మ్యాచ్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. మూడో టీ20లో టీమిండియా మూడు మార్పులు చేయడం జట్టుకు కలిసొచ్చింది. కాంబినేషన్ సెట్ అయ్యిందని మ్యాచ్ అనంతరం సూర్యకుమార్ యాదవ్ తెలిపాడు. దాంతో నాలుగో టీ20లో ఎలాంటి మార్పులు చేయకుండా భారత్ బరిలోకి దిగే అవకాశాలు ఉన్నాయి. అదే జరిగితే కుల్దీప్ యాదవ్, సంజూ శాంసన్‌కు నిరాశే ఎదురుకానుంది. టీ20 ప్రపంచకప్ 2026 సన్నాహాల్లో భాగంగా టీమిండియా ప్రయోగాలు చేస్తోంది.


హర్షిత్ రాణా, సంజూ శాంసన్, కుల్దీప్ యాదవ్‌లను తొలి రెండు టీ20ల్లో ఆడించగా.. జట్టు అంచనాలను అందుకోలేకపోయారు. దాంతో మూడో టీ20లో ఈ ముగ్గురిపై వేటు వేసిన గంభీర్.. జితేశ్ శర్మ, వాషింగ్టన్ సుందర్, అర్షదీప్ సింగ్‌లకు అవకాశాలు కల్పించింది. ఈ ముగ్గురు అద్భుతమైన ప్రదర్శన కనబర్చారు. గాయంతో తొలి మూడు టీ20లకు దూరంగా ఉన్న నితీష్ కుమార్ రెడ్డి అందుబాటులోకి వస్తే తుది జట్టులో చోటు దక్కనుంది. అతని కోసం శివమ్ దూబేను పక్కన పెట్టవచ్చు. ఈ ఒక్కటి మినహా తుది జట్టులో భారీగా మార్పులు జరిగే అవకాశం లేదు. బ్యాటింగ్‌లో శుభ్‌మన్ గిల్, సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ సత్తా చాటాల్సి ఉంది. ముఖ్యంగా గిల్, సూర్య వైఫల్యం విమర్శలకు దారి తీస్తోంది. గిల్ స్థానంలో సంజూ శాంసన్‌ను ఓపెనర్‌గా ఆడించాలనే డిమాండ్ కూడా వ్యక్తమవుతుంది. ఈ క్రమంలోనే అతనికి నాలుగో టీ20 కీలకంగా మారింది.

**ఆస్ట్రేలియాతో నాలుగో టీ20 ఆడే భారత తుది జట్టు(అంచనా)**

శుభ్‌మన్ గిల్, అభిషేక్ శర్మ, సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ, శివమ్ దూబే/నితీష్ కుమార్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్, జితేష్ శర్మ(కీపర్), అర్షదీప్ సింగ్, జస్‌ప్రీత్ బుమ్రా

# ఐసీసీ మీటింగ్‌కు మొహ్సిన్ నఖ్వీ డుమ్మా

భారతదేశం ఆసియా కప్ 2025 విజేతగా నిలిచి నెల రోజులు దాటినా.. ఇప్పటివరకు టీమిండియాకు కప్ దక్కలేదు. ఈ విషయంలో పాకిస్తాన్ క్రికెట్ బోర్డ్ ఛైర్మన్, ఆసియా క్రికెట్ కౌన్సిల్ ఛైర్మన్ అయిన మొహ్సిన్ నఖ్వీ తీరు వివాదాస్పదంగా మారింది. భారత్ తరఫున బీసీసీఐ కప్ ఇవ్వాలని పదేపదే లేఖ రాసినా నఖ్వీ పట్టించుకోవట్లేదు. ఈ సమస్య ఇప్పుడు దుబాయ్‌లో జరుగుతున్న ఐసీసీ ఎగ్జిక్యూటివ్ బోర్డు మీటింగ్‌లో చర్చకు రానుంది. అయితే, ఈ మీటింగ్‌కు నఖ్వీ గైర్హాజరయ్యే అవకాశం ఉందని తెలుస్తోంది. బీసీసీఐ హెచ్చరికకు భయపడే ఆయన సమావేశాన్ని తప్పించుకుంటున్నారా అనే చర్చ జరుగుతోంది. ప్రస్తుతం దుబాయ్‌లో ఐసీసీ ఎగ్జిక్యూటివ్ బోర్డు సమావేశాలు జరుగుతున్నాయి. ఈ కీలక సమావేశాలకు ఆసియా క్రికెట్ కౌన్సిల్ ఛైర్మన్ అయిన మొహ్సిన్ నఖ్వీ హాజరు కావడం కష్టమని తెలుస్తోంది. దేశీయ రాజకీయ సమస్యల కారణంగానే నఖ్వీ దుబాయ్‌కు రాలేకపోతున్నారని పాకిస్తాన్ క్రికెట్ బోర్డ్ వర్గాలు చెబుతున్నాయి. అయితే, ఈ సమావేశంలో బీసీసీఐ ఆసియా కప్ ట్రోఫీ అప్పగించడంలో ఆలస్యంపై అంశాన్ని లేవనెత్తే అవకాశం ఉంది. దీని వలన నఖ్వీపై ఒత్తిడి పెరగవచ్చని భావిస్తున్నారు. నఖ్వీ స్థానంలో బోర్డు చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ సుమైర్ సయ్యద్ ముఖ్య కార్యనిర్వహణ



అధికారుల సమావేశంలో పాల్గొంటారు. నవంబర్ 7న జరగబోయే కీలక బోర్డు మీటింగ్‌లో కూడా సయ్యద్ పాకిస్తాన్ తరఫున ప్రాతినిధ్యం వహించే అవకాశం ఉంది. నఖ్వీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొనే ఛాన్స్ కూడా ఉంది. సెప్టెంబర్ చివరి వారంలో ఆసియా కప్ 2025 ఫైనల్ మ్యాచ్ జరిగింది, కానీ కప్ మాత్రం ఇంకా విజేతలైన టీమిండియాకు అందలేదు. ఆసియా కప్ ఫైనల్ ముగిసిన నెల రోజులు దాటినా, ట్రోఫీ ఇప్పటికీ దుబాయ్‌లోని ఏసీసీ ప్రధాన కార్యాలయంలో లాక్ చేసి ఉంది. ట్రోఫీని వెంటనే ముంబైకి పంపించాలని బీసీసీఐ, ఏసీసీకి లేఖ రాసింది. అయితే, నఖ్వీ మాత్రం బీసీసీఐ ప్రతినిధికి లేదా భారత జట్టు సభ్యుడికి తానే స్వయంగా కప్ ఇవ్వాలని పట్టుబడుతున్నారు. అందుకే కప్ అప్పగించడంలో ఆలస్యం జరుగుతోంది. ఫైనల్ మ్యాచ్ అనంతరం భారత ఆటగాళ్లు నఖ్వీ చేతుల మీదుగా ట్రోఫీని స్వీకరించడానికి నిరాకరించడం ఈ వివాదానికి మూల కారణం. నఖ్వీ భారత్ వ్యతిరేక ప్రకటనలు చేశారనే కారణంతో టీమిండియా ఆటగాళ్లు ఫైనల్ తర్వాత ఆయన చేతుల మీదుగా కప్ అందుకోవడానికి నిరాకరించినట్లు తెలుస్తోంది. ఈ కారణంగానే మొహ్సిన్ నఖ్వీపై చర్యలు తీసుకోవాలని బీసీసీఐ ఐసీసీ సమావేశంలో డిమాండ్ చేసే అవకాశం ఉంది. గతంలో జై షా ఐసీసీ ఛైర్మన్‌గా ఎన్నికైనప్పటి నుంచి నఖ్వీ ఏ ఐసీసీ మీటింగ్‌లోనూ పాల్గొనలేదు. నఖ్వీ పాకిస్తాన్‌లో హోం మంత్రిగా కూడా ఉన్నారు.

# త్వరలో పెళ్లి బంధంలోకి స్మృతి అడుగు



ప్రపంచ ఛాంపియన్ స్మృతి మంధాన త్వరలో వివాహం చేసుకోబోతున్నారు. స్మృతి తన ప్రియుడు పలాష్ ముచ్చల్ తో పెళ్లి చేసుకోనున్నారు. స్మృతి మంధాన, పలాష్ ముచ్చల్ దాదాపు 6 సంవత్సరాలుగా ఒకరితో ఒకరు ఉన్నారు. భారతదేశం ప్రపంచ కప్ గెలిచిన తర్వాత కూడా పలాష్, స్మృతితో కనిపించారు. స్మృతి మంధాన, పలాష్ ముచ్చల్ వరల్డ్ కప్ ట్రోఫీతో ఫోటో దిగారు. ఈ జంట భారతదేశం సాధించిన విజయాన్ని కలిసి సెలబ్రేట్ చేసుకున్నారు. పలాష్ తన చేతిపై స్మృతి మంధానా పేరుతో టాటూ కూడా వేయించుకున్నారు. పలాష్ తన సోషల్ మీడియాలో దీని ఫోటోను కూడా షేర్ చేశాడు. పలాష్ ముచ్చల్ సంగీత దర్శకుడు. పలాష్ సోదరి, గాయని పలక్ ముచ్చల్‌తో కూడా స్మృతి మంధానకు మంచి సంబంధం ఉంది. పలక్ ముచ్చల్ స్మృతి పుట్టినరోజున కలిసిన ఫోటో కూడా షేర్ చేసింది. పలాష్ 'తూ హి హై ఆషికీ', 'పార్టీ తో బనతీ హై' వంటి హిట్ పాటలపై వర్క్ చేశారు. స్మృతి మంధాన, పలాష్ ముచ్చల్ లవ్ స్టోరీ 2019లో ప్రారంభమైంది. పలాష్ తన సోదరి పలక్ ముచ్చల్ ముందు స్మృతికి ప్రపోజ్ చేశాడు, ఆమె కోసం చాలా అందమైన పాట కూడా పాడాడు. పలాష్ ముచ్చల్ స్మృతి మంధానతో తన సంబంధం గురించి జూలై 2024లో వెల్లడించాడు, అప్పుడు వారి సంబంధానికి ఐదు సంవత్సరాలు పూర్తయ్యాయి. పలాష్ ఇటీవల మాట్లాడుతూ స్మృతి మంధానా త్వరలో ఇండోర్ కోడలు కాబోతోందని కూడా చెప్పాడు. ఆనంద బజార్ పత్రిక ప్రకారం, ఈ జంట వివాహం నవంబర్ 20, 2025 న జరగవచ్చు. వీరి వివాహం స్మృతి స్వస్థలమైన సాంగ్లీలో జరగవచ్చు.

## పెరిగిన మహిళా క్రికెటర్ల బ్రాండ్ విలువ

ఫైనల్‌లో భారత మహిళల క్రికెట్ జట్టు చరిత్ర సృష్టించింది. 52 పరుగుల తేడాతో దక్షిణాఫ్రికాను మట్టికరిపించి తొలిసారిగా విశ్వవిజేతగా నిలిచింది. పురుష క్రికెటర్ల మాదిరిగానే తమ ప్రభావాన్ని చూపి వన్డే ప్రపంచకప్‌ను తమ సొంతం చేసుకుంది భారత మహిళా జట్టు. తమ సత్తా ఏంటో ప్రంపంచానికి చాటి చెప్పింది. ఈ విజయంతో మహిళా క్రికెటర్లపై దేశవ్యాప్తంగా ప్రశంసల వర్షం కురుసింది. వరల్డ్‌కప్ విజయంతో టీమ్‌ఇండియా మహిళా క్రికెటర్లకు గౌరవం, గుర్తింపు మాత్రమే కాకుండా, వాణిజ్య విలువ కూడా ఆకాశాన్నంటింది. ఇప్పుడు వీరిని బ్రాండ్ ప్రపంచం కొత్త స్టార్‌లుగా చూస్తోంది. మొత్తంగా చూస్తే ఈ ప్రపంచ కప్ విజయం భారత మహిళా క్రీడాకారిణులకు ఒక కొత్త శకానికి నాంది పలికింది. మహిళా వరల్డ్‌కప్ ఫైనల్ ముగిసిన 24 గంటల వ్యవధిలోనే హర్మన్‌ప్రీత్, స్మృతి మంధాన, షెఫాలీ వర్మ, జెమీమా రోడ్రిగ్స్, దీప్తి శర్మ వంటి ఆటగాళ్ల బ్రాండ్ విలువలు 25 నుంచి 100 శాతం వరకూ పెరిగినట్లు సమాచారం. మొదటి సారిగా ఐసీసీ ప్రపంచ కప్‌ను గెలుచుకున్న తర్వాత మైదానంలో భావోద్వేగపూరితమైన దృశ్యం ఆవిష్కృతమైంది. గెలుపు అనంతరం భారత మహిళా జట్టు కెప్టెన్ హర్మన్‌ప్రీత్‌కోచ్ అమోల్ మజుందార్ పాదాలను తాకి నమస్కరించింది. దీంతో భారత గురు- శిష్య సంప్రదాయానికి నిలువెత్తు నిదర్శనంగా ఈ చర్య నిలిచింది. మజుందార్ వెంటనే ఆమెను ఆప్యాయంగా పైకిలేపారు. కాగా ఈ విజయం కోచ్, కెప్టెన్ ఇద్దరి కళ్లలో ఆనంద బాష్పాలను నిపింది.

# జైస్వాల్ మెరుపు సెంచరీ

**పలు రికార్డులు నమోదు**

భారత యువ క్రికెట్ సంచలనం యశస్వి జైస్వాల్ తన అద్భుతమైన ఫామ్‌ను కొనసాగిస్తూ మరో సెంచరీ సాధించాడు. ప్రస్తుతం రాజస్థాన్‌తో జరుగుతున్న రంజీ ట్రోఫీ మ్యాచ్‌లో ముంబై తరఫున ఆడుతున్న జైస్వాల్, రెండో ఇన్నింగ్స్‌లో మెరుపు సెంచరీతో జట్టును కష్టాల నుంచి గట్టెక్కించాడు. ఈ సెంచరీతో అతను తన అద్భుతమైన టచ్‌ను ప్రదర్శించడమే కాక, గత 45 ఏళ్లలో టెస్ట్ క్రికెట్‌లో అత్యుత్తమ సగటు కలిగిన ఓపెనర్లలో నెంబర్ 1 స్థానంలో ఎందుకు ఉన్నాడో మరోసారి నిరూపించాడు. రాజస్థాన్‌తో జరుగుతున్న రంజీ ట్రోఫీ మ్యాచ్‌లో ముంబై జట్టు తరఫున ఆడుతున్న యశస్వి జైస్వాల్ అద్భుతమైన బ్యాటింగ్ ప్రదర్శన చేశాడు. జైస్వాల్ కేవలం 120 బంతుల్లోనే 11 బౌండరీల సహాయంతో ఈ సెంచరీని పూర్తి చేశాడు. ఈ సెంచరీతో రాజస్థాన్ మొదటి ఇన్నింగ్స్‌లో తీసుకున్న భారీ ఆధిక్యం (300ం రన్స్) ఒత్తిడి నుంచి ముంబై జట్టును గట్టెక్కించాడు. ఇది అతని ఫస్ట్ క్లాస్ క్రికెట్ కెరీర్‌లో 17వ సెంచరీ కావడం విశేషం. అంతేకాక, రెడ్ బాల్ క్రికెట్ ఆడిన గత నాలుగు ఇన్నింగ్స్‌లలో అతను రెండు సెంచరీలు, మూడు యాభైకి పైగా స్కోర్‌లు చేశాడు. ఈ సెంచరీతో యశస్వి జైస్వాల్ కేవలం దేశీయ క్రికెట్‌లో మాత్రమే కాక, అంతర్జాతీయ స్థాయిలో కూడా తన స్థానాన్ని మరింత బలోపేతం చేసుకున్నాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో కనీసం 2,000 టెస్ట్ పరుగులు చేసిన ఓపెనర్లలో, జైస్వాల్ ఒక అరుదైన రికార్డును నెలకొల్పాడు. అతను 1980 నుంచి ఇప్పటివరకు ఉన్న ఓపెనర్లలో అత్యుత్తమ సగటు కలిగిన బ్యాటర్‌గా నిలిచాడు. యశస్వి జైస్వాల్ సగటు 52.60గా ఉంది. ఈ విషయంలో అతను ఆస్ట్రేలియా దిగ్గజం మాథ్యూ హేడెన్‌ను వెనక్కి నెట్టాడు, హేడెన్ సగటు 50.73 గా ఉంది. ఈ గణాంకాలు టెస్ట్ క్రికెట్‌లో అతని అద్భుతమైన స్థిరత్వాన్ని తెలియజేస్తాయి. రాజస్థాన్ మొదటి ఇన్నింగ్స్ భారీ ఆధిక్యం కారణంగా, ముంబై జట్టు రెండో ఇన్నింగ్స్‌లో కష్టాల్లో ఉండే అవకాశం ఉంది. ఈ సమయంలో జైస్వాల్ ఇన్నింగ్స్ జట్టుకు చాలా అవసరం. యశస్వి జైస్వాల్, ముషీర్ ఖాన్ జోడి మొదటి వికెట్‌కు ఏకంగా 149 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పి, ముంబైకి పటిష్టమైన పునాదిని వేశారు. ముషీర్ ఖాన్ 63 పరుగులు చేసి ఔటైనా, జైస్వాల్ క్రీజులో నిలకడగా ఉండి తన సెంచరీ పూర్తి చేశాడు. అతని ఈ అసాధారణ ఇన్నింగ్స్ ముంబైని సురక్షితమైన స్థితికి తీసుకురావడంలో కీలక పాత్ర పోషించింది.

# శ్రీచరణి వల్లే భారత్ గెలిచింది

**శ్రీచరణిపై అశ్విన్ ప్రశంసల జల్లు**






భారత మహిళా స్పిన్నర్, తెలుగు తేజం నల్లపురెడ్డి శ్రీచరణిపై మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ ప్రశంసల జల్లు కురిపించాడు. శ్రీ చరణి అద్భుత ప్రదర్శనతోనే టీమిండియా విజేతగా నిలిచిందని కొనియాడాడు. మహిళల వన్డే ప్రపంచకప్ 2025లో టీమిండియా విజేతగా నిలిచిన సంగతి తెలిసిందే. ఆదివారం సౌతాఫ్రికాతో జరిగిన ఫైనల్లో 52 పరుగుల తేడాతో విజయం సాధించి తొలి ప్రపంచకప్‌ను ముద్దాడింది. ఈ టోర్నీలో ఆంధ్ర ప్రదేశ్, కడప జిల్లాకు చెందిన 21 ఏళ్ల శ్రీ చరణి 9 మ్యాచ్‌ల్లో 4.96 ఎకానమీతో 14 వికెట్లు పడగొట్టింది. 9 మ్యాచ్‌ల్లో ఒక్క మ్యాచ్ మినహా.. ప్రతీ మ్యాచ్‌లో వికెట్ తీసింది. ఫైనల్‌తో సహా సెమీఫైనల్లో శ్రీ చరణి కట్టడిగా బౌలింగ్ చేసింది. ఆంధ్రప్రదేశ్ నుంచి ప్రపంచకప్ ఆడిన తొలి క్రికెటర్ గుర్తింపు పొందిన శ్రీచరణి.. పటిష్టమైన ఆస్ట్రేలియాపై లీగ్ మ్యాచ్‌తో పాటు సెమీఫైనల్లో అద్భుత ప్రదర్శన కనబర్చింది. ఈ రెండు మ్యాచ్‌ల్లో ఆసీస్‌పై ఆమె 5 వికెట్లు పడగొట్టింది. సెమీఫైనల్ ఓటమి తర్వాత ఆసీస్ కెప్టెన్ అలీసా హీలీ.. భారత జట్టులో శ్రీ చరణి ప్రమాదకరమైన బౌలర్ అని పేర్కొంది. అంటేనే ఆమె ప్రభావం ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. తాజాగా ఈ విజయంపై తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా మాట్లాడిన అశ్విన్.. శ్రీ చరణిని ప్రత్యేకంగా కొనియాడాడు. భవిష్యత్తులో ఆమె సూపర్ స్టార్ అవుతుందని జోస్యం చెప్పాడు. ఆమె బౌలింగ్ టెక్నిక్ అద్భుతంగా ఉందని కొనియాడాడు. మహిళల క్రికెట్‌లో గొప్ప స్పిన్నర్లు అయిన సోఫీ ఎక్లెస్టోన్, జెస్ జోనాసెలతో శ్రీచరణిని పోల్చాడు. 'శ్రీ చరణి బంతి తిప్పే విధానం, వేగం అద్భుతం. ఆమె బౌలింగ్ టెక్నిక్ సోఫీ ఎక్లెస్టోన్, జెస్ జోనాసెన్, సోఫీ మోలినెక్స్ వంటి టాప్ స్పిన్నర్ల తరహాలోనే ఉంది. ఆమె వెయిట్ ట్రాన్స్ఫర్ అమోఘం. బౌలింగ్ చేసే సమయంలో ఆమె శక్తి ఏం వృథా కావడం లేదు. భవిష్యత్తు శ్రీచరణి తప్పకుండా సూపర్ స్టార్ బౌలర్ అవుతుంది.'అని అశ్విన్ చెప్పుకొచ్చాడు. భారత్ సాధించిన అన్ని ప్రపంచకప్‌ల కంటే ఈ విజయం ఎంతో గొప్పదని కొనియాడాడు. ముఖ్యంగా ప్రపంచకప్ టైటిల్‌ను మాజీ క్రికెటర్లు అయిన మిథాలీ రాజ్, జులాన్ గోస్వామికి అందించడాన్ని అశ్విన్ ప్రత్యేకంగా అభినందించాడు. 'భారత మహిళల జట్టు ప్రపంచకప్‌ను తీసుకెళ్లి మిథాలీ రాజ్ చేతిలో పెట్టింది. ఈ విషయంలో నేను హర్మన్ సేనను అభినందిస్తున్నా. భారత పురుషుల జట్టు ఇలా గతంలో ఎప్పుడూ చేయలేదు. కొన్నిసార్లు మీడియా ముందు మాత్రం ఏదో చెబుతుంటాం. ఆ వ్యక్తి అలా చేశాడు.. ఇలా చేశాడని గొప్పగా చెబుతాం. కానీ మాజీ ఆటగాళ్లకు క్రెడిట్ ఇవ్వడాన్ని నేను అయితే చూడలేదు. మా తరం బాగుంది. మీ తరం టీమ్ అంత గొప్పగా లేదనే చర్చలే ఎక్కువగా జరుగుతుంటాయి.

# థ్రిల్లర్ మూవీలో మీనాక్షి చౌదరి

ప్రముఖ నటి మీనాక్షి చౌదరి కొత్త పాత్రకు సంబంధించిన పోస్టర్ విడుదలైంది. నాగచైతన్య హీరోగా 'విరూపాక్ష' దర్శకుడు కార్తీక్ దండు ఓ సినిమా తెరకెక్కిస్తున్న సంగతి తెలిసిందే. ఇందులో మీనాక్షి చౌదరి హీరోయిన్. సోమవారమే ఈ సినిమాలో ఆమె పాత్రకు సంబంధించిన ఫస్ట్ లుక్ ను విడుదల చేస్తామని నిర్మాత బి.వి.ఎస్.ఎన్. ప్రసాద్ తెలిపారు. అయితే చేవెళ్ళ బసు దుర్ఘటనతో దానిని ఈ రోజుకు వాయిదా వేశారు. ఆ ప్రకారంగా మీనాక్షి చౌదరి ఫస్ట్ లుక్ పోస్టర్స్ ను మేకర్స్ రిలీజ్ చేశారు. ఇంకా పేరు పెట్టని ఈ మిథికల్ థ్రిల్లర్ మూవీలో దక్ష అనే ఆర్కియాలజీ సైంటిస్ట్ పాత్రను మీనాక్షి చౌదరి చేస్తోంది. తాజా విడుదలైన పోస్టర్ చూస్తుంటే... ఈ పాత్ర సినిమాలో చాలా కీలకమైందనేది అర్థమౌతోంది. దర్శకుడు సుకుమార్ సైతం నిర్మాతగా వ్యవహరిస్తున్న ఈ సినిమాతో 'లాపతా లేడీస్' ఫేమ్ స్పర్శ్ శ్రీవాస్తవ టాలీవుడ్ ఎంట్రీ ఇస్తున్నాడు. ప్రముఖ కన్నడ సంగీత దర్శకుడు అజనీశ్ బి. లోకనాథ్ దీనికి సంగీతం అందిస్తున్నాడు.





# పెద్దిలో మోహిత్ చౌహాన్ పాట

రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు సాన దర్శకత్వం వహిస్తున్న 'పెద్ది' సినిమా ప్రమోషన్స్ షురూ అయ్యాయి. సినిమాకు సంబంధించి ఏదో ఒక అప్‌డేట్ ఇస్తూ సినిమాపై అంచనాలు పెంచుతున్నారు. తాజాగా కథానాయికగా నటిస్తున్న జాన్వీ కపూర్ క్యారెక్టర్ రివీల్ చేస్తూ పోస్టర్ రిలీజ్ చేశారు. అలాగే ఫస్ట్ సింగిల్ టైటిల్ కూడా తెలిపారు. ఈ పాట 'చికిరి' అనే లైన్‌తో ఉంటుందని తెలిసింది. ఈ విషయాన్ని స్వయంగా ఎ.ఆర్.రెహమాన్ వెల్లడించారు. దర్శకుడు, సింగర్ మోహిత్ చౌహాన్‌తో కలిసి కీ బోర్డ్ ముందుకు కూర్చున్న ఫొటోను రామ్‌చరణ్ షేర్ చేసి ఏం వండుతున్నారు గయ్స్' అని ట్వీట్ చేశారు. దానికి 'చికిరి చికిరి.. చరణ్‌గారు' అంటూ సంగీత దర్శకుడు ఏ.ఆర్.రెహమాన్ రిప్లై ఇచ్చారు. దర్శకుడు కూడా అదే సమాధానమిచ్చారు. ప్రస్తుతం ఎక్స్‌లో వీరి సంభాషణ నెట్టింట వైరల్ మారింది. పాట కోసం ఎంతగానో ఎదురుచూస్తున్నట్లు అభిమానులు పోస్టులు పెడుతున్నారు. అయితే ఈ పాట ప్రమోషనల్ వీడియోలో రెహమాన్ కూడా కనిపించబోతున్నారు. చికిరి పాటకి సింగర్ గా మోహిత్ చౌహాన్‌ను ఎంపిక చేశారాయన. హిందీలో ఆయన ఎన్నో హిట్ చిత్రాలకు పాటలు పాడారు. అక్కడ ఆయన ఎంతో పాపులర్. 'రాక్ స్టార్' సినిమాలో మొత్తం 15 పాట ఉంటే అందులో తొమ్మిది పాటలిన మోహిత్ ఛౌహాన్‌తోనే పాడించారు రెహమాన్. దాంతో ఆయన పేరు పాపులర్ అయింది. మోహిత్ తెలుగు సంగీత దర్శకులతో ఎక్కువ పని చేయలేదు కానీ తమిళ సినిమా పాటల్ని తెలుగులో పాడారు. ఆయన వాయిస్ కాస్త డిఫరెంట్‌గా ఉంటుంది. దర్శకుడు నాగ్ అశ్విన్‌కు ఆయనపై ప్రత్యేక అభిమానంతో 'ఎవడే సుబ్రహ్మణ్యం' సినిమాలో 'ఇదేరా' అంటూ సాగే పాటను పాడించారు. తర్వాత డైరెక్ట్ తెలుగు సినిమా పాడిన సందర్భం లేదు. ఇప్పుడు 'పెద్ది' సినిమాతో తెలుగులో మళ్లీ పాడుతున్నారు. అయితే పెక్యులర్ వాయిస్ చికిరి పాటకు కొత్తదనం తీసుకొస్తుందని టీమ్ బలంగా నమ్ముతోంది.

# రాజాసాబ్ సంక్రాంతికి రావడం పక్కా

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటిస్తున్న తాజా చిత్రాల్లో ది రాజాసాబ్ సంక్రాతికి పక్కా అని నిర్మాత తేల్చి చెప్పారు.. మారుతీ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నాడు. ఈ చిత్రంలో మాళవిక మోహన్, నిధి అగర్వాల్, రిద్ధి హీరోయిన్స్ గా నటిస్తున్నారు. ఇప్పటికే ఈ చిత్రం నుంచి రిలీజైన పోస్టర్స్, టీజర్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఇక ఎప్పుడెప్పుడు ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుందా అని అభిమానులు వెయ్యి కళ్ళతో ఎదురుచూస్తున్నారు. ఇక ప్రభాస్ సినిమా అంటే వాయిదా లేకుండా రిలీజ్ ఉండదు అని చెప్పడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. ది రాజాసాబ్ కూడా అదే తరహాలో వరుస వాయిదాలు పడుతూ వస్తుంది. డిసెంబర్ 5 న అనుకున్న సినిమా మరోసారి వాయిదా పడి సంక్రాంతి బరిలో దిగింది. జనవరి 9 న ది రాజాసాబ్ రిలీజ్ కు సిద్ధమవుతుంది. ఇక గతకొన్నిరోజులుగా సంక్రాంతి నుంచి కూడా రాజాసాబ్ తప్పుకుందని వార్తలు వస్తున్నాయి. తాజాగా రాజాసాబ్ వాయిదా రూమర్స్ ను నిర్మాత టీజీ విశ్వప్రసాద్ ఖండించాడు. కచ్చితంగా రాజుగారు సంక్రాంతికి వస్తున్నారని తెలిపారు. ప్రమోషన్స్ కూడా మొదలుపెట్టనున్నట్లు.. డిసెంబర్ లో అమెరికాలో ప్రీ రిలీజ్ ఈవెంట్ చేయనున్నట్లు చెప్పుకొచ్చారు. ఇలాంటి పుకార్లను నమ్మకుండా ఉండాలని అభిమానులను కోరాడు. ప్రసుతం ఈ పోస్ట్ నెట్టింట వైరల్ గా మారింది. మరి ఈ సినిమాతో ప్రభాస్ ఎలాంటి విజయాన్ని అందుకుంటాడో చూడాలి.



# దుల్కర్ సల్మాన్..కాంత మూవీ

మాలీవుడ్ స్టార్ దుల్కర్ సల్మాన్ నటిస్తోన్న సినిమా కాంత పీరియాడిక్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కు తున్న ఈ చిత్రాన్ని సెల్వమణి సెల్వరాజ్ డైరెక్ట్ చేస్తున్నాడు. ఈ పాన్ ఇండియా సినిమా నుంచి ఇప్పటికే లాంచ్ చేసిన పోస్టర్, టీజర్‌కు మంచి స్పందన వస్తోంది. ఈ మూవీని నవంబర్ 14న విడుదల చేస్తున్నారు. ఇటీవలే రేజ్ ఆఫ్ కాంత ట్రాక్‌ను విడుదల చేయగా సినిమాపై హైప్ క్రియేట్ చేస్తోంది. ఈ సాయంత్రం 4 గంటలకు తొలిమెరుపు ఉండబోతుందని నేడు కొత్త పోస్టర్ లాంచ్ చేశారు. దుల్కర్ సల్మాన్, భాగ్యశ్రీ బోర్సే, సముద్రఖని రోల్స్‌తో డిజైన్ చేసిన పోస్టర్ నెట్టింట వైరల్ అవుతుండగా.. ఇంతకీ ఆ తొలి మెరుపు ఏంటనేది క్లారిటీ రానుంది. ఇప్పటికే కాంత మూవీ నుంచి అమ్మాడివే సాంగ్‌ను విడుదల చేశారని తెలిసిందే. దుల్కర్ సల్మాన్, భాగ్యశ్రీ బోర్సే కాంబోలో వచ్చే ఈ మెలోడీ ట్రాక్ మ్యూజిక్ లవర్స్‌ను ఇంప్రెస్ చేస్తోంది. భారతీయ సినిమాలో 1960ల నాటి గత యుగానికి నివాళిగా తెరకెక్కుతున్న కాంత సినిమాకు దుల్కర్ సల్మాన్‌తోపాటు టాలీవుడ్ యాక్టర్ రానా దగ్గుబాటి వన్ ఆఫ్ ది ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నాడు.



# పితాపురంలో..అలా మొదలయ్యింది

తొలి చిత్రం 'ప్రేయసి రావే'తోనే దర్శకునిగా తన సత్తా చాటుకున్నారు మహేష్ చంద్ర అయోధ్య రామయ్య, చెప్పాలని వుంది, జోరుగా హుషారుగా, ఒక్కడే, హనుమంతు, ఆలస్యం అమృతం, రెడ్ అలర్ట్ సినిమాలతో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. తాజాగా ఆయన రూపొందించిన చిత్రం 'పితాపురంలో'. 'అలా మొదలైంది' అనేది ఉపశీర్షిక. రాజేంద్రప్రసాద్, పృథ్వీరాజ్, కేదార్ శంకర్, మణిచందన, జయవాహిని, అన్నపూర్ణమ్మ తదితరులు ముఖ్య తారాగణంగా ఈ చిత్రం రూపొందింది. మహేష్ చంద్ర ప్రొడక్షన్స్ బ్యానర్‌పై దుండిగల్ల బాలకృష్ణ, ఆకుల సురేష్ పటేల్, ఎఫ్‌ఎం మురళి నిర్మిస్తున్నారు. షూటింగ్ పార్ట్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుపుకుంటోంది.



సందర్భంగా దర్శకుడు మహేష్‌చంద్ర మాట్లాడుతూ 'కుటుంబ భావోద్వేగాలు కలగలిసిన ప్రేమకథ ఇది. ఇందులో మూడు జంటల ప్రేమకథలు చూడొచ్చు. ముగ్గురు తండ్రుల పెంపకాల్లోని లోటుపాట్లనీ చూడొచ్చు. ప్రేక్షకులు ఏదో ఒకరకంగా ఈ కథతో కనెక్ట్ అవుతారు. ఈమధ్య కాలంలో 'పితాపురం' అనేది ఎంతలా మారుమోగిందో అందరికీ తెలిసిందే. ఆ పితాపురం నేపథ్యంలోనే సినిమా అంతా సాగుతుంది. పితాపురం పరిసర ప్రాంతాల్లో 28 రోజులు, హైదరాబాద్‌లో 15 రోజులు, గోవాలో 6 రోజులు చిత్రీకరణ జరిపాం. ఇందులో మొత్తం మూడు పాటలు ఉంటాయి. గోవాలో ఒక పాటను, హైదరాబాద్‌లో సెట్‌వేసి ఇంకో పాటను, సూరంపాలెంలోని ఆదిత్య కాలేజ్‌లో మరో పాటను చిత్రీకరించాం. దర్శకునిగా నాకు జీవితాన్ని ప్రసాదించిన రామానాయుడు గారి స్ఫూర్తితో కథను నమ్మి, ఎక్కడా వేస్టేజ్ లేకుండా ఈ సినిమా తీశాం. త్వరలోనే రిలీజ్ డేట్ ప్రకటిస్తాం' అని తెలిపారు.

# ప్రభాస్ పై కన్నేసిన రష్మిక

నేషనల్ క్రష్ రష్మిక ఈ ఇయర్ బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో ఆడియన్స్ ను అలరిస్తోంది. ఈ ఇయర్ ఇప్పటికే ఆమె నుంచి నాలుగు సినిమాలు రిలీజయ్యాయి. వాటిలో రెండు సినిమాలు హిట్టవగా మరో రెండు సినిమాలు ఫ్లాపయ్యాయి. ఇప్పుడు నవంబర్ 7న ది గర్ల్ ఫ్రెండ్ తో రష్మిక ప్రేక్షకుల ముందుకు రానుంది. రాహుల్ రవీంద్రన్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా ప్రమోషన్స్ లో రష్మిక యాక్టివ్ గా పాల్గొంటుంది. సరికొత్త లవ్ స్టోరీతో తెరకెక్కిన ఈ మూవీలో రష్మిక కు జోడీగా దీక్షిత్ శెట్టి నటించగా, ది గర్ల్ ఫ్రెండ్ గురించి అందరూ చాలా గొప్పగా చెప్తున్నారు. ఇప్పటికే సౌత్, నార్త్ లోని పలువురు స్టార్ హీరోలతో నటించారు రష్మిక. తెలుగులో అల్లు అర్జున్, మహేష్ బాబు, విజయ్ దేవరకొండ, నాని లాంటి స్టార్లతో నటించిన రష్మిక, బాలీవుడ్ లో సల్మాన్ ఖాన్, రణ్‌బీర్ కపూర్, విక్కీ కౌశల్, సిద్ధార్థ్ మల్హోత్రా, ఆయుష్మాన్ ఖురానా లాంటి హీరోలతో స్క్రీన్ షేర్ చేసుకున్నారు అలాంటి రష్మిక ఇప్పుడు ఇండియన్ స్టార్ హీరోపై కన్నేశారు. ది గర్ల్ ఫ్రెండ్ ప్రమోషన్స్ లో భాగంగా రష్మిక చాట్‌సెషన్ ను నిర్వహించగా, అందులో రష్మికకు ఓ ప్రశ్న ఎదురైంది. మీరు ప్రభాస్ తో కలిసి నటిస్తారా? అదే జరిగితే మీ కాంబో హైప్ దెబ్బకు నా శవం థియేటర్లో ఉంటుంది, దాన్ని కలెక్ట్ చేసుకోండని ఓ నెటిజన్ ట్వీట్ చేయగా, దానికి రష్మిక రియాక్ట్ అవుతూ సమాధానమిచ్చారు. ప్రభాస్ తో కలిసి యాక్ట్ చేయడం తనక్కూడా ఇష్టమేనని, ప్రభాస్ ఈ మెసేజ్ లు చూస్తారని ఆశిస్తున్నా.. తామిద్దరూ కలిసి ఫ్యూచర్ లో నటిస్తే తన కెరీర్లోనే ఆ సినిమా చాలా స్పెషల్ గా నిలుస్తుందని రష్మిక రిప్లై ఇచ్చారు. రష్మిక చేసిన ఈ పోస్ట్ ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతుండగా, సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో ప్రభాస్ చేయనున్న స్పిరిట్ మూవీ కోసం మేకర్స్ రష్మికను సంప్రదించారని వార్తలొచ్చాయి. కానీ తర్వాత ఆ ఛాన్స్ యానిమల్ బ్యూటీ త్రిప్తి డిమ్రిని వరించింది. మరి రష్మికకు ప్రభాస్ తో కలిసి నటించే ఛాన్స్ ఎప్పుడొస్తుందో చూడాలి.

